సరస్వతీ గ్రంథమాల . ౫౧


భాష్యకరావు సంపాదితము

స్త్రీసాహసము

మొదటి భాగము

సుప్రసిద్ధాంగ్లనవలకు భాషాంతరీకరణము

శ్రీ నిష్టల కృష్ణమూర్తిగారు



పబ్లిషర్సు: అడ్డేపల్లి అండ్ కో

సరస్వతీ పవర్ ప్రెస్

రాజమహేంద్రవరము

1st Edition 1936
2nd Edition 1946

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publishers
Order No. 4112 — 29-7-46.

పీఠిక

ఇది సుప్రసిద్ధాంగ్లనవలారచయితలందొకని సుకృతి ప్రాసున కెలకు
భాషాంతరీకరణము. కథాకల్పన మతిచిత్రముగను, అత్యంతాశ్చర్యకరము
ముగను నుండుట గాంచి దీని నాంధ్రీకరింప కుతూహల మంకురించెను.
అన్యభాషాగ్రంథముల కొన్నిటి ప్రాశస్త్యమును గ్రహించి వాటిని
మన భాషలోనికి పరివర్తింప నెంచి,—మన భాషయం దిటువంటి
గ్రంథములు లేవని కాదు, ఆ గ్రంథములను యథామాత్రకముగ
నాంధ్రభాషయం దుంచవలయునను కుతూహలమున—కథాకల్పన
మును కొలదిగనో, గొప్పగనో మార్చి, సంఘపరిస్థితుల కనుసరించితిని
సమర్థించుకొనుటలో రసము సభాసము చేయుచు ననుసరించుటకంటె,
సులభశైలిని గ్రంథస్థప్రదేశాచార వ్యవహారములు మనవారికి తెలియు
నట్లు, భాషాంతరీకరించుటయె యుక్తము సమంజసముగ నుండు నని
తోచెడిని. అదియును గాక అన్యదేశీయుల సాంఘికాదిపరిస్థితులను,
వారి గ్రంథరచనాచమత్కారములను, రసపోషణావిధానములను నాంగ్లే
తరభాషలలో జదివి ఆంధ్రు లానందించుచుండలేదా? అందుమూల
మున తమ విజ్ఞానము నతిశయింప జేసికొనుచుండలేదా? అట్టి యమూ
ల్యావకాశములను ఇతర భాషల నెఱుగని ఆంధ్రసోదరుల కేల నొస
గూర్పరాదు? అన్యభాషాగ్రంథములలోని గుణాతిశయములను మెచ్చు
కొని విదేశీయు లెంతమంది ఇతరభాషాగ్రంథములను తమ భాషల
లోనికి భాషాంతరీకరించుకొనుచుండలేదు? అట్టిస్థితిలో నితరభాషల
లోని గ్రంథములపై మక్కువనొందక వాని నాంధ్రమున కనువదించు
టలో కథాకల్పనకు సరిపడని మనదేశపరిస్థితుల కచటచట పరిస్థితుల
నెటులనో యదకి మాతృగ్రంథరసమును గాని, మూలగ్రంథ సామ
రస్యమును గాని పోషింపజాలకుండుటకంటె, సరళభాష నాంగ్లేశ

'రించుటయే యుత్తమ మని ఈపద్ధతి నవలంబించితిని. రసజ్ఞులు లోపము లను మన్నించెదరు గాక !

ఈ పుస్తకమును తమ యమూల్యగ్రంథావళియం దొకటిగ జేర్చుకొన సంగీకరించి నా కమితగౌరవ సంతోషము లొనగూర్చిన ఆధునికాంధ్రభాషాపోషకులం దగ్రశ్రేణి నలంకరించుచున్న మ.రా.శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారికి నా కృతజ్ఞతాభివందనములు.

బరంపురం 1-9-34

విధేయుడు

నిష్టల కృష్ణమూర్తి

శ్రీరస్తు

అవిఘ్నమస్తు

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

కృతిసమర్పణము

"స్త్రీసాహస" మను ఈ నవలాగ్రంథమును, నా విద్యాబుద్ధులకును, గుణశీలములకును, నా సర్వస్వమునకును కారణభూతులై, నా యందలి యపరిమితానురాగమున సకల కష్టములకు లోనయి తమ సౌఖ్యము లన్నిటి నమితపుత్రవాత్సల్యమున విడనాడి నన్ననవరతము పరమప్రేమ నాదరించు నా యిహలోక దైవతములు, మామకజననీజనకులు హారితస పవిత్రగోత్రులు నిష్టలవంశవార్థిచంద్రులు సూర్యనారాయణార్య, వేంకటలక్ష్మాంబల పాదపద్మములకు మదీయ పితృమాతృభక్తికి శాశ్వతచిహ్నముగ నర్పించుచున్నాడను.

విధేయుడు,

నిష్టల కృష్ణమూర్తి

చిన్ననాటనుండియు సకలైశ్వర్యములం దులతూగుచు పెరిగిన నావంటి వారికి నా వివాహము చాల వింతగఁ దోచును. వింతగఁ దోచుటయె కాదు; కేవల మసందర్భముగను, అస్సహజముగను కూడఁ గన్పింప వచ్చును. నేనట్టి యసంగత కార్య మొనర్తునని మా నాన్నగారు కలనైనఁ దలచియుండరు. తెలిసియుండియు తమ యభిప్రాయమునకు వ్యతిరేకముగ ప్రవర్తించినందుల కతఁడా మరణాంతము నన్ను క్షమింపకుండెను.

ప్రథమ సమావేశముననె నేనును నెడ్డుభేజును అన్యోన్యప్రేమవల్లరులఁ దగులుకొంటిమి. నా మిత్రుఁడా లంపిన యాహ్వానమున కంగీకరించుచు నేనొక విందున కరిగితిని. అచట మే ముభయులముఁ గలిసికొంటిమి. నెడ్డునకు విందులు, విలాసార్థపు విహారములు అంతగా రుచింపవు. అయిన నతఁడా దిన మదేలనో యిష్టపడి ఆవిందునకేతెంచెను. అటు లా బుద్ధి తిరుగుట కేమి కారణమో ఆయనకుఁ గూడ తెలియదు. మమ్ము నుభయుల నేకము చేయుటకై మాయదృష్టదేవత సమకూర్చిన పన్నాగ ఫలితముగ నా విం దేర్పడిన దని యతి మనోహరముగ నుండిన యారోజులలో మేమనుకొనుచుండెడివారము.

ఆ యాకస్మికసమావేశము మాకప్పటి కెంత యమృతప్రాయముగ నుండినను మా నాన్నగారి కది యత్యంత విషాదకరముగ పరిణమించెను. ఈ యసమానదాంపత్యము మా కుభయుల కెంతయో యరిష్టదాయక మగుటయె కాక, తన కులగౌరవప్రతిష్ఠ లంతటితో రూపు మాయునని యతఁడు గినియుచుండెను. మా నాన్నగారి పేరు సర్ మార్టిను డ్యూకు. ఆయన కీర్తిప్రతిష్ఠలను గాంచి ప్రభుత్వమువారాతనికి "సర్" బిరుదము నొసగిరి. "డ్యూకు అంటు డ్యూకు" నామ

మున సుగంధ ద్రవ్యముల వ్యాపార మొనరించుచున్న కంపెనీ కతడు యజమాని. ఆయనకు నేనొక్కతెనె కుమార్తెను. నాకుఁ దోఁబుట్టువు లెవ్వరును లేరు. నా చిన్నతనముననె తల్లి మరణించెను. లండను నగర పరిసరప్రదేశమున మే మొక ప్రాసాదమున నివసించుచుంటిమి. ఆభవనము పురాతనపక్కి నెన్నడో నిర్మితమయ్యెను. దానియం దెందఱో వ్యాకులు జన్మించిరి; ఎందఱో వ్యాకులు మరణించిరి. కాని వారిలో నెవరు నా యింటిని విడువకుండిరి. చుట్టుప్రక్కల సంతికంటె నెన్నియో విధముల నెక్కువ మనోహరములగు మందిరము లెన్నియో గలవు. అయినను తాతలనాటి యావాసమని మావారాగృహము విడువకుండిరి. మా నాన్నగారి కా యావాస నివాస వాసనను గానోపు పూర్వాచారాభిమానము మెండు. తన పూర్వాచారపరాయణతయె తమ కంపెనీకి సకలజగద్వ్యాప్తమైన పేరుప్రతిష్ఠలు లభించుటకు కారణమని యతని నమ్మకము.

నా భవిష్యజ్జీవిత మీ రీతి నుండవలెనని నా జన్మదినముననె మా నాన్నగా రేదియో కార్యక్రమమును తమ మనసునం దేర్పరచుకొనిరి. వివాహప్రాయము ప్రాప్తింపగనె మా పెదతండ్రి కుమారుఁడగు లారెన్సు వ్యాకును నేను పరిణయ మాడవలయుననియు, ఆపిమ్మట మా కంపెనీ వ్యాపారము నెప్పటి యుత్కృష్టకీర్తి ప్రతిష్ఠలతో మే ముభయులము కొనసాగింపవలయుననియు మానాన్నగారి సంకల్పము. కాని నాకా ప్రాయము వచ్చువరికి లారెన్సునకు బుద్ధి స్థిమితములేకుండెను. అందువలన వానికి బుద్ధికుదురు నంతవరకు నాన్నగారా వివాహము నాపివేసిరి.

లారెన్సునకు బుద్ధి కుదురులోపల నాకు మతి పోయినది. ఈ లోపల నాకస్మికముగ నొకరినొకరముఁ గలసికొనుటయెగాక నేనును నెడ్డువేఁజును అన్యోన్యప్రేమవల్లరులఁ దగుల్కొనుటయు గూడ సంభ

వించెను. మా వివాహమున కెట్టి యంతరాయముఁ గలుగకుండుటకై మే మెవరి కీసంగతిని తెలుపకుండగనె మా పాణిగ్రహణకార్యక్రమ మంతయు నిశ్చయపరచుకొంటిమి.

మా సంకల్పము ప్రకారమెట్టి యంతరాయము గలుగకుండ మా పాణిగ్రహణ కార్యక్రమము పూర్తియయ్యెను.

తల్లిలేని దాననని నా కెట్టి లోపము గలుగకుండ మా నాన్నగారు నన్నతిగారాబమునఁ బెంచుచుండిరి. నేనాడినదియాట; పాడినది పాటగ నతఁడు జరిగించుచుండెడివాఁడు. అందువలన నాకతనియం దమితమగు ప్రేమ; గొప్పగౌరవము. అయిననేమి? నేను నెడ్డుభేజీ నతి గాఢముగ వలచితిని. నావలపు నన్నంధురాలినిగఁ జేసెను. మానాన్న గారి మాటను ధిక్కరించుటయే గాక కాబోవు పెనిమిటి నిరుపేదరి కపు స్థితినైనఁ గమనించకుంటిని. నావలెనె నెడ్డుఁగూడ తన నిస్సహా యస్థితి నేమఱియుండెను. తనపొట్టనైనఁ దాను పోషించుకొనఁజాలని హీనస్థితియందున్న తనవంటి యువకుఁడు మహదైశ్వర్యసంపన్నుని యింట సకలభాగ్యభోగ్యములఁ బెరుగుచున్న నావంటి కన్య నీరీతి నప్రతిష్ఠపాలుచేయుటకు ప్రపంచమంతయుఁ దన్ను దూషింపక మాన దను సంగతి నతఁడు గుర్తింపకుండెను.

సుప్రసిద్ధకీర్తి సంపదల చెన్నలరారు సర్ మార్టినుగారి యేకైక తనూజ, ఈరీతి వూరును పేరునులేని యనామధేయుని, ఒకరి యుదర పోషణమునకైన సంపాదింపఁజాలని పేదయువకుని, అన్న విక్రయశా లలో రాత్రి గుమాస్తాగా పనిచేయుచున్న నిర్భాగ్యుని యెట్లు పెండ్లి యాడవచ్చునను వివేకము నాకప్పుడు లేకపోయెను. మోహము నన్నతిగాఢాంధకారమునఁ ద్రోసివేయుచుండ నే నెట్టి సంగతి సంద ర్భములన్నిటి నాలోచింపఁగలను? చిన్ననాటనుండియు నన్నింత గారా బమున లాలించి, ప్రేమించి, పెంచినతండ్రి మా పేదఱికము నొంప

సహాయమొనరింపఁ గంటునా యనియే తలంచుచుంటినిగాని, నాచేయు పనికి నాన్నగారింత యలుక వహింతురనియు, నాగతి యింతహీనమాన మగుననియుఁ గలనైనఁ దలంపకుంటిని.

మానాన్నగారి స్వభావ మిరువదిసంవత్సరముల నుండియు నెఱింగిన దాననగుటవలన నతని కోపమువలన చాలకోపము వచ్చునని నాకు తెలియును. కాని తన యనుమతి తీసుకొననందులకు దూషించి కాలక్రమమునఁ గోప ముపశమించి యూరకుందురనుకొంటిని. కాని తానొకటి తలఁచిన దైవమింకొకటిఁ దలఁచునుగదా! వివాహమయిన నాటి సాయంకాలముననె నాన్నగారిచెంత కరిగి నేను స్వేచ్ఛగా నుద్వాహమైతినని చెప్పి, ముందుగా వారియనుమతిఁ బడయనందులకు క్షమింపఁ గోరితిని. నామాటలు వినినంతనె యతని శరీరమంతయు తెల్లబాఱి కొయ్యఁగట్టిపోయెను. కోపోద్రేకమున తనువెల్లయుఁ గంపింప సాగెను. కొంత సేపటికి తెలివి తెచ్చుకొని రౌద్రాకారముతో గుమ్మము వైపు వ్రేలుచూపించుచు, "అవలకు పొమ్ము. ఒక్కక్షణమైన నా యింట నుండరాదు." అని యాజ్ఞాపించిరి. ఏమియుఁ బలుకక తల వాల్చియున్న నా దెస మరియొకసారి వీక్షించుచు నత్యంతకఠినరూక్షస్వరమున నిట్లు పలికిరి. "పొమ్ము. నీపెనిమిటికడకు పొమ్ము. నా యనుమతి లేనిది చేసిన ఈతుంటరిపనికి నిన్నెప్పుడును క్షమింపను. నా కంఠములో ప్రాణమున్నంతవరకు నీకొక్క చిల్లిగవ్వయైన రాదు. తిరిగి క్షమించుట జరుగదు. నీవిటుపై నాకంటపడవలదు. నీజీవిత మీరీతిని పాడుచేసిన ఆతులువ నా కెప్పుడెదురుపడినను, వాడి తుంటరిపనికి తగినట్లు గుఱ్ఱపుకమ్చీతో శరీర మరయడుగు మేరనుబ్బునట్లు మర్దించి యావలి కంపెదనని చెప్పుము. ఇదియె యా కుక్కకు వరకట్నము. దాసీదానికి నీ విలాసము నిచ్చునెడల నీ బట్టల నంపెదను. మరియొక క్షణమయిన నా యింటనిలువ కావలికి పొమ్ము."

ఈ క్రూరవాక్యములు నిశిత బాణపరంపరలవలెనె మనస్సు ననేక విధముల నొప్పింప మాఱుమాటాడఁజాలక నిర్విణ్ణపడి చూచుచుంటిని. నోటవచ్చిన ప్రతిమాట నతఁడు జరిపివేయునని నేనెఱుఁగుదును. ఎవరెంత చెప్పినను కార్యము లేదని యెఱుఁగుదును. అయినను నాకుగూడ పట్టరానంత కోపము వచ్చినది.

"నన్నింత చులకనగ తూలనాడుట తగదు. దీనికి మీకెప్పుడైన సంతాపము——"

నేనిట్లు పలుకుచుండగనే యతఁడు పిడికిలులు బిగించెను. అతని చేష్టలతిభయంకరముగ నుండెను. మృత్యుదేవతనైనఁ గంపింపఁజేయు నిప్పుకణములవంటి క్రోధాగ్నులొలుకుచున్న నేత్రయుగ్మము దెస తన దక్షిణహస్తముఁ జాచి, తర్జనితో ప్రక్క గోడకు నాకుఁ జూపించుచు, "అట్టిదినమే వచ్చునెడల మహారాజరాజశ్రీ భోజపతిగారికి శ్రీముఖము పంపెదను లెండు. ఇప్పుడుమాత్రము ఆవలికి దయచేయుఁ"డనుచు నేను గుమ్మములో నిలుచుండగనే తలుపు గడియవైచెను.

చేయునదిలేక, మార్గాంతరము దోపక, కండ్లనీరు గ్రమ్మియుండుటను దారియైనఁ గన్పించక తొట్రిల్లుచు, చిన్ననాటనుండియు నతిగారాబముగ పెరుగుచునుండిన పుట్టినిల్లు నీశుభదినమున నీరీతి విడువవలసి వచ్చెగదా! యని కుందుచు భర్తృగృహోన్ముఖినైతిని. ప్రేమించి పెండ్లియాడిన వాఁడయ్యు భర్త క్రొత్తవాఁడు ఇదివరకెట్టి పరిచయమునులేదు. ఇటుపై నెట్లుండునో తెలియదు. ఏది యెట్లుండినను, చిన్నప్పుడు తల్లి మరణించిన నాటనుండియు తానే తల్లియు తండ్రియు, నా సర్వస్వమునై నన్ను పెంచి పెద్దజేసిన తండ్రి నిక జూచుటకైన నోచుకొనలేదు కాబోలును!

నావివాహానంతర దినములు నాకిప్పుడు విశేషముగ జ్ఞాపకము వచ్చుచుండును. ఎన్ని యిడుముల నొందినను నాకాదినములె మనోహరములుగఁ దోచుచుండును. నాన్నగారి కోపము తగ్గకుండినను నాకు లక్ష్యము లేకపోయెడిది. కాని నేడు స్థితిగతులన్నియు తలక్రిందులైనట్లున్నవి.

రాత్రి పదునొకండవగంట కొట్టునప్పటికి నాభర్త కచేరీ కరుగుచుండును. మరునాడుదయమున తొమ్మిది గంటలకు మరలవచ్చెడివాడు. పవలంతయు చాలవరకు నిద్రలోఁ గడచిపోవుచుండెడిది. అయినను మధ్యాహ్నము మూడుగంటలు మొదలు రాత్రి కచేరికరుగువరకు మే మత్యంతసంతోషముగఁ గాలక్షేపము చేయుచుంటిమి. మానూతన సంసారపు యేర్పాటుల నాలోచించుకొనుటకు మాకదియె సమయము. అయినను నాకష్టములేమియు బాధయనుపించలేదు.

వెస్లీ జీతము చాలాతక్కువ. దానితో సంసారము నడపుట మిక్కిలి కష్టముగనుండెను. అయినను నాధైర్యము మాత్రము తగ్గలేదు. వివాహమునకు పూర్వము కాలిజోడునైనఁ దొడుగనేరని నేను వివాహమైన వెనువెంటనే యిల్లూడ్చుట మొదలు వంటపెట్టులవరకు సర్వ గృహకృత్యముల నిర్వహించుకొనవలసివచ్చెను.

ఈపనులన్నియు నాకొక్క రోజులో నెట్లు రాగలవు? ఓపికతో నేర్చుకొనుచుండినను గష్టముగనె తోచుచుండెను. చేఁజేతులఁ దెచ్చుకొంటిని గావున “కక్కుయు బెక్కుయు” మనకుండ నేర్చుకొనుచుంటిని. దైవవశమున చేసిన ప్రయత్నములు చాలవరకు సఫలములగుచుండుట వలన కొంత ఉత్సాహమున నుండెడిది. అదియునుఁగాక నెడ్డు చాల చురుకైనవాఁడు. నాకీపనులన్నిటియందును దోడ్పడుచు నోపికతో వాటినన్నిటి నాకు నేర్పుచుండెడివాఁడు.

ఎప్పుడేపనిపాడయినను మాకు విచారము లేకుండెడిది. తెలిసియో తెలియకనో నేనెప్పుడేపదార్థమును పాడుచేసినను నన్ను నొచ్చుకొనెడి వాడను కాను. ఆపదార్థములను వాటనే సమీపమునందలి భోజన శాలలో కొని తెచ్చుచుండెడివాడను. అందులకగు వెచ్చము నానురు చటివారము ఆయవ్యయములు దెటులనో సర్దిపెట్టుచుండెడిదానను. ఏది యెట్లున్నను మాచిన్న గృహము, దానియందలి వస్తువులన్నియు నెల్లప్పుడును పరిశుభ్రముగ నుండెడివి. చావడిలో చెత్తచేరుటయో, పచ్చాటగిన్నెల నాపూటవరకు కడుగుకొనకుండుటయో నెప్పుడైన సంభవించునెడల ఆ వ మేనాటకముతో సినిమాకో పోవుటవలన సంభవించియుండునే గాని పరిశుద్ధత యువలన మాత్రము కాదు.

నూతనవధూవరుల నూతన సంసారమునం దెన్ని లోపము లుండవు ? ఉన్నను, వారి యన్యోన్యప్రేమాంబుధి నవి మునిగిపోవక నెట్లు నిలువ గలవు ? ఆ ప్రేమ, ఆసంతోషము, ఆయన్యోన్యానురాగాలాపములు నెంత వినోదకరములుగ నుండునో అనుభవముచే గ్రహింపవలయునే గాని మాటలతో నెటు వర్ణింపగలము ?

మాసంసారము చాలవర కరువుబేరము మీదనే నడచుచుండెను. ఇదివరకెట్టి సంసారసరళియు నెఱుగని నాకట్టిసంసారము లభించినందులకు అప్పుడప్పు డలజడి కలుగుచుండెడిది. ఇంటిపనులన్నిటిని చేసికొనుట కష్టముగ నుండెడిది. పనిమనిషిని పెట్టుకొనుటకు డబ్బు లేకుండెడిది. ఎప్పుడైన పని మిక్కుటముగ నుండునపుడు రెండుమూడు రోజుల కూలి కెవరినైన మాట్లాడుచు కాలక్షేపము చేయుచుండెడి దానను.

పిమ్మట కంటేటిలో నొక పూలవర్తకుని మేడపై నే మద్దెకుండెడి వారము. తాతలనాటి స్వంతభవనమున మేడమీదికాలు క్రిందపెట్ట నవసరములేకయె యడిగిన తక్షణము తనకు కావలయునది యెల్ల

తెప్పించుకొనుచు నత్యంతవిధేయముతో నున్న నాన్నగారిని తరచుగ నేను తలచుకొనుచుండుటలో నాశ్చర్యములేదు. కాని నాపై నతని కెట్లు కోపము తగ్గలేదో నాకుగూడ నతనిపై నటులనే కోపము తగ్గలేదు. ప్రేమించి పెండ్లియాడిన ప్రియభర్తతో నేనెంత యుల్లాసముగ కాలక్షేపము చేయుచున్నదియు నతడొకసారి చూచునెడల నతని మనస్తాపము చాలవరకు తగ్గియుండెడిది. కాని నాన్నగారి స్వభావము నేనెఱుగనిదికాదు. సాహసబుద్ధినై నేనుపేక్షించి విడచిన లారెన్సు డ్యూకునకత డింకొకరితను వివాహము చేసియుండునని నేననుకొంటిని. కాని ఆవిభవము లెన్నిటిని విడచినను నాకందువలన నెట్టివిచారము కలుగలేదనియు, నాజీవితము సాహసకృత్యసమన్వితమయ్యు, మనోహరసౌఖ్యసంధాయకముగూడ నగునని నాన్నగారు గ్రహించిన బాగుండెడిదని తలంచుచుండెడిదానను.

ఇట్లత్యంతసంతోషసంరంభముతో నొక సంవత్సరము గడపితిమి. అంతట నొకనాటి యుదయమెంతయో దిగులుపడి లేచితిని. అదివరకపరిమితానందముతో గడపుకొనుచుండిన మాచిన్ని సంసారసుఖము లానాటితో నాకస్మికముగ నడుగంటిపోవు సూచనలఁ గాంచి నేనెంతేనియు భయకంపితనైతిని.

3

సుమారు రెండువారములనుండి నెడ్డు శరీరస్థితి బాగులేకుండెను. కొంతవఱకు నతఁడు బాధపడుచుండెను. దానికితోడు ఏదియో మనోవేదనకూడ నున్నట్లుండెను. దానికేమి కారణమని నేనెన్నిమారులు గ్రుచ్చిగ్రుచ్చి యడిగినను ప్రత్యుత్తరము లేకుండెను. పూర్వమువలె నతడంత యుత్సాహముతో మాట్లాడకుండెను. అదివరకు నాయెడ నుండిన హావభావచేష్టలు మారిపోయెను. అట్లని నాయందలి దయాదాక్షిణ్యములకుగాని, ప్రేమాభిమానములకుగాని లోపము గలిగిన

దని యెంచరాదు. అవి మరింత హెచ్చినవని కూడ చెప్పవచ్చును. నావలన పొందనెంచిన దేదియో లభ్యమానముగాక నతఁడాశాభంగ మొందినట్లు నేను గ్రహింపగలిగితిని.

ఒకనాడాతఁడు చాల తక్కువగ భుజించి, కొన్ని వంటకముల నటులనె విడచి లేచెను. అదిచూచి "ఆకలి చాల మందముగా నున్నట్లున్నది, భోజనమేమియు బాగులే"దని నే నంటిని. అందుపై నతఁడాత్రముతో నావైపు చూచుచు, "అవును, తగినమందు కావలె" ననెను.

"అట్లయిన నేల ఆలస్యము? వెంటనే తగినమందు తీసికొనరాదా?" అని నేనంటిని.

"నిజమే. నాకు కావలసిన మందుఖరీదెంతయో యుండదు. రెండు వందల సవరనులు మాత్రమె. నాకిప్పటిస్థితిలో నామాత్రపుసొమ్ము దొరకెనా!—"

"రెండువందలే!" అని నే నాశ్చర్యవివశనై యడిగితిని.

"అవును రెండువందలు మాత్రమె. ఆరెండువంద లెంతగారడీనైన చేయగలవు. ఆమాత్రము ప్రస్తుతవ్యవహారమునకు చాలును. అటుపై నంతయు మనమనుకొనునట్లు జరుగును. ప్రపంచమంతట నెక్కడ జూచినను లక్షలకొలదిగ ధనము ప్రవహించుచున్నపుడు మన కీ మాత్రమైన లభింపకుండుటఁ జూచి నాకు మతిపోవుచున్న ట్లున్నది."

"ప్రపంచమం దెంత సొమ్మున్న మన కెందులకు? మనకున్న దేదో మనకు చాలును లెండు. దీనితో మనమెంత హాయిగనైనను కాలక్షేపము చేయనచ్చును. నా కింకొక చిల్లిగవ్వయైన నవసరములేదు."

"నీ వన్నదంతయు నిజమె! లోర్నా! నీవే నా బంగారుగనివి. నీ వంటి సాధుశీలను వరింపగల భాగ్యమబ్బిన నాకు వేరుభాగ్యము లేల; నా నిజుపేదఱికపు స్థితిలో నీ వెట్లెన్ని యిబ్బందుల కోర్చు

చుంటినో నాకు తెలియకున్నది......అయ్యో! లోర్నా! అమాయ
కురాలా! నా యూహ లెట్లున్నవో నీ కేమియు తెలియకున్నవి. నేను
చెప్పవలసిన వీలులేదు ఏమిచేయను? రేపుదయము తెల్లవారుసరికి
నాకు రెండువందల సవరనులు కావలయును. లేదా—" అని నిట్టూ
ర్పుపుచ్చుచు నతఁడూరకుండెను.

"ఏదైన ఋణము తీర్చవలసియున్నదా?" అని నే నాశ్చర్యము
తో నడిగితిని.

"అవును. ఋణమనినను సరియె. మరియేమనినను సరియె. కాని
నాకా సొమ్ము మాత్రము కావలసినమాట వాస్తవము." అనుచు
నొక సిగరెట్టును వెలిగించుచు నతఁడు, "లోర్నా! ప్రాణప్రియా!
దుస్సాధ్యమైన పని నొకదాని నిపుడు చేయవలసి వచ్చినది. న
న్నుద్వాహమైనదాదిగ నాగురించి నీ వనుభవించుచున్న బాధల కల
విమె లేకున్నది. వాటిలో నీ విపుడు చేయవలసినది యొక లెక్కలో
నిదికాదు. కష్టమని యెంచక, ఎట్లయిన మీ నాన్నగారి నడిగి మన
కా మాత్రము సొమ్ము ఋణముగ నిమ్మని యడుగగలవా? ఎంతయో
యైన మూడునాలుగు మాసముల కధికము కాదు తీర్చివేయుటకు."
అనుచు మిగుల కష్టముపై నడుగలేక, నడుగలేక నడిగెను.

ఎట్లడిగిన నేమి? నా వలన సాధ్యముకాని పని నన్నతఁడు చేయఁ
గోరెను. తన కెంతమిక్కుటముగ నున్నను, ఎన్నియిబ్బందులు వచ్చి
నను, నా స్థితిగతులప్పటి నెఱిఁగియూడ నన్నికోరక నితఁడెట్లడుగ గలిగె
నని నే నాశ్చర్యమొందితిని. ఏమిచెప్పుటకును దోచక చివరకిట్లంటిని.

"నెష్టూ! నీతో నే నెన్నియిక్కట్టులనైన నిర్విచారముగా భరింపఁ
గలను. ఎన్ని బాధలనైన బొందగలను. కాని ఈపనిని మాత్రము
చేయఁజాలను. నన్నిందపవలయును. మన యింటియందున్న వస్తువుల
నమ్మివేసియైన—"

"అయ్యో వెఱ్ఱిదానా! వాటిలో విలువగలవన్నియు నాపుట్టినింటనుండి తెచ్చినవియె. తక్కినవాని నమ్మినను నొక చిల్లిగవ్వయైన రాదు."

"మూడునాలుగు మాసములే యైనయెడల నేదియో విధముగ నిబ్బందిపడి గడపికొందము. ఇంతలోనే అప్పులవారు తొందరపడుదురా? వారికి మాత్రము దయయుండదా?"

"అయ్యో లోకజ్ఞానము లేదు! యేమిచేయుదును? నీకు తెలియదు. తెలియునట్లు వివరించి నేను చెప్పకూడదు. కాని నీ వేమియు నలజడి పొందకుము. నీవు చెప్పినదంతయు నిజము నిన్నింతమాత్రము నిందింపను సరికదా నీ యాత్మగౌరవాభిలాష నాకు నచ్చినది......" అనుచు నతఁడు పడకగదిలోని కరిగెను.

నా కేమియుఁ దోచక నాతురతతో దిగులుపడుచుంటిని. మా చిన్న సంసారమున కింత తొందరగ నింతసొమ్ముల కావలసివచ్చెనా? మా నూతన దాంపత్య సుఖమున కంతరాయముఁ గలిగించుట కెవ్వ డేమి దాపరించినది? అని నేను పలువిధములు విచారింపఁజొచ్చితిని. ఆయన యేమి సంపాదించుచున్నాడో, ఏమి వెచ్చించుచున్నాడో యది యెంతయు నే నెఱుగనిది కాదు. ఈ స్వల్పాదాయమున కొక్కసారిగ నింతే వ్యయమేల కావలసివచ్చెను? నిజముగ నితని కిప్పుడింత సొమ్ము కావలసి యుండునెడల నితఁడు జూదమాడుటయో మరి యే దుర్వ్యయము నకైన లోనగుటయో జరిగియుండవలయును. జూదమాడుటకైన నింత సొమ్మొక్కసారిగ నోడుట సంభవింపదు. అందువలన నీ యాపద జూదమాడుటవలన నుంచుకొనిరాలేదు. ఇంత స్వల్పజీతము నందున్న నెడ్డువంటి సత్శీలసంపన్నుడు జూదమాడునా? కాదు కాదు. ఇది జూదమాడుటవలన వచ్చిన ప్రమాదముకాదు. ఏదైన వ్యవహారసంబంధమైన దగునెడల నతఁడిదివరకే నాతోఁ జెప్పియుండును.

ఈ విధముగ లేనిపోని యూహాలతో నా దినమంతయు గడచినది

ప్రతిదినముకంటె ముందుగలేచి నెడ్డు ఒంటరిగ విహారమున కరిగెను. మధ్యాహ్నము భోజనసమయమున నే నాపుకోనజాలక మా నాన్న గారికి నా వివాహ మిష్టములేకపోవుటయు, అందువలన నతనికి నాపై కోపము వచ్చుటను గూర్చియు, నా నిస్సహాయస్థితిని గూర్చియు తెలుపుచు ఈ విపత్సమయమునం దెట్టి సహాయమును చేయజాలమికి మనస్తాపమును వెల్లడించితిని. నామాటలు వినిపించికొననిరీతి నతఁడు మాటలధోరణిని మరల్చి వేరుప్రసంగములోనికి త్రిప్పివేసెను. భోజ నము చేయుచున్నంతసేపు నతఁ డేవియో యాలోచనల నొనరించు కొనుచు ఖిన్నుఁడుగఁ గన్పించెను. అతఁడెంత ఖిన్నుఁడుగ నున్నను నేసీ విషయములో నతని కెట్టిసహాయమును జేయలేకుండుటయె గాక అట్టి ప్రయత్న మేమాత్ర మొనరించినను మరియెన్నఁడును తలయెత్తుకొనఁలే నట్లు నాన్నగారు అవమానింతురని నే నెఱుఁగుదును. అందువలన నేమి చేయుటకును దోచక నూరకుంటిని.

నెడ్డు కచేరి కరుగు వేళయైనది. అందువలన నతఁడరిగెను. రాత్రి యంతయు నేమియుఁదోచక దిగులొందుచు మన స్సనేకవిధముల బాధ నొందుచుండ నేడ్చుచు గూర్చుంటిని.

ఉదయ మూడు గంటలయ్యెను. చీకటి యింకను దట్టముగ నుండెను. తలుపునెవరో పెక్కుసారులు తట్టినట్లు చప్పుడుకాగా నప్పుడే పట్టిన కలఁత నిద్రనుండి త్రుళ్లిపడిలేచి దారిలోని వస్తువుల నాచీకటిలోఁ దన్నుకొనుచుఁ బోయి తలుపు తెరచితిని. ఏమి జరిగిపోయినదోయని మన మాందోళన పడుచుండెను. ఏదియో విపరీతము జరిగిపోయినదని యంతరాత్మ చెప్పుచుండెను. తలుపు తీయగనె యమదూతలవలె నిద్దఱు రక్షకభటులు గుమ్మములో నిలచియుండిరి. వారినిఁ జూడగనె గుండియలు ఝల్లుమని మేనెల్లఁ గంపింపసాగెను. హడలిపోయి లోని కరిగి విద్యుచ్ఛక్తి మీటనొక్కి దీపమును వెలిగించితిని. వెంటనే వారు

లోనికేతెంచిరి. నాకేపనిమిత్తము వచ్చిరో? కారణమని నేనెట్లు చెప్ప గలను?

"భేజు గారిల్లిదియేనా?" అని వారిలో నొకఁ డడిగెను.

"అవును. నేనతని భార్యను. ఏమి జరిగిపోయినది?" అని వారెందుకు వచ్చిరో, నేనెట్లు సహాయపడవలయునో ఆలోచింపకయె ప్రశ్నించితిని.

"ఏమియును జరిగిపోలేదు. భయపడకుము. మీ భర్తగారింటి యొద్దనే యున్నారా?"

"లేరు. ఉదయము పన్నెండుగంటలవరకింటికి రాలేదు. మీరిక్కడి కేలవచ్చినారో వెంటనే దయయుంచి చెప్పెదరా?"

నా మాటల నాలించి వారొకరి ముఖము నొకరుఁ జూచుకొనిరి. నేనేమైన తెలివితక్కువగ మాట్లాడితినేమో? అందువలన వారికేమైన అనుమానము కలిగినదేమోయని నేనపుడు శంకించితిని. కాని వారి మాటలలోని యర్థమును మాత్రము గ్రహింపలేకుంటిని. కొంతసేపటికి వారిలోని భటుండొకడు నాకిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

"మీ అన్నగారైన డ్యాకు గారికి గొప్ప ప్రమాదము సంభవించినది—"

"ఆఁ! మా అన్నగారికే?"

"అవునమ్మా, మీ అన్నగారికే! సుమారు నాలుగైదు గంటల క్రిందట వారి యింటిముందొకఁ డొంగ ప్రవేశించి నిద్రలోనున్న డ్యాకు గారిని లేపెను. పిమ్మట వారికేదియో మాటపై మాటవచ్చి కలహించుటలో నదును చూచుకొని వాఁడు డ్యాకుగారిని తుపాకితోఁ గాల్చెను. డ్యాకుగారి కందువలన గాఢముగు దెబ్బతగిలెను. బ్రతుకుట దుర్లభమని తోచుచున్నది. మీకాసంగతి చాలా దుఃఖముఁ గలిగించునని తెలసినను కడుపునఁ బుట్టినవారు గదాయని చెప్పితిమి."

అనుచు నతఁడు నాముఖము నొకసారి దిలకించి నేనేమియు మాట్లా

డనేరకుండుటనుఁ గాంచి మరల నిట్లు పలికెను.

"ఆ దబ్బర బాటలో నాతుంటరి తనకోటు విడచి పారిపోయెను. ఆకోటు జేబులలోని కాగితములనుబట్టి అతఁడు మీ భర్తగారి డైవరని తెలియుచున్నది."

నాగుండెలలో పెద్దరాయి పడినట్లయ్యెను. కాళ్లు చేతులు చల్లబడినవి. నోటమాట వచ్చుటయె కష్టమయ్యెను. చివరకెట్లనో ధైర్యమవలంబించి, "మీ నేరారోపణము సరియైనదికాదు. నాభర్త స్మిత్ డైకీ హాంకేలులో పనిచేయుచున్నాడు ఆయనను చూడవలయునని మీకుద్దేశ్యమున్నయెడల మీరచటికి పోవచ్చును. మీరేగిన నతఁడచట పనిచేసికొనుచుండును." అని పలికితిని.

నే చెప్పినది సరికాదనునట్లు పెదవి విరచుచు నాతో మాట్లాడుచుండిన భటుఁడు మరల నిట్లు పలికెను.

"సర్ మార్టిను గారి మనిషి మాకీ సంగతిఁ గూడఁ జెప్పెను. వెంటనే మేమచటి కరిగితిమి. మీ భర్తగారచట నెప్పుడు నేపనిని జేయలేదని వారు చెప్పిరి."

౪

"ఇంతకంటె నసందిగ్ధ్వపుమాట మరియొకటి యుండఁబోదు." అని యాశ్చర్యముతోఁ బలికి యూరకుంటిని. గట్టిగ వాదించుటకు నామాట నిలువదేమోయని నాకె యనుమానముఁ గలిగెను. తానచట పనిచేయుచున్నట్లు నాభర్త చెప్పగా వినుటయేగాని నేనెప్పుడచటి కరుగలేదు. అతఁడచట పనిచేయుచున్నట్లు మరియొక నిదర్శనమేదియు లేదు. నిన్న నెడ్డు నాతోనాడిన మాట కనుకూలముగనున్న నేటి యుపద్రవము నామతి నంతటిని బూర్తిగఁ గలంచెను. ఏమి మాట్లాడిన నేమి తప్పోయని నేనేమియుఁ బలుకఁజాలకుంటిని.

"సాధారణముగా మీభర్తగారెప్పుడింటికి వచ్చెదరు?"

"ఉదయము తొమ్మిది గంటలకు"

"ప్రతిదిన మదేవేళకు వచ్చుచుందురా?"

"తప్పకుండ నదే వేళకు వచ్చుచుందురు."

"నేడుకూడ నట్లె వచ్చెదరా?"

"తప్పకుండ వచ్చెదరు."

"రాకేమో యనుకొనుటకు వీలున్నదా?"

"ఎట్టి సందేహమును లేదు. తప్పకుండ వచ్చెదరు. మీకేదియో పొరపాటుపడి యుండవలయును. నాభర్త వచ్చినపిమ్మట నది విశదము కాఁగలదు. మీరుచెప్పిన ఆకోటు——"

"అవునమ్మా! నిజమే! ఆకోటు మీభర్తగారిది కాకపోవచ్చును. మీరు తిరిగి యింటికి వచ్చువరకు మావాడిచ్చటనే యుండును. మీరొక్కపర్యాయము నాతో వచ్చి, ఆకోటుఁ జూచి వారిదైనది, కానిది కొంచెము చెప్పగలరా?"

ఆ ప్రశ్నకేమి ప్రత్యుత్తరమిచ్చుటకును నాకు దోచకుండెను. రమ్మని నిర్బంధించుటకు వారి కధికారమున్నదేమో? ఉండునెడల రానని చెప్పుటవలన నేమిప్రయోజనము? ఇంతకును నేను చిన్నదానను. ఇట్టి కష్టముల నెన్నడు ననుభవింపలేదు. అందువలన తలవని తలంపుగ వచ్చిన ఈ విపత్తునకు మన మలఁజడినొందుటయు, దౌడలలోనుండి కంపమెత్తుటయు, అమితభయమునఁ బడ్లు చఱచుకొని పోవుటయు జరిగెనని చెప్పుకొనుటకు నేనేల బిడియ మొందవలయును?

పోలీసుస్టేషనున కరుగుట కింకొక పట్టు కట్టుకొనబోవునప్పుడు గుండెలలోనుండి వెచ్చని పొగలువచ్చి యొడలంతయు గడగడ వణక నారంభించెను. ఉపాయాంతరమేదియుఁ దోచక వెంటనే రక్షకభటునివెంటఁ బయనమైతిని. అప్పుడే తెల్లవారుటవలన చలి విశేషముగ నుండెను.

నగరమంతటను పొగమంచు విశేషముగ నల్లుకొనియుండెను. అప్పటి నాయాందోళనావస్థయందు దక్షిణ ప్రయాణ మెట్లు జరిగెనో నేను గమనింప నవసరములేదు. లండనునగరమంత హేయకరముగను, దుర్భరముగను నాకంతకుముం దెన్నడుం దోచలేదు. చిన్ననాటనుండియు పుట్టి పెరిగిన ఈనగరమె నాయందింత క్రౌర్యము వహించునని నేనెన్నడనుకొనలేదు.

*　　*　　*　　*　　*

ఆకోటు నాదె! సంశయములేదు. ఎంతయు పరిశీలించి చూచితిని కాని యెట్టి సందేహమునకుం గారణములేకుండెను. ఆజేబులలో నుండిన ఉత్తరముల పెట్టెయును, విజిటింగుకార్డులుగూడ నట్లనె. దానియం దున్న తాళముచెవుల గుత్తియును, "జుమ్మా"యను పూరు తాళముల చెవిని నేనిదివరకుం జూడలేదు. అందువలన నవి తప్ప తక్కినవన్నియు నాభర్తవే యని నేనొప్పుకొంటిని

అప్పటికప్పుడె నాకు నీరసముగ నున్నట్లుం దోచెను. స్టేషనుయజమానురా లొక కప్పు తేనీటిని తెచ్చియిచ్చెను. దానిని త్రాగి కొంత నేదదేఱి యచటి బల్లపై గూర్చుంటిని. అయిన నేనచట లేనట్లు భావించి యచటి రక్షకభటు లిరువురిట్లు మాట్లాడుకొనిరి.

"ఆ సంగతి ఆమె కేమియుం దెలియనట్లున్నది."

"అవును పాపము. దుర్మార్గుం డామెను మోసగించినట్లున్నది"

"జాన్సనూ! వ్రేలిముద్రలను గుర్తింపం జేసితివా?" అని లోపలి యుద్యోగి యడిగెను.

"చిత్తము చేసితినండి" యని వారిలో పొట్టియువకుఁడు ప్రత్యుత్తర మిచ్చెను.

లోపలి సార్జెంటు తొందరగ నీవలి కరుదెంచి, "ఎవరు" అని యడిగెను.

"మరియెవరు? వింతపురుషుఁడె! ఇప్పటికప్పుడె మఱియొక తావు

చేరుకొనియుండును.

"సంటయింటికుం దేలు మామాకింతదూరము పోగలందు లెమ్మ?" అనుచు సార్జెంటు నిర్లక్ష్యమును విజయగర్వమును సూచించుచు చిరునగవుం దొలకరించెను.

నాతో నెవరును మాట్లాడకుండుటం బట్టి చూడ నా పని పూర్తియైనట్లు నాకుం దోచెను. నా యిష్టము వచ్చినచోటున కరుగవచ్చును. నాని అయాచితముగ లభించిన ఈ స్వాతంత్ర్యముతో నాకెట్టి ప్రయోజనమును గన్పించదాయెను. ఇంటికరుగునెడల నింకెవరు వచ్చి యే మడిగెదరో యని భయముం గలుగుచుండెను. స్ప్రింగ్ఫైల్డ్ హోటేలున కరిగి నెడ్డు పోలీసువారికిం జిక్కకుండ హెచ్చరించవలయునని యనుకొంటిని. కాని యతండచట లేడని పోలీసువారు చెప్పిన సంగతి జ్ఞాపకము వచ్చెను. ఇక నెచటి కేగుదమన్నను గూఢచారులు నన్ననుసరింతురు. పాపమును వెంటం బెట్టుకొనునట్లు వీరిని వెంటంబెట్టుకొని యెచటికి కరుగుటకును నాకిష్టము లేకుండెను.

ఇట్లేమి చేయుటకును దోచక విచారించుచుండగా మరణవేదన నొందుచున్న నాన్నగారి నొక్కమారు చూడవలయునని బుద్ధిపుట్టెను. ఆ చెంత నిలిచియున్న రక్షకభటు నొకనిం బిలచి గుఱ్ఱపుబండి నొకదానిం దెమ్మంటిని. బండివచ్చిన వెంటనే దాని నారోహించి పుట్టింటికిం బయనమైతిని.

మా యింటిముంగిట నొకవైద్యుని మోటారు వేచియుండెను. నట్టింటిలో నొక రక్షకభటుండు పచారుచేయుచుండెను. ఈ విషమస్థితిలో నే నిట్టి దీనభావముతో నచటి కరిగినందులకు నాకే కష్టముగం దోచెను. ఇంటిలోనున్న విద్యుద్దీపము లన్నియుం బ్రకాశమానముగ వెలుగుచుండెను. "ఏడ్పోఘారము" కంపు గృహమంతట వ్యాపించుండెను. అచటనున్న దాసి కొత్తది. నా పేరు చెప్పుసరికి [illegible]

మానురాణిని దెచ్చుకొనని లోనికరిగెను. ఆ మనుష్యురాలు గూడ క్రొత్తదియె. ఆమెపేరు "ఫ్రాన్సిస్" అట. కొన్ని నిముసాంతరములు వేచియుండిన పిమ్మట నామె మెల్లగ వచ్చి, గద్గదించియు వినఁబడని కంఠస్వరముతో, "మీ పేరు భేజుగారా?" అని యడిగెను.

అవు నను నట్లు తలనూపగా, "సర్ మార్టినుగారి కుమార్తెలా?" అని యడిగెను.

"అవు నను నట్లు మరలఁ దలనూపి, మా నాన్నగారి నెట్లున్నారో చూడవచ్చితిని" అంటిని.

"వారిస్థితి చాల అపాయకరముగనె యున్నది. కాని బ్రదుకవచ్చు నేమో యని వైద్యుఁడనుచున్నాఁడు." అనుచు నామె నా ముఖము నిదానించి చూచెను. ఆ ముఖవైఖరి శత్రుత్వమునుఁ గాని మిత్రత్వమునుఁ గాని సూచింపకుండెను. ఏమి మాట్లాడుటకును దోచక నే నిట్లు పలికితిని.

"పోలీసువారు నన్నుఁ జూడవచ్చిరి. నా భర్త—నా భర్తకు—ఈ విషయములో—కొంత—కొంత సరకేమైన—"

"నిజమే కాని యిందునుగూర్చి నే నిప్పుడేమియుఁ జెప్పజాలను, మీ రొకవేళ వచ్చునెడలఁ దనసమీపమునకైన రానీయవలదని డ్యా కుగా నాజ్ఞాపించిరి. ఆయన మనసున కేదియో కష్టముగఁ దోచినట్లున్నది. అని నాముఖముఁ దేఱిపాఱఁజూచుచు, అదిగో మీకుఁగూడఁ దెలియునట్లున్నది. అందువలన నేనిపుడేమి చేయుటకు నవకాశములేదు. మీతో నింత కఠినముగ మాట్లాడవలసి వచ్చినందులకు నా కెంతయో విచారముగ నున్నది. కాని—"

ఆమె వాక్యమును ముగింపకనె యూరకుండెను. అయినను దాని యర్థము నాకు బోధపడినది. కనులఁ గ్రమ్ము నశ్రుకణములు నేల రాలకుండుట కూపిరి బిగియఁబట్టి పెదవులఁ గొఱకికొనుచు మఱియొక

మైనట్లయ్యెను.

"నా పెనిమిటి——"

"లేదమ్మా! యింకను రాలేదు! మరి రాడనుకొనియెదను."

తొమ్మిదిగంటలు దాటినవి. వేళ యతిక్రమించుచుండెను. నెడ్డు వచ్చుజాడఁ గానరాకున్నది. రక్షకభటులు చెప్పినదే నిజమైనట్లున్నది. నెడ్డు ఎప్పటికిని రాకుండెను. నా కేమియుఁ దోచకుండెను కాలము నెట్టులనో వెళ్ళబుచ్చుటకును, మతి చెడకుండుటకును, దిన కృత్యములలోఁ బడి ప్రస్తుతవిషాదమును మరువ ప్రయత్నించితిని. కాని గుమ్మములో రక్షకభటుడున్న సంగతి అనుక్షణము జ్ఞాపకము వచ్చుచు మనసు దిగులు పడుచుండెను.

పదిగంటల పదినిమిషములకు పూలవర్తకుని కుమార్తె పెరటివైపునున్న మెట్లనెక్కి పరువెత్తుకొని వచ్చెను. వారిఫోనులో నెడ్డు నన్ను పిలచెననియు, నా కొఱకచటనే వేచియున్నాడనియు నామె చెప్పెను.

X

మాయింట టెలిఫోను నుంచుకొనుటకు డబ్బులేకుండుటవలన మాయింటి యజమాని ఫోను నుపయోగించుకొనుచుంటిమి. పాపము మాకెత డెప్పుడు నభ్యంతరము చెప్పలేదు. ఈ శుభవర్తమానము దెచ్చిన పిల్ల ననేకవిధముల నాశీర్వదించుచు పెరటిదారిని నామె వెంట నరిగితిని.

ఫోనులో మాట్లాడుచున్న ఆకంఠస్వర మెవరిది? నెడ్డుదేయైనను చాల దూరమునుండి మాట్లాడుచుండుటవలన గుర్తించుటకు చాల కష్టముగ నుండెను.

"నీవేనా లోర్నా! అయ్యో! నీవు చెప్పుచుండేమియు వినిపించకున్నది. ఏమిచేయుదును? పోనిమ్మా నేను చెప్పునదియైన వినుము. యజమానులీరోజు పనిమీద నన్ను దేశాంతరము పొమ్మనిరి. ఇంటికి

వచ్చుట్కైన వ్యవధిలేసందుల కెంతేయు విచారముగ నున్నది....ఆ! ఏమనుచున్నావు?

నానోటవచ్చు ప్రతిమాట ఇతరులు వినుచుండురనియు, వారందుల కేమైన సంశయింపవచ్చుననియు, కావున జాగ్రత్తగ మాట్లాడవలయు ననియు జ్ఞాపకముంచుకొనియె మాట్లాడ నారంభించితిని. కాని ఆతొం దరలో నిట్లంటిని.

"నెడ్డూ! నాకంతేయు తెలిసిపోయినది. మరి దాచిన లాభములేదు. వారిక్కడికి వచ్చిరి. ఒకడింక నిచటనే యున్నాడు. నీవిట్టి యకార్య కరణము నెట్లొనర్చితివో తెలియకున్నది.

నెడ్డు కంఠస్వరము మరింత దూరమున కరుగుచున్నట్లుండెను. "నేను మరల వచ్చునప్పు డంతయు దెలియపరచెదను లెమ్ము. నీవేమియు బెంగపెట్టుకొనకుము. ఇపు డిచట నొకడున్నాడని చెప్పితివే? అతడెవరు?

"నిన్ను చూడవచ్చిన వారిలో నొకడు" అని మాటలధోరణిని బట్టి సంగతి సందర్భముల నూహించుకొనవచ్చునని పలికితిని.

"ఎవరైన నెందుకు వత్తురు? అట్లింత మాత్రము జరుగదు"

"ఎందుకు జరుగదు? మీ కోటునచట మరచితిరి. నాన్నగారు బ్రతుకరేమోయని వారనుచున్నారు." అని నాకన్ని సంగతులు తెల సిపోయినవని గ్రహించుకొనునట్లు పలికితిని.

"నీవు చెప్పునదేమియు వినపించకున్నది ..."

"వేళ అయిపోయినది, మరి రెండు నిముషములలో సంభాషణ ముగించవలయును." అను టెలిఫోను ఉద్యోగి లేచుధ్వని వినవచ్చెను. తరువాత నేమిమాట్లాడుటకు నేమియు తోచకుండెను.

చెప్పలేనంత బాధతో నాదినమెట్లనో గడచిపోయెను. పిమ్మట మరియొకటి గడచెను. ఇంకొకటిగూడ గడచెను. కాని నెడ్డు జాడ మాత్రము కనుపించకుండెను. బ్రదుకక మాననని భీష్మించుకొనినట్లు

నాన్నగారి శరీరస్థితి రోజునకు నయమగుచుండెను. అసని నెవరో తుంటరులు తుపాకితో గాల్చిరని పత్రికలన్నియు నట్టహాసముగ ప్రకటించినవి. కాని వాటి ధర్మమాయని నెడ్డు పేరునుగాని సంబంధమును గాని ఏ పత్రికయు ప్రకటింపలేదు.

గతసంవత్సర మంతయు నాజీవితము నెడ్డుతో నొంటరిగ గడచిపోయెను. పూర్వస్నేహితులందఱు నెచటికో తొలగిరి. వారు ధనవంతులు. వారితో సహవాసము చేయుట కిప్పటి నాస్థితి యసందర్భముగ నుండెను. అందువలన సీవిశాల ప్రపంచమంతట నేనిప్డు డేకాకినై తిరుగవలసివచ్చెను. నాయెడ దంతము చెప్పుకొనుటకుగాని, విచారము మానుమని యూరార్చుటకుగాని ఎవ్వరును గాన రాకుండిరి. నెడ్డు యొద్ద నుండియొక యుత్తరముగాని, వర్తమానముగాని లేకుండెను. క్రూరము, దయావిహీనమునగు మూకీభావముతప్ప వేరేమియు గన్పింపకుండెను.

చౌర్యవృత్తినవలంబించి నెడ్డు జీవించుచున్నట్లు పోలీసువా రెంచుచున్నారు. అత డిదివరకు చేసిన దొంగతనము లెవరుచేసినదియు గుర్తింపజాలక నతనికి "వింత పురుషు"డని వారు పేరుపెట్టిరి. ఇట్టి యసందర్భపు జీవనోపాధిగల పురుషు డొక సంవత్సర మొకే గృహము నందింత కాలమెట్లు నివసింపగలిగెనో తెలియకున్నది. వారి ధర్మమాయని పోలీసువారు నాకుమాత్ర మెట్టియుపచారమును చేయలేదు. నాయం దతిదయతో ప్రవర్తించుచుండిరి. ఆమర్దినములలో వారే నాకు హితులు నాప్తులుకూడ నగుచుండిరి. మా రెండుపొట్టల పోషించుటకే వింతపురుషు డీవింతమార్గ మవలంబించిన సంగతి నాకావంతయు తెలియదని వారు గ్రహించిరి.

ఆరీతి నిట్టియలజడితో నెట్లనో మూడువారములు గడచినవి. [illegible] తెచ్చిన కుర్చీ, మేజా మొదలుగాగల వస్తువులకు [illegible] వాయిదా ఆమరుచటిరోజున పడెను. సామాన్లయిన

చెల్లించక తీరదని బాకీదారు డుత్తరము వ్రాసెను. ఆబాకీ చెల్లించు టకుగాని, ఇంటి అద్దె చెల్లించుటకుగాని దినచర్య గడపికొనుటకుగాని చేత నేమియు లేకుండెను వర్తకునకు మరియొక నాలుగురోజులు వాయిదా వేసి ఉత్తరము వ్రాసితిని. ఆనాటికిగూడ డబ్బువచ్చు ఆశ లేకున్నను రేపటియిబ్బంది గడుపవలయునుగద! ఈరీతి నిట్లనుదినము విచారించుచు నింటియొద్దనె కూర్చుండుటవలన శరీరము కృశించు చుండుటనుగాంచి ఎన్నిదినములనుండియో మురికిపట్టియున్న యుడుపు లనె ధరించి పార్కునకు విహారార్థ మరిగితిని. ప్రస్తుత సంకటసమయము దాటునుపాయము నాలోచింపవలయునని నాయుద్దేశ్యము. నెస్తుప్రేమ నాకుండిన చాలును; ఆతడు న్యాయశీలుడైన కష్టజీవియను నమ్మక ముండిన జాలును. కట్టుబట్టల సొంపుయింపులతో నేమిపని అని నే నీసంవత్సరమునుండియు ననుకొనుచుంటిని. అప్పుడు నన్నవి బాధిం చకుండెడివి. కాని యిప్పుడు పరిస్థితులు మారినవి. ఎన్నిదినముల నుండియో మురికిపట్టి చివికి మాసిపోయియున్న బట్టలుగట్టి వీధిలోని కరుగుట కిపుడు కష్టము తోచుచున్నది. ఆబట్టలను చలువచేసి బాగు చేసినగాని ఆవలికరుగుటకు మన సంగీకరింపకుండెను. కాని బట్టలను చలువచేయుటకు ముందు విచారాందోళనాసంభ్రమ విభ్రమములతో దందహ్యమానమగుచున్న నాహృదయతాపముగూడ నించుక చల్ల పడవలయునుగద!

ఆదినము సూర్యుడు ప్రకాశమానముగ వెలుగుచుండెను. నేల రాలిన యాకులు లా సాయంకాలపు సూర్యకిరణముల సోకుడున బంగరు ఛాయ మెరయుచుండెను. పవమానసుతుడు పిల్లవాయువుల నతిమనో హరముగ వీచుచుండెను. మిగుల సన్నని వగుటవలన నాదుకూలములు నలుదిశల కెగయుచుండెను. అట్టి స్థితిలో నడివీధుల మనలుట యను చితముగ దోచి వెంటనే కిన్సింగుతోట కరిగితిని. మనను పరిపరివిధముల

పరుగులిడుటవలన కా న్లైటు పోవుచున్నదియు స్పృహలేకుండెను. ఆల్బర్టుమెమోరియలుహాలున కరుగుచున్నానని నా భావన. కాని మరి యొక మూల నున్న హైదుపార్కు నా కడ్డము వచ్చెను. ఆసమయమం తెటు పోయినను నాకొకటియె. కాని తలవని తలంపుగ నిట్లు మారు త్రోవ పట్టించుటలో భగవంతు డేమి యుద్దేశించెనో యని యనుకొను చుండగా మా పెదతండ్రి కుమారు డగు లారెన్సు డ్యూకు నా కెదు రయ్యెను. అతని నప్పుడు కలసికొనుట, చుక్కానిలేని నావవలె తిరుగు చుండిన నా కెంతేనియు మహోపకార మయ్యెను. ఏమార్పు వచ్చినను మంచిదే యనదగు స్థితిలో నిది చెడ్డదని యేల భావింపవలయును ?

"అయ్యో లోర్నా ! నీ వేనా ?" యని పలుకరించి యతడు నఖశిఖపర్యంతము నా మురికిబట్టలను నన్నును జూచి దౌర్భాగ్యస్థితి యందున్నట్లున్న దే ? యని ప్రశ్నించెను.

నాకా మాటలకు పట్టరాని కోపము వచ్చెను. వారికంటె కప్పుడు నే నెంత చుల్కనగ గనబడినను బెట్టువిడువక "అవును ఇప్పుడు నారో జులు కొంచెము వంకరగనున్నవి." అని పలికితిని.

"అది స్వయంకృతాపరాధమె ! నీ చేతులతో నీవు తెచ్చిపెట్టుకొం టివి. కూటికిని గుడ్డకును లేక వా డతిహీనముగ జీవించుచున్నా డని నాన్నగా రెఱుగుదురు. అందువలననే ఆయనకింత కోపము. సమ స్తైశ్వర్యముల ననుభవించుచుండిన సుందరాంగి నీరీతి నొక పాడు గుడిసెయందుంచుట కే మాత్ర మాత్మగౌరవముగలవాడైనను సాహ సించియుండడు. దౌర్భాగ్యుడు ! మామ గారు మంచికట్న మిత్తురని మాసవడి——"

"లారెన్సూ ! ఆ యుపన్యాసము కట్టిపెట్టి నా మాట వినుము. [illegible] తప్పిదములనుగాని, నా తప్పిదములను గాని ఎత్తిపెట్టుచుండగా [illegible] వేచినచటికి రాలేదు. అంతకంటె నీతో మాట్లాడ నుద్దే

శింపనులేదు." అనుచు వడివడి ముందున కరిగితిని. కాని లారెన్సు నన్నంతటితో విడువలేదు.

"నేనుగూడ నీతో మాట్లాడుటకు రాలేదు. తలవని తలంపుగ నిన్నిచట చూడడమైనది. అది నీకే మంచిది. లేకున్న నీవింత బాధ పడుచున్న సంగతి నాకు తెలియకుండెడిది. నీకిప్పటిలో డబ్బు అవసరము చాల హెచ్చుగ నున్నట్టున్నది. బెట్టుదనము మాని నే నిచ్చునదేమైన పుచ్చుకొనుము."

ఎందు కనునట్లు నే నతనివైపు చూచితిని. అంత నతడు నవ్వుచు, "ఒక్క నిమిషమాగుము. ఈ సిగరెట్టు వెలిగించుకొననిమ్ము" అనుచు సిగరెట్టును వెలిగించుకొని మరల నాముఖమువైపు నిదానించి చూచెను. "నీకేదో విధముగ నింతసొమ్ము ముట్టచెప్పవలయునని యున్నది. అన్యథా భావించనవసరము లేదు. నేను చెప్పునట్లు చేయునెడల నీ యంతట నీవే న్యాయముగ నెంతసొమ్మయిన నార్జింపగలవు."

౬

పరులెవరో నైనయెడల నేనీమాటల నప్పుడే పెడచెవిని పెట్టి యుందును. లారెన్సు నాకంత యిష్టుడు కాడనుమాట నిజమె. కాని నా ప్రస్తుతస్థితి యెట్లున్నది? చూడచుట్టమును మ్రొక్క దైవమును లేక ఏకాకినై రాత్రిం బవళ్లేమియు దోచక నిరంతరవిచారసాగరమున గుందుచుంటిని. తొందరపడి పెండ్లియాడుటవలన ద్వ్యాకుల పేరుప్రతిష్ఠలను మట్టిలో గలిపితినని నా మట్టునకు నాకే విదితమగుచుండెను. నా కుటుంబములోని వాడగుటయో గాక నా యందించుక కనికరమూని నాతో మాట్లాడుటకైన నంగీకరించిన దితడొక్కడే! అందువలన నతడిప్పుడు నా కిష్టుడు నాప్తుడు గూడ నయ్యెను. నాజీవితయాత్రకు వలయు వస్తుసామగ్రిని నేనే సమకూర్చుకొనవలయు అవసర మింతవరకు నా

డును తటస్థము కాలేదు. అందువలన నిపుడు చాల కష్టముగ నుండెను.

"న్యాయముగ నేమాత్రము ధనమార్జింపగల ఉపాయమున్నను నే నతిసంతోషపూర్వకముగ నీవు చెప్పినట్లు చేయగలను." అని లారెన్సునకు ప్రత్యుత్తర మిచ్చితిని.

"నీ వట్లు చేయగలవా యని నా సందేహము! అంతియె కాదు. నిన్నట్టిపనికి నియోగింపవచ్చునా యనిగూడ శంకించుచున్నాను. ఏది యెట్లున్నను మనమా సంగతులన్నిటి నెచటనో విపరముగ మాట్లాడుకొనవలయును వచ్చెదవా?"

అంత నిద్దరము గలసి లారెన్సు బస కరిగితిమి. సుఖాసీనులమైన వెంటనే వంటవాడు చేరియొక కప్పు తేనీరు తెచ్చియిచ్చెను.

మేము మాట్లాడనెంచిన విషయము విడచిపెట్టి లారెన్సు ఏదియో లోకాభిరామాయణము నేకరువు పెట్టుచుండెను. అందుల కించుక గినియుచు, "ఏది లారెన్సూ? కుప్పలు తెప్పలుగ ధనమార్జింపగల ఆయుపాయమేదియో చెప్పెదవా?" అని యడిగితిని.

వివిధాలంకారములతో, గుమగుమలాడు వాసనలతో చూడ వేడుకగొల్పు గదియును, అందులో సర్వసంపదల నోలలాడు, నూనూగు మీసల నలరారు మనోహర ముఖబింబముగల ఆ యువకుడును, తన కుండకూడని దీర్ఘసంతాపమేదియో లోపల సంకురించి ఫాలతలము నావరించి, కనుకొలకుల నీవల కుబుకుచున్న ఆముఖబింబమును, పట్టుదిండుల నలంకృతమైన సోఫాపై నేటవాలుగ జేరబడి నీటుగ గూర్చుండిన ఆ మూర్తివంతమును నా కిప్పటికిని కనుల గట్టినట్లున్నవి.

పావుగంటసేపు మారుమాటాడ కూరకుండి పెద్దనిట్టూర్పార్చి [illegible] నంతమము కన్పించని ఆ సిగరెట్టునుండి గ్రుక్కెడు పొగపీల్చి [illegible] నా పొగ నప్రయత్నముగ విడచుచు నతడిట్లు పలికెను.

"[illegible] నేను చెప్పునది జాగ్రత్తగ వినుము. మొట్టమొదట నీ

వొకమేడ నద్దెకు దీసికొనవలయును. దాని నతిమనోహరముగ నలంక రించవలయును. ఈగదివలె నున్నను చాలును.'' అనుచు నవనవాలంకారశోభితమైన ఆ యంతస్తు నొకసారి ప్రేలితో నన్ని దెసల త్రిప్పి చూపుచు, "అటుపైని మంచి మంచి పట్టు పీతాంబరములను, ఇతర అమూల్యదుకూలములను సేకరింపవలయును. ఇంక నగలా ? వాటి గుఱించి యంతగా విచారింపనవసరము లేదు. మీ నాన్నగారి కేటులనో నచ్చజెప్పి మీ యమ్మ యలంకారము లన్నిటి నెటులనో తెచ్చి యిచ్చెదను. సుందరమును, విద్యుద్దీపాలంకారయుతమును, అత్యంతాకర్షణీయమునగు మోటారుబండిని తేవలయును. చక్కని జీనులగ్గములుగల చుఱుకైన పారశీకపుగుఱ్ఱమును—'' అనుచు చేతులు కన్నులు త్రిప్పుకొనుచు నత డీరీతి నుపన్యసించుట జూచి నాకు పట్టలేనంత నవ్వు వచ్చినది. కొంతవరకాగితిని. కాని చివరకు మనసుపట్టలేక "ఇదియంతయు ఉన్నడబ్బు నూడగొట్టుకొనుట కుపాయముగ నున్న దేగాని లేని దానిని సంపాదించుకొను మార్గముగ గన్పించకున్న'' దని పలికితిని.

నా మాటల నేమియు వినిపించుకొన కుండగనె తెలివితప్పినవాని పగిది నతడేకధోరణిగ నేదియో చెప్పుచుండెను. "నీ వొక వితంతువు వలె నటింపవలయును. పేరు మార్చుకొన నిష్టములేకున్న యెడల నీ పేరుననె వ్యవహరింపవచ్చును. నీకు వలయు మిత్రులను గూడ సమకూర్చెదను.

"ఎటువంటి మిత్రులను ?''

"ఎటువంటివారి నెందుకు తెచ్చెదను ? పెద్ద కుటుంబములలోనివారు కాకపోయినను, గౌరవముగ మానమర్యాదలతో జీవించుచున్నవారినే తెచ్చెదను. వారియం దెట్టి యవగుణములు నుండవు. మీ యుందఱితో గలసి—అసలుసంగతి చెప్పెదను వినుము.—మీ యందఱితో గలసి నే నొకనాటకమాడదలచితిని. ఆ మిత్రులుగూడ నీవలె క్రొత్త

పాత్రలను ధరించెదరు. నీవు నాయికపాత్రమును ధరింపవలయును. వారు నీ సేవకులుగను, స్నేహితులుగను నటింతురు. అంతియెగాని—"

"లారెన్సు! నిజమాడుచున్నందులకు మన్నింపవలయును. నీకేదియో పిచ్చిపట్టినట్లున్నది. పూర్వపురాణగాథ నేదియో చెప్పుచున్నట్లున్నదే గాని—"

"కాదు, కాదు ఎంతమాత్రమును కాదు."

"అట్లయిన నీయుద్దేశ్యమేమియో రెండుమాటలలో చెప్పుము."

లారెన్సు, ఇటునటుజూచుటయు, చేతులను త్రిప్పుటయు మాని దీక్షగ గూర్చుండి ఇట్లు పలికెను. "తెలివితక్కువగల పూర్వపురాణ గాథల జెప్పుట కింతదూరము నిన్ను తీసికొనిరాలేదు. లారెన్సు అంత అవివేకి యని యెన్నడనుకొనకుము. నాపన్నుగడ ఫలించుటకు మూడు మాసములు పట్టును. అందువలన మన కెక్కువ వ్యవధిలేదు. వెంటనే పనినారంభింపవలయును. నీకెటువంటి మేడకావలయునో నేటి సాయంకాలమే నిశ్చయించుకొనవలెను. దాని చుట్టుప్రక్కల నందమైన మేడలు, మంచి వసతులుగల హోటేళ్ళు, సినీమాలు మొదలైనవి ఉండవలయును."

"అదిగో మరల నీపిచ్చిధోరణి నారంభించుచున్నావు. నీవు చెప్పినదెల్ల నిజమేయైనను, ఉన్నపాటున నీవేమి చేయుమనిన దానినెల్ల పిచ్చిదాననై చేసెదననుకొనకుము. నీకు మతిపోయిన నాకుగూడ మతిపోయినదనుకొనుచున్నావా?"

"ఆహా! ఈనాటకములో నీవు నేను చెప్పినట్లెల్ల చేయవలయును. వివరముల నడుగరాదు. అయిన నొకసంగతి మాత్రము నీకు చెప్పవలసియున్నది. అన్నియేర్పాటు లవిచ్ఛిన్నముగ జరుగుచున్నప్పుడు— అనగ భాగ్యవంతురాలగు యౌవనవితంతువువలె నీవు హాయిగ కాలక్షేపము చేయుచున్నప్పుడు—అనగా నీదాసీలును, చెలికత్తెలును

స్నేహితులును వారివారి పాత్రలను చాకచక్యముతో పోషించుచుండు నపుడు—నీవొక ఉపకారము మాత్రము చేసిపెట్టవలయును.''

అనుచు దయార్ద్రపేశలములగు మాటలు నాపై కురుపుచు నతడూర కుండెను.

"అట్లనే చేసెదనని నమ్ముము. ఆపైని—" అని నేను కొంచెమాశ్చ ర్యముతో నడిగితిని.

"నీ మిత్రులలో నొకనివలె—అంతయెందుకు ? నేను నీబంధువుడనె గద !—నీబంధువుడనని చెప్పి నేనొకనాడు నీయింటికొక తగుమనుష్యుని తెచ్చెదను. మనిషి చాలమంచివాడు. చూచుటకుగాని మాట్లాడుటకు గాని అనుకూలుడు. చూచినంతనే నీవతని స్నేహము నభిలషింతువు. అతనితో నీవెటు లయిన ఎక్కువ పరిచయము కలిగించుకొనవలయునని నాకోరిక. అనుదినము నిన్ను చూడనేతెంచు వారియందత డొకడుగ నుండవలయును. నీకళ్ళు నీచాకచక్యము ఎంతటి మగధీరునైన నిముస ములో స్వాధీన మొనరించుకొనగలవు. అందువలననే నీవు నానాట కమునందు నాయికా పాత్రమును ధరింపవలయునని నాకోరిక. నీహావ భావచేష్టలతిమనోహరములు. ఒక్కొక్క సమయమున నావంటివా నికే ఒడలు జలదరించి అమాంతముగ కౌగిలించుకొనవలయునని బుద్ధి పుట్టుచుండును. ఇప్పటికది యేకొ కానిమ్ము. తరువాత, నీ నాటకమం తయు పూర్తియైనపిమ్మట, ఈవరిద్రపు పెనిమిటితో సంబంధము పూర్తియైన పిమ్మట—"

"ఎవరు ! ఎవరని నీయుద్దేశ్యము ? నీ రాహోయే స్నేహితుడు నన్ను మోహించి వివాహమాడవలయుననియా" అని అపహాస్యముగ బలికితిని.

"నిజమే సుమీ ! ఎంత బాగుగ గ్రహించితివి ?" అని యతడు వెగటుగ బలికెను.

నామాటలతనికి కోపము కలిగించుటనుగాంచి ఈ చెప్పినదంతయు నిజముగ జరిగింప నుద్దేశించినదియేగాని పరిహాసము కాదని గ్రహించి,

"ఏమిగ్రహించితిని" అని తీవ్రస్వరమున పలికితిని.

నామాట నేమియు విననట్లతడు "లోర్నా! ఈతగు మనుష్యు నడిగి నీవు నాకొక యుపకారము చేయించవలయును" అని పలికెను.

"ఏమి యుపకారము?"

"డ్యూకు అండు డ్యూకు కంపెనీవారు ఆతని ద్వీపములో సుగంధ ద్రవ్యముల వ్యాపారము చేసికొనుటకు "అనుమతి" నడుగవలయును. సుగంధద్రవ్యవ్యాపార మనునది మిష. కాలు పెట్టిన పిమ్మట చేయవలసిన పని కావలసినంత యున్నది.

"నీ విట్లు సగము సగము సంగతులు చెప్పి నావలన లేనిపోని పనుల జేయింప నెంచుటవలన లాభము లేదు."

"అట్లయిన వినుము. శాంత మహాసముద్రమం దితని కొక దీవిగలదు. దానియం దమూల్యద్రవ్యము లనేకము లున్నవి. దానియం దెట్లయిన ప్రవేశించుట కవకాశము కావలయును. మన యందఱి దొకటే కుటుంబ మనియు, అందువలన వ్యాపారార్థము మనల నతని ద్వీపములోనికి రానిచ్చిన నతని కెట్టి నష్టము గలుగదనియు నీ వతని కెట్లయిన నచ్చ చెప్పవలయును. నీ చాకచక్య మంతటి నుపయోగించి నేనా ద్వీపమునం దెట్లయిన ప్రవేశింపగలుగు సహాయము చేయవలయును. ఇదియె నీవు నాకు చేయవలసిన ఉపకారము."

"ఈమాత్రము పనికి ఈ గడబిడనాటక మంతయు నేల? నీ ముఖ్యోద్దేశ మేదియో ఇంకొకటి యుండవలయును. దాని తెలియబరచిన గాని ఈ బొల్లిమాటలవలన లాభములేదు."

"ఒకపనికి వేయియుద్దేశ్యము లుండవచ్చును. అవి యన్నియు నీతో [illegible]వలయు అవసరము నాకు కన్పించలేదు. నే చెప్పు

షరతులు నీకిష్టమైన యెడల నీ వీ నాటకములో జేరవచ్చును. లేకున్న మానివేయవచ్చును. అంతియెగాని నీ కవసరము లేని సంగతులు నడుగ వలదు. నీ కిప్పుడు కావలయునది ధనము; నీ కీ నాటకమువలన కావలసినంత ధనము వచ్చును. న్యాయముగ లభించును గాన నేమియు శంకింప నవసరములేదు. సంగతి సందర్భముల నాలోచించుకొనుటకు వారము రోజులు గడవు నిచ్చెదను. ఆపైని నీయిష్టము.”

“అట్లయిన నిది యంతయు జరిగింప నెంచిన నాటకమేనా? అయిన నీక్షణమందే చెప్పెదను వినుము. వారపు రోజుల గడ వేల? ఈ నీ తెలివితక్కువ వ్యాపారములో నాకొక్క సూదిమొన మోపినంత ప్రమేయమైన నవసరములేదు.”

౨

లారెన్సుతో నేదియో కోపవశమున నట్లంటినే కాని యా మరుచటి రోజుననె నా స్థితిగతులనుగూర్చి నేను చాల దూర మాలోచింపవలసి వచ్చెను. లారెన్సు ఎంతకాలము ప్రసంగించినను సరస్వతి ప్రసన్నము తోడనె నన్ను వెడలనడిచెను కాని లక్ష్మీప్రసాదము నేమియు కటాక్షింపలేదు. అడుగుటకు నాకు నోరు రాలేదు.

ఆయన చెప్పిన నాటకవ్యాపారము నా కేమియు రుచింపకున్నను దానియం దేదియో సాహసధ్వని యున్నట్లు నాకుతోచెను. నాటకమునం దెట్టి యుపేక్షాపేక్షల నుంచ నవసరము లేదని లారెన్సు చెప్పియె యుండెను గద! నిర్విచారభావముతో నాకిచ్చిన పాత్రను మాత్రమె పోషించుకొనుచు నే నుండిన నేమి నష్టము కలుగును? ప్రస్తుతపు టిబ్బందులను దాటి కొంతకాలము హాయిగ కాలక్షేపము చేయవచ్చును. ఇంతకును నాటకములో నేను లేనిపోని వేషములను కల్పించుకొన నవసరములేదు. నా భర్త నన్ను విడచిపెట్టి యెచటికో పారిపోయెను.

తిరిగి వచ్చునో రాడో తెలియదు. ఇప్పుడు నాకు తెలిసిన వివరము లిదివరకె తెలిసియుండిన యెడల నే నతని పెండ్లియాడియుండను. నాన్న గారి శరీరస్థితి నానాటికి నయమగుచున్నను నాయెడ వహించిన విరోధ వైఖరి మాత్ర మెప్పటివలె నుండెను. ఇంక నా కతఁ డేమి సహాయము చేయును? నేను ప్రేమించి పెండ్లియాడిన పెనిమిటి న న్నొంటరిగ నపకీర్తి పాలుచేసి నిస్సహాయస్థితిలో నన్ను విడచిపెట్టి యెచటికో పారి పోయెను. ఇంక నామంచిచెడ్డ లెవరికి కావలయును?

* * * *

లారెన్సు ఎత్తుగడకంతటికిని మూలకారణ మేమై యుండును? అని కొంతవడి యాలోచింపసాగితిని. నిశ్చయముగ నాన్నగారి కీ సంగతి కొంచెమైనను తెలిసియుండదు. అతనికి తెలిసియె యుండునెడల లారెన్సు నన్నింత నీచముగ నాటకరంగమున కీడ్చుకొనివచ్చుట కంగీక రింపడు.

లారెన్సుపెట్టిన గడవులో చివరదినమున, చేతిలో చిల్లిగవ్వయైన లేనందున, ప్రాతబట్టల కొన్నిటి నమ్మివేసియైన కొంతడబ్బు చేకూర్ప నెంచి, నాలుగైదు మంచిబట్టల నేర్చి మూటకట్టి మారువర్తకురాలి యొద్ద కరిగితిని. నాన్నగారంపిన ట్రంకుపెట్టె తెరచుటకదియె మొదలు. వాటిలో కొన్నిబట్టలు చాల మనోహరముగ నుండెను. క్రొత్తగ కుట్టించినపుడు వాటికెంతయో ధనము వ్యయమయ్యెను. ఆబట్టలన్నిటి కా మారువర్తకురాలు ముప్పదిషిల్లింగులను మాత్రమిచ్చెను. ఆసా యంకాలమె వాయిదా యిమ్మని షావుకారు వచ్చెను. వాని కిరువది షిల్లింగులనిచ్చి తక్కినది తరువాత నిచ్చెదననిచెప్పి మంచిమాటలపై నావలకంపితిని.

ఆయాదివార మదియేలనో అతిభయంకరముగ గన్పించెను. రోజం తయు వర్షము విపరీతముగ గురియుచుండెను. ఆయలజడిలో రాత్రికి

కావలసియుండిన రొట్టెలను తెచ్చుకొనుట మరచితిని. ఇంటిలో నొక కప్పు పాలును, నాలుగు బిస్కత్తులును తప్ప వేరేమియు లేకుండెను. ఆకలి తీవ్రముగ బాధించుచుండెను. రాతియగుటవలన వీధియంతయు గాఢాంధకారమయముగ నుండెను. వీధిలోని కడుగుట కతిభయముగ నుండెను. అంత చేయునదిలేక ఆయున్నవానినే తిని, అయ్యో, భగవంతుడా! చివరకు నాస్థితి నిక్కడికి తెచ్చితివాయని యేడువనారంభించి తిని. ఎంతసేపేడ్చితినో తెలియదు. తలయంతయు దిమ్ముపెట్టి బాధించుచుండెను. గుర్రెంతపొడచికొన్నను కంటికి నిద్దురరాకుండెను. ఉదయ మూరుగంటలవేళ యైనది. ఇంకెక్కడినిద్రయని లేచుచుండునంతలో తలుపు చప్పుడయ్యెను. ఎవడో అప్పులవాడయి యుండడుగద? ఏల కాకూడదనుకొనుచు తలపు తెరచితిని. లారెన్సు గుమ్మములో ప్రత్యక్షమయ్యెను.

"నీవీదినము నాపంక్తిని భోజనము చేయవలయును. ఏది? ఇంకే పని లేకున్ననే సుమీ?" అని లారెన్సు అతిమర్యాదగ పలికెను.

ఆమాటలకు విపరీతముగ నొక వెఱ్ఱినవ్వునవ్వి "ఇప్పటిలో డబ్బు అడుగువారు తప్ప మరియెవ్వరు నాదగ్గరకురారు. అందువలన నింకొకరితో నాకెట్టిపనియు నుండదు. ఆకలితో కడుపు దహించుకొనిపోవు చున్నది." అని బదులు పలికితిని.

"అట్లయిన వెంటనె బయలుదేరెదవను మాటయె."

"తప్పకుండ కొంచెము బట్టలు మార్చుకొనువర కాగవలయును." ఈపాడుగుడ్డలుగాక వేసికొనతగిన వింకేవియో బట్టలున్నవని విని యతడు సంతోషించెను. ప్రాతబట్టలనన్నిటిని పూర్తిగ నమ్మివేయ కుండుట మేలైనదని అపుడు సంతోషించితిని.

బట్టలు మార్చుకొని వచ్చువరకు లారెన్సు అటులనే గుమ్మములో వేచియుండెను. ముఖమంతయు జేవురించుకొని పోవునట్లంతగా యేడ్చి

సందులకు నా కెప్పుడపరిమితమగు పశ్చాత్తాపము కలిగెడిది. ముఖమం
తయు కాంతి విహీనమయి చూచుట కందసికారముగ నుండెను. నా
సంసారదుర్భరావస్థను గూర్చి నే నొందుచున్న యపరిమిత భయవిభ్ర
మములు నాముఖమున తాండవమాడుచుండెను. క్రిందటి పర్యాయము
మేముభయులము కలసి డాన్సుచేయునపుడు నేను ధరించిన చినాం
బరపు ఫ్రాక్కును లాంబెన్సు గుర్తించునో లేదోయని సంశయించుచు
చావడిలోని కరిగితిని. లాంబెన్సు నన్ను చూచినంతనె సంతోషముతో
"బహో! రికమీర్ రాణిగారు" అని బిగ్గరగ పల్కరించెను.

క్రిందటి పర్యాయము డాన్సున కరిగినపుడుగూడ అతఁడు పేరుననె
పల్కరించెను. అందువలన నా సంగతి బాగుగ జ్ఞాపకమున్నట్లూ
హింపవచ్చును.

"నా ప్రయత్నములకు సమముగ తగియుండుము. నీ కున్న యిరు
వదియేండ్ల ప్రాయమున కేమాత్రమధికముగ నున్నట్లు కన్పించుచు
న్నావు. అదికూడ ప్రస్తుతపాత్రమున కనుకూలమె." అనుచు నా చెంత
కరుదెంచి, నడుము పైన వైచుకొని నా ముఖమునకు తనముఖము
తాకునట్లు వంగెను.

"ఇదియంతయు ముగిసినపిమ్మట—" అని యతడేమేమియో పలు
కసాగెను.

"నెడ్డు కంఠమున ప్రాణమున్నంతకాల మిది యంతయు నెప్పటికిని
ముగియజాలదు. లేనిపోని యధికప్రసంగములను మాత్రము కట్టిపెట్టు
ము" అని నేను గట్టిగ చెప్పితిని.

"నీ యంతట నీకే మనసు తిరుగును. నే నెట్టి యధికప్రసంగములను
చేయనవసరము లేదు. నీ నెడ్డువంటి పవిత్రపురుషులు లోకములో
సాహసజీవులుగ నుండి దినదిన గండమున బాధపడుచుందురు."

నాలుగైదు వారములనుండి నెడ్డు యెచటనున్నది నా కేమియు

గోచరింపకున్నను ఆ సమయమున మాత్ర మచ్చటనే నిలచి నా వైఖరి నంతటిని కనిపెట్టుచున్నట్లుండెను. అతడెట్టి తప్పిదము చేసియుండుగాక! మే మిరువుర మన్యోన్యముగ సంసారము చేయుచున్నంతకాల మతడు నన్నత్యంతాధిక ప్రేమతో గౌరవించుచుండెను. ఆ పవిత్ర ప్రేమా మహాత్మ్యమిప్పటికిని నాశరీరమంతటను, చుట్టును గాఢముగ వ్యాపించి యితరుల యనురాగ మెంత గాఢతరమైన దయ్యు దాని నావలకు దరుమ నుంకించుటకై సముద్రతరంగములవలె పొంగి పొరలుచున్నట్లు నా కవగత మగుచుండెను.

౨

అయినను విందునకు తీసికొనిపోవుచున్న లారెన్సునకు నే నెంత మాత్రము నగౌరవము చేయలేదు. ఆతని కెప్పుడు బుద్ధిపుట్టినను హైడు పార్కు సమీపమున మిగుల ప్రసిద్ధిగాంచిన లండను కాఫీహోటేలున కరుగుట యలవాటు. ఆ దినముగూడ మే ముభయుల మా హోటేలున కరిగితిమి. అచ్చటిపదార్థము లతిరుచికరముగను, పరిశుభ్రముగను నుండును. భోగలాలసమందలితృష్ణ నాకు పూర్తిగ నశింపలేదని యప్పుడు వ్యక్తమయ్యెను. భర్తృ ప్రేమావిరహిత, జీవచ్ఛవమునై జీవిత శేషమును గడుపవలసివచ్చు నెడల నట్టి విచారదినములు గడచుట కిట్టి యుపాయాంతరము లుండుట అవసరమని నే నపుడనుకొంటిని.

విందుసమయమున సకల భక్ష్య భోజ్యములం దుత్తమమైన వానిని పళ్లెములనిండ తెప్పించుట లారెన్సున కలవాటు. ఆతని భోజన ప్రియత్వమును గూర్చియు, విలువైన పదార్థములను పళ్లెరములనిండ తెప్పించుటను గూర్చియు కాఫీక్లబ్బు లన్నిటను చాలప్రసిద్ధి కలదు. ఆదినముగూడ నాత డెప్పటియట్లు విలువైన భక్ష్యములను దెప్పించెను. మేము ఫలహారార్థము గూర్చుండిన బల్లమీద పరిమళవాసనల వెలి

జిమ్ముచు ప్రక్కరంగులు శోభిలుచుండిన పూలగుత్తు లనేకము లమర్చి యుండెను. ఆమందిర మందెచ్చటచూచినను, ఎవని ముఖము చూచినను అంతటనుగూడ సంతోష వైభవములు తాండవించుచుండెను. వాటి నన్నిటిజూచి మరల నెన్నిదినముల కిట్టి మనోహరప్రదేశమునకే తెంచితి నని యనుకొని యొక నిట్టూర్పుపుచ్చి కుర్చీలో కూలబడితిని. సుమా రొకగంటసేపు నాపూర్వజీవితమును ఆయానందదాయక దినములను స్మరించుకొంటిని. ఆదినములె నిజమైనవిగను, క్రిందటి సంవత్సరములో జరిగినదంతయు కలయనియు నాకపుడు తోచెను. ఆకల పూర్తియై యారాత్రి తెల్లవారిన పిమ్మట మరునాడుదయమునుండి యథాప్రకా రముగా లారెన్సును నేనును మాపూర్వ వినోదముల హాయిగా కాలము గడుపుచున్నట్లు తోచెను.

మొదట నతడనేక విషయములనుగూర్చి ముచ్చటింపసాగెను మానాన్నగారి జబ్బునుగూర్చియు మాయింటియందున్న ప్రౌస్టుసతిని గూర్చియు ఆమె యాజమాన్య వైఖరినిగూర్చియు నతడు ప్రసంగింప సాగెను. ప్రౌస్టుసతి నిరంకుశముగ నధికారము చెలాయించుచున్నదని యతని యుద్దేశము.

ఆమాటల నతడు చెప్పుచున్నంతసేపును, ఆతని మాటలకును లోపలికి యుద్దేశములకు నెట్టి సంబంధము లేదని నే నెరుంగక పోలేదు నేనాలోపలి యుద్దేశమును గూర్చియే యాలోచించుచున్నను నాయం తటనేను బయలుపడుట మంచిదికాదని యూరకుంటిని.

కొంతసేపటి కతడు "లోర్నా! నీకు వారమురోజులు గడువునిచ్చి తిని. బహుశా నీయాలోచనలు మారిన వనుకొనియెదను?" అని పల్కెను.

అంగీకారముగ తలనూచి నేనిట్లంటిని. "అవును. మార్చికొంటిని. ఇప్పటి నాదారిద్ర్యమున కంతములేకున్నది. జీవితయాత్ర నడచుటకే

మార్గమును గన్పించకున్నది. ఇట్టి స్థితిలో నేమిచేయుటకైన సాహసిం పకతీరదు. నాచేతనైనంతవరకు శక్తివంచనలేక నీవు చెప్పినట్లు చేసెదను."

"నీవుచాల మంచిపిల్లవని నేననలేదా? నీవు చెప్పినంతకంటె నెవ రెక్కువ చేయగలరు? ఇక మన యేర్పాటులన్నియు కుదిరినట్లే తలంప వచ్చును." అని యాతడు సంతోషముతో బలికెను.

లారెన్సు పన్నుగడల వివరములను తెలిసికొనుట కెన్నిసారులు ప్రయత్నించినను లాభము లేకపోయెను. సరికదా నాటకము లాడుటలో నాకదివరకుండిన యుత్సాహము అంతయు మరల ద్విగుణీకృతముగ వచ్చి నన్ను మరింత ప్రోత్సాహపరుప నారంభించెను.

లారెన్సు శరీరసౌష్ఠవ మత్యద్భుతము. అతడు మాట్లాడునపు డంతయు పటము వ్రాసి చూపించినట్లు బోధించి చెప్పును. ఆయన వర్ణనల యుద్రేకమున కుత్సాహినై ఆడబోవు నాటకమునకు దత్యంత ఆకర్షణీయముగ నుండు నా నాయికా స్వరూపమును—లేక సౌందర్య సంకలితాతిమర్యాగ్రపవర్తినీస్వరూపము నాకండ్లకు కట్టినట్లు జూచు చుంటిని. అపుడు లండనునగర మొకటియె గాక ప్రపంచ మంతయు గూడ మా నాటకరంగముగ దోచెను.

శీతకాల మగుటవలన నలుదిశలు పొగమం చావరించుకొని చలిచే నందఱకు బాధాకరముగ నున్నను నాకు మాత్ర మా దినము లండను నగర మంతయు నెంతో మనోహరముగను, మహా తేజోవంతముగను, పరిపూర్ణజనాకీర్ణముగను గన్పించెను. ఆశ్చర్యజనకమగు ఇందేసాహస కృత్యాపేక్ష నన్నీ యుద్యమమునుండి మరల్చి మరి దేనియందమర్చునో యని మాత్రమను బుద్ధి శంకించుచుండెను.

ఆతరువాత నాలుగైదు వారములు నిరంతర వైభవాకర్షణాలోచ మ్మానసనై హాయిగ కాలక్షేపము చేసితిని.

విదేశములలో కొంతకాలము తిరిగి వచ్చిన "లోర్నాభే" జన యౌవన వితంతువు లండననగరమున జీవితశేషము గడుపదగు మేడ నద్దెకు తీసికొనుటకై మేమపుడు వెదుక నారంభించితిమి. లారెన్సు నాటకములో నా పేరున కెట్టి మార్పు లేదు గాని నటింపవలయు స్థితి గతులందు మాత్రము కొంత భేద మున్నది. అయిన నేమి, మనమాడ నది నాటకము గదా యని హృదయము నెటులనో యూరడింపజేసితిని. దినములు గడచుకొలది నాకు నాటకమందలి వినోద మధికమగుచుం డెను. లారెన్సు ఆడనెంచిన నాటకము సఫలీకృత మగునట్లు జేయుటలో నా జీవితనాటకమందలి విషాదావస్థ నంతటిని బూర్తిగ మరచితిని. ఆ మేడ లారెన్సు బసకు దగ్గరగ నుండుటయె గాక మంచి వసతులు గలిగి విశాలముగ నుండెను. నాకు చాల డబ్బున్నట్లును, అనతికాలము క్రిందటనే భర్తృవిహీన నైనట్లును, అందువలన యింకను చాల విచార ముతో నున్నట్లును, నటింపవలసి యుండెను. నాటకశాలలో నాటక మాడుట కాదు. యదార్థజీవితరంగమున మేము నాటక మాడవలసి యుండెను. ఎన్నియో దినముల క్రిందటనె భర్తృనష్ట మైనట్లు నటించు టకు నాకు తగినంత వయసు లేనందున మేమట్లు వ్యవహరింపవలసి వచ్చెను. వెదుకగా వెదుకగా చివరకు సెంటుజేమ్సు స్క్వారులో మాకు నచ్చిన మేడ యొకటి కుదిరెను. దాని కీయవలసిన యద్దె నా కమితాశ్చర్యము గలిగించెను. కాని లారెన్సు యెంతమాత్రమును వెను దీయకుండెను. డబ్బులోపమున తన ప్రయత్నమున కెట్టి యంతరా యము గలుగకూడదని యతడు చెప్పుచుండెను. ఇంత డబ్బు వెచ్చిం చుట కితడు బొందనెంచిన ఫల మతి యమూల్యమైనదిగ నుండవలయు నని నాకు తోచెను.

ఈమె[illegible]ప్రయత్నములు ఫలించవేమోయని నేనప్పుడప్పు డాతనికి నా సంశయమును తెలుపుచుంటిని. కాని లారెన్సు నామాటలను విన

కుండుటయేగాక అట్టి ప్రసంగమును విడువవలయుననియు తాను చెప్పి నట్లు చేయుటమాత్రమే నాపనియనియు కడపటి లాభనష్టములు తనవి గాని నావికావనియు చెప్పుచుండెను చెప్పినపనిని చేయుటతో సంతృప్తి నొంది మఱియెట్టి యధికప్రసంగమును నేనుఁ జేయవలదని యతని యుద్దేశము.

ఒక్కరోజు రో నతనిచేతి మహాత్మ్యమున నామేడయంతయు నవీ నాలంకారశోభితమై చూచుటకెంతయో మనోహరముగ తయారయ్యెను. గృహాలంకారవిషయమున నన్నతడేమియు నడుగలేదు. అడుగవలసిన యవసరముగూడ లేదు. అతని కీవిషయమందుగల నైపుణ్యము పరి పూర్ణము. గృహాలంకారమె వృత్తిగా నేర్పరచుకొనునెడల నతడీసరికి లక్షలకొలదిగ డబ్బు సంపాదించుకొని యుండును.

ఈనాటకమండలి యద్భుతములలో నెల్ల గొప్ప యద్భుతము నేను లారెన్సునకు పూర్తిగ వశీకృతనగుట. ఆతడు చెప్పినట్లెల్ల నేనపు డేల చేయుచుంటినో యిప్పటికిగూడ నాకు బోధపడకున్నది. లారెన్సు నన్నొక కొయ్యబొమ్మక్రిందగట్టి నాటకమాడుచుండెను.

"అద్భుతామోద జనకప్రతిమగ" నన్నేర్పాటుచేసినటు లతడు బడాయికొట్టుచుండెను. లండన్ నగరమంతటను జడలల్లుటలో ప్రసిద్ధి వహించిన వనికత్తెను రప్పించి నాకెట్టిజడ తగియుండునో నిర్దేశించుట కధమపక్షము నలువది జడలైన వేయించి యొకదిన మతడు నాకపరి మితశిరోవేదన కలిగించెను. చివరకేదియో యొకజడ తక్కిన యన్నిటి కంటె నెక్కువ చక్కగ నమరినదని యతడు నిశ్చయించెను. ఇంత అట్ట హాసముచేసి ఆతడు వేయించినజడ నాడు నేను "రికామీరా రాణి"వలె నలంకరించుకొనినపుడు వేసుకొనిన జడవలె నుండెను. ఆజడను నాయం తట నేనే వేసికొంటిని. జడయైనపిమ్మట లారెన్సు తనయలంకరణము నారంభించెను.

మేడకుదిరి, దాని సలంకరించి, దుస్తులన్నియు సిద్ధమగువరకు నేనొక హొటలులో నివసించుచుంటిని. అందువలన మాచిన్న గృహమున కరుగుట కెక్కుడువేళ లేకుండెడిది. ఇల్లంతయు ధూళిధూసరితమై యుండెను. నేనింటికరుగునపుడెల్ల యింటియజమానులగు పూర్వవర్తకునకును, ఆయనభార్యకును తగిన సమాధానము చెప్పవలసియుండెను. వారి కెప్పటికప్పుడు తగినకథను కల్పించిచెప్పుట కష్టముగనుండెను. నాభర్త దొంగయనియు మాతండ్రియింటనే ప్రవేశించి అతని దుపాకీతో గాల్చెననియు, నన్నును సర్కారు అధికారులను పార్లమెంటు శాసనములను ధిక్కరించి పరారి యయ్యెననియు నే నెట్లు చెప్పగలను?

అందువలన నేమియుదోచక చివరకు నెద్దు కార్యాంతరమున విదేశమేగెననియు, నేననతికాలముననే యతనియొద్ద కరుగుచున్నాననియు వారికి సమాధానము చెప్పుచుంటిని. ఒకనాటి సాయంకాల మారుగంటలవేళకు వారికేదియో సమాధానము చెప్పి నావస్తువుల నన్నిటిని తీసుకొనివచ్చుట కరిగితిని. దుకాణములో కొంతసేపు మాట్లాడితినే గాని, మాట్లాడుచున్నంతసేపును ముఖము ధైర్యముగా గన్పించునట్లు చేయుటకెంతయో ప్రయత్న మొనరింపవలసి వచ్చెను. హృదయము లోపలనుండి పొంగి పొరలివచ్చుచున్న దుఃఖము నాపికొనుట కష్టముగనుండెను. ఎట్లైన నెద్దును మరచిపోవలయునని నాప్రయత్నము. అది యొక్కటియె వివేకవంతు లిట్టిసమయములలో జేయవలసిన పనియని నే నెరుగుదును. కాని మేమత్యంతానందముతో కాలక్షేపముచేసిన మా చిన్నయిల్లా చెంతనుండగనే కన్నులయెదుట కన్పించుచుండగనే నే నాసంగతుల నెట్లు మరువగలను? నా పెనిమిటి మెచ్చుటనున్నను నన్నుమాత్ర మమితముగ ప్రేమించుచున్నాడని నాహృదయము మాటిమాటికి బోధించుచుండెను. అందువలన బిడియ మధికమై నే

నాయింటిదగ్గరకు బోజాలకుంటిని. చుట్టుప్రక్కల వందలు వేలుగ వచ్చుచు బోవుచుండిన ప్రజలలో నాప్రియుని ముఖమెచ్చటనైన గాన్పించునేమో యని కనులు తమంతట తామే వెదకుకొనుచుండెను. నా కత్యంతప్రేమాస్పదమై, అత్యంతపరిచయమై, సంతతము నా మనోవీధిని సంచరించుచునే యున్న నా మనోహరుని ముఖ మాయపరిచిత జనసమూహామునం దెచ్చటను గన్పించకుండెను.

ఇంకొక రద్దెకు వచ్చువరకుగూడ నద్దెయిచ్చెదనని పూలవర్తకునితో జెప్పి కడసారి చూచి వచ్చెదమను బుద్ధిపుట్టగా నింటికరిగి తలుపు తీసితిని. తలుపుతీయగనె లోన వెలుగుచుండిన విద్యుద్దీపము కన్నుల బడెను. లోపల నెవరులేనిదే దీపమెట్లు వెలుగుచున్నదని నా కాశ్చర్యము కలిగెను. వెంటనే భయముగూడకలిగి లోనికరుగ సాహసింపజాలకచటనే నిలచిపోతిని. వీధితలుపు తాళమును పగులగొట్టకుండ నింటిలో ప్రవేశించుటకు నెడ్డునకు తప్ప మరియెవరికిని సాధ్యముకాదు. అందువలన తప్పకుండ నెడ్డువచ్చి తలుపుతీసి యుండవలయునని యనుకొంటిని.

"నెడ్డూ! నెడ్డూ!!" యని మెల్లగ బిలచుచు వీలైనంత త్వరితగతి మేడమీది కరిగితిని. గదియంతయు చీకటిగనుండెను. విద్యుచ్ఛక్తి మీట నొక్కి దీపము వెలిగించితిని. అంతట నెడ్డుచేసిన దౌర్జన్యము జ్ఞాపకమువచ్చి సర్వాంగములు గంపింపసాగెను.

నిజముగ నా కింకను నాతనిపై ప్రేమగలదు. నాతండ్రి నతడు చంపప్రయత్నించుట యదార్థమే యయ్యు నాకతనిపైగలప్రేమపాశము తెగలేదు. మేమూ చిన్నమేడలో నన్యోన్య ప్రేమావార్ధి నత్యంత సంతోషముతో జీవయాత్ర గడపుచుండిన ప్రతిదినచర్యయు నాకప్పుడు తలంపునకు రా జొచ్చెను. అందులో కొన్ని సంతోషసమయములను దలచునప్పటికి ఒడలు పులకరించుచుండెను. నెడ్డు నాకా ముహూర్తమున

గన్పించియుండిన యెడల నే నతని నేరము లెన్నిటినైన, నెంతటివైన,
నొక్కమారుగ క్షమించియుందును. నేనిట్లు తలచుచుండగా లారెన్సు
నకు నాకు జరిగిన సంభాషణయు నే నతని కిచ్చినవాగ్దానము జ్ఞాపకము
వచ్చెను. అతడాడ నెంచిన వెఱ్ఱినాటకపు టేర్పాటులుగూడ జ్ఞాప
కము వచ్చెను. లారెన్సునకు నే నెటులీ యసందర్భపువాగ్దానము నిచ్చి
తినని నా బుద్ధిని నేనె నిందించుకొనుచు మాచిన్నగదిలోని కరిగితిని.
అప్పటి నా హృదయములోని విచారము పైకుబికి సర్వత్రవ్యాపించి
నట్లు గదియంతయు గాఢాంధకారమయముగ నుండెను. మీటనొక్కి
దీపమును వెలిగించితిని. అందు నెవ్వరును గానరాలేదు. నెవ్డో గది
లోనికి వచ్చినట్లును, నా కొఱకెంతయో కాలము వేచియున్నట్లును
నే నెప్పటికి రాకుండుటను ప్రాణమువిసిగి జీవితముపై నేవగించుకొని,
యావలి కరిగినట్లును నాకపుడు తోచెను. నెవ్డు వచ్చినజాడ లేమైన
గన్పించునేమో యని గదియంతయు వెదుక నారంభించితిని.

ఎంత వెదకినను అట్టి జాడలేమియు గన్పించలేదు. ఏమియు తోచక
మరల కుర్చీయం దాసీనురాలనైతిని. ఆశాభంగము కలిగినందులకు
మరింత దుఃఖ ముప్పతిలుచుండెను. దానికెవరు బాధ్యులు? నిరాధార
మైన యాశనేల గలిగించుకొనవలయును? అది నెరవేరలేదని యేల
పరితపింపవలయును? ఆయాశకైన నెట్టియవకాశమును గన్పింపదు.
ఇంటి తలుపు తాళము వేసియుండగా క్రిందిగదిలో విద్యుద్దీపము వెలు
గుచునే యుండెను. దానినిబట్టి యిన్ని యూహలును ఆశాభంగము
లును గలిగినవి. క్రిందటిపర్యాయ మింటికివచ్చి మరల బయటికరుగు
నపుడు దీపమువార్పక యావలికరిగితినేమో యెవరు చెప్పగలరు?
ఆలోచించిచూడగా ఆయూహ సరియైనదిగ తోచలేదు. నేనావలి
కరుగునపుడు యెట్టి తొందర పనిమీదను పోలేదు. క్రిందటి యాదివా
రమునాడు నేనింటికివచ్చితిని. ఆ తరువాత మరల నిదియెరాక. నాడు

సూర్యుడు ప్రకాశవంతముగ వెలుగుచుండెను. దీపము వెలిగించుట కెట్టియవసరమును గాన్పించదు. అవసరములేనిదే యూరక నేల దీపము వెలిగించియుండును? అసంభవము. ఎవరో వచ్చి దీపము వెలిగించి యావలికరుగునపుడు మరపునలనగాని, యుద్దేశపూర్వకముగగాని దానినార్పక బయటికరిగి యుండవలయును. ఇతరులెవరో వచ్చి రనుకొనుటకు తలుపుతాళము తీయనిది,లోనికి పోజాలరు. కనుక తప్పక నెడ్డే వచ్చియుండవలయును. వచ్చినయెడల నేదైన నిదర్శన ముండక పోవునా? లోపలిసంగతి నేలదాచవలయును? నాకేదేని యొక చీటి నైన వ్రాయకపోవునాయని మరల నిల్లంతయు గాలించి వెదకితిని. వ్రాసికొనుటకు మేజావలెను, పుస్తకముల నుంచుకొనుట్కు బీరువా వలెను మేముపయోగించు కొనుచుండిన సాధుగుల బల్లవైపు నాదృష్టి ప్రసరించెను. ఆబల్లమధ్య నొకటి రెండు చోట్ల ధూళి చెదరియుండెను. నెడ్డువచ్చెననుట కింక సందేహము లేదనియు, ధూళిచెదరినచోటుల తిరిగి ధూళియెక్కువ పడనందున నతడువచ్చి యెక్కువకాలము కాలే దనియు గ్రహించితిని. ఆబల్లమీద నొకమూల యొక కవరుత్తరము పడియుండెను. దానిపై "లోర్నా" యని తొందరగవ్రాసిన యక్ష రములుండెను. ఇంక సందేహమేల? నెడ్డు ఆయుత్తరమును వ్రాయు నపుడు చేతులను బల్లపై నానుకొనుటవలన నచటిధూళి చెదరినదని యూహించితిని. నేనాయుత్తరమును విప్పునప్పుడు' ఆగదిలో నేదియో భూతమున్నట్లును, నేను చేయుచున్న పనులన్నిటిని చూచుచున్నట్లును, నాకు దోచెను ఆకవరులో నయిదు సవరనుల నోటుయొకటియు, ఈక్రింది నాలుగుపంక్తులుగల లేఖయొకటియు నుండెను.

"ప్రేయసీ,

మన మత్యంతానందముతో నన్యోన్యానురాగమున గడపుచుండిన రోజులను జ్ఞప్తికి దెచ్చుకొనుచు, విధివశమున నే జేసిన తప్పిదము

లేమైన నుండినయెడల వాటిని మన్నింప బ్రయత్నించుచు కొలది కాలము మాత్ర మెట్లనో యోపికపట్టి దినములను గడుప గోరెదను నెడ్డు"

ఓపికా! ఓపిక యన నతని యుద్దేశ్య మేమి? ఓపిక కేదైన హద్దు పద్దు నుండవలదా? తా నెన్నటికో తిరిగి వచ్చుననియు, అంతవర కాకలిదప్పులు, లేక నే నిచట వేచియుండవలయు ననియు నతని యుద్దే శము గాబోలును? తినుట కాహారము లేక నే నెట్లు జీవింపగలను! ఎట్లనో సరిపుచ్చుకొందమన్నను, ఎంత భయముతో, ఎంత యనుమాన ముతో, ఎంత సిగ్గుతో, ఊరుపేరులు లేక యేకాకినై యిటు లుండ వలయునని యతని యుద్దేశము? అత డీ సంగతు లేమైన నూహించియె వ్రాసెనా లేక తన స్వంగతి మాత్రమె యాలోచించుకొని నన్ని ట్లాజ్ఞాపించెనా?

అదివర కంతగ పొంగి పొరలుచుండిన మిథునానురాగ మానసమయ మున నా హృదయము వీడి యెచటికో పయనమయి నట్లుండెను. చిత్త మును పట్టజాలనంత క్రోధ మావేశించెను. అతని దుర్నీతివలన నా కుల రూపగౌరవప్రతిష్ఠ లన్నియు మొదలు తెగిన తరువువలె నేల గూలినవి. కాని కోప మెంత యగ్గలముగ నున్నను, ప్రయత్నముపై హృదయ మంతటి నింకొకసారి శోధించి చూడగా, మా యన్యోన్యానురాగము పూర్తిగ నశించినట్లు లేకుండెను. నెడ్డు సంగతి నంతటిని మరచిపోయిన ట్లొక రోజైన నటించుట కష్టమని నే నపుడు తెలిసికొంటిని.

లారెన్సున కీ విషయమును గూర్చి యేమియు చెప్పలేదు. కాని కొమని మనము నే నాకర్షింపవలయునో వాని స్థితిగతు లెట్లుండునో కొంచెము వివరముగ జెప్పవలయునని మాత్ర మడిగితిని. ఆ యతిథి [illegible]లో నే లండన్ నగరము వచ్చునట.

[illegible]—"అతడు సామాన్యుడె! మంచివానివలె గన్పించును.

మొగమోటము యెక్కువ. ఆడువారనిన చాల బిడియము. నేనాతని నొక్కమారే చూచియుంటిని. అటుపైని మాకు ఉత్తరప్రత్యుత్తరములు మాత్రమె జరుగుచున్నవి. ఆతని ద్వీపమునకు "పెన్నుద్వీప"మని పేరు. లండను చేరుకొనునాటిరాత్రి నాతో గలసి భుజించెదనని యతడు వ్రాసియుండెను క్లబ్బున కరుగుటకు బదులు నే నతని నెటులనో గారడీ చేసి నీమేడకు దీసుకొని వచ్చెదను. ఒక్కసారి యత డిచటికి వచ్చి నిన్ను చూచెనా మరి కదలలేడు. ఆ తరువాత పని నీవు చక్కబెట్టవలయును."

"ఒక్క రాత్రిలో నూతన పురుషుని యెట్లు వశ్యము చేసికొననగు" నని నేను ప్రశ్నించితిని.

"ఓహో! గ్రాంటుగారికంటె నీబిడియ మధికముగ నున్నట్లున్నదే!"

"మంచిది నేనతని నాకర్షించుటలో సఫలీకృతనయ్యెద ననుకొనుము. ఆయన నిజముగ నన్ను ప్రేమించుచుననుకొనుము. అప్పుడు?"

నామాటలకు సంతసించి లారెన్సు యిట్లుపలికెను. "అప్పుడు మరేమున్నది? మనకు కావలయువరములను బడయుటయె. వెనుక చేయవలసినపనిని నేను చెప్పనవసరములేదు. నీవాడుదానవు గనుక నెట్లు ప్రవర్తింపవలయునో నీకే తెలియును."

"అనగా?"

"అనగా! నీవాడుదానవు కావా? ఇట్టి యంశములను నే నేమని చెప్పగలను? అయినను నీవింతగ నడుగుచున్నావుగనుక నానిశ్చితోద్దేశమును చెప్పెదను వినుము. మనకు కావలయునదియెల్ల నతని ద్వీపములో వర్తకముచేసికొనుట కధికారము మాత్రమె. అందువలన ఆదేశస్థులు చాల సంతోషించెదరు. మనకు బాగుగ లాభము రాగలదు. గ్రాంటునకుగూడ లాభమువచ్చును—"

"ఆయనకుగూడ లాభము కలుగునెడల నీతంత్రమంతయు నేను

ప్రత్యక్షముగ నతనినే యడిగినయెడల బాగుగనుండదా? ఇంత ధన వ్యయమేల?"

లారెన్సు నామాటలకేమియు బదులు చెప్పజాలక నేమియో యాలోచించుచున్నవానివలె నటించుచు నూరకుండెను. కొంతసేపటి కతడు,

"ఆప్రశ్న కుత్తరము కావలయునన్న నతనినే యడుగుట మంచిది" అని యత డయిష్టముతో బలికెను.

"నీవిపుడు చెప్పిన సుగంధద్రవ్యము లేగాక నీకు కావలసిన వింకే వియో యాద్వీపమునం దుండవలయును." అని మెల్లగ బలికితిని.

బలవంతముగ రానినవ్వును తెచ్చుకొనుచు నత డిటులనియెను. "లేకేమి? మండ్రగప్పలు, ఎఱ్ఱతేళ్లు, ముసలిపక్కులు, సుమారొక లక్షకుందేళ్లు, యింకేవియో యున్నవనుకొనుము. వీటి యన్నిటితో నాకేమి ప్రయోజనము?"

ఇంక నతని నేనడిగినను లాభములేదు. ఇంతకంటె నధికము చెప్పుట కాతడు నిశ్చయించుకొనలేదు. నేను చిన్నదాననైనై యుండవచ్చును. కాని లారెన్సు మాటలనమ్మి మోసపోవునంత పసికూననుగాను. ద్యూకు అండు ద్యూకు కంపినీలో లారెన్సు యెట్లు వ్యవహారించు చున్నాడో నాకు తెలియకపోలేదు. ఏదియో మూలనున్న చిన్న దీవిలో ననాగరికపు అడవిమనుష్యులతో సుగంధద్రవ్యముల వ్యాపార మొనరించుకొను అధికారము సంపాదించుటకై సుమా రిరువదివేల నవరనులసొమ్ము నింత నిర్లక్ష్యముగ పాడుచేయునంత యవివేకికాడు. ఆద్వీప మేదియో హిందూదేశమువలె నతివిశాలమైన దైనయెడల నమ్ముకొనవచ్చును. ఎచటనో శాంతమహాసముద్రమునం దున్నదట. ఊరును, పేరును లేనిది. సుగంధద్రవ్యముల నచటికి దీసికొనుపోవు [illegible]యినను కలసిరాదని యెవరైన చెప్పగలరు. గ్రాంటు

నకు మాత్ర మీపాత్రము తెలియకుండునా? ఇట్టిస్థితిలో నతడు తన దీవియందితడు లేమపై మోహించుట కియ్యకొనునా?

సెంటుజేమ్సుస్క్వేరులో మేము మాట్లాడిన మేడలో మేము దిగ వలసిన రోజు వచ్చెను. దానిపై నా చిన్నతనమునం దనుభవించిన దాని కెన్నియో రెట్లెక్కువవైభవముగ కాలము గడుపుచుంటిని. అచటి వస్తువులెంతయో సౌకర్యమునిచ్చునవియె గాక అరేబియా రాత్రి కథలలో చెప్పిన స్థితియద్భుతావహముగ నుండెను. చూచువారిని భ్రమింపచేయుటయె వీటి ముఖ్యోద్దేశము. గ్రాంటు సామాన్యరకపు మనిషియే యని పెక్కునారులు లారెన్సు నాతో చెప్పుచుండెను. అవసరమున్నప్పుడును, లేనప్పుడును గూడ యీమాట పదేపదే చెప్పుచుండుట నాకు చికాకు కలిగించుచుండెను. లారెన్సు మాటలను బట్టి చూడగా, గ్రాంటు యెక్కువగ చదువుకొనినవాడు కాడనియు, గౌరవ ప్రతిష్ఠలతో జీవించుచున్నవారిలో గలసిమెలసి తిరుగుట కట్టియవకాశములు లేనివాడనియు తెలియుచుండెను. ఆయనకు సినిమా ప్రదర్శనములందు చాల ప్రీతియనియు, సినిమా బొమ్మలనుజూచి పెద్ద కుటుంబములోని ప్రవర్తించు రేమోయని యూహించుచుండుననియు మన మదేరీతిని ప్రవర్తించునెడల నతని నతిశీఘ్రముగ వశపరచుకొన వచ్చుననియు లారెన్సు చెప్పెను.

౬

నేను నాయికగ నుండవలసిన ఈ క్రొత్తరకము నాటకములో సహాయ పాత్రధారులుగ నుండు ఈ మనుష్యులెవరో, లారెన్సు వీరి నెచటినుండి, యెట్లు తీసికొనివచ్చెనో యని నా కాశ్చర్యముగ నుండెను. డబ్బు యిచ్చెదననుటయె గాక సంకేమి యిచ్చెదనని యాశ గొల్పెనో నాకు తెలియ

దు. కాని మొత్తముమీాద ముగ్గురుస్త్రీలు, ఇద్దరు పురుషులు, నంద యును గలసి అయిదుగురుండిరి.

ఆ ముగ్గురు స్త్రీలలో పెద్దది పార్కీ-బ్రౌను కన్య. ఈమె కింకను వివాహములేదు. అందమైనదే కాని ముఖము మాత్రము కొంచెము పురుషభ్రాంతిని కల్గించుచుండెను. బ్రిడ్జియాటయందామె కెంతయో యిష్టము. రెండవయామె పేరు మార్షియాఫిన్లె. మా నాటకములో నా కీమె యత్యంత ప్రియురాలుగ ప్రవర్తింపవలసియున్నది. పొట్టిగను, కొంచెము స్థూలముగను నుండి యామె సుమారు ముప్పదియైదు సంవత్సరముల యీాడుగలిగినట్లుండెను. ఆమె బట్టకట్టు విధము నాకేమి యు నచ్చలేదు. కాని లారెన్సామె నా విధముగ కట్టుకొనన నియమించెనట! ఇంక మూాడవది ఫ్లోరెన్సుమర్చిసను. ఈమెకు సుమారు ఇరువది యే డేండ్లుండవచ్చును. కొంతవరకు ఆకర్షణీయముగ నుండి యామె చూడ వచ్చిన ప్రతిపురుషునిదెస తనటోపీ నించుక అనుకూలముగ ద్రిప్పు చుండును. ఇంక పురుషులిరువురిలో నొకని పేరు హ్యూబర్టు ఫిన్లె. సుమారు నలుబదియైదువత్సరము లుండవచ్చును. ఈతడు మార్షియా భర్తగ వ్యవహరింపవలసియుండెను. రెండవవానిపేరు ఫ్రెంటన్క్రేగు. ఇతడు లారెన్సున కాప్తమిత్రుడుగ ప్రవర్తింపవలసియుండెను.

"వీరితో గలసి నేను పార్కులో షికారున కరుగుటయు, బజారుల కేగుటయు, వేడుకగ మాట్లాడుచుండుటయు జరుగుచుండెడిది. ఒకరు గాని, యిద్దఱుగాని, అందఱుగాని వారివారి యిష్టప్రకారము భోజన ములకును, విందులకును, ఫలహారములకును వచ్చుచు బోవుచునుండిరి.

లారెన్సు ఏర్పాటులను గూర్చి మాలో మే మెట్టిప్రసంగము నొనరింపరాదని యతడు త్తరువుచేసెను. మా పాత్రలను మేము జాగ్రత్తగ పోషింపప్రయత్నించుచుంటిమి. ద్వీపాధిపతివచ్చునప్పటికి "తూ"

"చ" లు తప్పకుండ మా పాఠములను జాగ్రత్తగ నొప్పగించుటకు ప్రయత్నమొనరించితిమి.

మొత్తముపై నీ నాటకమంతయు నాకు చాలవింతగ దోచెను. ఎక్కడెక్కడివారో అప్పటికప్పుడు వచ్చిన మిత్రులవలె ఇష్టాగోష్ఠుల • సలిపి తమకు కావలసిన వస్తువులను తెప్పించుకొని భుజించుచు బోవు చుండెడువారు. వా రొకప్పు డనుకూలముగను, ఒకప్పు డసందర్భము గను ప్రవర్తించుచుండెడివారు. ఈ నూతన నాటకసంరంభమునం దీ యధికప్రసంగప్రవర్తనలు మరింతవినోదము గొల్పుచుండెడివి. నాటక ములో తనభార్యగ నటింపవలసిన మార్షియావిషయమున నతడప్పు డప్పుడు కొంచె మసందర్భముగ ప్రవర్తించుచుండెను. ఒకనాడతని దుడుకుతనమునకు నొచ్చుకొని మార్షియా నాటకము వీడి యావలికి బోయెదనని బెదరించుటగూడ జరిగెను. ఆమెకు నిజమైన భర్తయుం డెననియు అతనికామెయం దమితమగు ప్రేమయుండెననియు తరువాత నాకు తెలిసెను. నిజజీవితమున మనుమలనెత్తినదయ్యు పార్కిబ్రౌను నాటకములో మాత్ర మొక కన్యగ ప్రవర్తింపవలసియుండెను. తన మను మలవలె వచటప్రవర్తింపకుండుటకై యామె నప్పుడప్పుడు హెచ్చరించు చుండవలసి వచ్చెడిది. ఇంక మర్చిసనుకన్య చాలగడుసరి. ఆమెకు లారెన్సుపై నిజముగ ననురాగముండెను. లారెన్సుకు నాపై ననురాగ ముండుటనుగాంచి యామె నన్నుజూచి యీర్ష్యలేకుండెడిది. స్త్రీలు సామాన్యముగ గనవరచునంతకంటె నెక్కువ నైపుణ్యమును, చతుర తను ఆమె గనబరచుచుండెను. లారెన్సున కామె నాటకపువలపులు తరచుగ మోహపాశములయి బాధించుచుండెను. ఫ్రెంటన్ఫ్రకేగువలన నెవరికెట్టి బాధయు లేకుండెను. ఆయనకిచ్చిన పాత్ర యతనికి చక్కగ నమరెను. ఎప్పుడు చూచినను క్లబ్బులచుట్టూ తిరుగుచుండుటయు, లారెన్సు గుఱ్ఱములను, మోటారు బండ్లను యిష్టానుసారముగ నుపయో

గించుటయు రోజునకు నాలుగుమారులైన తృప్తికరముగ భుజించుటయు, అదిగాక వేకువజామున నొక కప్పు తేనీరును అర్ధరాత్రి సమయమున కొంత ఫలహారము పుచ్చుకొనుటయు నతనికి అనుకూలముగ తోచెను. నాటక మెప్పుడగునా మే మెప్పుడు బయటపడుదుమా యని మేమనుకొనుచుండగా నతడు నాటక మెక్కడ పూర్తియగునో, తన ఫలహారము లెక్కడ తప్పిపోవునో, యని భయమొందుచుండెను. ఆకలికి తగినట్లుగ వడ్డింపగోరుట తప్ప నతనివలన మాకెట్టి యిబ్బందియు గలుగలేదు. ఆయాకలిమాత్ర మద్భుతముగ నుండుటయెగాక లారెన్సుకొఱకు ప్రత్యేకముగ నేర్పడినట్లు గన్పించుచుండెను. ఆతనిపాత్ర మట్టిదివా గనుక నతని కెవరెట్టి యాటంకము చెప్పుటకును వీలులేకుండెను.

మార్గియా ఫిన్లేకును నాకును కాలక్రమమున స్నేహము కుదిరెను. వయస్సున నాకంటె నామె చాల పెద్దదయినను మర్చిసను కన్యకంటె ననేకవిధముల మంచిదిగ గన్పించెను మర్చిసను స్వభావము మంచిదిగాదు. నక్కకెన్ని జిత్తులుండునో యామెకన్ని జిత్తులుండెను. ఆమె నీనాటకములోనికి దెచ్చుట మిక్కిలి హానికరమని నాకు తోచెను. లారెన్సు విషయమునందామె యవలంబించుచుండిన చనవుల కతడ ట్లే యూరకుండునెడల ఈలాభమంతయు గూబలలోనికి వచ్చునట్లామె చేయునని నేననుకొనుచుంటిని.

ఒకనాడు ఫిన్లేయును నేనును భోజనము చేయుచుండగా నామె మర్చిసను ప్రసంగము నెత్తి మాటల ధోరణిలో "మర్చిసను మిాయన్న గారి నతివిపరీతముగ వలచినట్లున్నదే!" యని పలికెను.

నేనేమియు మాట్లాడకుండుటను జూచి "ఆతని కామెయం దెటులున్నది?" యని మరల నడిగెను.

లారెన్సు కెవరియం దెక్కువ మక్కువో నేనెఱుగుదును గాని అట్టిమాట చెప్పుట మంచిదికాదని యెంచి,

"లారెన్సు వివాహమున కియ్యకొనడు." అని పలికితిని.

మార్షియా నామాట విని, క్రీగంట జూచుచు తుంటరితనముగ నవ్వెను. ఆ నవ్వులో చాల యర్థ ముండెను. లారెన్సు నిబంధనల నించుక జవదాటుచు నప్పుడామె యిట్లు పలికెను.

"తన కెందుల కింత డబ్బిచ్చి యుంచుచున్నారో ఆమాట నామె మరచిపోవుచున్న ట్లున్నది."

నేను గూడ నాటకనిబంధనల నతిక్రమించి "చూచిన ప్రతిపురుషుని వలచుటకె గద యామె నిచట నుంచినది; ఆ పనినే చేయుచున్నది. ఇందు తప్పేమి?" యని యంటిని.

"అట్లయిన క్రేగుహ్యూబర్టులయం దట్టి వలపునె నటించవలయును గద! ఆజాడలు కానరావేమి?"

ఈరీతి నాటపాటలతో ననేక దినములు గడువసాగెను. వారములు మాసములు గూడ నతిక్రమించుచుండెను. చివరకు యావజ్జీవ మిట్లే గడుపవలసియున్నదా యని నా కపరిమితమగు యసూయ గలుగు చుండెను. దినములు గడచుకొలది కొంతమంది పాత్రధారుల కిదియె యనుకూలముగ గన్పించెను. శీతకాలము గడచి వసంతకాలము సమీపించుచుండెను. ఇంక నే నెన్నిదినము లిట్లు గడుపవలయునో యను చింత పెరుగుచుండెను. మాకిచ్చిన పాత్రల సంభాషణ వాక్యము లన్నిటిని పూర్తిగా కంఠపాఠము చేసితిమి. రిహార్సిలు లనుదినము జరుగుచునే యుండెను. ఇంక యదార్థనాటకము నారంభించుటయె తరువాయిగా నుండెను. ఈ తరువాయి కేమి కారణము? వెంటనే నాటకము నేల యారంభింపరాదని నాలో నేననుకొన నారంభించితిని. ఈ నాటకపు హడావిడి నా విచారమును చాలవరకు పారద్రోలెను. కాని పూర్తిగా మాత్రము నణపజాలకబోయెను. మనస్సునకును, శరీరమున కును గూడ వ్యాయామము కావలసినంత యుండెను గాని సం[illegible]

నకు తగిన ప్రయోజనము మాత్రము గన్పించకుండెను. ప్రతిక్షణము రిహార్సిలు జరుగుచుండెను గాని చూచువారును . వినువారును లేనిది పాత్రధారుల కేమి యుత్సాహ ముండును ?

అంత నొకనాడు ఏప్రిలు పదియవ తేదీ యని జ్ఞాపకము—ఆదిన ముదయముననే లారెన్సు నా మేడ కతిత్వరితగతిని వచ్చి "గ్రాంటు గారు టిల్బరీకి వచ్చినట్లు తంతి నిచ్చిరి. నే నతని తప్పకుండ కలసి కొనెదనని మరల ప్రత్యుత్తర మిచ్చితిని. నేటిరాత్రి నాతో విందార గించుట కతడు సమ్మతించెను. అనగా రాత్రి యిచ్చటనే అంగణము విందు నారగించవలసి యుండును. తగిన ప్రయత్నములం దుండెద వను కొనియెదను" అనెను.

ఆ మహాసమయము మేదియో వచ్చునప్పు డెట్టి యాందోళనము లేకుండ నిశ్చలముగ నుండవలయునని నే ననుకొంటిని. కాని లేనిపోని యాతురత యేదియో మది నుదయించి శరీర మంతయు కంపింప నారంభించెను.

నాచేష్టలను జూచి లారెన్సు దిగులుపడి "ఇదిగో లోర్నా ? ఇప్పు డిట్టి భయమేమియు పనికిరాదు. ఈ తుదిగడియలో నీవిట్టి పిరికితనము తెచ్చిపెట్టుకొనునెడల యీ నాటకమంతయు జెడిపోవును. ఈ యపార ధనవ్యయమంతయు బూడిదలో పోసిన పన్నీరుచందమగును.

నాకప్పుడు తలనొప్పిగూడ వచ్చెను. దాసీని పిలచి, మందు తెప్పించి, తలకు మర్దనచేయుమంటిని. ఆ సమయములో లారెన్సు విందును గూర్చియు, ఆయేర్పాటులనుగూర్చియు మరల జెప్పసాగెను. ఈసంగతి నిదివర కాతడు నాతో చెప్పుటయు, నేను పనివారందఱిని తగిన రీతిని హెచ్చరించుటయు నెన్నియోసారులు జరిగెను.

[illegible] కొంత ధైర్యము నవలంబించి లారెన్సునకు సంతోష మొన [illegible] "అంతయు క్రమముగనె జరుగును. నీవేమియు భయపడ

వలదు. వలయునెడల యిప్పుడే మిత్రులందఱికి కబురంపి వారి నా యీ పనులయందు నియోగించెదను. పోనులో మిత్రులను పిలువనా ?" అని శాంతముగ బలికితిని.

"నీవు వెళ్లనక్కరలేదు. పాపమెంతయో బాధపడుచున్నావు. నేనే వెళ్ళి పిలచెదను రాత్రి తొమ్మిదిగంటలవేళకు నీచేతనైనంత మనోహరముగ నలంకరించుకొని యుండవలయును. ఆవిషయమై తగిన ప్రయత్నములను చేయుము. నీమూర్తినిజూచి అగ్గాంటు జన్మజన్మములకు గూడ నిన్ను మరవలేకుండ నుండవలయును ఒక్కగడియ విడచిపెట్టి యీవలి కరిగినవెంటనే మరల వచ్చి చూచువలె కోర్కెలేన ట్లుండవలయును. ఎట్లలంకరించుకొనెదవో నీ యిష్టము! "

"అయ్యో! లారెన్సు! నేనేమని చెప్పుకొను? నీవు చేయు మోసమేమియు బాగులేదు." అనుచు నేకరువుబెట్టితిని. కంఠము బొంగురు పోయిన ట్లుండెను. మాటలధ్వని సమముగ లేకుండెను. "అతడు నిజముగ నన్ను మోహించి ప్రేమించునెడల అప్పుడు చాల అన్యాయముగ నుండును. ఇంకొకరిని వివాహమాడుటకు నేనెంతమాత్రము——"

ఆమాటలను వినజాలక లారెన్సు దగ్గఱకువచ్చి నాచేయి పట్టుకొని యెను. కోపముతో నతని కంఠస్వరము చలించుచుండెను.

"చివరగడియలలో నెట్టి తెలివితక్కువపని చేయుటకును వీలులేదు. నీకది తెలియును. మొదటనే చెప్పితిని. నన్నిపుడు మోసగించుటకు వీలులేదు. నేనెంతమాత్ర మందుల కంగీకరింపజాలను. ఇప్పుడు తప్పించు కొనజూచుటకు నీకు ధర్మముకాదు. నీవు మొదటనె వాగ్దానము చేసి యుంటివి. నీ వాగ్దానమున కెట్టివిలువయు లేదా ? రిత్తమాటలనాడు టకా నాధనమును, కాలమును, ఇంత కొల్లగొట్టుట! ఆసంగతి నేమైన నాలోచించియే మాట్లాడుచుంటివా ?

తా నెంత ప్రయాసపడుచున్నదియు ఎంత నష్టపడుచున్న దియు

నాతో నిదివర కేమియు చెప్పలేదు. కాని ఆయన నన్ను నమ్మికొని యింతపనిని చేయుచున్నాడనుటకు సందేహములేదు. ఆతనికి సహాయముచేసెదనని నేను వాగ్దానముచేసినదియు గూడ వాస్తవము.

నే నూరకుండుటను గాంచి యత డత్యంత యేహ్యాభావముతో "లోర్నా! ఆడుదానిని నమ్మనే నమ్మకూడదా?" అని యడిగెను.

ఆ మాట నా హృదయకుహరము నతితీవ్రముగ భేదించెను. నేను వాగ్దానము చేసినమాట వాస్తవము. అతడు నా కిచ్చిన యన్నిటి నతి స్వేచ్ఛగ ననుభవించుచుంటిని. ఇప్పు డాతని ప్రయత్నము ఫలోన్ముఖమునకు రాబోవుతరిని వెనుకంజ వేయ బ్రయత్నించుచున్నాను. ఇట్టిపని నా మనస్సునకు నాకే యసందర్భముగ దోచెను. మా యాడువారి నందరి నాక్షేపించుటయా యను అతిశయ మొకటి నా కొత్తిడి గలిగింప నారంభించెను. నా మూలమున స్త్రీజాతి కెట్టియపకీర్తియు రాకూడదని నిశ్చయించుకొని న్యాయబుద్ధిని సంగతి సందర్భముల వితర్కించుకొని లారెన్సకరమున కరముంచి యిట్లు పలికితిని.

"లారెన్స! నీ వెంతమాత్రమును భయపడనవసరములేదు. నేను నా వాగ్దానము నీసుమంతయు జవదాటను. గ్రాంటుగారు నన్ను జూచి మోహావశులగుటకు నాచేతనైనంతవరకు ప్రయత్నించెదను. కాని నా కింకొక సంశయము మాత్రమున్నది. దాని నిప్పుడు—చెప్పుట—అంతగా—"

"ఏమి చెప్ప నెంచితివో యంతయు చెప్పివేయుము. నీళ్ళు నములుచు మరి దాగుడుమూత లాడకుము."

"దాగుడుమూతల కేమున్నది! నేనుగూడ—మనలో మనమాట—కిదెంటి మేలెంచవలయునుగదా! గ్రాంటుగారిని ప్రేమించు నెడల [illegible]యవలయునో యని సంశయించుచున్నాను."

[illegible] కాలకోపము వచ్చెను. "నీవిదివరకు పెండ్లి చేసికొని

యేడ్చితివేమో! ఆ సంగతి నాలోచింపకనె మొదటి మగని సంగతి తేలకుండగనె మరియొకని నెట్లు కట్టుకొనగలవు; అదిగాక నీ వట్టి యకార్యకరణము చేసి నాచే బలవంతముగ నా యదృష్టహీనుని చం పింపకుము" అనుచు నతడు నావైపు దృష్టి బరపునపుడు ఆ కండ్ల యం దేదియో భీకరకాంతి యొదవి నా కమితమగు భయము కలిగిం చెను. అయిన నెట్లో వెంటనే తెలివితెచ్చుకొని "నీ వంటి వాడటు వంటి హీనకార్యము నొనరింపకూడ"దని పలికితిని.

"నాచేత నిట్టి నీచకార్యము చేయింపనిష్టములేని యెడల జాగ్ర త్తగా నుండుము. నేను వెనుక నొకమారు చెప్పినసంగతి నేమఱకుం డుము. మేమిద్దరము కలసి రాత్రి ఎనిమిది గంటలకు వచ్చెదము. అంతవరకు తగినప్రయత్నములలో నుండుము."

అనుచు నతడు నా కరము నందుకొని, ముద్దిడి మరల విడిచిపెట్టెను. నేను మందహాసపూర్వకముగ నతని పలుకరింప బ్రయత్నించితిని. గాని యాతని ముఖము వీక్షించునప్పుడెల్ల విపరీతముగు భయము గల్గుచుం డెను. ఇదంతయు పూర్తియైనపిమ్మట—లారెన్సు నన్ను కోరునదే మి? ఇంతవరకు మా బంధుత్వమునకు గాని, స్నేహమునకు గాని యెట్టి యంతరాయమును గలుగకుండ మెలుకువతో ప్రవర్తించితిని. కాని చివర కెప్పుడో కలహింపవలసిన దినము రాకమానదని విదితమగు చుండెను.

కాని యీ దినమే యా కలహదినముగా మారునని మాత్రము నే నించుకయు దలంచకుంటిని. లారెన్సుపోయిన పిమ్మట నాడేమేమి జరి గినవో ఆ సంగతులు నా కంతగా జ్ఞాపకములేవు. ఆ సాయంకాలము కలలోవలె పనులన్నియు గడచిపోవుచుండెను. మిత్రబృందమును విందు నకు పిలువనెంచి మార్గరీయా ఫిన్లేను ఫోనులో పిలచితిని. ఆమెవచ్చిన వెంటనే నా యలంకరణమును పరీక్షించి దానియందుండు లోటుపాటు

లను జెప్పుమని యామె నడిగితిని. మేడసంతటిని వివిధవాసనల విర జిమ్ముచు వివిధవర్ణముల నలరారు పుష్పములతో నలంకరించితిని. వింధారగించు బల్లలును కుర్చీలును గదిని నాకత్యంతప్రీతికరముగ నుండు నట్లు నలంకరించి పనివారల కసంఖ్యాకములగు నుత్తరువులనిచ్చి తల బరువుగ నుండుటవలన కొంచెము విశ్రాంతిదీసుకొనుటకై లోనికరిగి తిని. ఆమేడయు నాయేర్పాటులును కేవల మస్వాభావికముగను, మాయావినిర్మితములుగను గన్పించెను. అంతట నాయాలోచనలన్నియు పరిపరివిధముల పరువెత్తసాగెను. ఎంత మరలింతమన్నను మరలకుం డెను. చివరకాయాలోచనతో నాతల నాడులన్నియు కంపమెత్త నారంభించెను. ఈయూహాపరంపరల బారినుండి తప్పించుకొనుటకై కొత్తదుస్తుల ధరింప నారంభించితిని. దానికింక చాలావేళ యుండెను. అయినను లేనిపోని విచారములను పెట్టుకొని మనస్సు చెడగొట్టుకొను నెడల లారెన్సు ప్రయత్నముల కెక్కడ భంగముకలుగునో యని భయ పడి యేదియోపనిలో నిమగ్ననై యుండిన నాయాలోచనలు తమంతనే యంతరించునని యట్లు చేసితిని. లారెన్సున కమితప్రీతికరమగు చంద్ర కాంతుల వెలిజిమ్ము పట్టుగౌను తొడగికొంటిని. కొప్పులో దురిమిన దంతపుపన్నియు, చెవుల నలంకరించుకొనిన వజ్రపు వలయములును నాముఖకాంతికి నూతనతేజము నొసగుచుండెను. అలంకరణ మెట్లు న్నదోయని యద్దములో చూచుకొని గ్రాంటుగారికి మనోవేదన గలి గించు మనోహరప్రతిమ నాముఖమం దేర్పడినదని నిశ్చయించుకొని లారెన్సు దానికెంతేనియు సంతసించునని తలచితిని.

అందరును వచ్చుట కొక యరఘంట ముందుగా వచ్చి నాయలం కరణమం దేమైన లోపము లున్నచో సవరింపగలదను యుద్దేశముతో మార్లి యాను పిలిపించితిని. ఆమె నా యలంకరణమును చూచి యాడు వారి నాడువారు మెచ్చుకొను రీతిని ప్రశంసించెను.

“ఆ తెలివితక్కువ ఏంథోనీసన్యాశి ప్రపంచమున చూడదగినవారి నెల్ల చూడలేదు. వాడీ ముఖమునే చూచియుండెనా యాతడా రీతిగా సన్యసించి యుండడు. ఇంక ఫ్లారెన్సు, మూర్షియను సంగతి చెప్పుట కేమున్నది? సిగ్గుతో తలవంచుకోవలసినదే” అనిపల్కెను. అటుపై నేమి జరిగినదో నాకంతగా జ్ఞాపకము లేదు. నానావిధధూపదీపపరిమళ వాసనలతో గమగమలాడుచుండిన నా కచేరిగదిలోనికి వచ్చుచుండెడు యతిథుల నెల్ల యథోచితముగా గౌరవించుచుంటిని. ఫ్రంటను క్రేగు కాబోలును నాతో నేమేమియో మాట్లాడుచుండెను. ఇంతలో బట్లరు తలుపు తెరచి, అమ్మా! డ్యూకుగారును, గ్రాంటుగారును దయచేయు చున్నారని చెప్పెను. అదివరకు బాగుగా రిహార్సులలో నలిగిన పాత ముల నందరు నొప్పగించుచుండిరి. మూర్షియా ఫిన్లేగారలు చాల వినో దముగా మాట్లాడుకొనుచుండిరి. నేనొక యడుగు ముందునకు వేయు సరికి నాతో మాట్లాడుచుండిన ఫ్రెంటన్ క్రేగు అదివరకొక సోఫాపై కూర్చుండి మాట్లాడుకొనుచుండిన మూర్షియా ఫార్క్ బ్రౌనుకన్యల మధ్య కరిగి యచట కూర్చుండెను.

“లోర్నా! వీరు నా మిత్రులగు గ్రాంటుగారు. ముందుగ చెప్ప కుండ వీరి నిచ్చటికి తెచ్చినందులకు—” అని లారెన్సు ఏమేమియో చెప్పుచుండెను. ఆశ్చర్యముతో మతిపోయి నేను నూతనాగతుడైన యతిథి యనగా గ్రాంటుగారి ముఖ మనుకొని—నా ప్రియభర్త నెడ్డు భేజా ముఖమును—ఓవ్వెరపడి చూచుచు నోట మాట రాక స్తంభించి పోతిని.

౧౦

నెడ్డు నచట నావిధముగా కలసికొనినందులకు నాకమితే భయము గలిగెను. నావలన గాని, యాతనివలన గాని యేమాత్ర మపచారము కలిగినను ఆతని యథార్థస్థితి యందరికిని తెలిసిపోవును. మా నాన్నగారి

యింటియందత డొనర్చిన దుండగమునకే గాక మరికొన్ని దుష్కా ర్యములకు గూడ పోలీసువా రాతని పట్టుకొనుటకు విశ్వప్రయత్నములు చేయుచున్న సంగతి నాకు పూర్తిగా తెలియును. ఇదివర కెవరో "వింతపురుషు" డని తెలియక బాధపడుచుండిన పోలీసువారికి "వింత పురుషుడు" ఫలానా మనిషియని రూఢి యయ్యెను. ఆ వింతపురుషుడగు శేజునకు "గ్రాంటు" అను నామాంతర మున్నదని వారికి తెలియునెడల నింకేమి యున్నది? ఇంక నావిషయమా? నా కీయాకస్మికసమా వేశము అత్యద్భుతముగా దోచెను. నెడ్డు క్రొత్తక్రొత్త వేషముల గూడ వేసి డబ్బు సంపాదింపగలవా డని విస్మయ మొందితిని. కాని యేమియు నెరుగని లారెన్సు యీతని వలలయం దెట్లు చిక్కుకొనెనో నా కూహింప శక్యము గాకుండెను. ఆ సమయమున నాయొంటిపైన ననేకవేల సవర నుల విలువగల ఆభరణములుండెను. వాటి నెట్లు కాపాడుకొనవచ్చును? పోలీసువారి కెగనామము పెట్టి తిరుగుచున్న నెడ్డు యీ వేషముతో నా మేడమీది కేలవచ్చెను? ఇంకేమి యూహునో యని యనుకొం టిని. కాని యీతని కీ వెర్రిలారెన్సు యెట్లు తటస్థమయ్యెనో తెలియ కున్నది.

నన్ను చూచి నెడ్డు గూడ విస్మయ మొందెను. అయినను చెంత నున్న వారి కెవరికిని తెలియకుండ కప్పిపుచ్చెను. నేనొక్కర్తెనుతప్ప మరి యెవ్వరా సంగతిని గుర్తింపలేదు. నా శరీరమునం దెట్టి చంచల నము గన్పించినట్లు లేదు. మే నంతయు గడ్డకట్టుకొనిపోయెను. నేనిచట నుందునని నెడ్డు కలనైన దలచి యుండడు. ఆతని వైఖరిని బట్టి నా యూహ సరియైనదిగ దోచెను. ఆతని నేత్రము లరుణము లయ్యెను. ముఖ మమితకోపమును సూచించెను. కొయ్యబొమ్మను జూచి యనూ హ్యతో నూరకుండునట్లతడు నన్ను జూచి యూరకుండెను.

అంతట నేనాతనికి కరచాలనము నాకై చేయి నందిచ్చితిని. ఆత

నిముషమతడు కరము లటులనే పట్టుకొని నాయందు అనూయగలిగిన దని చెప్పుట కొరకనూరు చేయి గట్టిగా నొక్కి విడిచెను.

ఎట్లనో లేచి నవ్వు తెచ్చుకొని "గ్రాంటుగారు తమ్మాదరింపగల భాగ్య మబ్బినందులకు నాకెంతయో సంతోషముగా నున్నది. లారెన్సు గారు తమవిషయమై పెక్కుసారులు చెప్పుచుండిరి. చాలదూరము నుండి వచ్చుచున్నారు గాబోలును?" అని పలికితిని.

"అవును—చాలా దూరమే!" అని తొందరగా పలికి అతడూర కుండెను.

నేను కొంచెము ప్రక్కగ తిరిగి తక్కిన నామిత్రులందరి కతనితో పరిచయము గలిగించితిని.

వారికందరి కతడెవరో గ్రాంటుగారని తెలుపుచుండినను నాభర్తయే యనుసంగతి నే నెరుగుదును. నాకిదివర కెంతయో పరిచయమైన యామొఖమునం దిపు డేదియో మార్పువచ్చిన ట్లుండెను. ఇదివర కెంతయో ప్రియము, మోదము, నొసగూర్చుచుండిన వదన మిప్పుడు భయమును, కోపమును, ప్రేరేపించుచుండెను.

నెడ్డు పొడవరికాడు. అట్లని అంత కురచవాడుకూడ గాడు. సన్నని శరీరముగలవాడు. ముఖముమాత్రము యేలనో పచ్చబాఱియుండెను. అందువల్ల ఆనీలికన్నుల యందమునకు కొంతమార్పు కలిగెను. ముక్కు కొంచెము పొడవైనట్లుండి చూచుట కందముగ నుండెను. అతనిపెదవు లవుడేలనో మూతపడి దగ్గఱగా బిగియబట్టుకొని యుండెను. ఫాలభాగమునం దెడమప్రక్కను నొసలు మొదలు చెవివరకు కనబడియు కన బడకుండ నుండెడి సన్ననిమచ్చను నేను గుర్తింపగల్గితిని. చిన్నతన మున కోతికొమ్మచ్చు లాడునప్పుడు చెట్టుమీదనుండి పడుటలో రాయితగిలి తనకీదెబ్బ తగిలినట్టు ఆతడు నాకిదివరలో చెప్పియుండెను. కోతికొమ్మచ్చులప్పుడు తగిలెనా? దొంగతనముచేసి పరు గెత్తునప్పుడో

కాలుజారి పడుటవలనతగిలెనా యని నాకిపు డనుమానము కలిగెను. ఆసాయంసమయ విలాసార్థపురుస్తు లతని కెంతయో వన్నెగూర్చు చున్నవని నాకుతోచెను.

ఆతని చూచుకొలదిని నాభయము తగ్గిపోవుచుండుట నా యంతట నాకే ఆశ్చర్యముగా దోచెను. నెడ్డు నన్ను గుర్తించిన సంగతి నితరులకు తెలియకుండ ప్రవర్తించుచుండెను. అదిచూచి నేనుగూడ అటులనే ప్రవర్తింపవలయునని యాతనియుద్దేశ్యమై యుండును. తమ యదార్థోద్దేశములను గప్పిపుచ్చి యొకరినొకరు వంచింపప్రయత్నించుచు నీ వింతనాటకము నాడుచున్న యీపురుషులిరువురిలో నే నెవరి కెక్కువ కృతజ్ఞురాలనుగ నుండవలయునో నిశ్చయించుట కష్టముగా నుండెను. దిక్కులేక పలుయిడుముల బడుచున్నప్పుడు నన్నాదరించి, డబ్బిచ్చి ప్రస్తుతము నాకుద్యోగమిచ్చిన యజమానియగు ఆప్తబంధువు లారెన్సునకా? లేక నన్నిట్టి విపరీతపరిస్థితులయందు విడచిపెట్టి నా యూసేమియు నాలోచింపక తిరుగుచున్న భర్తయగు నెడ్డునకా? ఎటు నిశ్చయించుటకు గాని నా కాలోచనపోకుండెను.

ఇంతలో విందు సిద్ధముగానున్నదని బట్లరు చెప్పెను. దీర్ఘాలోచనానిమగ్నయైయున్న నేనిపుడు మరల కష్టముపై నవ్వు నభినయించుచు తనచేతిని నాచేతి కందీయవలసినదని నెడ్డునకు సైగచేసితిని. అతడొక క్షణ మేమేమియో యాలోచించుకొని నాకరమున తనకరముంచెను. కాని నన్ను తగలకుండ దూరముగ నిలచియుండెను. నేనుగూడ తగిలియు తగలనట్లుతని వ్రేళ్లను పట్టుకొని దూరమున నిలచియుంటిని

ప్రత్యేక కారణములపై మాలో మాకొకరిపై నొకరికి కోపముగ్గల మంత నుండెను. నాపై కోపగించుకొనుటకు నెడ్డున కేమి కారణము [illegible] నాకు తెలియదుగాని నేనతనిపై నెంతయాగ్రహ మొందుట [illegible] గాఢణము లున్నవని నేననుకొంటిని.

కచ్చేరి గదిలోనుండి భోజన మందిరమున కరుగునప్పుడు చూచెడు వారి కాసడకలు క్రొత్తనూదిరి "క్రిల్లు" వలె గోచరించి యుండుననని నాకు తోచెను.

గ్రాంటుగారిని హాస్యము చేయనెంచి "గ్రాంటుగారూ! లండను నగరము చూచుటకు తమకిదియే మొదలా, లేక నిదివరకెప్పుడైన దయచేసిరా?" యని యడిగితిని.

"మూడ కేమి" యని యతడనెను

"పొరపాటు వశమునన్నైన మీరు స్ప్రింగ్ఫైల్డ్ హాలోటేలున కరుగ లేదుగదా?" యని కొంటెతనముగా నడిగితిని.

అందులకుఫుడు కోపగించుకొని "పొరపాటువశమున నేమి? ఉద్దేశ పూర్వకముగ యచట బసచేయుచున్నానని" యలజడి యేమియు లేకుండ చెప్పెను.

ఆసమయమున మేమిరువురము తక్కినవారికి చాలాదూరముగా నుంటిమి. ఒకరిసంగతి నొకరడిగి సంగ్రహముగ తెలిసికొనుటకు తగిన యవకాశముండెను. కాని యెవరాపనికి పూనుకొనెదరు?

ఒకరిపై నొకరికి కుతూహలంబంటిగ కోపముండెను. ఈయద్భుతనాటక మునకై లారెన్సు సమకూర్చిన మహదైశ్వర్యసూచకములగు వస్తువులు మాకట్టి ప్రసంగము జరుగుట కంతరాయము గలిగించుచుండుటయె గాక యతనికి నాపై నపరిమితమగు ననుమానము గూడ గలిగించినవి?

ఆయవస్థ నెట్టులనో గడపి భోజనమందిరమున కరుగునప్పటికి నా కెంతయో విశ్రాంతి కలిగినది. ఏవేవియో కుశలప్రశ్నల వేసికొని లోకాభిరామాయణము మాట్లాడుకొనుచు యెవరి కేర్పరచిన కుర్చీ లలో వారు కూర్చుంటిమి. కాని మాటలప్రసంగము మాత్ర ము పూర్వనిర్ణయము చొప్పున జరుగలేదు. నా ప్రక్క గూర్చుండిన

ఫిన్లేతో నేనును, తనప్రక్క గూర్చుండిన మర్చిసనుతో నెడ్డను మాట్లాడ నారంభించితిమి. అప్పటిలో మానిద్దఱు కొకరితో కొకరు మాట్లాడు కొన గలుగు ప్రసంగమేమియు దోచలేదు అందువలన భోజనము యథేచ్ఛగను; నిరాటంకముగను సాగుచుండెను. కొంతకాలము వేచి పిమ్మట లారెన్సు భోజన ఫలకముపై సమర్చియుంచిన పూలపొదల చాటునుండి నా వైపునిదానించి చూచుచుండెను. ఆసంగతిని గుర్తించి నేనుగూడ అతనివైపు చూచితిని. అంతట నతడు కోపారుణిత లోచనుడై యేదియో నమాధాన మడుగుచున్నవానివలె కనుబొమ్మలను పైకెత్తెను. అతడట్లేల చేసెనో యా సంగతి నాకు పూర్తిగ బోధపడెను. నే నెవరిని నా మాయావల్లరుల జిక్కించుకొనుట కీ నాటక మంతయు కల్పింపఁబడెనో యతడు నాయెదుట నున్నప్పుడు నే నిట్లుపేక్షించుట బాగులేదని దానికి తగిన సమాధాన మీయవలయు ననియు లారెన్సు యుద్దేశ్యముగ మే మేర్పఱచుకొనినట్లు తన మిత్రుని "నావలలో వేసికొన బ్రయత్నింపకుండుటయే గాక నతనికి తగిన కారణము గూడ చేయకుండుటకు లారెన్సు కోపగించుకొనుచుండెను. నేనా లోపమును సవరించుకొన ప్రయత్నించితిని. కాని కార్యము లేకపోయెను. ఫ్లారెన్సుమర్చిసను నా యుద్దేశ్యములను గ్రహించి, ఇంతవర కూరకుండి ఇప్పుడేల తనజోడ్డు తగులవలెనని యెంచి కాబోలును, నావైపు నిదానించి చూడనారంభించెను. మర్యాద లోపమనియైన యెంచక వారి సంభాషణ కంతరాయము కల్గింప బ్రయత్నించితినే గాని ఫలితము లేకపోయెను. వారిరువురు మరల నిప్పటిధోరణిలోబడి మాట్లాడుకొను సాగిరి. నెడ్డున కామెతో మాట్లాడుట చాల యిష్టముగ నుండెను. ఏలనో నాకు బోధపడలేదు. ఆమెకు తెలివితేటలు పూజ్యము. అంద [illegible]. అయిన నితరుల నాకర్షించుటలో మాత్రము కొంత [illegible] లేకపోలేదు. ఇదివర కామెను జూచినపుడెల్ల నా కేలనో

యసహ్యముగ నుండెడిది. ఇపుడీర్ష్యగూడ గలిసి యామెపై ప్రబల ద్వేష ముదయింపసాగెను. ఆవింతపరిస్థితులలో మాట్లాడుట కనేక ముఖ్యాంశములున్నను, నెడ్డానందామె నటించుచున్న యనురాగము విషయమై నాకు కొంత దురహంకారము కలుగనారంభించెను. తగినంత కారణము లేనిదే నాకా దురహంకార మేలకలిగెనో చెప్పజాలను.

స్త్రీలందరు లోపలికరుగుటకు వేళయయ్యెను. ఒకగడియసేపు సంగతి సందర్భములను సావకాశముగ నాలోచించుకొనుట కదును చిక్కినది గదా యని నాకపుడు పరమసంతోషము కలిగెను. వంటవాడు తలమొక సిగరెట్టు దెచ్చియిచ్చెను. నేనుగూడ నొకటి పుచ్చుకొంటిని. లారెన్సు యేర్పాటులనుగూర్చి మాలో మే మెన్నడును మాట్లాడుకొనరాదను నిబంధనప్రకారము మే మంతవరకు జాగ్రత్తగ నడచుకొంటిమి. మర్చిసను మాయన్న లారెన్సును తనవలలో వేసికొనుచుండుటనుగూర్చి మర్షియాతో మాట్లాడిన యే రెండు మూడు మాటలలోతప్ప ఇంతవర కెవడు మానిబంధనల నతిక్రమింపలేదు.

ఈదినమున ఎవరికొఱకీ నాటక మాడుచుంటిమో యాయతిథి యింటియందుండగనే మార్చిసను ఆనిబంధనల నుల్లంఘించుటయే గాక సామాన్య సాంఘికాచారములను గూడ నుల్లంఘించుచు తుపాకీగుండు పేల్చినట్లీవిధముగ నడిగెను.

"మీకును గ్రాంటుగారికిని యిదివరకే పరిచయమున్నదని నీయన్నగారెరుగరు కాబోలును!"

"మాకా! మాకెట్టి పరిచయమును లేదే!" అనుచు నే నసందర్భమునను మరింత యనుమానాస్పదముగను సమయమునకు తగని కల్లమాటనాడి తప్పించుకొన జూచితిని.

ఫ్లారెన్సు నాయులజడినిజూచి లోలోపల నవ్వుకొనుచు తన దక్షిణహస్తనఖాగ్రము లుపలక్షించుచు "అట్లయిన నేను పొరబడి యుండ

వలయును. ఛెల్సియాపేటలో జీన్స్‌బరోగారి హొటలునకు మీరుభ యులు గలసి వచ్చుచుండగా ననేకమారులు జూచినట్లు జ్ఞాపకము. అందువల్ల నట్లడిగితిని.'' అని సణుగుకొనెను.

గద్గదస్వరములతో మరల నట్లెన్నడు జరుగలేదని చెప్పితిని గాని అదియు నబద్ధమే. మావివాహానంతర దినములలో నా కప్పుడప్పుడు వంటచేత కాక రొట్టెలను చెడగొట్టుచుండునప్పుడు ఆ హొటలునకు మేమిరువురము తరుచుగా వెళ్ళుచుండెడువారము. అప్పుడా మెగూడ నచటికి వచ్చుచుండెనేమో? "మీరు అనగా మిమ్ములను గ్రాంటుగా రన్ని విధముల సరిపోయిన యువకులిరువురు—యెల్లప్పు డెంతయో ప్రేమాతిరేకమున దళుకొత్తు మందహాసములతో నన్యోన్యముగా మాట్లాడుకొనుచు నచట తఱచుగ గన్పించుచుండిరి. మీరొకరినొకరు వివాహమాడ నెంచుకొన్నారేమోయని తెలిసికొనగోరి జీనుగారి నడుగగా నాతడు మీయుభయుల కనతికాలములో క్రిందటనే వివాహము జరిగినదని చెప్పెను. కాని కొన్ని దినములనుండి మీయుభయులను— ఆ! మరచితిని. మిమ్ముబోలిన ఆదంపతులిరువురిని—ఆహొటేలులో జూడలేదు. ఏలనో తెలియదు'' అనెను.

పార్కి-బ్రౌను గన నూలుఅల్లికలోపడి మా సంభాషణ నంతశ్రద్ధగ వినకుండెను. మూతి బిగియించుకొని యెన్నిగల్లు పూర్తియైనవో యని లెక్కించుకొనుచుండెను. కాని ఫ్లోరెన్సు పలికిన కడపటిమాటలు మాత్ర మామెచెవిని బడెను. ఫ్లారెన్సుమర్చినను నక్క-బుద్ధి అప్పుడంద ఱికిని బోధపడెను. అంతియగాక నాటిరాత్రియె నాటకమారంభమగు చుండగనె యామెమీద మీదనె లారెన్సు నిబంధనల నుల్లంఘించుట పార్కి-బ్రౌనున కసందర్భముగ దోచెను.

"[illegible] ఎవరినిజూచియో పొరబడియుండవలెను.'' అని మరల నేను [illegible] గప్పిపుచ్చ బ్రయత్నించితిని.

ఆసంగతియె నిజమని మర్చిసనునకు తెలియునెడల అనగా ఈగ్రాంటే నెడ్డవియు, ఆయనసె పోలీసువారంత విశేషముగ వెదకుచున్నారనియు తెలియునెడల నెడ్డున కెంతప్రమాదము కలిగినను కలుగవచ్చును. లారెన్సు యేర్పాటులెటులున్నను నాచేతనైనంతవరకు నెడ్డున కపచారము జరుగకుండ బ్రయత్నింపవలెను గదా!

నాచెలికత్తెగ నుండవలసిన ఫిన్లే కీమాటల యర్థము తెలియక రిచ్చపడి మర్చిసనువంక తిరిగి, "నీవు తప్పక పొరబడి యుండవలెను. ఎవరినో చూచి యెవరిగనో తలచుచున్నావు" అని పలికెను.

"నేను పొరబడి యుండవచ్చును.——భేజుసతి గూడ నటులనే చెప్పుచున్నది. కాబట్టి పొరపాటనుటకేమియు సందేహాము లేదని" యామె హేళనగ నవ్వెను.

మరల పురుషులు లోని కరుగునపుడు లారెన్సు సమయము కనిపెట్టి "ఏమి టా కారణము?" అని సిగరెట్టు వెలిగించు నెపమున నన్ను కొంచెము వెనుకకు లాగుచు నడిగెను.

"ఏమియు లేదు——దేనికి?" అని నేను వణకుచు తత్తరపాటున పలికితిని.

"నీవును గ్రాంటును అన్యోన్యముగ మాట్లాడుకొనుటలేదు సరిగదా నీ పతనితో నొక్కమాటయైన బలుకకన్నట్లున్నది?" అని పలికెను.

నవ్వు తెచ్చుకొనుటకు బ్రయత్నించుచు "లారెన్సూ! నిజముగ నాకేమైన యవకాశము చిక్కినదా?" అని యెటులనో తప్పించుకొన జూచితిని.

"అవును. నీ మాట నిజమే! ఆ మర్చిసను జంతువునకు గట్టిగ బుద్ధి చెప్పవలసి యున్నది."

అందుపై నేమి ప్రమాధము మూడునో యని భయము నొంది "వలదు. వలదని బ్రతిమాలుచు మొత్తముపై నాకు మతిపోయిన

ట్లున్నది. ఎవ రేమి చేయవలెనో, ఎవరి కేమి చెప్పవలయునో విచారింపకుండగనే చేయుచున్నట్లున్నది!" అని యంటిని.

"ఎవరి కెవ రేమి చెప్పినను, మానినను, నా కందఱును సమాధానము చెప్పకతీరదు. ఇది యంతయు నా యిష్టప్రకారము జరుగవలసిన నాటకముగాని మరియొకరి యిష్టప్రకారము జరుగవలసినది గాదు. ఆ సంగతి నామె గాని, మరియెవరుగాని మరువకూడదు. ఇప్పు డొక్క డున్నాడు. ఆయనతో మాట్లాడి రమ్ము. ఫిన్లె దంపతులు త్వరలో బయటి కరుగున ట్లేర్పాటు జేసెదను. గ్రెంటను మర్చిసనుతో బోయి యామెను సాగనంపును. నీ కిక నెవరు నడ్డమురారు గనుక గ్రాంటుగారి నెట్లయిన వంచింప బ్రయత్నింపుము."

నా కిపుడు తెలిసిన సంగతు లన్నియు లారెన్సునకు తెలియబరచు నెడల గ్రాంటు వశీకరణమును గూర్చి యత డెంత యాత్రపడు నోం దునో యని నా కాశ్చర్యము గలిగెను. అయిన నిపు డాసంగతి నెవరికిని చెప్పగూడదు. బహుశా యెప్పుడుఁ గూడ చెప్పనవసర ముండ దేమో!

మర్చిసను వారినుండి బలవంతముగ నెడ్డును తప్పించి ఫిన్లే ప్రేగులతనితో మాట్లాడుచుండుటనుగాంచి మెల్లగ నచటి కరిగితిని. నా రాక చూచి వారు సన్న సన్నన నావలి కరిగిరి. మర్చిసను మెల్లగ నవ్వుకొనుచు లారెన్సు దెస కరిగెను. లారెన్సున కామె యేమి చెప్పునో యని నా ప్రాణము కొట్టుకొనుచుండెను. నేను నెడ్డుతో నేవిధముగ మాట్లాడెదనో ఆ సంగతి నామె కనిపెట్టుచుండునని నేనెఱుగుదును. అందువలన చేతనైనంతవఱకు ఆమెకు చిక్కకుండ మాట్లాడవలయునని యెంచి ఇదివర కెప్పుడు నెడ్డును జూడనట్లే మాట్లాడ నిశ్చయించితిని.

[illegible]. కరుగునంత నె నెడ్డు యావలికరుగుటకు నిలిచెను. అంతట

"తొందరేమి? వెళ్ళవచ్చును. ఒక్కగడియ కూర్చుండు"డని యతని సోఫాపై గూర్చుండజేసి ఆప్రక్కనె నేను కూర్చుంటిని. ఆ రాత్రి నేను ధరించిన వస్త్రములన్నిటియందెక్కువ విలువగల ఉష్ట్రపక్షి కుచ్చు నతి గంభీరముగ నాడించుచు నాతనితో నిట్లంటిని.

"మీద్వీపమునుగూర్చి డ్యూకుగారు నా కెన్నియో యద్భుతకథ లను చెప్పిరి. అంత పెద్దద్వీప మొక్కని యాధీనమందుండుట కెంతయో అదృష్టముండవలయును. కాని అంత విశాల ప్రదేశమున నొంటరిగ నుండు మీవంటివారికి కష్టముగ దోచదేమొ?"

"మీరు చెప్పినది నిజమె! అంత పెద్దద్వీపమునం దొంటరిగనుండుట కష్టమె. కాని మానమర్యాదలులేని లండనునగర మంతకంటె నధ్వా న్నముగ నున్నది."

ప్రపంచమంతటికిని ముఖ్యపట్టణమని పేర్వడసిన లండనునగరమును మీరింత చులకనచేయుట మాకందరి కవమానకరము. మీకది సౌఖ్య దాయకముగ నుండుటకు మేము—మేమననేల నే నేపదుపాయము చేయజాలనా?"

"నీవా?" యని నా ముఖమునంక జూచి పిమ్మట నఖశిఖ ర్యం తము నిదానించి చూడసాగెను. ఆ కన్నుల నత్యంతతో ద్రేకకరమగు ప్రణయరేఖ ప్రతిబింబించెను. నన్నొకనిమిషము నిదానించి చూచిన పిమ్మట నాతనిదృష్టు లాగదియం దున్న వస్తువులమీదికిని, మనుష్యులమీదికిని ప్రసరించినవి. పిమ్మట నావైపు చూచి కొంచెము వంగి "లండనునగరము నాకు సౌఖ్యదాయకముగ నుండుటకు నీ వేమి చేసెదవు?" అని యడిగెను.

నేను హాస్యకరముగ ప్రత్యుత్తర మీయ బ్రయత్నించునరికి కంఠము గద్గదిక మయ్యెను.

"ఏమట్లనియెదరు? మీతో మోటారునెక్కి వింతప్రదేశములన్ని

టిని జూపుచు వినోదముగ కాలక్షేపము చేయుటవలన మీకు సౌఖ్యమునగూర్పజాలనా?"

"మరి డ్యూకుగారి నేమిచేసెదవు?"

"మీ కప్పుడె డ్యూకుగారిపై నీర్ష్య గలిగెనా? నా కతడన్నయగునని మీ కిదివరకె తెలిసియుండునే?"

"ఆయనగూడ నట్లే చెప్పెను కాని ఆ చెప్పుటలో నింకొకవిధముగ చెప్పెను. ఆ మాటనుబట్టి మీ రిరువుర బాంధవ్య మిట్టిదని నే ననుకొనలేదు." అనుచు నతడెంతయో చిక్కు విడిపోయినట్లు పెద్దనిట్టూర్పు విడిచెను.

ఇదివరకు లారెన్సునుగూర్చి నెడ్డుతో నేనెక్కువగ ప్రసంగింపలేదు. ఏవియో రెండుమూడుమాటలను సందర్భానుసారముగ జెప్పి యూరకుంటిని. నూతనసంసారారంభమునం దిటువంటి సంగతులను చెప్పుట యనుమానకరముగ నుండునని యూరకుంటిని. ఇప్పు డాతనిమాటలవలన చాల సిగ్గుకలిగి తలవంచుకుంటిని. నాగురించి లారెన్సీయనతో నేమిచెప్పెనో యని నా కనుమానము కలుగకపోలేదు. నేను తనభార్యనని చెప్పియుండడుగద! అది యసందర్భము. అట్లాలోచించుటకెట్టి కారణమును గన్పింపదు. తాను నన్ను వివాహమాడ నుద్దేశించుచున్నట్లు చెప్పియుండవచ్చును. తా నట్టి తెలివితక్కువ పని చేయునెడల తన గ్రాంటుగారు నన్ను వంచుటగాని, నే నతని వంచించుటగాని; తా నుద్దేశించిన మరియేపనిగాని ఎట్లుజరుగగలదని యెంచినాడు?

ఫిన్లేదంపతులు సెలవుగైకొని యింటికరిగిరి. ఫార్కిబ్రౌనుగూడ వారితో నరిగెను. మరి పదినిముషములలో క్రేగు వచ్చినను నావలకు తీసుకొనిపోయెను.

అంతట మేము ముగ్గురము మాత్రమచట మిగిలిపోతిమి.

[illegible]సినంతకంటె నెక్కువగ నేను గ్రాంటుగారిని టోపీ వేయ

గలిగితినని లారెన్సు తలంపనారంభించెను. కాని అతనికి తృప్తిమా
త్రము కలుగలేదు. లారెన్సుకీ ప్రయత్నమున నెడ్డు మర్యాదగ ప్రవర్తింప
కుండెను.

లాంఛనము ప్రకారము నెడ్డుగూడ సెలవుతీసుకొని యావలి కరుగ
వలసియుండెను. కాని ఆ మూతి బిగియింపునుబట్టి చూడగా లారెన్సు
తో నేనేకతముండకుండ జేయుట కతడు భీష్మించుకొనినట్లుండెను.

అది చూచి నా కపరిమితమగు భయముకలిగెను. గుండె లతిత్వరిత
ముగ గొట్టుకొనుచుండెను. రెండు ఆబోతులమధ్య చిక్కిన లేగవలె
నీ యుభయులమధ్య, ఒకరి యిదివరకే వివాహమాడి నట్లింకొకరికి తెలి
యక తాను వివాహమాడ ప్రయత్నించుచున్న పురుషులిద్దఱిమధ్య
జిక్కికొంటిని. వారిబారినుండి తప్పించుకొనుట కేమి చేయవలయునో,
వా రిరువురు కలహింపకుండుట కేమి చేయవలయునో శోచక నే నమి
తముగ మనోవ్యధ నొందుచుంటిని.

౧౧

చివరకు వారిరువురును గలసి యావలికరిగిరి. వారుభయులలో నెవరికి
గూడ నింకొకమార్గము లేకుండెను. దారిలో వారేమి మాట్లాడుకొని
యెదరో, ఒకరినిగురించి యింకొకరు ఏమని యూహించెదరోయని
నాకుచాల భీతావహముగ నుండెను. తెల్లవారకుండగనె యెట్టి విచార
కరమగు వార్త చెవిసోకునోయనియు, తప్పదనియు నెంతయో యల
జడి నొందుచుండుటవలన రాత్రియంతయు నిద్దుర పట్టినదికాదు.

లారెన్సు పన్నుగడకే కారణమూహింప జాలకుండు సమయములో
నిజు పేదరిక మందున్న నెడ్డు పెద్దద్వీపాధిపతిగ వచ్చుట మరింత దురవ
గాహముగ నుండెను. ఏమి జరుగనున్నదో యూహింపజాలక నేను
సంకటబడుచుంటిని.

రేపటి యుదయమే మా చిన్ని యింటి కరిగి యచట నా భర్తతో హాయిగ నుండవలయునని నాకు బుద్ధిపుట్టెను. నెడ్డుపై నీమధ్య కలిగిన కోపతాపాదులన్నియు నెచటికేగినవో తెలియదు. పూర్వపు ప్రేమాభిమానాదు లొక్కుమ్మడిగ నన్నావేశింపసాగెను. నెడ్డు నాకెంత యుపకార మొనరించినను, ఆయనను వంచించుట పాపకరమనియు, 'అట్టి యసందర్భపు కార్యము నావలన జరుగనేరదనియు నేనపుడు గ్రహించితిని.

ఉదయ మేడుగంటలకె లారెన్సు నాతో భోజనము చేయుటకు రావలయుననియు, భోజనమైన పిమ్మట మే ముభయులము పార్కులో నొకగంటసేపు గుఱ్ఱపుస్వారి చేయవలయుననియు నిదివరకే యేర్పాటు చేసికొనియుంటిమి. రాత్రియంతయు నిద్రలేనందున రోజూకంటె వేకువనె లేచి దంతధావనాదు లొనర్చుకొని లారెన్సు రాక కెదురుచూచుచుంటిని. తపాలవాఁడెప్పటి యలవాటు చొప్పున నుత్తరములను తెచ్చి యిచ్చెను. వాటిలో నన్నియు డబ్బీయగోరుచు పంపిన బిల్లులే యుండును గావున వాటిని జూడకయె లారెన్సున కిచ్చివేయుచుంటిని. నేఁడు జాబులు వచ్చునపటికి లారెన్సు యిచ్చటనే యుండుటవల్ల వాటిపై విలాసములనైన జూడకుండ నాతనికిచ్చివేసి, వంటవాని బిలిచి వేడివేడి ఫలహారములను చేసి తెమ్మంటిని.

లారెన్సు గుఱ్ఱపుస్వారి డ్రెస్సులో నెంతయో మనోహరముగ నుండెను. వచ్చినవెంటనే ముఖము నొకమారు చిట్లించుకొని మరల నవ్వుచు నా దెస నిదానించి చూడ నారంభించెను.

“లోర్నా! అంతయు సుఖమా? ఏమిటి వింతలు?” యని అతఁ డడిగెను.

“వింతల కేమున్నది? నీవేమైనా చెప్పవలయును.” అని కొలఁదిగ శరీరము కంపించుచుండ నిట్లంటిని. “మీయిద్దరిలో నొక్కరుగూడ

నావలి కరుగకుండుటజూచి రాత్రియెల్ల జాగరమగునేమోయని యనుకొంటిని. నిజముగ మీకేదియో, భూతముగాని, పిశాచముగాని పట్టియుండవలయును ?”

కలతపడిన వానివలె లారెన్సు నవ్వి “ఏమి యావేశింపగలదు ? ఒంటరిగ నీతో కొంత ప్రసంగింపవలయునని యిద్దఱము గూడ నాలోచించితిమి. ఒకరు లేచి వెళ్లినచో నింకొకరముండి ఆ తరువాత నేమైన మాట్లాడవలయునని యుద్దేశించితిమి. ఇద్దఱకీ నట్లేయుండుట వలన కూర్చుండి కూర్చుండి విసువెత్తి యొకరియుద్దేశ్యము నింకొకరము గ్రహించుకొని, ఇక వేచియుండుట వలన కార్యము లేదనుకొని యుభయులము గలసి పోవుట మంచిదనుకొంటిమి. నిన్ను జూచిన వెంటనే యతడు మోహపరవశుడగునని నేనెఱుగుదునుగాని, వాడిల్లుపామగాను సిగ్గులజ్జలను విడనాడి మొదటినుండియు నీరీతి వర్తించునని మాత్ర మనుకొనలేదు ”

వంటవాడు ఫలహారములను తెచ్చువరకు నేనింకేమియు మాట్లాడలేదు. అన్నియు వడ్డించిన పిమ్మట వాటిలోనికి చక్కెర తెచ్చుటకై లారెన్సు ప్రక్కనున్న బీరువాదగ్గర కరిగి అతడు నా వెనుక నుండగా “చివరకత డేమనెను?” అని యడిగితిని.

లారెన్సు తేనీటిని చల్లార్చుకొనుచు “నీ విషయమై యేమియు ననలేదు. నీయాపు రేఖలను గురించి యేమన్ననో కదల్చి చూడవలయునని విశేషముగా బ్రయత్నించితిని. కాని కార్యము లేకపోయెను. చివరకెట్లో నీవు చాలా యందకత్తెవని మాత్రము వానిచేత నొప్పించితిని. ఏలనో కాని మామాట బల్కునప్పు డాదుర్మార్గుడు నావైపు మెఱ్ఱబారి చూడసాగెను. ఇంక నీవెట్లు నీపని నిర్వహించెదవో ? ఆ పల్లెటూరిబైతు నెటులైన చేత జిక్కించుకొనవలయును. కాని నీవు వివాహితవను మాటనుమాత్రము మఱువకూడదు సుమీ. !”

అంతట పట్టలేనంత కోపమువచ్చి "ఇదంతయు నీతంత్రమని నీ గూడ మరువకూడదు." అని అంతటితో నూరకుండుటకు మనసొప్ప "ఎవరినో పరాయివాని నిచటికిదెచ్చి ఆయనకు నేను వితంతువు న చెప్పి నమ్మించి ఆయన నన్ను మోహించునట్లు హెచ్చరించి నీ యి ష్టితార్థముల నేవియో బడయుటకై యతని నాచేతగూడ మోహిం: జేయుటకింత పన్నాగము పన్నుచున్నావు. నిజమంతేగద ! ఆ సంగతి: నీవు గూడ మరువకుము" అని తీవ్రముగ బలికితిని.

"అనగా ? నీమాట నాకర్థముకాలేదు." "ఎట్లర్థము కాగలదు ! మాటలొకవిధముగను, మనస్సింకొక విధముగ నున్నపుడు ? అర్థము విప్పి చెప్పెదను వినుము. నీకనుకూలముగ లేనపుడు వివాహితవనుమా యని హెచ్చరించుచుండుటయు యీనాటకమంతయు పూర్తియైన పిమ్మట నీయుద్దేశము ప్రకారము అప్పుడన్నియు ననుకూలముగనుండు నప్పుడు నేనింకొక వివాహ మొనరించుకొనుట మంచిదని చెప్పుటయు, అప్పుడు మొదటి వివాహము సంగతి మరువవచ్చునని సూచించు టయు, నీకుచితముగ తోచునెడల గ్రాంటుగారిపట్ల నా కార్యము లేల యనుచితము లగును ? నీ కుచితములుగ నున్న వతనికిగూడ నుచితములే. అట్టిస్థితిలో ప్రత్యేకముగ నే నేసంగతిని జ్ఞాపకముంచుకొన నవసరము లేదు" అని పలికితిని.

ఆ మాటల కతడు తొక్కత్రొక్కిన త్రాచువలె లేచి తటాలున నా కుడిచేతి మడిమ పట్టుకొని గట్టిగ తనవైపునకు లాగెను. అందువలన చెయ్యి నొచ్చి నేను పెద్దకేక వైచితిని. అంత నతడు నోరు నొక్కి "యీమారు గూడ మొదటి చూపులోనే ప్రణయస్నేహ ముద్భ వించిన ట్లున్నదే! నీ వాగ్రాంటుగాడిని నిజముగ మోహించితివా యేమి ? మొదట మన మిన్ని యేర్పాటుల నాలోచించుకొనునపుడు నీ వతని మోహింపవలయునని యనుకొనలేదే !" అనెను.

బలవంతముగ చేయి నూడబెరకికొని "ప్రణయస్నేహమో, గ్రీణయస్నేహమో నాకు తెలియదు. నేను నా భర్త నింకను ప్రేమించుచునే యున్నాను. ఇదివరలోకంటె నిప్పుడు ప్రేమ మరింత యధికముగ నున్నది కాని తగ్గలేదు. నే నెప్పుడు నతని మోసగింపజాలను" అని యంటిని.

ఆమాటల గూఢార్థమును గ్రహింపలేక నా మూఢుడు "నీ వెంత వేగ మామోహమును విడచిన నంత మంచిది. ఈసరికి నీ మనోహరుడగు నెడ్డు నిన్ను పూర్తిగా మరిచి యుండును. పోలీసువారింకను నతని పట్టుకొనకుండుట చిత్రముగ నున్నది. ఈ చరమదశలో వాడు నీచవృత్తిని విడిచి వేరొక విధముగ జీవింప నెంచినను పోలీసువారు వానిని విడిచిపెట్టరు." అని నా ప్రేమపాశముల సడలింప జూచెను.

ఆ మాటల నాడుచుండగా లారెన్సుపై నాకు కలిగినంత అసహ్యమెవరికి నెప్పుడు నెవరిమీదను కలుగజాలదని చెప్పవచ్చును. ఓరి పశువా! తన మాట నా హృదయకుహరమును వ్రక్కలు చేయునని యెరిగి యా దుర్మార్గు డట్లు ప్రేలుచుండెను. తొలిరాత్రియే నా ప్రాణనాథుని గన్నులార గాంచి నాయం దెప్పటివలె నపరిమితానురాగము గలిగి యుండుటను బాగుగా గుర్తించి యుండుటవలన వాడిమాటలను వినియు నా గుండియలు నిలచినవి. నేను నా పెనిమిటిపై నవనమ్మక మొందినది వేరు. అతనికి నాయం దనవసరముగ ననుమానము గలిగిన నది యొకసంగతి. కాని మా యన్యోన్య ప్రేమయం దెట్టి మాలిన్యమును లేదు. అతని ప్రవర్తనము బాగులేదని యతనిపై గౌరవము తగ్గిన తగ్గుగాక! ఆ యనిర్వచనీయ పవిత్రప్రేమ కెట్టి లోపమును గలుగలేదు. అందువలన లారెన్సు మాటలు నాకు విషతుల్యములుగ నున్నను నా కేమి కొఱత యని యూరకొంటిని.'

నోటి కసిదీర నెడ్డును దూఱిన వెనుక నతడు నావంక జూచి "ఇంత

మన. మీా దిన మేమి చేయవలసి యున్న" దని యడిగెను.

"మీా గ్రాంటుగారి విషయమున ననియా నీ యుద్దేశము ?"

"కాదు కాదు. మే ముభయులము గలసి స్ప్రింగ్డెశీహాలో టేలులో విందారగించెదము. తేనీరు పుచ్చుకొనుటకు మాత్ర మిచటికి తేవలయు నని తలంచితిని. నీ వేమి చేయ నుద్దేశించితివి?"

"పార్కులో గుఱ్ఱపుస్వారి చేసి వచ్చిన పిమ్మట యిం కేమి చేయు టకు నిశ్చయించుకొనలేదు. ఎప్పటి యవసరము నప్పుడు జూచుకొని దానికి తగినట్లు చేయవలయునని యుద్దేశము."

"సరియే మంచిది. ఫిన్లే సతితో గలసి ఒంటిగంటన్నరకు స్ప్రింగ్డెశీ హాలో టేలునకు రమ్ము. మా బల్లయొద్ద నే మీా కింకొక బల్ల వేయించె దను. మే మచట నుండగా మీారు తలవని తలంపుగా వచ్చుటను జూచి యాగ్రాంటుగాడు విస్మయ మొందగలడు" అనెను.

స్ప్రింగ్డెశీహాలో టేలును జూచుట కిదియొక సదుపాయముగ నుండు నని యెంచి "మంచిది యట్లే గానిమ్ము."

అని యంటిని.

"ఆ నల్లపట్టుగౌనును, ఆ యెఱ్ఱనికుళాయిని ధరించి మరియురమ్ము!" అని అతడాజ్ఞాపించెను. అతడొక నిమిషమైన నాపాత్ర ధారణము నే మరక పటము నెదుటపెట్టుకొని నట్లే మేమియో యూహించుచుండును.

"అందువలన గ్రాంటుగారికి మోహాతిరేక ముద్రేకించునెడల—" అని కొంటెతనముగ బలుకుచు నేను లారెన్సువైపు జూచితిని.

లారెన్సు నా వైపు జూచి వికృతముగ నవ్వెను. అంతట నేను "ఇదిగో లారెన్సు! నే నిప్పుడే చెప్పుచున్నాను. నీ నాటకము చెడిపోవు నెడల నీవే దానిని చెడగొట్టినవాడవగుదువు. తరువాత నన్ను నిందించు టకు మాత్రము వీలులేదు." అంటిని.

తలవంపులు నొందుచు నా మాటలకు లారెన్సెట్లో మరలనవ్వి,

"భయములేదు లెమ్ము. నేను సంగతిసందర్భములు నన్నింటిని కనిపెట్టు చుందును. ఆతడు కొంచెము తొందరపడుచున్నట్లున్నాడు. అయినను ఆతుంటరినిమాత్రము విడిచిపెట్టకుము. వానినెటులైన జోకాకుపెట్టి మది కలచివేయవలయును. నిజముగ వాడు నిన్నరాత్రి నన్నచటజూచి యోర్వలేకుండెను.

—ఓహో! ఇదియేమి? బిల్లులపై బిల్లులు వర్షాపాతమువలె వచ్చుచున్నవి. ఓరి భగవంతుడా? వీటికెప్పటికి నంతములేదా యేమి?" అని విసుగుకొనసాగెను.

డబ్బువిషయమున కండ్లుతెరచి విసవికొనుట కతని కిదియె యారంభము. ఇదివర కీ దుర్మార్గుడితరులధన మపహరింప ప్రయత్నించుచుండుటయే గాని తన ధనమెంత వ్యయమగుచున్నదో చూచుకొనలేదు. నేటియుదయ మతని కేదిచూచినను ఆశాభంగముగ నుండెను. అందువలన నతడన్నిటికిని విసుగుకొనుచుండెను.

నే నతనివైపు త్రోసివైచిన కవరుల నొక్కటొక్కటిగా దీసి అనాలోచితముగ చింపిచూచి యావల పడవైచుచుండెను. కొన్నిటినట్లు పడవైచినపిమ్మట నింకొక కవరునుతీసి దానిపై విలాసముచూచి మాటిటిగించుకొని దానిని జాగ్రత్తగా కత్తితో చించుచు నావైపుచూచెను. ఆచూపులో నేదియో వింతకనిపెట్టి నేనాకవరుపైనున్న విలాసమును చదివితిని. అతడు లోపలియుత్తరమును బైటికితీసి కవరు బల్లపైనుంచెను. ఆ చిరునామా నెడ్డు స్వంతదస్తూరీలో నాకు వ్రాసి యుండెను. ఆయుత్తరము నతడు నా కుద్దేశించి వ్రాసియుండవలెను.

అంతట చేయిజాచి, "దాని నిటు తెమ్ము. అది నాది. నీవు చదువరాదు." అని యంటిని.

"ఈమనిషివిషయములో నాకీ ప్రపంచమందేమి చేయుటకైన సర్వాధికారము గలదు." అనుచు నతడు లోపలియుత్తరముని చదువ

సాగెను.

"నాయుత్తరమును నేను చదువవలెనుగాని నీవు చదువరాదు."

నేను చదివినవెనుక నీవు చదువవచ్చును. మొదట నీవే చదువు నెడల నేను చూడకుండ చింపివేయుదువేమో! నీ కనుకూలముగ తోచునెడల నీవు దానిని పూర్తిగ చింపివేయుదువు. అప్పుడు నేనేమి చేయగలను? నిన్ను నే నెఱుగనా?"

"కాని అది నా స్వంతయుత్తరము. నీవ్యాపారముతో సంబంధించినదికాదు." అనుచు కన్నులగమ్మిన యశ్రుబిందువులు చెక్కిళ్ళమీద నుండి క్రిందికి జారుచుండ నా యసమ్మతిని దెలిపితిని.

"అయిననేమి? నేను చదువవలయుననియే గదా దానిని గూడ నా లేఖలయందుంచితివి."

"నేను చూడలేదు. అన్నియు బిల్లులే యనుకొంటిని.

అతడు తిరస్కారముగ "ఇదిగూడ నొక రశీదువలెనున్నది. ఇన్ని బిల్లుల ననుదినము చెల్లించుచున్నందుల కీమాత్రము ప్రతిఫలమైన నుండవలయును."

ఆయనతో గలియబడి యుత్తరము తీసికొందమనిన నతడు పెద్దవాడు. నాకంటె లావుగ నుండుటయేగాక యెక్కువ బలముగూడ గలవాడు. అందువలన చేయునదిలేక నాభర్త నాకుద్దేశించి వ్రాసిన లేఖ నాయెదుటనె పరపురుషుడు చదువుచుండగ మనసంతయు చురుకుజూడి నట్లు బాధించుచున్నను చేయునదిలేక జూచుచు నిర్వ్యాపారపాటున గూర్చుంటిని. లారెన్సు ముఖమునందలి మార్పులనుబట్టి లేఖలోని యంశముల నూహింప నెంచితినిగాని శరీరావయవములన్నియు గంపించుచు నమితమగు సిగ్గుతో తలవంచుకొనుటవలన నాపని సాధ్యముకాలేదు. నాథుడు తనయుదార్థస్థితి నాలేఖలో నెక్కడ తెలియబరుచునోయని నాభయము. దానియందతడేమి వ్రాసియుండును? ఏమి వ్రాయునన

నేమి? భర్త తన ప్రియురాలి కేమి వ్రాయకుండును? మాపూర్వ
సంసారమునుగూర్చి యేమి వ్రాయకున్నను వ్రాతకోరణినిబట్టి భర్త
భార్యకు వ్రాయు లేఖయని స్పష్టముగ దెలిసిపోవునని నాయుద్దేశ్యము.
ఎంతయో లజ్జతోడను, భయముతోడను, హృదయమునందొక వేడి
కొలువి పడచునంతటి యపరిమితావేదనతోడను ఆలేఖవైపు చూచు
చుంటిని. సామాన్యముగ నంతచిన్న లేఖను జదువుటకగు కాలముకంటె
నెక్కువకాలము జదువుటచుబట్టి యతడు దానిని రెండుమూడు సారులు
చదివెనని యనుకొంటిని.

ప్రాణము విసువెత్తునంతవరకు చదివి చివర కతడపహాసమగు నసూ
యతో నాలేఖ నాపైకి విసరివైచెను.

"నిన్నొకసారి మాత్రమె చూచిన మగకుంక మంచిసొగసైన
యుత్తరము వ్రాసినాడు! స్త్రీలతో మాట్లాడుట కతనికి బిడియ
మెక్కువయని లోగడ చెప్పియుంటివి కాబోలును. పొరపాటు. ఇప్పుడా
మాట దిద్దుకొనియెదను. ఎవరు వ్రాసిరో గుర్తించుటకైన వీలులేకుండ
వ్రాసినాడు మొద్దు. వాడిదస్తూరి నెఱిగిన నేవిచటనుంచుట నీకు మేలై
నది లేకున్న నెవరు వ్రాసిరో తెలియక చికాకుపడియుందువు."

ఆరోకళ్ళపాట, నాచెవిని బడియెనో లేదో నేను చెప్పలేను. ఆయుత్త
రము వెన్నగిన్నెలో పడుచుండుటనుగాంచి వెంటనేతీసి శుభ్రముగ
తుడిచి, నాయొకర్తె కన్నులకు మాత్ర ముద్దేశించి వ్రాసిన జాబు
నితరులు జూచినందుల కెంతేనియు ఖిన్నురాలనగుచు, ఆపాదమస్తక
మావేశించిన యాగ్రహముతో ముఖ మెఱ్ఱబారుచుండ దాని నిట్లు
చదివికొంటిని :—

"ప్రాణేశ్వరీ!"

నేటిరాత్రి నిన్నచట బలవంతముగ విడచి రావలసి వచ్చినందులకు
నాహృదయమెంత బాధపడెనో నీవెఱుగజాలవు. ,సాధ్యమైనంత త్వరగ

మీయన్నగారిని తప్పించుకొని యిచ్చటికి పరుగెత్తుకొని వచ్చితిని. నీకీ యుత్తరము వ్రాయుటకును, నిన్నుగూర్చియే యీరాత్రి యంతయు పలవరించుటకును, పరుగెత్తుకొని వచ్చితిని. ఇచ్చట మనస్థితిని జూగ తలయంతయు నిప్పులలో పెట్టినట్లుడికిపోవుచున్నది. నాకలలో తరుచుగ గన్పించుచుండిన నాహృదయ ప్రేయసివలె గాక నేటిరాత్రి నీవత్యంత సౌందర్యవతివిగ దగ్గరకు రాజాలనంత రాజసివిగా గన్పించితివి. అయిననేమి నాకిదివర కతిప్రియ మొనగూర్చుచుండిన నాముద్దుల ప్రేయసివేగాని వేరొకర్తెవు గావని నీకండ్లయందగుపించిన నిర్మల ప్రేమా స్వరూపమును బట్టి గ్రహించితిని.

"ఇప్పుడు నీకేమి వ్రాయవలయునో, ఏమిచేయవలయునో, నాకు తోచకున్నది. కాని ఏదియో యొకటి వ్రాయవలసి యున్నదని మనసు బోధించుచున్నది. ఏమి వ్రాయుదును? నాబాహ్యాభ్యంతర ప్రాణమవగు నిన్ను విడచిపెట్టి నేనొక దినమైనను జీవింపజాల ననుటకంటె వేరేమి వ్రాయగలను? నాకర్మవశమున నొంటరిగ కొంత కాలము జీవించవలసి వచ్చెను. నిన్నారీతిని విడచినందులకు నన్నుజూచి యేవగించుకొనియెద వనుకొంటిని. కాని మనశ్శరీరములు దూరముగ నుండవలసివచ్చినను నా ప్రియకాంత యెల్లప్పుడు నా చెంతనే—అనగా నా హృదయముననే నివసించుచుండెనని నీవు గుర్తింపజాలవు. అట్లు నవరతము నా మనోదేవతవై నా కన్నులకు గట్టినట్లు అగుపడుచుండిన ఆ రూపమునకును, నిన్నరాత్రి నేగాంచిన రూపమునకు నెంతయో భేదముండుటవలన నాకుగూడ చాల అసహ్యము కలిగినది. ఉన్నమాట చెప్పకేమి! కాని అది నా తప్పుకాదు. చూచినవెంటనే సంగతిసందర్భములన్నిటి నొక్కమారుగ నెట్లూహింపగలను? కాని—సరియె మంచిది. ఆ గొడవలన్నియు నిపుడేల? వాటినెంతమాత్రము సరకుగొనకుము. లోర్నా! నా ప్రాణధనమా!! నా సౌందర్యరాశీ!

నా ముద్దుటిషినీ! ! నీ కేసుబుచ్చి నేను సుఖపెట్టజాలకపోయినను ఉత్త మస్త్రీ లపేక్షించెడి మహాపవిత్రమగు నిర్మలప్రేమ సదివారికె నీ పాద సరసీజముల కర్పించితిని. దురదృష్టవశమున నామాన్యస్త్రీలోక మపే క్షించెడు భాగ్యభోగ్యముల నొసగలేకుంటిని. వాటినిగూడ నీకు కావ లయు నంతకంటె యధికముగ నీ తల్లిదండ్రుల యైశ్వర్యమునకు మించి పోవునటుల, నీ కనతికాలముననె సమకూర్చగలను. నన్నుమన్నించి, యోపికవహించి, నామాటలు విశ్వసించి, మరికొంచెము కాలమెట్లనో గడిపికొనుము."

"ఆ గ్రాంటు గాడు నిజముగ తప్పత్రాగి మైమరచి వ్రాసియుండ వలెను. ఆతలకాయ యీ యుదయ మెట్లుండునో చూచిన బాగుం డును. ఏదయో దేశాంతరవాసి, నిన్నొక్కసారిమాత్రమె పరపురుషుడు, చూచినతక్షణమె పెండ్లి చేసికొనబోవుచున్నాడు! చూచితివా? ఆ యు త్తరము నీకర్థమైనదా? ఇంతిస్వల్పకాలములో నిట్టియుత్తరమెంత యనా గరికపు ఆడమనిషియైన వ్రాయునా? వెంటనే పెండ్లిచేసికొనవలయునని నిన్నెంత ముఖస్తుతి చేయుచున్నాడో కనిపెట్టితివా?"

"ఓరిపశువా! లారెన్సూ!! నీ వింత బుద్ధివిహీనుడవని నే నెన్న డెంచలేదుసుమా" యని మనసునం దనుకొంటిని. మనస్సంచలనము నాపికొనలేక ఆ భావములన్నిటి నెదుటపటముగట్టినట్లు చిత్రించి వ్రాసిన యా ప్రేమలేఖను జూచిన ప్రతివారును దానిని పూర్తిగ గ్రహింపగల్గు దురు. నా యభాగ్యదశవలన నా కన్నులకు మాత్రమె యుద్దేశించి వ్రాసిన యీ పవిత్రలేఖ నితరుల కంటబడినదని గదాయని నాకు పట్టలేనంత దుఃఖము వచ్చెను. ఆ మాట తలచుకొనినపుడెల్ల హృదయ ఫలకము వ్రక్కలగుచుండెను. నా జీవితములో నాచేత జిక్కగల అత్యంతాతిపవిత్రమగు వస్తు విట్లు పాపహస్త సంస్పర్శచా సంకలితమై యపవిత్రత నొందినది గదాయని విచారింపసాగితిని.

ఇట్లు తలచుకొనునప్పటికి నా కన్నులనుండి అప్రయత్నముగ నశ్రువులు వర్షింప నారంభించెను. లారెన్సు వాటిని జూడకుండుటకై రెండు చేతులతో ముఖము గప్పుకొంటిని.

తా నూహింపనేరని నా విపరీతచర్య లారెన్సున కత్యంతాశ్చర్యము గలిగించెను. ఆతడు గూడ నేదియో నాలోచించుచున్నట్లుండెను. కొంపతీసి అసలు రహస్యమును గ్రహింపలేదు గద!

నే నట్లనుకొనుచుండగనె చంద్రహాసముకంటె పదునైన కంఠస్వరముతో నతడు నా చేయి పట్టుకొని "నీవిపుడేల యేడ్చుచున్నావో చెప్పెదవా లేదా?" అని గద్దించి యడిగెను.

"ఇటువంటి పవిత్రప్రేమలేఖను చూచి నీవా వెక్కిరింతలు? ఇంత క్రూరకర్మ మింకొకటి యుండునా యని ఏడ్చుచున్నాను."

"అయ్యో! ఎంత కోమలహృదయము? అట్లయిన నీ జాబు వ్రాయునపుడా గ్రాంటుగాడు తప్పత్రాగి కైపెక్కి యుండలేదనియె నీ యుద్దేశ్యమా!"

"అవును."

"అట్లయిన నంతగర్వపోతు మరియొక డుండడనుమాటయె! నే నతని గూర్చి చెప్పవలసిన దంతియె. నీ వేమి ప్రత్యుత్తరము వ్రాసెదవు? నీ ప్రేమలేఖ యెట్లుండవలయునో చెప్పనా?"

కండ్లనీరు తుడుచుచుకొనుచు "అక్కరలేదు. నీవంత శ్రమపడనక్కరలేదు. నేనంత పసిపిల్లను గాను. నా యుత్తరముల నే వ్రాసికొనగలను." అని చెప్పితిని.

"ఆమాట నిజమె. కాని నీవేమి వ్రాసెదవో తెలిసికొనవలయునని యంటిని."

"అది నా స్వంత వ్యవహారము. నాటకమునకు దానికి నెట్టి సంబంధము లేదు."

"ఓహో! అలాగునా? అది యెప్పటినుండి? ఆ సంగతినైన నడుగ వచ్చునా?"

"ఈ విషయమై ఇప్పుడేమనుటకు వీలులేదు. నాకు మనసేమియు బాగులేదు. సత్పురుషుడు వ్రాయు యుత్తరమం దెట్టి కపటమునుండ జాలదు. ఆసంగతి యాలేఖలో స్పష్టముగ గన్పించుచున్నది. ఆనిష్కపట నిర్మల స్వభావము నీరీతి నెకసక్కెము లాడుటకు నేనోర్వజాలను. అట్టినిర్మలస్వభావము ప్రపంచమం దెచ్చటనో గాని కన్పించదు."

లారెన్సు ఏదియో బదులు పలికి చేతిగడియారము చూచుకొని "గుఱ్ఱపుస్వారిచేయు నుద్దేశమున్నయెడల వేళయైనది. నీవు సిద్ధముగ నుంటివా?" అని యడిగెను.

"అంతయు సిద్ధమె. కోటువేసికొనుట మాత్రమె తరువాయి. కారును పదిగంటలకు తెమ్మని చెప్పితిని. వచ్చినవెంటనే మనము బయలు దేరవచ్చును."

ఇంతస్పష్టముగనున్న యీ యుత్తరమందలి భావములను లారెన్సు కొంచెమైనను గ్రహింపలేకుండుట నా కాశ్చర్యముగ నుండెను. గ్రహింపలేకపోయినను గూడ నతడు యుత్తరమును జూచుట నా కతిఘోరముగ గన్పించెను. ఆ సమయమున నింతకంటెను ఘోరతరావస్థ రానున్నదని నే నెఱుగనైతిని.

* * * * * *

మేముభయులము మోటారునెక్కి అల్బర్టుగేటున కరిగితిమి. అచట మా గుఱ్ఱములు మా కొఱకు వేచియుండెను. గుఱ్ఱపుస్వారి చేయుట వలన నా యలజడియు, భయమును కొంతవరకు తగ్గెను. నాటియుదయము సూర్యుడు ప్రకాశముగనుండి డెందమున కుల్లాస మొనగూర్చుచుండెను.

మరల గుఱ్ఱముల నెక్కుట చాలరోజులకు తటస్థించెను. గుఱ్ఱపుస్వారి

యసిన నాకు కడుప్రీతి. నా చిన్ననాటనుండి నే ననుభవించుచుండిన వైభవములన్నిటిలో గతసంవత్సరమునుండి ఇది యొక్కటియె నాకు గొప్పలోపముగదోచెను. ఇప్పుడు స్వారీచేయుటలో నేదియో వెల్తిగ నున్నట్లుండెను. మానాన్నగారి కళ్యాణోత్సాహమందు తాత్సహానుకున్న. నేనును లారెన్సును మా తండ్రిగారితో నెన్నియో మారు లతిసంతోషముగ గుఱ్ఱములను పరుగులెత్తించుకొని స్వారిచేయుచుంటిమి. మొట్టమొదట నేను స్వారీ చేయనారంభించినది నా యారవయేట. అప్పుడు నా గుఱ్ఱము చిన్నపిల్ల.

నేనిట్లు పరధ్యాన్నముగా నాలోచించుచుండగా లారెన్సు నాసమీపమునకు వచ్చి మెల్లగా, "అదిగో మీ ముసలినాన్నగారు వచ్చుచున్నారు. చూడుము. మరల "రంచెన్"వలె నెట్లున్నాడో ? అదియు యాతని యొద్దనున్న గొప్పలోపము. ఆ ప్రక్కనున్నదియె క్రొత్తినంట కత్తె. ఆమెసంగతినే నీతో చెప్పుచుంటిని. ఎంతయిష్టురాలైనను తన నౌకరుగదా !

ఆమెతో గలసి యీ రీతిని తిరుగాడుట యవమానకరముగాదా ?"

ఆయన మా తండ్రిగారే. ఆ ప్రక్కను ఫ్రాస్టుసతి కూర్చుండెను. పూర్వకాలపు మనుష్యులవలె నలంకరించుకొని యామె చూచుటకు కొంచెము భీకరముగ గన్పించుచుండెను.

౧౨

మే మొకరి కొకరము యెదురుపడినపుడు మా నాన్నగారు నన్నుజూచి రిచ్చబోయిరి. పిమ్మట కోపముతో ముఖము నావలకు త్రిప్పివేసిరి. లారెన్సు ఫ్రాస్టుసతినిజూచి గౌరవసూచకముగ టోపీ యెత్తి తలవంచెను. ఆమెకూడ నటులనే జేసి ప్రతివందనమాచరించెను. నాన్నగారు కూడ టోపీనెత్తిరి. ఇదంతయు నొకనిమిషములో గడచిపోయెను. అప

రిమితానందమున చిన్ననాటనుండియు నా హృదయతలమున నత్యంత వినయభయభక్తులతో బూజించుచుండిన ఆ మూర్తి నంతమును జూచుచు ఆశ్చర్యమగ్నమానసనై నన్ను నే నేమరియుంటిని. అది యెట్లైన నతడు మరల సుఖముగ నున్నందుల కపరిమితానంద భరితనైతిని. పూర్వమువలె నాతని శరీరమంత లావుగ లేకుండెను. మనసు కొంచెము దుర్బలముగ నున్నట్లుండెను.

"మీ నాన్నగారి నా తుచ్ఛురాలు వివాహమాడ బ్రయత్నించుచున్నది. నీ వెరుగుదువా? అట్లైనను కొంత బాగుండును. ఇప్పుడీ యుభయులను గూర్చి లోక మేమనుకొనుచున్నదో నీకు తెలియదు కాబోలును!"

నా తల్లికి ప్రత్యామ్నాయముగ మరియొకరి పేరితిగ నాన్నగారేర్పరచుకొని నందులకు నాకపరిమితమగు దుఃఖము కలిగెను. ఫాస్టా సతి యెట్టిదియో నే నెఱుగను. ఆమెయందు నా కెట్టి ద్వేషము లేదు; ఎట్టి యభిప్రాయ ముండుటకైన మే మొకరి నొకర మెక్కువగ కలిసికొనిన దేది? మా యింటి కామెను యజమానురాలుగ నాన్నగారు నియమించిరని మాత్ర మెరుగుదును. అందువలన నామె నా కన్నివిధముల గౌరవింపతగినదని నా యుద్దేశము. నే నెప్పు డామె నటులనే జూచుచుంటిని.

"అమ్మా! ఆ ముసలిదియా? కొండ్రాచువంటిది. అది యే విధముగానైన నా ముసలివానిని జంపివేయును. మరణసమయమున తన సర్వస్వము నతడామె కిచ్చి వేయుటకు సందేహములేదు." అని యాతడు కోపముతో బలికెను.

"ఎవరి కేమియిచ్చినను, మానినను నాకువచ్చునది మాత్ర మొక్క చిల్లిగవ్వయేగద! ఆ సంగతి నతడిదివరకె చెప్పెను. నీ కట్టి యుపనమ్మక మున్నయెడల నీవేల నతని కాసంగతి చెప్పరాదు?"

లారెన్సు బిగ్గరగనవ్వి "కీట్సివిషయములం దతనితో మాట్లాడుట నీ వెప్పుడైన జూచితివా ?" అని యడిగెను.

ఈ సంగతులన్నియు నా కాశ్చర్యము గలిగించుచుండగా నేమేమియో యాలోచించుకొనుచుంటిని. చివరకు లారెన్సు నా బసదగ్గరకు వచ్చి నన్ను విడచిపోయెను. ఆ పోవునపుడు మాగ్గియాతో గలసి నేను స్ప్లెండైడ్‌హోటేలున కామధ్యాహ్నము తప్పకుండ రావలయుననియు, అచట గ్రాంటుగారును, దానును విందుల నారగించుచుండగా నాకస్మికముగవచ్చినట్లు నటింపవలయుననియు హెచ్చరించి మరియు బోయెను.

నే నందులకు సమ్మతించితిని. అట్లు చేసినయెడల నెడ్డు వింతచర్య కొంతవరకైన బోధపడునేమో యని లోనతలంచితిని. ఆతని ప్రేమలేఖ లారెన్సు ముమ్మారు చదివి యర్థముచేసికొన జాలకుండిన యాలేఖ— నా యందు నూతనపులకాంకురముల నుదయింపజేసి హృదయమంతటిని గదపివైచెను. ఆ సమయమందే యే యాలోచనలు నాకు నుద్భవించినవో ఆ పరమేశ్వరున కెరుక. వాటినన్నిటి నిచట వ్రాయుట కోపికగాని జ్ఞాపకముగాని చాలదు.

దుస్తులను మార్చుకొనుటకై గదిలోని కరిగితిని. క్రొత్తబట్టల నింకను ధరింపకుండగనె పనిమనిషి గ్రాంటుగారు వచ్చిరనిచెప్పెను. నేనంటనే డ్రాయింగుహాలులో నతని సుఖాసీను జేయ నియమించితిని.

అటువంటిసమయ మెప్పుడు వచ్చునా యని నిన్నటిరాత్రినుండియు తొందర పడిపోవుచుంటిని. ఇప్పుడట్టి సమయము చిక్కగా నెడ్డునెట్లు చూడగలనని పిరికితనము పుట్టెను. మా యుభయుల నడవడికల సమర్థించుకొనుటకు మేమొకరికొకరము సమాధానము లిచ్చుకొనవలయును. నా విపరీతప్రవర్తనము నే నెట్లు సమర్థించుకొననగును ?

నే నచటికేగుసరికి నెడ్డు కచేరిగదిలో నిటు నటు పచారు చేయుచుండెను. [illegible] నాకంటె పిరికితనముననె కంపించుచున్నట్లు నాకు కన్పిం

చెను. రాత్రియంతయును నిదురపట్టనందున సద్దలికిని ముఖములు వెల వెల బాఱియుండెను. గదిలో ప్రవేశించుటతోనే యతడు తటాలున నా వైపుతిరిగెను. ఒకరినొకరము పలుకరించుకొనుట కెట్టివిషయము స్ఫురింపక నొకనిముష మట్లనే కొయ్యబొమ్మలవలె చలనరహితులమై నిలచుంటిమి.

"లోర్నా! దీనియర్థమేమియో నాకు స్పష్టముగ తెలియవలయును. నాకిది యంతయును వివరముగ బోధపడవలయును." అని యతడు తొందర తొందరగ పలికెను.

"నాకు గూడ మీ వింతచర్య నంతటిని వెంటనే తెలుపవలయును. మీ రెందుకు "గ్రాంటు" అని మారుపేరు పెట్టుకొని తిరుగుచున్నారో? అందునుగూర్చి యీ తెలివితక్కువ పటాటోప మంతయు నేల జరుగుచున్నదో? ఈ యాన్బాట నెంతవరకు నిజమో? ఎంతవరకు కల్పితమో నాకు వెంటనే తెలియవలెను. చెప్పిన నమ్మెదవో లేదో నేనీ సంగతులన్నిటిని తలచుకొనునపుడు గుండెలు విచ్చిపోవుచున్నవి."

"నీ కట్టి విచార మున్నట్లే కన్పించదు. నిన్నరాత్రి నే నిచటికి వచ్చెదనని నీవనుకొనలేదు. ఎవరో క్రొత్తవారు వచ్చెద రనుకొంటివి. అటులనే నీవిచట నుండునని నేనూహించలేదు. ఇటువంటి యనుమానాస్పద పరిస్థితులందు నీవు ప్రవేశించితువని నే నెన్నడు నూహింపలేదు. ఈ యసందర్భ కార్యము నొనరించుచున్నందులకు నీ మనసునందావంత విచారమైన నున్నట్లు నాకు గోచరింపలేదు. నిన్నరాత్రి సంభాషణయందట్టి యభిప్రాయము సూచించు మాటగాని, సౌంజ్ఞగాని యొక్కటియు గన్పించలేదు."

"నెడ్డూ! నావలన దోషము లెన్నుటయెగాని నేనేమి చేయగలనో నీవే చెప్పుము. లారెన్సు మా పెదతండ్రి కుమారుడు. నా కష్టకాలమున నాయొద్దకే తెంచి తనంతట తానే—" అని లారెన్సువకును నాకును

జరిగిన సంభాషణ నంతటిని నాభర్తతో స్వయముగ చెప్పుట కిష్టముగ నుండి యూరకుంటిని.

"ఈసంతట తానూ—ఏమిచేసెద ననెను ?" "ఏమిచేసెదననుట కేము న్నది ? అన్నవస్త్రములకు కరవుగా నున్నప్పుడు వాటి నిచ్చెద ననెను. అట్టి విపరీత పరిస్థితులలో నే నట్లు కాదన గలను ?"

లారెన్సు నాకొఱకూర్చిన సస్త్రమనుగాయ నుంటేటి నొకసారిగ జూచి యతడపరిమితాసూయగల చూపులతో పరిశీలించుచుండెను.

ఇంతలో నేను తెలివి తెచ్చుకొని "నెడ్డూ నేను నిజముగ మనఃపూర్తిగ ప్రమాణముచేసి మరియు చెప్పెదను. నీ వట్టి యనుమాన మొందుటకుగాని అటులాలోచింప సాహసించుటకు గాని—"

"నీవు చెప్పునది నిజమే. నేను కాదనను. నే నట్టి యనుమానము నొందుటకు సాహసింపరాదు. కాని నీవు విశాంతురాలయు, నీవు లారెన్సుతో పునర్వివాహ మొనరించుకొనుటకు నాటకము జరిగిన దనియు నతడు నాతో చెప్పెను"

అంతట నతడొక కుర్చీలో కూలబడి చేతుల గెంటినడుమను ముఖము పెట్టుకొని విచారమును పట్టలేక గట్టిగ మూల్గ నారంభించెను. అది చూచి ఆశ్చర్యముతో నాకుగూడ పట్టలేనంత దుఃఖము వచ్చెను.

"అయ్యో లోర్నా ! ప్రపంచమంతేయు—నే గోరినందతేయు—నాచేత చిక్కుటకు సిద్ధముగ నుండునపుడు నాబహిఃప్రాణమవగు నిన్ను గోల్పోవలసి వచ్చునేమో యని యపరిమిత సంతాపము నొందితిని. కాని నీ విట్టి యిడుములలో బడియెదవని నేను తలంపలేదు. ఇన్ని దినముల నుండియు నీవు మీ నాన్నగారి యింటియందుంటివనుకొంటిని. నీ వెచట నుంటివో నే నెఱుగను. కాని నాకట్టి యభిప్రాయముండెను."

"నీకెవరట్లు చెప్పిరి?"

లేచికూర్చుండి యతడు నాదెస బెదరిబెదరి చూచుచు "నేను కల్ల

గని యుండవలయును." అని యనుకొనెను.

అన్యోన్యానురాగాతిశయ స్పృహ స్ఫురించు మాసమయమున నన్నాకస్మికముగ నతని చెంతకు గొనిపోయినది. ఆయన ప్రవర్తన యెట్లున్నను నాకట్టి యపకారము నొనర్చినను నేనాతని కౌగలింపక నిలువ లేకుంటిని.

"అయ్యో! నేస్తుడా! నా ప్రాణనాథుడా! నీవెటులా రాత్రి నాతండ్రి యింటికి రాగ నాతో నెవరికేమియు నాలోచింపక నాతనిచే జేతుల చంప యత్నించితివి. నీకేమి పిచ్చిపట్టినదా, పిశాచగ్రహావేశించినదా? నాతో చెప్పకుండ నట్టి నిర్భాగ్యపుపని నికెపుడును నిట్టి పనులు చేయబోకుము." అనుచు నతడు కూర్చుండిన సోఫాదగ్గరకు బోయి, మెడచుట్టుచేయిచాచి, బిగ్గరగ కౌగలించుకొంటిని. అతడాపతిని పట్టుకొని ముద్దుపెట్టుకొనియెను.

కష్టముపై నతడు "నేను సొమ్ముకొఱకచటి కరిగితిని. ఎంతయో యవసరముగ సొమ్ముకావలసి యున్నదని నీతో చెప్పలేదా?" అనెను.

"అవును. నాతో చెప్పితివి. లేదని నేనెవరనిరి? నేనడిగినదది కాదు. నీకు సొమ్ము కావలసినచ్చిన నట్టిపనినా చేయుట?"

నేనెట్టిపనిని చేసితినని నీయుద్దేశము? "నీసంగతియంతయు నాకు తెలిసినది. ఏమనిచెప్పను?"

తలచిన మాత్రమునను యొడలంతయు గంపముత్తుచున్నది. దొంగతనమే వృత్తిగా చేసికొని నీవు జీవించుచున్నావని పోలీసువారు చెప్పిరి. వారునీకు "వి తప్పురుషు" డని పేరుపెట్టిరి. నీకోటు జేబులలోనుండిన ఆ దౌర్జన్యపు వస్తువులను జూచితిని. దోపిడులవలనను, దొంగతనము వలనను నీవు జీవయాత్ర గడుపుచున్నావను సంగతిని పోలీసువారు రూఢిగ గుర్తించిరి. వారు చెప్పినప్పుడు నేనామాటలను పూర్తిగా నమ్మలేకుంటిని. ఇప్పుడు నీవంతట నీవే యొప్పుకొనుచున్నావు."

"ఏమని యొప్పుకొంటిని. నీవేమి చెప్పుచున్నావు? ఇదంతయు

ఘోరముగానున్నదే !"

"నీవుచేసినది ఘోరమైనప్పుడు పోలీసువారు చెప్పునది యేల ఘోరముగానుండదు?"

"పోలీసువారు చెప్పునదే నిజమా?"

"అట్లయిన నిజమేదియో నీవు చెప్పుము!"

"అట్లుసగుము అంతియేగాని లోకసులలో నెవరో చెప్పిరిగనుక నీవు దొంగవనిన నేనెట్లంగీకరింపగలను? నిజము చెప్పెదనువినుము. ఇప్పుడన్నిస ంగతులును వివరించి చెప్పజాలను. మీనాన్నగారిని ముందుగా నడిగి అతడు తిట్టిగి రావచ్చునన్న పిమ్మట నేనాతని చెంతకిగిగితినిగాని యాకస్మికముగా నేను పోలేదు. తెలియునా?"

"సరయే తెలియుడనుకొనుము. కాని రాత్రివేళ నాల్గుగంటలకా నాన్నగారు మిమ్ము రమ్మనినది?"

"కాదు. రాత్రి పదునొకటిన్నర గంటలకు ?"

"అట్లయిన నీవంత యాలశ్యముగ నేల నరిగితివి?"

"ఆలస్యముగ నేమున్నది! ఇంటినుండి బయలుదేరి తిన్నగా నచటికే యరిగితిని. అప్పుడు సరిగా పదునొకటిన్నరగంట యైనది. మీనాన్నగారు స్వయముగా తలుపుతీసి నన్ను లోనికిరమ్మని చెప్పిరి. మాకపుడు చాలాకాలమువరకు సంభాషణ జరిగెను. కొన్నిగంటల కాలము గడచినపిమ్మట మీనాన్నగారేచేసిరో మరియొక రెవరైన చేసిరోగాని, పెద్ద మాయచేసిరి. ఆపిమ్మటజరిగిన దొమ్మిలో మీనాన్నగారికి తుపాకీదెబ్బ తగిలినది. ప్రాణాపాయశంకను నాకోటు నచట బలవంతముగ నుంచివేసి నేను పరుగెత్తవలసి వచ్చెను."

ఆమాటల వనిన వెంటనే నెడ్డు పెదవులు భయంకరముగ గంపించెను. [illegible] యతడేమియు జెప్ప నుద్దేశింపలేదని నేననుకొంటిని. [illegible] పూర్వమువలె నామొఖమువంక జూచుచు, "నేను తుపాకీని

కాల్చితినని యెవరు చెప్పిరి ? నాదగ్గఱలేని తుపాకీ యెప్పుడెట్లు రాగలదు ? వార్తాపత్రికలలో జదివినంతవరకు మీనాన్నగారికి దెబ్బతగిలినదను విషయమే నాకు తెలియలేదు. తుంటరులెవరో కాల్చిరనుకొంటిని."

౧౩

"అట్లయిన నాన్నగారి నౌకరులే యాతనికాల్ప ప్రయత్నింతురా ?"

"ఏమో నాకేమి తెలియును ?"

"నీవు చెప్పినదంతయు నిజమే యనుకొందము. ఆయన పిలిచిన పిమ్మట నీవచటి కరిగితి వనుకొందము. వ్యవహారము మాట్లాడబోయిన వాడవు జేబులలో దొంగతనపు పసిముట్లనేల బెట్టుకొని పోవలయును ?"

"నా జేబులలో కాదుగదా నాయింటిలోనైన నట్టివస్తువులను జూచితివా ? ఏమి క్రొత్తవానితో మాట్లాడుచున్నట్లు నటించుచున్నావు ! నీకెంత ఆశ్చర్యముగా గన్పించినను నేనుమాత్రము దొంగనుకాను. అంతకంటె దొంగతనమువలన జీవించువాడనుకాను."

"అట్లయిన నాకీయుదంతమంతయు వివరించి నిజము తెల్పుము ?... ......నాయొద్ద నిజముదాచుటకు నేనెప్పుడైన ద్రోహమొనరించితినా ? నాకు నిజము తెలియనందుననేగదా యెవరేమనినను నమ్మకొని లేనిపోని యపోహాల నొందుచున్నాను ? అనుచు నే నా ప్రక్కనేకూర్చుండి నాముఖమాతని చల్లని చెక్కిలినుంచి నాయందీమాత్రము విశ్వాసముంచరాదా" అని పలికితిని. అతడేమియు బలుకక నూరకుండుటను జూచి, "నేస్తూ ! నిన్ను నేప్రేమించి పెండ్లియాడితిని. అయినను నీవు నన్ను నమ్మజాలకున్నావు. స్పెండై శీహాశేలులో పనిచేయుచున్నానని నాతో చెప్పుచుంటివి. రాత్రిలేదు పగలులేదు నీవెప్పుడుగూడ నచ్చట నెట్టియుద్యోగము చేయలేదు. అట్లయ్యు ప్రతిదినముగూడ వుద్యోగము మిషపై నిశీథసమయములందు బైటకరుగుచుంటివి. ఇదంతయు

నిజమేనా ?

"నిజముగా కాదనుటకు వాస్తవము. ఈ యొక్క విషయమును మాత్రము నేను నీకు చెప్ప [illegible] దాచవలసి వచ్చినది. నే నాదినము [illegible] కాని [illegible] కార్యమును తిరిగి వలసి యున్నదని సహించుంటిని. ఆ కార్యమును అనగా కొన్ని రహస్య పరిశోధనలను అతి రహస్యముగ చేయవలసియుండెను. అనగా అతి యేమాత్రము మనుష్యులకు తెలిసిపోయినను నే నెన్ని దినములనుండియో కష్టపడి కష్టపడి చెమటనూడ్చి యపరిమితముగ ఆవేశముతో ఒడయునెంచి ఫలితములన్నియు నిరర్థకమగునని భావించి [illegible] వచ్చితిని. నీకు సంగతులన్నియు సాకల్యముగా [illegible] ములో వివరించి చెప్పవలెను. కాని లేదు? ఒక సంగతిని మాత్రము చెప్పెదను. నేను ద్వేషించినది నిజమైన యధికారి నని యెట్టి సందేహము లేక అంతి సుకారము. [illegible] వెన్నియో [illegible] గారు గనులున్నవి. వాని నితరులు [illegible] గాహముకొనుటకును వానిని శాస్త్రీయముగ త్రవ్వించి శుభ్రపరచి బంగారముగ మార్చుటకును తగినంత ధనము లేక నాకు చాలా కష్టముగా నుండెను. మున్న మొన్నటివరకీ సంగతి మీ నాన్నగారికిని నాకును తప్ప మరి యెవరి కేమియు తెలియదు. ఆనాటి రాత్రి యీ సంగతులన్నిటి నతనికి బోధించి నే నెన్నదినములనుండియో పడిన కష్టముల వాల్యూ తయారు చేసి పటము నతని కిచ్చితిని. నీ భవిష్యద్వృద్ధి నభిలషించినవాడైన తగిన ఋణ సహాయము చేయవలసినదని నే నతని నడిగితిని. నేను చెప్పిన సంగతులన్నిటిని పూర్తిగా తెలుసుకొనిన పిమ్మట నతడు నన్ను పిచ్చివాడ నని పల్కెను.

నేడు చెప్పిన మాటలను వినుకొలది నాకు మతిభ్రమణము కల్గుచుండెను. తల గిరగిర తిరుగ నారంభించెను. నా యాలోచనాశక్తికం వగలకు తెన్నును తెరిపియు లేకుండెను. అయినను దీనిలో నేదో

యాతని ప్రయత్నములు విఫలము లగుచుండుట కేవలము తన దురదృష్ట మనియు
చున్నట్లు గ్రహించితిని. కాని మొదటినుండియు నా యుద్యోగి నెవిధముగ
తంత్రము పన్నుచున్నదియు గ్రహింపనేరకుంటిని.

పిమ్మట నెడ్డు తన పూర్వచరిత్ర నంతటిని చెప్పకొన నారంభించెను.
ఆయనతండ్రి నావికుడు. ఆయనకు చిన్న యోడ యొకటి యుండెను.
దానిలో నతని భార్యయు చంటిపిల్లవాడగు నెడ్డును సముద్రయానములపై తిరు
గుచుండిరి. కాపురము గూడ నోడలోనె. ఎప్పుడో యొకప్పుడు తప్ప నతని
కింటికి పోవలయు నవసరము లేక సుఖేచ్ఛతో సముద్రయానములలోని ద్వీప
ములన్నిటిని గుమ్మరించుటకు కావలసినంత యవకాశ ముండెను.
ఆరోజులలో క్రొత్తదీవులను కనిపెట్టుటయు శోధించుటయు పెద్ద
వ్యాపారముగ నుండెను.

అట్లతడు గుమ్మరించుచుండగా నొక్కనాడు పెద్దతుపాను వచ్చి ఆచిన్న
యోడ నెన్నియో మైళ్ళ దూరము తీసుకొనిపోయి చివరకీ చిన్న
ద్వీపమును జేర్చెను. అదివరకా ద్వీపమును ఎవరును జూచియుండ లేదు.
తుపాను దెబ్బచేత ఓడ యంతయు చెడిపోవుట వలన నెడ్డుతండ్రి
యోడను బాగుచేసికొనుటకు నా ద్వీపమున నివసింపవలసివచ్చెను.
ఆద్వీపవాసు లతనితో స్నేహముగనుండి ఓడను బాగుచేసికొనుటకు
వలయు సహాయమంతయుని జేయుచుండిరి. అచట నివసించు దినము
లలో నా దీవియందు బంగరు గనులున్న వనసంగతి నతడు కనిపెట్టెను.

తాను కనిపెట్టిన రహస్యము నితరులకు తెలియకుండ నుంచవలయు
ననియు, ఆ గనులలోనుండి యెట్లయిన బంగారమును తయారు చేయ
వలయుననియు నతని కప్పటినుండియు నాతురతగ నుండెను. అదివరకు
హాయిగ విశాలసముద్ర తలములందు నౌకాయాన మొనరించుచు
సంతోషముగ ప్రొద్దులు పుచ్చుచుండిన యా పురుషు డప్పటినుండి
యా యోడ నొకచోట కట్టిపెట్టి తత్స్వాధీన ప్రయత్నముల నిమగ్ను

డై యుండెను. తా నొంటరిగా నా ద్వీపమునందుండి భార్యను కుమారుని లండననగరమున కంపి యచట తన కనుకూలముగ దోచినరీతి నెడ్డ నకు విద్య చెప్పించుచుండెను. కొడుకు విద్యాభ్యాస మొనరించు చుండగా మరల నాతల్లి భర్తదగ్గర కరిగెను. వారుభయులు మరల కలసికొనిరో లేదో నెడ్డ కు తెలియదు. కాని ఆమెపోయిన కొలది దినములలోనె నెడ్డతండ్రి మరణించెను. తల్లి యేమైనదో యెచటి కరిగినదో నాటినుండి నేటివరకు గూడ నతనికేమియు తెలియదు.

తండ్రివ్రాసిన వీలునామాప్రకారము నెడ్డు ఫెర్న్ద్వీపమున కంతటికిని సర్వాధికారి యయ్యెను. నెడ్డునకీ సంగతి యతని చిన్నతనముననె తెలి సెను. తండ్రికోరిన విధముగ చదువుకొనుటకతనియొద్ద కొంతధన ముండెను. మేమిరువురము కలసికొనుటకు పూర్వము కొంతకాలము క్రిందటనె నెడ్డు విద్యాభ్యాసమును కట్టిపెట్టి బంగారుగనులనుండి బంగా రము తయారుచేయు విధమును తెలిసికొన బ్రయత్నించుచుండెను. ఆ ప్రయత్నములు సఫలమగుచున్నటను జూచి తనయొద్దనున్న ధనమంతటిని పనులకు వినియోగించెను. ఇంతలో కాపురమునుగూడ పెట్టవలసి వచ్చుటవలన నతని కెక్కువడబ్బు కావలసివచ్చెను. అయిన నతడెటు లనో మరల ఫెర్న్ద్వీపమరిగి యచట చిన్నకంపెనీ నేర్పాటుచేయ కలిగెను. ఇక ముందంతయు సక్రమముగ జరుగునని యతనికి దృఢ విశ్వాసముండెను.

నాడు పూలపర్తివని ఫోనులోనన్ను పిలచినపుడు యీ వృత్తాంత మంతయు నాతో జెప్పి యీవలి కరుగవలయునని యతడుద్దేశించెనట ఈ గాధనంతటిని నమ్మవచ్చునో, కూడదో నాకు తోచకుండెను. నెడ్డు ప్రవర్తనము వేదియో నిగూఢమైన రహస్యప్రవృత్తియుండెను [illegible] ప్రవర్తించుచుండుటకు నాకిదివరకు తగిన కారణము గన్పి[illegible] [illegible] మన కేల యధికప్రసంగమని యూరకుంటిని.

కథయె నిజమగునెడల నతడీవిధముగ ప్రవర్తించుట కాతనితండ్రియె తగిన యేర్పాటులను చేసియుండవలెను.

ఫెర్న్ద్వీపమును గూర్చియు, దానియందలి బంగారుగనులను గూర్చియు, ఆసంపదను గూర్చియు కావలయునంత వింతగాథయున్నది. అది నిజమైన కావచ్చును. కల్పితమైన నయియుండవచ్చును. కాని నెడ్డును నేను ప్రేమించి వివాహమాడుటయందును, మేమొక సంవత్సరముపాటు హాయిగ దాంపత్యసుఖముల ననుభవించుటయందును నెవరి కెట్టి కల్పనగాథయు గోచరింపదు. ఇది యంతయు మానవప్రకృతి ననుసరించియె జరిగినదిగావున నందఱు నమ్మవచ్చును.

కాని లారెన్సు నాటకములో నే నతని ప్రేరణమున కాని పనులను జేయుచున్న మాట నిజమేయయ్యె నది యందరికును విపరీతముగ దోచవచ్చును. ఆచర్య మానవప్రకృతి కస్సహజము. అందువలన మాయాపరికల్పితములయిన ఆ మేడయందలి వస్తువులను జూచినను, ఆ మేడను జూచినను నాకు పట్టరానంత యసూయ గలుగుచుండెను. ఇంక నాబట్టలను గూర్చియు, నా వేషమును గూర్చియు నాకే ప్రబల ద్వేషము గలుగుచుండెను. వాక్స్వాతంత్ర్యమంతటి నొకమూల బారవైచుకొని లారెన్సు ఇష్టప్రకార మాడుమన్న నాడుకొనియు, పాడుమన్న పాడుకొనియు నై చరించుచుండుటనుగాంచి నామట్టునకు నాకే యమితమగు లజ్జకలిగెను.

ఇవి యన్నియు కలయనియు నేనును నెడ్డును గలసి మనోహరముగ గడపిన దాంపత్యజీవితము నిజమైనదనియు తక్కినవన్నియు నొకానొక భ్రాంతి కలలో గన్పించిన యపోహలనియు తెల్లవారువెనుక నంతయు నెప్పటియట్లు హాయిగ నుండుననియు నాకపుడు దోచెను.

నేనీ యాలోచనల నేమఱియుండగా నెడ్డు సోఫాపైనుండి లేచి యటునిటు సంచారముచేయుచు "నే నిప్పుడిచట నాగిపోవుటకు వీలు

లేదు. లోర్నా! నీ విప్పటిపరిస్థితుల నాలోచించితివో లేదో? నాకు మాత్రము చాల విపరీతముగ దోచుచున్నది. ఇప్పటిలో నేను నెడ్డు కేజునని నలుగురియొద్ద నంగీకరించుటగాని నీవునాభార్యవని యొప్పుకొనుటగాని మంచిదికాదు. నేనెవరనకొని పోలీసువారు నన్ననుమానించుచున్నారో ఆసంగతినాకు బాగుగ తెలియును. ఏదియో విధమున నన్నిప్పటిలో బంధింపవలయునని కొంతమంది విశేషముగ ప్రయత్నించుచున్నట్లున్నది. వారికంటబడకుండువలన చాలలాభముండవలయును. లేకున్న నిట్లుచేయరు. నాకిష్టముున్నయెడల పోలీసువారి యపోహాలను రుజువుపరచి యొక్క క్షణములో నామీాదనున్న యపవాదము లన్నిటిని పటాపంచలుగ నెగురగొట్టి నానిర్దోషిత్వమును స్థాపించుకొనగలను కాని ప్రస్తుతస్థితియందట్లు చేయుట నాకెంతమాత్రము యిష్టము లేకున్నది. ఫెర్ను ద్వీపమునందున్న బంగారమునకు కింక పదిరెట్లెక్కువ బంగారమిచ్చినను నేనిప్పుడట్టి పనినిచేయను. నేను నీభర్తనని యెవరికి గూడ నిప్పటిలో తెలియగూడదు. అందులో లారెన్సునకు బొత్తిగా తెలియకూడదు.

నేనామాటలకదరిపడి యతని ముఖమువంక జూచుచు నూరకుంటిని.

"లోర్నా? ప్రాణప్రియా? నన్ను నీవు నమ్మజాలవా? నేను నిన్నతిగాఢముగ ప్రేమించుచున్న పమాటవాస్తవము. ఈయిడుము లన్నియు నీకొరకే పడుచున్నాను. మనముభయుల మతిసంతోష కరముగ కాలము వెళ్లబుచ్చుచుంటిమి. కాని నిన్నట్టి మహదైశ్వర్యమునుండి న్నాప్రేమ తప్ప వేరొకదాని నేదియు ప్రతిఫలముగ నీయజాలక తొలగించి క్రిందపడద్రోసినట్లు చేసినందులకు నేనను క్షణ మెంత బాధపడుచుంటినో నాకదియెంత గర్వాభంగకరముగ నున్నదో నీకు తెలియదు. కాని, నేనానమయమున నిన్ను చెట్టబట్టి యుండనియెడల మానాన్న

గారు నాకర్పించిన యీ యాస్తి నెంతమాత్రము నిల్పుకొనలేకుందును.

ఈమాట లన్నియు నాపూర్వపు నెడ్డువే? నాహృత్ప్రాణమునుండి వచ్చినవే! ఆకంఠస్వర మతనిదే! పూర్వపువలెగాక నిప్పుడు కొంచెము మెల్లగా మాట్లాడు చున్నాడు. అత్యంతాపరిమిత గాఢానురాగ మాక్రోశించినప్పు డతనిశరీరమును కంఠస్వరమును వణకిపోవుచుండుట నాకుక్రొత్తగాదు. ప్రపంచమంతట నతఁడొక్కఁడు మాత్రము దక్కిన చాలును తక్కిన విశ్వమంత యెంత తలక్రిందులైనను నాకెట్టివిచారము లేదనుకొనుచు నమాంతముగా నతని కౌగలించుకొంటిని.

మేము మాట్లాడుకొనవలసిన సంగతులెన్నియో యుండుట వలన మాసంభాషణయం దెంతకాల మరిగెనో మేము గుర్తింప కుంటిమి. లారెన్సు యాజ్ఞానుసారముగా మార్గరీయాను పిలచి స్ప్లెండైశీ హోటేలున కాయత్తము కమ్మని చెప్పమరచితిని.

నే నేపనిని చేయకున్నను వాచీ ముల్లు మాత్రము వాటిపని నవి మానలేదు.

అవి యెంతచప్పుడు చేసుకొని, యెంత వేగముగ తిరుగుచుండినను నేనుగాని నెడ్డుగాని వాటిదెస నొకమారైనను చూడలేదు. మాశరీరము లన్యోన్య గాఢాలింగనాసుఖ పారవశ్యమున తమ్ము తామే మరింత బిగ్గరగా కౌగలించుకొను చుండెను. మా యధరము లన్యోన్య ప్రేమ మాధురీ మహిమాన్వితా నందామృత ఝురుల గ్రోలుచుండెను. ఇట్లు మేమిరువురము మైమరచియుండగ మాసమర్యాదల నించుక యులక్ష్యము చేయక లారెన్సు తలుపులు రెండింటిని చారన తెరచి లోని కేతెంచెను.

౧౪

ఇప్పుడాయవస్థలన్నియు గడచి చాలదినములయినందున నాడట్లన్యోన్యానురాగ పరస్పరాలింగ నామోద వివశులమై మేముభయుల

ముండినపుడాపటము లారెన్సునకెట్లుండెనోయని తలచుచుఁ దలంచుచు నవ్వుచుండునుగాని ఆసమయమున మాత్రమా యవస్థచాల భయోద్రేకకరముగ నుండెను. తన మనోరథ మీడేరుననియె లారెన్సు తలంచుచుండెను. మాకుభయులకు కిదివర కేర్పడిన సంబంధము నెంతమాత్ర మెఱుగక నాయూథుఁడు, నాభర్తనే నేను కపటప్రేమవల్లరుల బంధింప వలయునని గోరుచుండెను. నేను మాత్ర మతని వశీకృతను గాఁగూడ దనుచుండెను. అతనికి వశీకృతనగుట వలనఁగద యతని బెండ్లి గూడి తిని. పాపము! లారెన్సున కీసంగతి యెట్లు తెలియును?

నెడ్డు కౌగిలియం దుండుటనుగాంచి యతఁడత్యంతారుణిత లోచనుఁడై నిలచున్న బాటున నీరుచేయుచున్నట్లు నాదెస జుఱజుఱచూడ నారంభించెను. ఆక్రిందటి సాయంకాలము మాత్రమే యొకరినొకరము జూచికొనినట్లు తానూహించుచున్న నూతనపురుషుని బాహువల్లరులమధ్య నిరికికొనియున్న నన్నుజూచి లారెన్సు యేమనుకొనెనో దైవమున కెరుక. నాకిపుడాసంగతి నూహించుటకు తగిన యవకాశము లేకుండెను.

ఇపుడాసంగతులను దలచుకొని నాలోనేను నవ్వుకొనగలుగుచుంటిని గాని అప్పుడు మాత్రమవి నవ్వులాటలుగ దోచలేదు. మా దాంపత్య రహస్యమును నేనతిజాగ్రత్తగా దాచి యుంచవలసియుండెను. నెడ్డు మానప్రాణముల సంరక్షించుటకంటె నాకీలోకమం దింకేమున్నది? బలవంతముగ మానాన్నగారి యింటజొచ్చి యతనికి ప్రాణఘాత మొనరించినట్లూహించుచున్న శేజుఇతడేయని లారెన్సు యేమాత్రమనుమానించినను తత్క్షణముననె మాకొంపకూలుట కెట్టిసంశయములేదు. ఇదివరకున్న కోపమునకీ నూతనావేశము, ఇంధనములకు తోడగు ఆజ్యమువలె, లారెన్సునొక్కసారిగా ప్రజ్వరిల్లజేయుటయేగాక నతఁడు తన [illegible]కొనుటకెంతేని సహాయకారి కాగలదు.

అప్పటి లారెన్సు ప్రళయకాలరుద్రస్వరూప మిప్పటికిగూడ నాకన్నుల

గట్టినట్లున్నది అతనిముఖమంతయు నల్లబడెను. కన్నులతిభయంకరముగ మెరయుచుండెను. వాటియందలి హేమకాంతులు లోనిదండమును సమితముగ వేధించుచుండెను. ఆకాంక్షకెట్టియంతరాయము గలుగునో యని భయపడి యతడు నెడ్డుతో గలహింప నొల్లకుండెను. లేకున్న నతడాదినమున మమ్మేమిచేసియుండునో ఆదైవమునకెరుక.

లారెన్సునకా కోపాటోపము నడంచికొనుటకు పది నిముషములు పట్టెను. అందువలన నతడేమియు మాట్లాడకుండెను. ఆయవకాశము జూచుకొని నేను మెల్లగ నెడ్డుపరిరంభణమునుండి జారిపోయి ప్రక్క కుర్చీలో గూర్చుంటిని. అతడుమాత్రమింక నాచేయి నటులనే పట్టుకొని యుండెను. ఎదుటనుండిన నిలువుటద్దమును బట్టి నాటోపీయొకవంకకు జారిపోయెననియు జుట్టంతయు రేగిపోయి యందవికారముగ నున్నదనియు నేను గ్రహించితిని!

కుత్తుకబాగుగ నవరించుకొనిన పిమ్మట లారెన్సు "ఈ మనోహర ప్రదర్శనమున కంతరాయము గలిగించినందులకు మన్నింపవలయును. గ్రాంటుగారితో గలసి విందునకై యేగవలసి యున్నదనుకొంటిని. స్పెంసై శ్రీ హోటేలునందు వేళకు భోజనమొనరించుట కిరువుర మేర్పాటు చేసికొనినట్లు జ్ఞాపకము" అనిపలికెను.

లారెన్సు ఆగ్రహదృష్టి మొదట నామీద పడనందులకు సంతోషించుచు, టోపీసవరించుకొనుచు నావలకు జరిగితిని.

ఇంతలో నాభర్త గంభీరస్వరముతో నిట్లుపలికెను.

"డ్యూకుగారు నన్ను అభినందించవలసిన సంతోషాంశ మొకటి యున్నది. ఆనంతన సంరంభమున యేర్పాటు సంగతి నంతటిని మరచిపోయితిని. ప్రేమసుందరియగు మీచెల్లెలిప్పుడే నన్ను వివాహమాడుట కంగీకరించెను. నూతన వధూపరిరంభణానంద పారవశ్యమున నితర ప్రపంచమంతటిని మరచితిని మన్నింపవలయును."

ఆమాటలు వినినంతనే నేను త్రుల్లిపడితిని. గ్రాంటుగారికి నన్నొప్పగించునపుడు నేను వితంతువునని లారెన్సు తెలియ బరచియుండెను. గనుక లారెన్సు క్రొత్తదేమనుటకును శోచక రోషానలము శరీరమంతట నొకపట్టు దహించుచుండగా నెటులనో యుపశమింప జేసికొను చుండెను.

నెడ్డు కొంతెతనంపు ఉత్తరుగడకు నేనెంతమాత్రము సిద్ధము కాలేదు. ఆసంగతి లారెన్సునకు తెలిసియే యుండును.

కొంతసేపటిన పిమ్మట నతడు నన్ను రౌద్రముతో జూచుచు "యిట్టియసందర్భపుపని యెన్నడును జరుగనేరదు. లారోన్సా? నీకు మతిపోయినదా యేమి? పూర్తిగా మతిపోయినట్లున్నది." అనెను.

లారెన్సు కోపదృష్టుల నంతగా సరకుచేయునట్లు "ఆయన— అనగా గ్రాంటుగారు నాకు తెలియకుండగనే నా ప్రేమ నపహరించినారు. అదియంతయు నాకస్మికముగా జరిగిపోయినది. అని నే నంటిని.

"ఆ క స్మి క ము గ నా!" అని ఆయేడు అక్షరముల నేడు విషకణముల వలె నావలకుమ్మివేయు నట్లుచ్చరించుచు "తుపానుల ముట్టడివలెనని చెప్పజాలకపోతివా!" ఏమండీ గ్రాంటుగారు మీకాడువారనిన చాలా మొగమాటమని వింటిని. అక్లేమా చెల్లెలితో గూడా చెప్పిన జ్ఞాపకము. అరెమాలద్దైవమా! మొగమోటమి గలవారే అవకాశము దొరకినపుడిట్లు చేయునెడల నిక—"అని మరి మాట్లాడలేక పోయెను.

నెడ్డు ఆమాటలు వినియు గూడ వినయముతో "మాసంతోషవార్త తెలిసినపిమ్మట గూడ మీరు మమ్మభినందింపలేదు." అనెను. ఆమాటలకు లారెన్సు కోపాగ్ని మరింత ప్రజ్వరిల్లెను.

"అవును. నేనుద్దేశపూర్వకముగనే యభినందించలేదు. మా చెల్లెలిదివరకు వివాహితగాదు. అంతియగాక నామెమనస్సు నామె తెలిసికొనజాలకున్నది. ఆమె మంచిచెడ్డలు కావలసిన బంధువులము గనుక

మేమిట్టి యవివేక కార్యములను క్షమింప నలసియున్నది. కాని—
సరి. క్షమించిన పిమ్మట నింకేమియు ననకూడదు.”

నెడ్డు నావైపు జూచెను. నేనుగూడ నతనిదెస జూచి కొంటితనముగా నవ్వితిని.

నాపెదభర్తను వరించునపుడు నేనెవరియనుమతి నొందలేదను సంగతి మరచితివి కాబోలును లారెన్సూ!

“అవును. అటువంటి పని చేయుటవలననే యిప్పుడీపాట్లు అనుభవించుచున్నావు. సరియె యామాట యటుండ వచ్చును. నీవు నాకు చేసిన వాగ్దానము గురించి యేమిచెప్పెదవు. ఆప్రశ్న నాయందెట్టి మార్పులను గలిగించునో చూడవలయునని కాబోలును నెడ్డు నాముఖము నొకసారి చూచెను. ఆదృష్టులను అనుమానమును గలిగెనని నేను గ్రహించితిని.

నే నెన్ని వాగ్దానము లొనరించినను మానినను నిన్ను వివాహ మాడెదనని వాగ్దాన మొనరించుటకాని చివరకు నీపై నాకు ప్రేమయున్నదని చెప్పుటగాని నే నెన్నడును చేసియుండలేదే? ఆయాంశమును గూర్చి నీవెన్ని మారులు ప్రస్తావించినను నేనెల్లప్పుడు నాభర్తనే ప్రేమించియుందుననియు ఆయన కెప్పుడు విధేయురాలనుగా నుందు ననియు నీకు చెప్పుచుండలేదా! అని నాభర్త ముందర లారెన్సు అతనితో చెప్పిన వాక్యము లనృతములని నిరూపింప గలుగుటయే గాక నాపతిభక్తిని గూర్చిగూడ కొంత చెప్పగలిగితిని గదా యని యెంతయో సంతసించుచు బలికితిని.

“ఇదియేనా నీవాతనికి విధేయురాలుగానుండు విధము?”

నేను విధేయురాల నగుదునో కానో భగవంతుడే నిర్ణయించ గలడు. ఇప్పుడిట్లు జరుగునని నేననుకొనలేదు.”

“చూచితిరా డ్యూకుగారూ! ఆమెచెప్పిన దంతయు యదార్థమె.

నేనిప్పుడు వచ్చెదనని యామె యనుకొనలేదు. పాపము! మీముఖవైఖరి జూచిన నాకు చాలా జాలికలుగుచున్నది. కాని ప్రథమ సమావేశము ననే గలుగు ప్రణయప్రేమ కెప్పుడు నంతరాయముండకూడదు. మేము మొట్ట మొదట జూచికొనినప్పుడె యొకరినొకరము ప్రేమించుకొంటిమి."

"నిన్న రాత్రియె కాబోలును యాప్రేమసాగరమంతయు నొక్క సారి పొంగిపొరలిపోయినది!" అనుచు లారెన్సు తన అయిష్టతాసూచ లను వెల్లగక్కెను.

"అవును! నిన్న రాత్రియె ప్రేమించుకొంటిమి. యదార్థ ప్రేమాం కురములకు ఎన్నిరోజులు కావలయును? ఇంక నెక్కువకాలమాగవలయు నవసరముగూడ మాకులేదు. వెంటనే వివాహమొనరించు కొనెదము."

ఈచివరమాట కొంచె మసందర్భముగ నున్నట్లు నాకుతోచెను. గ్రా టుగారి నాదరించు నాటకములో నేను వితంతువలె నటించుచున్నాను. నాభర్త యెచటనో సజీవియై సంచరించుచున్న సంగతి లారెన్సున కెరుగ. అట్టిస్థితిలో నతడింతదూరము తరచి మాట్లాడగూడదు.

లారెన్సు శిగరెట్టు ముట్టించుకొని యొక మేజాబల్లపై నాసీనుడై నావైపుజూచుచు "కామాంధకారమున వివేకవిరహితుడై మెలగు చున్న యీ యువకునకు నిజము నెఱింగింపుము. అతని సీవిపుడు వివా హమాడుటకు వీలులేదనుసంగతి నాతడెరుగడు గాబోలును! అత డెరుగక పోయినను నీకైన దెలియదా? కొంచెము జ్ఞప్తికి తెచ్చుకొని యితనికి బుద్ధిచెప్పుము."

"అయిననేమి? నేనతని ప్రేమించుట మాత్రము వాస్తవము."

"అట్లయినచో కష్టించవలసివున్నది. అయినను నీవతని పెండ్లియాడజాలవు [illegible] [illegible] నీకు స్పష్టముగా తెలిపెదను." అని మరల నతడు నొక్కి [illegible]

[illegible] అని నేను ధైర్యముగా [illegible]

లారెన్సు తాను చెప్పిన యుద్ధములను తానే నపహరించుకొని తన నోటనే నిజముచెప్పునట్లు చేయనుద్దేశించి నేనప్పటికి. ఆయన కిట్టి బొల్లికల్ల లన్నిటియందును సహాయము చేసెదనని నేను చెప్పలేదు.

"దాని కేమి ? నీవు చెప్పకున్న నేను చెప్పగలను. గ్రాంటుగారూ వినండి! ఆమె యిప్పుడింకొకరి వేల వివాహముచేసికొన రాదనగా——" అని యతడాలోచింప సాగెను. గ్రాంటుగారి యాశలన్నిటి నొక్క-సారిగా కూలద్రోయుట కేమి చెప్పిన బాగుండునని యతడాలోచించు చుండెను. కాని తనయుద్దేశ్యములను గూర్చియు తనను గూర్చియు గ్రాంటునకెట్టి యనుమానము గలుగరాదని యతడుద్దేశించుచుండెను. అందువల్ల యథార్థము చెప్పలేకూరకుండెను. కాని యిప్పుడానాటక మంతటితో నాగలేదు. నెస్బిటు సతినికి అమితముగ యీర్ష్య పుట్టెను. ఎన్నివిధముల నడచికొన ప్రయత్నించినను కార్యము లేకపోయెను. అతని మనోరంగమున నీర్ష్యకును వివేకమునకును జరిగిన గాథ సంరంభమునందు తుదకీర్ష్యకే యెక్కువ ప్రాముఖ్యత లభించెను. అంత నత డిట్లు పలికె.

"మానసహోదరి భర్తయింకను మరణింప లేదవడి గ్రాంటుగారూ! ఆమె నతడు బహుక్రూరముగ బాధపెట్టి యొంటరిగా విడనాడెను. ఏల విడచి పెట్టెనో యెవరికి తెలియదు. ఆమె శ్రేయస్సు నభిలషించియు కుటుంబగౌరవము నిలుపనెంచియు మేము ప్రస్తుత మతడు మరణించి నటులనే పరిగణించుచున్నాము. అందువలననె యామె వితంతువువలె వ్యవహరించుచున్నది. ఇందు మీాపొరపాటేమియు లేదు. సంగతిసందర్భముల నీయవస్థయం దిట్లు చెప్పవలసి వచ్చినందులకు నాకు చాల విచారముగా నున్నది. వ్యవహార మింతవరకు రాకముందే లోన్నా మీాకీసంగతి తెలుపవలసి యుండెను. ఆమె తెలివితక్కువతనముచేత మిమ్ముగూడ బాధించినది. అందువలననే ఆమెకు మతిపోయినట్లు

యొకక్షణముక్రిందట నేను పలికియుంటిని. ఆమె కెవరిపై నెంత వెర్రి మోహ మాక్రోశించినను ప్రస్తుతము మిమ్ముగాని మరియొకరిని గాని పెండ్లియాడజాలదు. ఇవి యధార్థ పరిస్థితులు."

ఈమాటలకు నేను ఆశ్చర్యమును, ఆశాభంగమును నటింపవలసి యుండెను. మాటలు కొంచెము గంభీరముగనున్నను ముఖము మాత్రము నవ్వుచున్నట్లుండెను.

"ఈమాట లాశ్చర్యము కలిగించుటయె గాక చాల బాధాకరముగ గూడ నున్నవి. భేజాగారు ఈమాటలన్నియు నిజమేనా ?"

"నిజమే యనుకొనెద"నని నిట్టూర్పు నభినయించి "మిమ్ము వంచించినందులకు క్షమింపవలయును. ఉద్దేశపూర్వకముగ వంచింప లేదు గాని ఆయనురాగపరవశత్వమున నీపూర్వగాథ నంతటిని మరచితిని" అని యంటిని.

"అయిన నేమాయెను లెండు. నేను మాత్రము మిమ్మికమీద విడువనొల్లను. ఎప్పటికినిగూడ విడువనొల్ల"నని యతడు గట్టిగ పలికెను.

నేనుగూడ యట్టిస్వరముననె "నేనుగూడ మిమ్మెన్నటికిని విడువ నొల్ల"నని పలికితిని.

దానితో లారెన్సు అటువరకు పైకి యుప్పొంగుచున్న కోపమును మరి యడంచుకొనజాలక తన యసూయనంతటి నొక్కమారుగ దహింపనెంచువానివలె నోటిలోని సిగరెట్టుపీక దీసి నెదుట మండుచున్న నిప్పులకుంపటిలో విసరికొట్టెను.

౧౯.

[illegible]న్నింటిని గలసికొనవలయునని లారెన్సు ప్రయత్నించి ప్రయత్నించి [illegible] మానసికవేదన నొందుచుండెను. ఎంత ప్రయత్నించినను ఆతని [illegible]యుండెను.

"పైని వివరించినట్లు మా సంభాషణము ముగిసిన పిమ్మట నాకు వెర్రి యాకలి వేయుచున్నది ముగ్గురము కలసి భోజనము చేయుదుమా?" అని పలికితిని. నెడ్డు చాలా సంతోషించుచు తన యంగీకారమును తెలిపెను. నెడ్డు బైటకరుగువరకుండి పిమ్మట నన్ను గట్టిగ నుంచవలయునను యుద్దేశముతో యిష్టమున్నను లేకున్నను లారెన్సుగూడా అందుల కంగీకరించెను.

నాకు లోపల నపరిమితమగు సంతోషముగా నున్నను యొక్క విచారము మాత్రము మిగిలిపోయెను. నే నత్యంతవిషమావస్థ యందుండుపుడు లారెన్సు నన్నాదరించి నాకు మిక్కిలి సహాయముచేసెను. అందుల కాతని ఋణమెన్నటికిని తీర్చజాలను. నిజమేకాని యందులకు ప్రతిఫలముగ నతడడిగిన కోరికమాత్రము ఆతని మేలునకు వేయిరెట్లధికముగానున్నది. పైకిమాత్ర మాదీవిలో వర్తకము చేసికొనుట కధికారము కావలెననిమిష. కావలయునది మాత్రము వేరు. బంగారు గనులతో నిండియున్నదని చెప్పుచున్న ఆ ద్వీపమున నత డొక్కసారి యడుగిడు నెడల నా దేశీయులను వశ్యము జేసికొని యేమి చేయునో యెవరికెఱుక? నేను నెడ్డు నెట్లైన నడిగి నతని కట్టియధికార మిప్పించినయెడల నతడు నెడ్డున కెంతే యపాయ మొనరించుటకైన సిద్ధపడును.

అప్పటి నా స్థితి రెండు సింహములమధ్య నిరికికొనిన జింకవలె నుండెను. ఏమాత్ర మాత్మగౌరవము గలవారికైనను యొకరిఋణము నందుండుట చాలా భారముగ దోచునను సంగతి నేనెఱుగుదును. కాని యుక్తాయుక్త విచక్షణ సమయములందట్టి కృతజ్ఞతా భావము మనిషినెంత బలవంతముజేసి మార్గద్రోవ ద్రొక్కింప బ్రయత్నించునో నాకిదివరకు తెలియకుండెను.

భోజనముత్లైన పిమ్మట నెడ్డు నాతోగలసి పార్కున కరుగనెంచి నన్నురమ్మని కోరెను. నేనేమియు జెప్పజాలక లారెన్సు ముఖమును

జూచుటనుబట్టి నాభావమునతడు గ్రహించి లారెన్సుతో నిట్లుపలికెను.
"డ్యూకుగారూ! తమరింక క్షమించి మమ్ము విడిచిపెట్టవలయును. మేమొకరితో నొకరము మాట్లాడుకొనవలయు నంశములనేకము లున్నవి." అనుచు నతడు వినయముతో లారెన్సు నడిగెను. లారెన్సున కిట్టి యవకాశము లేకుండుటను గ్రహించి నేనే యందుల కంతరాయము గల్పింపవలసియుండెను. అయినను నేనేమియు బలుకక నూరకుండుటను జూచి యితడు చేయునదిలేక నాపై కోపగించుకొనుచు నూరకుండెను. అంత మేముభయుల మావల కరిగితిమి.

*　　*　　*　　*　　*　　*

లారెన్సు నన్నెంత తీవ్రముగ మందలించునో యని చాల భయ మొందుచుంటినిగాని నేనును నెడ్డును మరల చాల కాలమున కేకాంత ముగ షికారుచేయు భాగ్య మబ్బినందులకు డెంద మపరిమితానందము నొందుచుండెను. ఆనంతోత్సాహ ప్రవాహవేగమునబడి లారెన్సు బెదరింపుల భయ మావలకు తుడుచుకొని పోయెను. పార్కునకు లేదు, మరి దేని కిని లేదు. మేముభయులముగలసి మాపూర్వస్వగృహమున కరిగితిమి. ఆ యింటి నింకొకరి కెవరికిని నద్దెకీయలేదు. నాకుర్చీలును బల్లలును యప్పటి యటులనే యుండెను.

మేముభయులము చిన్నపిల్లలవలె నొకరిచేయి నొకరము పట్టుకొని యింటిలోని కరిగితిమి. అచ్చట మాసంసారసామగ్రులన్నిటిపై ధూళి గ్రమ్మి యుండెను. వాటిలో ప్రతివస్తువునకు గూడ నప్పుడు వింతరూపము వచ్చిన ట్లుండెను. వాటినన్నిటిని జూచి పిమ్మట చాలా దినముల నుండియు గన్పించని నాభర్తను జూచునరికి నాకు పట్టలేనంత దుఃఖము వచ్చి యేడువ నారంభించితిని.

అయిన నాయిల్లన్నివిధముల పూర్వపుటింటివలె లేకుండెను. ... నెడ్డు లోపాలు కాదు యిపుడచట నున్నది. ఇప్పుడెవరో

క్రొత్తవారందులో ప్రవేశించినట్లుండెను. మాయుభయులకు గూడ నొకరిపై నొకరి కంతరంగమునందు చాలా మార్పులు గలిగినవి. అయినను సంగతుల నెవరమును తర్కించక నొకరి నొకరము బిగ్గరగా కౌగలించుకొంటిమి. ఆయింటియందు కడపటిలో మేము కాపురమున్నపుడు జరిగిన విశేషాంశములన్నియు నొక్కటొకటిగ జ్ఞాపకము రా నారంభించినవి. ఇచట మేముండగా జరిగిన ఘోరము లందొకటి నెడ్డుచేసినట్లు పోలీసువా రిచ్చుటనే తెలిపియుండిరి. అప్పటినుండియే నేనెన్నియో వెతల పాలగుచున్నాను. ఈమంచము మీదనే తెరపి తెన్నుల నాలోచింపజాలక నేడ్చుచు నే నెన్నియోసారులు దీర్ఘనిశల దుఃఖసాగరమున మునుగుచు గడపుచుంటిని.

మేముభయులము కూడ చిన్నవారము; అన్యోన్యానురాగమున సంతసముగ కాలము గడపుట కెంతయో వ్యవధియున్నది. కనుక గడచినదేదియో గడచినది. ఊరకుండమనుటకు వీలులేక మాయిరువురి మధ్య నొక తెరగట్టినటుల నెవరికిని బోధపడని రహస్యమొకటి యడ్డు తగులుచుండెను. ఆరహస్యమొక గ్రద్దవలె మాయింటిమీద గిరగిర తిరుగుచున్నట్లు నాకు తోచుచుండెను.

* * * * * *

ఇప్పటికి జరిగిన వింతలు చాలనట్లు మాకానాడు గూడ మరియొక యద్భుతానుభవము కాచుకొని యుండెను. మాయింటి నంతటిని పూర్వమువలె చక్కబెట్టుకొనవలయునను యుద్దేశము మాయుభయులకు గలిగెను. నాదుస్తులన్నిటిని దీసి యొకచోటనుంచి గదియంతయు నెత్తిపెట్టి తుడుచుట కారంభించితిని. పాలు, రొట్టె, వెన్న మొదలుగాగల వస్తువులను కొనితెచ్చుటకు నెడ్డు బయటికరిగెను. అచటనే యుభయులము గలసి తేనీరుత్రాగుట కేర్పాటు చేసికొనినట్లు నటింతమని మేము నిశ్చయించితిమి.

మేము కూర్చుండిన చావడిలో నిప్పు రగులజేయుటకై నేను తగిన ప్రయత్నములను జేయుచుంటిని. నెడ్డు కొనవలసిన వన్నియు కొని తేనీరు కాచుకొనుటకై వంటయింటి కరిగెను.

నేను నాపనిని పూర్తిచేసి చేతులు కడిగికొనుచుండగా వీధితలుపు నెవరో తట్టిరి. నెడ్డును నేనును, యొకరిముఖము నొకరము చూచుకొనసాగితిమి ఎవరై యుందురని యిద్దరము గూడ నూహించుచుంటిమి. బహుశా యింటియజమాని యేమోయని నేనంటిని.

"ఎవరైన గాని నేను దాగియుండుట మంచిది. నీవుపోయి తలుపు తీసి ఆయనకు తగినసమాధానమిచ్చి రమ్ము."

ఆతలుపు తట్టినది యింటి యజమానియే యైయుండునని యెంచి 'యిల్లు ఖాళీచేసి పొమ్మ'ని తిరిగి యతనితో చెప్పనిదే దాని యంట్లు ప్రవేశించుట కతని కేమికారణము చెప్పిన బాగుండునని యూహించుచు మారహస్య వ్యాపారము నతడెట్లైన గ్రహించునేమోయని విచారపడుచుంటిమి నెడ్డు నాతో కలసివచ్చుట నతడు చూచెనాయేమి ?

నేను తొందరగాపోయి తలుపు తెరచితిని. తలుపు తీసిచూచుసరికి నాప్రాణమటులనే మీాది కెగరిపోయినట్లయ్యెను. కొన్ని దినములక్రిందట నెడ్డుకొరకు వచ్చిన పోలీసు భటు లిద్దఱిలో నొకడు గుమ్మములో నిలచియుండెను.

"అమ్మా! మీాతో నొకమాట చెప్పవలసియున్నది."

"నాతోడనే! ఆ:—నాతోడనా?—ఏమాట చెప్పవలయును?—సరియె. ఏమాటయైననేమి? ఆ:—చెప్పవచ్చును.

అంతట నతడామాట చెప్పుటకు యింటిలోనికి రాగోరెను. నేనెన్ని కారణాంతరములను చెప్పి తప్పించుకొన బ్రయత్నించినను కార్యము లేకపోయెను. రాకతీరదని యతడు పట్టుపట్టెను.

అతడింక నీ యింటి నంతటిని శోధింపక విడువడని నాలో నేననుకొని

చేయుటకు వీలులేక సిప్పైరపడి చూడ నారంభించితిని.

మామాటలను విని నెమ్మది మెల్లగా నీవల కరుగకుండునాయని ధైర్యము తెచ్చుకొంటిని. కాని మాకెదురుగనున్న కుర్చీమీదనే యతని కళ్లాయియును పెద్దకోటును పడియుండెను. ఇంక చేయగలుగునది యేమి యున్నది? నాటినిబట్టి యతడంతయు గ్రహించునని యనుకొంటిని.

అంతనాపోలీసు భటుడు నాతో సంభాషింప నారంభించెను. మాట లారంభించుటకు ముందతడు చేసంజ్ఞతో నన్నొక కుర్చీయందు కూర్చొన నియమించెను. అతడు చెప్పినట్లెల్ల చేయునుద్దేశముతో నేను కూర్చుంటిని.

"మీకు చెడువార్త తెలుపవలసి వచ్చినందులకు చాలా విచారముగానున్న" దని యతడారంభములోనే విచారము తెచ్చిపెట్టెను. "మీభర్త అనగా మా పోలీసువారు వింతపురుషుడని పేరుపెట్టిన యతడు—నేటి యుదయమే తూర్పు పేటలో నాత్మహత్య గావించుకొనెను. అందువలన మిమ్ము నేనొక—"

ఇంతలో వంటయింటి యందేదియో కుండపగిలినట్లు పెద్ద చప్పుడయ్యెను. తేనీటిని కాచుకొను "కెటిలు"ను నెమ్మది క్రింద జారవిడచి యుండునని నేనూహించితిని.

నెమ్మదికీసమాచారము చాల ఆశ్చర్యము కలిగించి యుండును. నామట్టునకు నాకు బిగ్గరగ నవ్వవలెనని బుద్ధిపుట్టినది. తెలివితక్కువగ నవ్వి నెడల వ్యవహార మెటునుండి యెటు దిరుగునో యని భయపడి యీ భటు డిట్లు చెప్పుటకు కారణమేమై యుండునని యూహింపసాగితిని. నాభర్త మరణించిన ట్లతనికి తెలిసినది. నిజమే యనుకొందము. ఆవార్తను బట్టుకొని యితడింతదూరము నడచి నాదగ్గరకేల రావలయును? నావలన యేదైన కార్యమునపేక్షించి రావలయును! నావలన నతనికి కావలసిన దేమియుండును? కొంపతీసి తన్ను పెండ్లియాడుమని

నిర్బంధింపకుగద! గిల్బర్ట్స్ యను కథలయం దిటువంటి సంగతులనె విని యుంటిని. నాకథ గూడ వాటిలో నొకటిగ మారునేమో యెవడెరుగును? వంటయింట చెప్పుడునను కతడు సంభాషణ నాపినను వాని ధర్మమూ యని లోసి కరిగెడ నన లేదు. అంతయు నిశ్శబ్దముగనున్న పిమ్మట మరల నతడు తనకథ నేకరువు పెట్టసాగెను.

వాని మాటలు విని మరల నాకు నవ్వుగా నారంభించెను. అతడు చెప్పు విచారవార్త కిటు నవ్వుట వ్యగ్రతగ గన్పించునని యెంచి కష్టముగ్గ కటులనో యాపుకుంటిని. భర్తలు తమ్మెంత బాధపెట్టినను తమపట్ల యెంత యసందర్భముగ ప్రవర్తించినను వారి మరణవార్త నాకస్మికముగ నింకొకరివలన వినినప్పు డెట్టి గయ్యాళి భార్యలైనను నవ్వుట సహజము కాదుగదా! నావిచారమును నించుక ప్రకటించుకొనుట కాతడు డొక్కనిముషమాగి మరల నిట్లు పలికెను.

“అయ్యా! ఇది చాల విచారకరమైన యాపద యనుటకు సందేహములేదు అయినను మరణించినవారితో మనముగూడ మరణింపజాలముగదా! అందువలన నెట్టి విపద్దశలందైనను ఎవరికర్తవ్యమును వారు విడిచిపెట్టుటకు వీలులేదు. తమరెట్లయిన నొకు యరగంటసేపు తీరిక చేసుకొని శ్మశానవాటిక కొక్కసారి దయచేయవలయును. ఎంతయో యవసరము. లేకున్న నిట్టి విచారసమయమున తమకీశ్రమ గలిగించి యుండము.”

మంచిది. ఇప్పటిలో నెంతనవ్వు వచ్చినను దాని నటులనే యాపి వేయుటకు నిశ్చయించితినిగద!

“అనగా నేనచటికివచ్చి శవము నాభర్తదగునో కాదో తెలుపవలయుననియా మీకోరిక?”

“అదియే నైయుండవచ్చును. మాకిటువంటి సంగతుల నధికారులు విచారింపి చెప్పరు. అయినను తమకు తెలియనిదేమున్నది? తమ

భర్త నిజముగ "వింతపురుషుడే!" ఆయనను గుర్తించుట కొక్క వ్రేలిముద్రలు తప్ప మాకింకొక యాధారమేమియు లేకున్నది."

"ఎప్పుడే సందర్భములో మరణించెనో కొంచెము చెప్పెదరా? నేనచట యేమి చేయవలయునో! ఆపనిని చేయగలనో లేదో కొంచె మూహించుకొనవలయును గద! దయచేసి నేనచట నేమిచేయవల యునో చెప్పెదరా?"

"తమ కచటికి వచ్చుట కనుకూలముగ నున్నచో రావచ్చును. లేకున్న సర్. మార్టినుగారిని తీసికొని పోయెదను. ఆయన నేల బల వంతము చేయువలెనని మీదగ్గఱకు వచ్చితిని."

అతడీమాటల ననుచుండగా మరల వంట యింటిలో కుండకూలిన చప్పుడయ్యెను. మాతండ్రిగారి కాపనిని విడువవలసినియు, నేనే యందు లకు పూనుకొనవలయుననియు నుద్దేశించి తగిన సంజ్ఞగ భావించుటకు నెడ్డా చప్పుడు గావించెనని నేనూహించుకొంటిని.

"సర్ మార్టినుగారింకను స్వస్థత నొందలేదనియు, మంచముమీద నుండి లేవలేకున్నారనియు, ఆ యింటి యజమానురాలు చెప్పిన" దని పోలీసుభటుడు మరల పలికెను.

ఈ మాట శుద్ధఅబద్ధమనుటకు సందేహములేదు. నాటియుదయమె మ్రాస్టునతియు నతడును గలసి అశ్వారోహులై తిరుగుచుండగా లారె న్సును నేనును చూచితిమి. అయిన నేనిపుడావిషయమై యేమియు మాట్లాడకుండుటయె మంచిదని యెంచి యూరకుంటిని.

పోలీసుభటుడు మెల్లగ దగ్గుచు నా ప్రశ్నలకిట్లు ప్రత్యుత్తరము నీయబ్రయత్నించెను.

"నిజముచెప్పుచున్నందులకు అమ్మగారు మన్నించవలయును. అత డేదియోతిని యుద్దేశపూర్వకముగ మరణించినటులందఱు నూహించు చున్నారు. ఆయన బసకై కుదుర్చుకొనిన గదియందే మరణము సంభ

వించినది. అందువలన నీసంగతి నంతటిని వలయునెడల రహస్యముగ నుంచవచ్చును. రహస్యముగ నుంచనెంచినను లేకున్నను మీరొక్క-మారచటికి రాకతీరదని మా కొరొనరుగారికోరిక.

మాకంపఱికంత శ్రమకలిగించిన వింతపురుషుడితడేయని వ్రేలిముద్రలు స్పష్టముగ దెల్పుచున్నవి.

అట్లయిన నేను రావలసిన యవసరమేమున్నది.”

“ఆయన మీభర్తయేయని మీరు నిశ్చయించుకొనవచ్చును.”

నంటయింటిలో మరల నేనిచట్లుండయి పోలీసు గారికొక్క యనుమానము గలిగించునోయని భయపడి దానిని తప్పించుటకై “మీకెట్టియుపకారమున్నను లేకున్నను—”

“నిజమేనమ్మా! మాకెట్టి—”

“సరిలెండు. నేనిప్పుడే మీతో బయలుదేరెదను. దుస్తులనువేసికొని వచ్చువరకుమాత్రమొక్క-గడియ ఆగవలయును.”

తొందరతొందరగ నేను మేడమీదిపడకగదిలోనికి కరిగితిని. నెల్లుగూడ నావెంటనె వచ్చెనని వేరుగ చెప్పనవసరములేదు. అచటమేమతి యవసరముగ రహస్యాలోచనము గావించితిమి.

“దీనితో మన దుర్భరావస్థ కొంతవరకు గడచును. ఆవ్రేలిముద్రలు మనకు మంచిసహాయము చేసినవి. నీకు నేను చెప్పదలంచిన దంతయు చెప్పలేదు. వెంటనే పోయి ఆదార్భాగ్యుని గుర్తింపుము. వానిని నన్నుగనే గుర్తింపుము. ఇంతమాత్రమున మనకెట్టిలోపమును గలుగదు నీకిది చాలబాధాకరముగ నుండునని నేనెఱుంగుదును. కాని నాకొఱకు నీవట్లుచేయక వీలులేదు. ఇప్పుడు నేనెట్టిసాహసకార్యమును చేయరాదు. నెల్లుభేజా మరణించవలసి వచ్చినది. నిజముగ నీతడు మరణించెననియె భావింతము. ఈతంత్రత మసకటిని బాగుగ తెలుసుకొనువరకు నేను మరణించినట్లు నటించుటయె మంచిది. మనకు తెలియకుండ నేదియో యుం

ప్రమాదము జరుగుచున్నట్లున్నది. నాయుద్యోగము మాత్రము పూర్తిగ తప్పినట్లున్నది.......... ......—"

అనుచు నతఁ డతిశ్రద్ధతోఁ దన గాయములకుఁ జేయుచు [illegible] కట్టుగట్టుటలో నాకుసహాయము చేయుచుండెను. ఆతనిముఖములు విపరీత మగు భయమును సూచించుచుండెను. అప్పటియుత్తరము నతిగాఢముగ చేసి మరియు మఱల్చుకొంటిని. ఏమియాలోచించుటకు నతఁడవకాశ మీయకుండెను.

"నేఁటిసాయంకాలము నీ మేడకువచ్చెదను. అంతవఱకుఁ బోలీసు స్టేషనునుండి వచ్చినతరువాత" అనియతఁడు "[illegible]యెంత అదృష్టము?" అనెను.

నాకు మనస్స్థిమితము లేకుండెను. బాగుగ స్మృతివచ్చి చూచు నప్పటికా పోలీసుభటునితో నేను బండియందు కూర్చుంటిని. శరీర మంతయు కంపమెత్తసాగెను. విపరీతభయము కలిగెను. దంతములు కొట్టుకొనఁబోవుచుండెను. ఆసంగతిని మఱగుపరచుటకై చేతివ్రేళ్ల తో పెదవులను రెంటిని గట్టిగ పట్టుకొంటిని. నాదుస్థితి నేమియు గమనించనట్లు నాప్రక్కకూర్చుండిన పోలీసుభటుఁడు నటించుచుండెను. నాయందతఁడు గనుబరుపనెంచిన దయాదాక్షిణ్యములకు మితిలేదు. పాపము! తనచేతనైన సహాయము చేసెదనని యతఁడిదివరకె యభయ హస్త మిచ్చెనుగదా! నాభర్తదారుణమరణము నెవరికిని దెలియకుండ రహస్యముగ నుంచెదనని యతఁడభయమిచ్చెను.

ఆవసంతకాల సాయంసమయారుణ కాంతులమధ్య మాబండి లండను నగరోత్తరదిశాంత్య భాగమున పరుగుచుండెను. బండినడచు త్రోవలది వీధు లతిదీర్ఘములుగ నుండుటయెగాక విశాలముగ గూడ నుండెను.

ఇట్లరుగు చుండగనే మాబండి 'నావికాగారముల ప్రవేశించెను.

థేమ్సుకాలువను దాటితిమి. దాని కిరుప్రక్కలను నావికాశ్రయము లనేకములుండెను. బండివానికి దారిచూపించుటకై మాబండిలోని పోలీసుభటుడు గడియ గడియకు ముందునకు వంగుచుండెను. అచటి కనతిదూరముననే యున్న థేమ్సునదీజలములందు పెద్ద పెద్ద తెర చాప నోడలు లంగరు కట్టియుండెను. కుళ్ళిన నదీజలముల కంపును బంకమట్టి వాసనయు గాలిలో కలిసి ముఖము మీదికి రొప్పుచుండెను. ఆయోడల చెంతనేయున్న పెద్దస్టీమరులో పెద్దపెద్ద బంగీలును, పెట్టె లును, సీసాలును దొంతరులుగ పేర్చియుండెను. ఆసమీపముననే పెద్ద నాలుగంతస్థుల మేడ యొకటుండెను. ఆ మేడచెంతకె మాబండి పోవు చుండెను. ఆమేడకు వ్రేలాడ గట్టిన బల్లపై "డ్యూకు అండు డ్యూకు కంపెనీ" అని పెద్దయక్షరములతోడను దానిక్రిందనె కొంచము చిన్న యక్షరములతో "కాఫీ, తేయాకు, సుగంధ ద్రవ్యములను విక్రయిం తురు" అని వ్రాసియుండెను. ఇదియె మా నాన్నగారి వర్తక శాల యని నేనపుడు గ్రహించితిని. అక్కడి కీబండి పోదుగద!

*   *   *   *   *

అక్కడికి పోవునట్లులేదు. దానినిదాటిపోయి యింకను మీదికరుగు చుండెను. చివరకది యొక పాడుగృహముకడ నాగెను. ఆయిల్లు అంద వికారముగ నుండుటయెగాక నదీజలముల కతిసమీపముగ నుండుటను నానావిధ దుర్గంధములకునికిపట్టుగ గన్పించెను.

మాబండి నిలుచుసరికి దానిచుట్టును జనులు గుంపులుగూడిరి. విచార గ్రస్తనై యుపేక్షభావముతో నుండిన నాకంటికాగుంపు పెద్దదిగ తోచెను. దానిలో చాలమంది పిల్లలుండిరి. వారిముఖములు తెల్లబారి యుండెను. వారెంతయో యాశ్చర్యచకితమానసులుగ గన్పించిరి. వారిచెంతనే యొకస్త్రీగూడ నిలచియుండెను. ఆమె ముఖమును, భుజములను పెద్దశాలువతో గప్పుకొని యుండెను. కళారహితమైన

ముఖముఖతో నొక్కి చేనా జేశీయుష నావాడ నిలచియుండెను. చలి చేత నెక్కువగ బాధపడుచున్న వానివలె నతని చేతులు రెండును యురస్థలము నప్పళించుకొని యుండెను.

ఆ చిన్నగృహము స్మశానశాలగ గన్పించెను. అచట మా బండి యాగినంతనే నామిత్రుడు బ[illegible] [illegible]వర్యాడగ నాకా యింటికి దారి చూపెను. లోని యింటికగోడల క[illegible] [illegible]ము క్రిందిలనే వెల్లగొట్టించి నట్లుండెను. ఆ యింటియందెన్నియో యరలుండెను. వాటిలో నొక దానియందు తెల్లనిబట్ట కప్పి యొక కాష్ఠముండెను. చైతన్య విరహితుని వలె గన్పట్టుచుండిన పోలీసు భటు డొక డా ప్రక్క నిలచియుండెను. ఆయనకు మరికొంతదూరమున నాయమూలయుమందు మరియొక మనిషి గూడ నిలచినట్లుండెను. అటువైపు నిదానించి చూడగ నామెగూడ నావంటి దౌర్భాగ్యురాలగు యబలయని గ్రహించితిని. పాడవుగనుండి యామె యాపాదమస్తకము నల్లనిబట్టను దాల్చియుండెను. నేనచటికి వచ్చెదనని యూహించి నాకొరకే వేచియున్నటులామె చేష్టలనుబట్టి గ్రహించితిని. ఆమె ఎవరు? మానాన్నగారి యింటియజమానురాలు ఫ్రాస్టుసతి!

౧౬

ఫ్రాస్టుసతి నచట జూచినంతనె నాకమితాశ్చర్యము కలిగెను. ఆసమయమందచట నెవరుండినను నుండవచ్చును,గాని ఆమె యుండుటకు నాకెట్టి కారణము గన్పించకుండెను. నాతో వచ్చిన పోలిసుభటునకు గూడ నామెరాక వింతగాదోచెను. కాని యామె యచటికి స్వాభావసిద్ధముగనే వచ్చినట్లు తెలియపరచెను.

"సర్ మార్టినుగారు నన్నిచటకంపిరి. ఫేజుసతియొద్ద మరియొక స్త్రీ యుండినయెడల నామెకు కొంతవరకు శాంతిగలుగునని వారల్లాజ్ఞాపించిరి."

నిజముగా మానాన్నగారిట్లాజ్ఞాపించియుందురా? నాకన్నులశ్రుజల పూరితములయ్యెను. నాన్నగారికి మరల నాయందిట్టి వాత్సల్యముద యించినందులకు నాకపరిమితానందము కలిగెనని వేరుగా జెప్పనవస రములేదు. నాకంట నీరు గారుటచూచి వారుభయులును నేనచట మర ణించియున్న పురుషునిగాంచి యట్లు దుఃఖించుచున్నానని తలచి యుందురు.

ప్రొఫెసర్ దూరముగా నిలచియుండెను. ఆమె హావభావచేష్టలు చూడగా నామెయందొక విషమము శత్రుత్వభావమును వహించినట్లు తోచెను. కష్టకాలము ప్రాప్తించినపుడు నాపుస నాధైర్యమును గట్టిగా చిక్కబట్టవలసివచ్చెను. అచటి దుఃఖభయమిశ్రితపరిస్థితుల నెంచుకొని నన్ను శమింపజేయుటకు పుష్పములైన లేకుండెను. కాష్ఠప్రదర్శన మెట్టివారి కైన నతిభయంకరముగ నుండకమానదు.

ఆశ్మశానాధికారి యొక్కయడుగు ముందునకు వచ్చి ఆశవముపై గప్పియుండిన నల్లనివస్త్రము నావలకు తొలగించెను. అట్టిస్థితియందేమి చేయవలయునో నేనప్పటికి నిశ్చయించుకొనలేదు. కాని అచట నట్టిప్ర దర్శనము తటస్థమగునని కలనైన తలంచలేదు. ఆపురుషుని ముఖమే మాత్రము లేతదిగనుండుటతప్ప తక్కినవన్నివిధముల సమముగా నెడ్డు ముఖమువలెనుండెను. ఇతడు నిశ్చయముగ నెడ్డుతమ్ముడైన గావల యును. లేకున్న నాతనితో నొకేమారు జన్మించిన కవలబిడ్డయైనగావ లయును. మరణమొంది యెంతకాల మరిగిననుగూడ నన్నివిధముల నాముఖమును, ఆశరీరయవయవములను, సమముగ నెడ్డుముఖశరీరావ యవముల వలెనుండుటగాంచి లోకములో నొకరిని బోలినమను ష్యులింకొకరుందురాయని యాశ్చర్యమొంది మైమరచికొంటిని.

కొంతసేపటికి తెలివివచ్చి భయంకపితనై పెద్దకేక వేసితిని. కొంచెము ముందునకు వంగి యాముఖము నుపలక్షించి, మరల వెనుకకుతగ్గి ఘరి

చూడలేక కన్నుల రెంటిని రెండుచేతులతో గట్టిగ మూసికొంటిని. ఇదంతయు నటనకై చేసినపని కాదు. నాకు స్వభావముగనే భయసంభ్రమ ములు గలిగి మతిదెలి యిక కన్ను తెరచితిని. ఆక్రియగాక గంటలో నెవ్వరితో మాట్లాడుచుండగనే యీవార్త తెలిసి నేను సజీవినై యున్నట్లు బాగుగ నెరుంగకుండిన యెడల ఆశేషము నేను దేవునకు నీప్రమాణ పూర్తిగా చెప్పియుందును.

"మీభర్తగారిశరీరము నాననాయుపస్థితిరా? అమ్మా!" అని నన్ను తోడ్కొనివచ్చిన పోలీసుభటుడు డడిగెను.

నేను నన్నువత్తుమాడన యోగించెను. ఆతడానూటనచట తొందరలో చెప్పివేసెనేకాని జీవితము క్షణభంగురమను సంగతి స్పష్టాంతముగ నెదుటకనబడుచుండ నేచెప్పునది నిజముకాదని వాదింపగలవారెవ్వ రును లేనితావున నగుటుబెరుకులేక సమర్థమాడుటకు—ఇంతయె దు లకు? అట్టి విపరీత పరిస్థితులలో సమర్థమాడుటకు నానాయుక తిరుగ లేకుండెను.

ప్రాస్టునతి యేమనో కాని నాదెస నిదానించి చూచుచుండెను. నాచెయిదము లన్నిటిని గూడ రెప్పవేయక జూచుచుండెను. గోకర్ణు కండ్లవలె నామెకన్నులు కూడ నొక్కక్షణమైన నిమీలితములు గాకుం డెను. ఆమె మనస్సునందలి యుద్దేశ మేమైయుండునోయని గ్రహించు టకు నేనపుడు ప్రయత్నించవలసి యుండెను. కాని నాకానమయ మందట్టి తలంపు పుట్టలేదు.

"నేనిపుడేమియు గుర్తింపజాలను. నామనస్సంతయు వికలమై పోయినది." అని నేనంటిని.

"తొందరలేదమ్మా. ఒకటి రెండు గడియలుండి మనసు కుదుట బడినపిమ్మటనే మీరట్లు చేయవచ్చును. బోయీ! ఆమెకూర్చుండుట కొకకుర్చీ తెచ్చివేయుము."

అంతనొకడు చేరబడుటకు వీలులేని కుర్చీనొక దాని తెచ్చి వేసెను. నేనెంతవలదనినను బలవంతముచేసి వారు నన్నందు కూర్చుండజేసిరి. అంతట ఫ్రాస్టుసతి మతిచెడి మూర్ఛిల్లకుండుటకై యొక నుందుసీసా తెచ్చి నాముక్కుదగ్గర నుంచెను.

"అతడు మీభర్తను బోలియున్నాడు కదమ్మా?" అని మరల నామిత్రుడడిగెను.

అవుననునట్లు నేను తలయూచితిని.

"మీభర్తయని చెప్పవచ్చునా?"

కాదనునట్లు తలయూచితిని.

"అట్లయిన నుభయులకేమి వ్యత్యాసము?"

"ఇతడు కొంచెము చిన్నవానివలె కన్పించుచున్నాడు."

అతడొక చిన్నపుస్తకములో తన ప్రశ్నలను నాప్రత్యుత్తరములను వ్రాసికొని పిమ్మట మరలనిట్లు ప్రశ్నించెను.

"ముందుగ మీరేమియు జెప్పకుండునప్పుడును, మీభర్తయెచట నున్నదియు మీరెరుగునప్పుడును దీనిని జూచి మీరేమి యనుకొని యుందురమ్మా?"

"నాభర్తశరీరమేయని తలంచియుందును."

"అట్లయిన నిప్పుడేల నట్లు చెప్పలేకున్నారు?"

ఫ్రాస్టుసతి గంభీరనై ఖరి యప్పుడు కొంచెము మారినట్లుండెను. ఆమె మెల్లగ దగ్గుచు నిట్లు సమాధానము చెప్పెను.

"చెప్పినది గదా యితడు కొంచెము చిన్నగ గన్పించుచున్నాడని!"

నాయందెంతయో కనికరము వహించి యతడు "పాపము దుఃఖ సమయములో తెలిసికొనజాలకున్నారు. జీవము గతించుటవలన మీకా శరీర మంకట్టి భేదము గన్పించుచున్న" దని పలికెను.

విచారణ యంతటితో ముగిసినట్లును, అతడంతటితో తృప్తినొంది

నట్లును నేను గ్రహించితిని. నన్నింకను బాధపెట్టుట యిష్టములేక కాబోలు నతడా పెన్సిలును, పుస్తకమును జేబులోపెట్టుకొనియెను. రెండవభటుడు శవము మీది బట్టను మరల నెప్పటియట్లు గప్పివేసెను.

"శవము నేమి చేయవలయునో తెలియకున్నది. మీరే తక్కిన కార్యము జరిపించెదరనుకొనియెదను." అని యాభటుడు పలికెను.

నా కామాట ఆశ్చర్యము కలిగించెను. ఇప్పుడీ శవమును తీసికొని పోయి నేనెచట పెట్టను? ఏమియుతోచక "నాకు తెలియదు. ఇప్పుడు నాకేమియు తోచకున్న" దని చెప్పితిని.

అప్పుడు ఫ్రాస్టుసతి నాకు తోడ్పడి ఇట్లు పలికెను. "ఇట్టి చిల్లర విషయములగూర్చి తమ కుమార్తెను కారియబెట్టుటకు సర్ మార్టిను గారంగీకరింపరు. ఆమెతరపున నేనాపనులన్నిటిని జూచుకొనియెదను."

అయాచితముగ నిట్టి యసందర్భప్రవేశము గలిగించుకొనినందులకు తదితర పరిస్థితులందు నేనంగీకరించియుండను. ఆమరణించినది నిజముగ నాభర్తయె యైయుండునెడల నేనప్పుడే యామెమాట కడ్డుతగిలి యుందును. కాని యిప్పటి స్థితిగతులన్నియు నతిచిత్రములుగను, దురూహ్యములుగను నుండుట వలన నామెకెట్టి యభ్యంతరమును జెప్ప లేదు సరికదా ఆమె యట్లు చెప్పుటవలన నెంతయో శ్రమనివారణ మయ్యెనని తలంచితిని.

తరువాత మేము ముగ్గురము బండినెక్కి గృహోన్ముఖులమైతిమి. సంధ్యాకాల మింకను సమాప్తికాలేదు. ఫ్రాస్టుసతిని బండి నెక్కవలసి నదని నేనే కోరితిని. ఒకనిముషమామె యూరకుండి, యేమియో యాలోచించుకొని తరువాత సమ్మతించెను. బండి ఫిన్సుబరీ చేరినపిమ్మట రక్షకభటు డటదిగి తన యింటి కరిగెను.

పిమ్మట బండిని నాన్నగారి యింటికి తోలవలసినదని వానికి గుర్తు చెప్పితిని. ఇంతవరకు ఫ్రాస్టుసతి మౌనముగవహించి నేనేమి యడ్డుగు

చుండినను "ఆ" "ఊ" లతో కాలక్షేపము చేయుచుండెను. ఇప్పుడు రక్షకభటుని బాధలేకుండుటనుగాంచి మరల నామెను మాట్లాడింప నెంచి యిట్లంటిని.

"నాన్నగారు మిమ్ము నిప్పుడంపి చాల పుణ్యము గట్టికొనిరి. మీరం దులకు సమ్మతించివచ్చుట నిజముగ నా భాగ్యము. మరలనతని కెక్కువ జబ్బుచేసినదా యేమి?

"ఎక్కువ జబ్బేమియులేదు. గాని యీ సమాచార మతనికి కొంత రతాందోళనము గలిగించినది"

"నాన్నగారిపుడు నాకు దర్శన మిచ్చెదరా?" ఇవ్వరనునట్లు వికా రముగ తలనూపి, శత్రుత్వభావ ముట్టిపడునట్లు నిదానించి చూచుచు "వీలులేదని యతడు శాసించె" ననెను.

"ఇదివరలో శాసించి యుండవచ్చునుగాని యిట్టి సమయములో—"

"నేనేమియు నిశ్చయించి చెప్పజాలను. సర్ మార్టినుగారిమాట కెదురాడుట కెవ్వరికిని శక్యముగాదు. అంతియగాక నతడీ విషయ ములో నెవరెంత చెప్పినను వినకుండుటకు నిశ్చయించుకొనెను."

ఆమాటలకు ధైర్యమంతయు నమసి, భయపడుచు, భయపడుచు నిట్లు పలికితిని. "కాని మా నాన్నగారికి మీయందెక్కువ ప్రీతిగలదు. మీరు చెప్పిన కాదనరు. నాకామాత్రపు దర్శనభాగ్య మిప్పించుటకు మీరు పూనుకొనినఁ గాక పోదు. అతనితో మాట్లాడవలసిన యావశ్యకత యెంతయేని యున్నది. లేకున్న మిమ్మింత బలవంతము చేయకుందును."

ఆమాటలామె కన్నులయందు క్రొత్తమార్పు గలిగించెను. ఆమె కన్నులద్భుతమైనవి. మిగుల గంభీరముగను భయంకరముగను గన్న ట్టెను. కన్నులయందలి మార్పుతో ముఖలక్షణములుగూడ మారినట్లు నాకు తోచెను. నిద్రలోనుండి యాకస్మికముగ మేల్కొనిన వారివలె నా కన్నులు మెరయనారంభించెను. ఆమెకప్పుడు కోపమేవచ్చెనో,

క్రొత్తసంగతులను తెలిసికొనవలయునని మాతంగ్రేమ ఇచ్చగించెనో నాకు తెలియదు.

"మీ విషయమున నేనాతనితో కొంతవరకు సాహసించి చెప్పగల ననుకొందును. కాని ఆయువకుడు మీ భర్తయైనట్లుం గానరాదు. మీ కేదియో సంశయమున్నట్లున్నది.?"

ఈస్త్రీ మాతంగ్రిడిగారిని పూర్తిగ వశ్యముగ చేసికొనియున్న లారెన్సు చెప్పెను. ఈమెతో విరోధము తెచ్చుకొనునెడల మానాన్నగారితో రాజీపడుట కేమాత్ర మవకాశము నను కూడ యుండ పోసనిదు అందు వలన నామెతో స్నేహము చేయుటయె మంచిదని తలచితిని. మాతంగ్రిడిగారి కోపము తగ్గినను తగ్గకున్నను ఆయనను జూచుటకైన నీమె యవకాశము గల్పించగలదు అట్టి యవకాశము గల్పించుశక్తి యామె యరచేతియందున్నది. అందువలన నామెతో మరింత స్నేహముగ నుండుటయె లాభకరము.

"నాకా విషయమునం దెట్టిసంశయమును లే"దని నేను నందిగ్ధముగ జవాబుచెప్పితిని.

ఆమె పెద్దనిట్టూర్పు విడచి బండిలోనుండి తొంగిచూచి మాప్పురా తన మందిరమును పరిశోధించుచు "మేడమీద దీపమున్నట్టున్నది. సర్ మార్టిను గారింకను మేలుకొనియె యున్నారు. మీరు కొంచెము సేపు క్రింద తాళియుండు నెడల నేను మేడమీద కరిగి యతనినొప్పింప బ్రయత్నించెదను." అనుచు నామె బండియాగగా దిగి యింటిలోని కరిగెను.

నేననుకొని నంతకంటె నిది యెక్కువ యదృష్ట మని తలంచుచు బండిదిగి క్రిందిచావడిలో వేచియుంటిని.

చూచుటకైన యవకాశమబ్బునని సంతోషముగ నున్నను, నా హృదయమందు చెప్పనలవికాని క్రోధము , పెచ్చు పెరుగుచుండెను.

ఎవరో యూరును పేరును లేనిక్రొత్తమనిషి మా యింటిలో జేర మా తండ్రిని నన్ను జూచునట్లు బలవంతముచేసెదనని చెప్పుచు నన్ను పరాయిదాసివలె క్రిందవేచి యుండనియమించి లోనికరుగుట నాకెంత యవమానకరముగ నుండెనో యూహింపవలయునే గాని చెప్పశక్యము గాదు. నాకట్టి సంతాపమును గూర్చుటకంటె నాన్నగారికెక్కువ క్రూరకర్మమింకొకటి యుండబోదు. నాభర్త మరణించెనని నమ్మి మా నాన్నగారు నే నెంతయో కుందుచున్నట్లూహించి యుందురు. చూచుట కతడెంత భీకరమూర్తిగ గన్పట్టినను లోపల కనికరముండక పోదని నే నెఱుగుదును.

నేను మరల తనగుమ్మము త్రొక్కరాదని యతడత్యంత కుపితుడై పలికిన మాట వాస్తవము. కాని యిప్పుడు పరిస్థితులన్నియు మారుట వలన నతనికోపము తగ్గవచ్చునని నే ననుకొంటిని.

మనమీ రీతి పరిపరివిధముల నాలోచించుండగా మేడమీదను నేవేవియో మాటలు చెవికి వినవచ్చుచుండెను. కొంత సేపటికి ప్రాస్టు మరల నాయొద్ద కేతెంచెను. మెట్లు దిగునపుడామె పెదవులందు విజయసూచకమగు నవ్వుతొలకుచుండెను. కన్నులు కాంతివంతములుగా నుండెను. ఈసూచనలబట్టి ప్రస్తుతవిజయమే కాక నీమె కింకేదియో రహస్యలాభము కూడ చేకూరెననియు, అందువలన మరింత కీడు మూడుననియు నాకుతోచెను. ఆయాలోచనతో నాహృదయ మతి దౌర్బల్యావస్థనొందెను. కాని సమీపించుకొలది నామె సంతోషము యథార్థమైనదిగ తోచుచు స్నేహభావమునె సూచించుచుండుటవలన మరల కొంతధైర్యమలవడెను.

మీనాన్నగారు మిమ్ము చూడనంగీకరించిరి. మీరీసమయమం దిట్లువచ్చుట అతనికి సంతోషకరముగ నుండెను. లారెన్సు డాక్టరు గారు గూడ నచటనే యున్నారు.”

నాన్నగారి సందర్శనభాగ్యము మరల నెన్నియో మాసములకు సంభవించినందులకు నాకపరిమితానందము గలిగెనని వేరె చెప్పనవసరము లేదు. కాని లారెన్సు నాన్నగారితో నిప్పుడు మాట్లాడుచుండుట కేమి హేతువో? నాటియుదయము మేమిరువురము గలసి విహరించుచుండిన దానికతనిని సమాధానము పఱచుచున్నారా?

ఫ్రాస్టు మరల నా వెనువెంటనే మేడమెట్లు యెక్కుచుండుట గాంచి భయము వేసి నా కాళ్ళు ఒకదాని నొకటి కొట్టుకొనసాగెను. నాన్నగారున్న గదికి నాకు దారి తెలియుననుసంగతి మానాన్నగా రెరుగుదురు. అందువలన నాకు దారిచూపించుట కంపియుండరు. అయిన నామె నన్ను వెంటబెట్టి తాను ముందరుగుటకు కారణమేమి! నాకు దారి చూపించుటయె గాక నేను వచ్చుచున్న సంగతి నాన్నగారి కెఱిగించుచు నామె లోనికరిగెను.

నే నచటి కరిగిన పిమ్మట నతడు వెంటనే నన్ను పలుకరించలేదు. తా నచట నుండుట బాగుగ నుండదని యెంచి యావలి కరుగుచున్న ఫ్రాస్టుసతి నుద్దేశించి "ఫ్రాస్టుసతీ! నీ వావల కరుగవలదు. మా సంభాషణ కొక సాక్షి యుండుట మంచిది" అనిరి.

"తమ సెలవు ప్రకారమే చేసెదను" అని యామె యచట నిలచుండెను.

ఆమాటలతో నసూయతో విసువుకొందినవానివలె లారెన్సు తన సిగరెట్టు దీసి యెదుట నుండుచున్న కుంపటిలో పారవైచెను.

క్రొత్త సిగరెట్టును తీసి వెలిగించులోపల నతడు "ఆమె గూడ అవసరమా?" అని యడిగెను.

కుర్చీ చేతుల నానుకొని చేతులు వణకుచుండగా ముందునకు వంగి యతడిట్లు పలికెను. "అవసరమున్నను, లేకపోయినను నీవు నా మాట కడ్డము చెప్పెదవా యేమి!"

"ఎంతమాత్రము నెమరాడరాదు. అట్లుండుట కానుకే ప్రమాదకర మని చెప్పితిని. నా కెట్టి యభ్యంతరమును లేదు"

"నిలచు టేమి కూర్చుండవమ్మా!" అని నాన్నగారనిరి.

ఇంతవర కతడొకసారైన నావంక జూడలేదు. నేనచట కరుగ కుండిన నే బాగుండునని మనసు "ఛీ" యనిపించెను.

నాన్నగారి మూర్ఖత్వమునకు తగిన బుద్ధి చెప్పనెంచి లారెన్సు "లోర్నా నీవు బాడ గూర్చుండవచ్చును. పాప మెంతసేపు నిలచుండెదవు?" అనెను.

"అనేక వందనములు. అటులనేకూర్చుందు" నంటిని. కాని లోపల మాత్రము నా కెంతయో కష్టముగ నుండెను.

ఆరంభములోనే యంతయు నసందర్భముగ గనుపించెను ఇంక పర్యవసాన మంతే యసందర్భముగ నుండక మానదని యనుకొంటిని. నాన్నగారికి ఏయదాక్షిణ్యములు లవలేశమైన నున్నట్లు కానరాకుండెను. నా దుర్బుద్ధికి మందలించుచు మరి నాల్గు చీవాట్లు పెట్టి యొక యుపన్యాస మిచ్చి యావలి కంపుట కతడుద్దేశించినట్లు నాకు తోచెను. చివర కతడు నాదెస తిరిగి యిట్లు పలికెను.

"నీవు పెండ్లియాడిన యా తుచ్ఛుడు మరణించినందుకు నీ వంతగా విచారించుచున్నట్లు గన్పించవు."

"లేదు" అని యంతకంటె మంచి ప్రత్యుత్తరము తోచక బలికితిని.

"విచారింపకుండుటకు చాల కారణము లున్నవని తెలసినది. వాడెట్లనో విడచిపోయినందులకు నీవు సంతోషించుచున్నట్లున్నది. కొంత కాలమునుండి లారెన్సు నీకు వలయు వస్తుసామగ్రు లన్నియు నిచ్చుచున్నట్లు వింటిని. ఆ తుంటరి లేని లోపము లేకుండ పదిరెట్లెక్కువగ నీ కన్ని సౌకర్యముల నొనగూర్చుచున్నట్లున్నది. ఇప్పుడైన నతని మేలు మరువ వనుకొనియెదను?"

"ఎన్నటికిని మరువను."

"అతని యుపకారమునకు నీ వేమి ప్రత్యుపకారము చేయ నెంచితివి?"

"అనగా మీామాట నాకర్థము కాలేదు."

"అర్థము కాకేమి? కొంచెతనమునకై ప ..త ముండవలయును. నీ వప్పుడే మరియొక యసందర్భపుపురుషుని మాయలో బడితివని లారెన్సు యిప్పుడే నాతో చెప్పినాడు."

"అది యంతయు లారెన్సు తప్పిదమే కాని నాది కాదు."

"లారెన్సు లోపలి బాధను భరింపజాలక ...కి మాత్రము చిన్న నగవు నవ్వెను.

"క్రొత్తవారి నెవరినో తీసికొనివచ్చి నీకు చూపించుటయే నాతప్పిదము? ఇరువదినాలుగు గంటలలోనే నీకాతని మంచిచెడ్డలన్నియు తెలసిపోయినవి కాబోలును?"

నిన్న రాత్రియేనా నేను నెడ్డును జూచినది? నాన్నగారి మాటలు నాకు చాల నవ్వుపుట్టించినవి. కాని యెట్లనో యడంచుకొని యూరకుంటిని.

"ఇదిగో లోర్నా! నేను చెప్పునది విని యీాపర్యాయమైన చెప్పినట్లు చేయుము. ఒకపరతుమీాద నిన్ను క్షమింపనలచితిని. లారెన్సు ఎంతదగ్గరబంధువైనను అతని సంరక్షణమున జీవించుచుండుట మర్యాద కాదు. నీవిపుడు వితంతువవుగదా! నేను చెప్పినట్లు చేయునెడల నీవింటికి రావచ్చును." అని నాయుద్దేశము గ్రహించుట కత డాగెను. ఆయునవరతులను తెలుసుకొనుటకు నేనెట్టి కుతూహలమును గనబరుప కుండుటను గాంచి మరల నతడిట్లు చెప్పెను.

"చిన్నప్పటినుండియు నేనుద్దేశించుచుండిన ప్రకార మిప్పుడైన చేయుదువేని అనగా యిప్పుడైన లారెన్సును వివాహమాడెదవేని

నీవు మరల నాయింటికివచ్చి నాసమస్త ఐశ్వర్యములను యథేచ్ఛగ ననుభవింపవచ్చును. నీవిదివర కొకరిని పెండ్లియాడినను, అతడు మరణించుటవలన, లారెన్సు నిన్నిప్పుడు వివాహమాడగోరుచున్నాడు. అదృష్టవశమున వాడు మరణించుటవలనను, లారెన్సు మరియొకరిని చేపట్టకుండుటవలనను యిప్పుడైన నీయవకాశము గలిగినది దరిద్ర దామోదరుడగు ఆతుచ్చునిమరణమునకై "విచారకాలను" అవసరము లేదనుకొనియెదను. రెండుమూడు వారములలో గాని కాకున్న నొకమాసము రోజులలోగాని నీవు పునర్వివాహ మొనరించుకొనుట కెట్టియభ్యంతరము నుండకూడదు. మరి నీయుద్దేశ మెట్లున్నదో?"

ప్రాస్టుసతి చాల గంభీరముగ కూర్చుండెను. కన్నులు విచారగ్రస్తములుగ గన్పించెను. ముఖమునందెట్టికళయును లేకుండెను. అట్టి సంభాషణసమయమున నామె యచటనుండుట అందరికి చాల కష్టముగ నుండెను. లారెన్సునకుగూడ నటులే తోచెను. ఆమెయుందలి యసూయ భరింపజాలక లారెన్సు ఆమెవైపు పెడమొగము పెట్టి కూర్చుండెను. ఈప్రాస్టుసతిని గూర్చి నాన్నగారికిని లారెన్సునకును ఎప్పుడైన గొప్ప వివాదము కలుగకమానదని నేననుకొంటిని. కాని యట్లు కలహించుటమాత్రము లాభకరము కాజాలదు. అప్పటి పరిస్థితులనుబట్టి చూడ నామె నాకు సవతితల్లిగ నేర్పడునట్టి సూచనలు గన్పించుచుండెను. నాన్నగారు మాటలను ముగించినవెంటనే తన పల్కులకామె యంగీకారము బడయగోరువానివలె నామె ముఖము దెస చూచిరి.

నాన్నగా రట్లు చేయుట ఆమెకుగాని, ఆయనకుగాని గౌరవాస్పదము కాజాలదు. ఆమెను ద్వితీయపత్నిగ స్వీకరింపనెంచిన యావంగతి మాతో చెప్పనుగాక! అంతియగాని మమ్మందరి నిట్టి యసందిగ్ధస్థితియందుంచి అవమానించుట బాగులేదు.

నాన్నగారివైపు చూచి కూడ నామె యటులనే కూర్చుండెను. ఆమెకు చెముడులేదు. నాన్నగారాడిన మాటలన్నిటిని వినుచున్నది. అయిన నేమియు మాట్లాడక మూకీభావమున నూరకుండెను. ఇంటిలో పెద్దనౌకరు ప్రవర్తింపవలసినరీతిగ నామె ప్రవర్తించుచుండెను.. నాన్న గారి దౌర్బల్యావస్థను గ్రహించియు తానందువలన నన్యాయముగ నెక్కువ లాభమొంద బ్రయత్నించినటు లామె గన్పించెను.

"నీప్రత్యుత్తరమునకై నే నెదురుచూచుచున్నదిలోర్నా! దిక్కులు చూచెదవేమి?" అని నాన్నగారు కోపముతో పలికిరి. ఆపూర్వపు ధోరణియెగాని వేరెట్టిమార్పును గాన్పించలేదు. ఆమాటలు విని నంతనే నాకు శరీరమెల్ల గగుర్పాటు నొందసాగెను.

"లారెన్సు ఋణముతీర్చుట కింక ననేకమార్గము లున్నవి. దీనికి మాత్రము నేనంగీకరింపజాలను." అని వణకుచు మెల్లగ పలికితిని.

లారెన్సు నా సమీపమునకు రానెంచి మరల ప్రాస్టునతి యచట నుండుటగాంచి యూరకుండెను.

నాన్నగారి కోపతాపములు మితిమీరుచుండెను. "అట్లయిన నామాట తిరస్కరించెదవా?"

"నేనట్లు చేయక వీలులేదు"

"అట్లయిన నా యింటిలోనుండి యావలికరుగుము"

"ఒక్కనిముష మాగుడు. మీ కిష్టమున్నయెడల నన్నొక నిము షము మాట్లాడ నీయుడు. తమ రింతవరకు నాతరఫున మాట్లాడు చుండిరి. తమరు "సాక్షి"గ నిచట నుండగోరిన యాపరాయి మనిషి యచట నుండుట వలన నాగురించి నేనేమి చెప్పుకొనుట కుచితముగ లేకున్నది. లోర్నా మంచిచెడ్డల నాలోచింపక మరల తెలివితక్కువగ ప్రవర్తించుచున్నది. ఆసంగతి కన్పించుచునే యున్నది. కాని మంచి యందక త్తె. కట్టుకొనువారి కెంతేని వినోదము నొనగూర్చు లేతబాలిక.

గ్రాంటును జూచి మోహించినట్లామె యంగీకరించుచున్నది.

"అట్టిస్థితిలో నన్ను మోహింప జాలదు. బలవంతముచే మోహింప జేయజూచుట మంచిది కాదు. ఇదివరలోనైన నన్ను పెండ్లిచేసికొనుట కామె యంగీకరించియుండలేదు. అట్టిస్థితిలో మీరీరీతి నామెను తొందరపెట్టునెడల నిరాశచే నామె యా గ్రాంటునే శరణుజొచ్చును. అతడుగూడ నామెను వివాహమాడ నంగీకరించుచున్నట్లున్నది. అట్టి పరిస్థితులలో మీరామెను తొందరపెట్టక సంగతి సందర్భములను బాగుగ నాలోచించుకొనుటకు వ్యవధినీయవలయును. ఇటీవల కొంత కాలముబట్టి యామె వినోదముగ కాలక్షేపము చేయుట కలవడినది. ఆ పూర్వభర్త పాడుపోకడలకు విచారమొంది కృశింపకుండ నామె మనసు మరలించుటకు నేనట్లు చేయవలసి వచ్చినది. ఆ వినోదములత్యున్నతావస్థయందుండగా పాప మామె కాకస్మికముగ నీకష్టము సంభవించినది. అందువలన మనసు చాల కలవర మొందుచున్నది. గోరుచుట్టుపై రోకటిపోటు చందమున మీరిప్పుడామె నీరీతి బలవంతము చేయరాదు. తన హితాహితములు నాలోచించుకొన గలుగుట కామె కిది తగిన సమయము కాదు. వివాహమనునది యొకరోజు మెచ్చుటకాదు. కనుక తమరు కొంచెము శాంతము వహింపవలయును.

"లారెన్సుబుద్ధి కుశలత్వమునకును, శాంతస్వభావమునకును నేనాశ్చర్యపడి చాల సంతసించితిని. ఆయన యనుకొనుచున్నటులనే యిప్పటి కథయంతయు జరిగియుండునెడల నతడు చెప్పినదెంతయో యుచితముగ నుండుటయెగాక నాకు చాల సహాయకారిగ నుండియుండును."

లారెన్సు హితవాక్యములు సామరస్యమును నాన్నగారు గ్రహించిరి. "బహుశా నీవు చెప్పినదికూడ నిజమేయై యుండవచ్చును. లారెన్సు చెప్పినదాని కేమి సమాధానము చెప్పెదవు లోర్నా ?" అని నన్న

"మీ మాటలు నాకు బోధపడకున్నవి." అని నేను పలికితిని.

అప్పుడు లారెన్సు నా కావిషయము నంతటిని బోధించి "ఇచటికి వచ్చి సంగతి సందర్భములన్నిటిని జాగ్రత్తగ నాలోచించుకొనుడు" అని తనదగ్గరనున్న కుర్చీ తట్టెను.

"ఎవ రేమి చెప్పినను మొదట నేనీ విషయమును గురించి నెడ్డాతో నాలోచించవలయును." అని నేను సంక్షేపముగ పలికితిని.

"నెడ్డా!" అని లారెన్సు కేక వేసెను.

"నెడ్డు కాకున్న గ్రాంటు అని యనుకొనవచ్చును."

నాన్నగారికి నామాట లర్థము కాలేదు.

"నెడ్డా? అంటె యెవరా?"

"గ్రాంటుగారి మొదటిపేరు ఎడ్వర్డు—నేనుమాత్రము "నెడ్డో" అని పిలచుచుందును." అని సాహసించి బోధపరచితిని.

తన యసూయను ఆపుకొనజాలక హాస్యము నటించుచు లారెన్సు "ఓరి యుముండా! చచ్చినవానిస్థలము నీ శ్రోత్రియా డాక్తచనిగ నాక్ర మించినాడు?" అని పలికెను.

నాన్నగారు మరల పట్టరానికోపమునొంది "నిస్వభావముగా నొప్పు తైన మార్పుకొనక మరల నాకడ్డముగ మొదటినుండియు నేను సంకల్పించుకొనినదానికి వ్యతిరేకముగ మరియొకరి నెవరినో వరించెదనని నాయెదుటనే బలుక సాహసించుచుంటివా? సిగ్గులేక మరల నిచటనే కూర్చుందువా?" అని గద్దించిరి.

"నాకతడు శ్రోత్రియునివలె గన్పించలేదు. అయ్యో! ఏమిచేయుదును? నేను చెప్పునది మీకు తెలియకున్నది. మీమాట జవదాటి మిమ్ము తిరస్కరింపవలయునని నేనెంతమాత్ర ముద్దేశింపలేదు. మీరును లారెన్సును నాయాప్తబంధువులు. మీదయవలననె నేనన్నము తిని బట్ట కట్టగలిగితిని. నాకాసంగతి బాగుగ తెలియును. చిన్నదాననగుటవలన

నాయందు పుత్రవాత్సల్య ముంచవలయును. అదియె నాకోరిక."

"తమరిపుడామె కేమిచెప్పినను కార్యములేదు. ఆవ్యవహారమంతటి నింతటితో బాకు విడచిపెట్టుడు." అని లారెన్సు చెప్పెను.

"సంతోషముగా" నని నాన్నగారాగ్రహావేశపరవశులయి పలికిరి. ఎంతకాలమునుండియో నాన్నగారిని చూడవలయునని తపించు చుండిన మాసందర్శన మిపుడిట్లు ముగిసెను. లారెన్సును, నేనును నాన్నగారియొద్ద సెలవు తీసికొని మావలికరిగితిమి. ప్రాప్తుపతి మర్యాదగ మమ్మావలికంపి తలుపుగడియ వేసికొని లోనికరిగెను. లారెన్సా మెయందుద్దేశపూర్వకముగ నెన్నియో విధముల నమర్యాదగ ప్రవర్తించుచుండెను.

కొంతదూర మెంచటికైన నడచిపోవలయునని బుద్ధిపుట్టుచున్నదని లారెన్సుతో చెప్పగా నతడుగూడ యందుకు సమ్మతించెను. అంత నిరువురము గలసి బ్లూమ్సుబరీతోట కరిగితిమి. ఆచుట్టుప్రక్కలనున్న వృక్షములను ప్రాసాదములను రాత్రింకరుడు చల్లని కిరణజాలముల నానందమయముగ జేయుచుండెను.

భర్త మరణించిన ఆ దినము నేనట్లు ప్రవర్తించుట లారెన్సున కాశ్చర్యము గలిగించియుండును. కాని ఆయన డెందమునకు గూడ తీరికలేక నేవేవియో యాలోచనలబడి మునుగుచు దేలుచు నుండెను. అందువలన నన్నతడేమియు ప్రశ్నింపకుండెను.

కొంతసేపటికి నేనే యతని నిట్లడిగితిని. "లారెన్సూ! నీవిచ్చితంత్ర మంతటిని నాన్నగారికి చెప్పితివా యేమి?"

"లేదే. అతని కావిషయ మేమియు తెలియదు. నేనును చెప్పలేదు"

"అటువంటి యసందర్భపు పనులకు నాన్నగారెన్నడు నంగీకరింపరు సుమా!"

"అంతరాత్మ చెప్పు అంశేమును గ్రహించుటకు నీ కింత కాలము

పట్టినదా యేమి ? ”

“అవును. ఆలస్యమైనది. ఆలస్యమైన నేమి ? అసలు తెలిసికొనలేక పోవుటకంటె నెప్పుడో యొకప్పుడు తెలిసికొనుటయు మంచిదికాదా ? నీకోరిక లన్నియు నాకు తెలుసు.”

“ఆః ఆలాగునా ? కొంచెము దయచేసి చెప్పగలవా ? ”

“చెప్పలేకేమి ? నెడ్డు—కాదు—గ్రాంటు యెన్నియో సంవత్సరములనుండియు చెమట నూడ్చి కష్టపడి పొందిన అమూల్యభాగ్యమును నీవు తస్కరింపజూచుచున్నావు. అతడచటి బంగారు గనులు సంగతి నంతటిని నాతో జెప్పెను.”

“మంచిది. చెప్పినాడనుకొనుము. అందువలన మనయిద్దరికి జరిగిన షరతులెట్లు మారగలవు ? ఆయన నిన్ని పుడమితముగ వలచియున్నాడు గనుక నాకోరినస్వల్పకార్యము నీవు మరింతసులభముగ నిర్వహింపగలవు. నేనుకోరినదంతయు నా దీవిలో వ్యాపారము చేసుకొనుట కనుమతి యెగద ! ”

“అదిగో ఆమాటయె కల్ల.”

“కల్లకాని, నిజముకాని, నీవామాత్రము మేలుచేసినజాలును. ”

“నేనదియె చేయజాలను. నేనా గ్రాంటును జూచివలచుటయెగాదు అతనిప్రవర్తనకు మెచ్చుకొంటిని. ఆయన నిప్పుడు వివాహమాడకపోయినను సరియెకాని నేను మాత్రమట్టి నిష్కల్మషహృదయుని వంచింపజాలను.”

“ఆడదానిని నమ్మకూడదను సంగతిని మొదటనే చెప్పియుండిన బాగుండును. నాప్రయత్నములన్నిటిని నీవాతనికి జెప్పివేసినట్లున్నది! ”

“నేనేమియు జెప్పలేదు. ఆసంగతి ప్రమాణపూర్తిగ చెప్పగలను. కాని నీకింత భాగ్యమున్నదిగదా ఇంకొకరి డబ్బున కేల యాసపడెదవు!”

“నాకు భాగ్యమున్నదా ? అయ్యో పిచ్చిదానా ? నీవేమి మాట్లాడు

చున్నావో నీకే తెలియకున్నది. నేనిప్పుడు పూర్తిగ చెడిపోయితిని. ఆస్తి యంతయు మొదలంటనంతరించినది. ఆయనకాసంగతి తెలియదు. నాకు తెలియును. అంతియె వ్యత్యాసము."

"నేనామాటను నమ్మజాలకుంటిని. ఆసంగతి సతని కెరిగించితిని."

"అట్లైన నామాటవినుము. ఆ వ్యవహారమంతయు నున్నది యున్నట్లు నీకు చెప్పుట మంచిది. రెండుసంవత్సరముల క్రిందట మీ నాన్నగారీకంపెనీ నంతటిని నాకొప్పగించినారు. అనగా సర్వవ్యవహారములను నాయిష్టానుసారముగ జేయుటకు విడిచిపెట్టినారు. స్వభావసిద్ధముగ నేనొక జూదరి వంటివాడనని నీవెరుగుదువుగద ? కంపెనీవ్యాపారములో నేననుకొనినంత లాభము రానందులకు నాకువిసువుపుట్టెను. అంతటలేనిపోని యాడంబరమును కొంత తెచ్చిపెట్టికొంటిని. ఆవివరములన్నియు నీకేల ? తలనొప్పిగలిగించును. ఫలితార్థములు చెప్పెదను వినుము. ఆయాడంబర వ్యాపారములో నపరిమితమగు నష్టముకలిగినది. డ్యూకు అందు డ్యూకు కంపెనీనంతటిని గూడ దానిక్రింద తాకట్టు పెట్టితిని. ఇప్పుడా తాకట్టు వాకట్టుగ పరిణమించెను

సంగతి సందర్భము లిట్లుండగా నొకనాడు మీనాన్నగారు నాకొక వింతకథను చెప్పిరి. నాటిరాత్రి దెబ్బతగిలినదని పత్రికలలో కూడా విడిచేసిన ఆజబ్బురోజులలో నతడాకథను వినిపించెను. అంతటితో నామతి నాశక్యము దప్పిపోయినది. ఎవడో అనామధేయుడొకడు తన కడ కర్ధరాత్రివేళ వచ్చెననియు, తన కేదియో వింత విషయమును తెలియబరచెననియు, ఆమాటలనునమ్మి రెండువందల నవరనులు బదులిమ్మని గోరెననియు, ఆయువకునకు స్వంతముగ నొక ద్వీపముగలదనియు, దానిలో బంగారు గనులున్నవనియు, ఆద్వీపమునకే ఫెర్సు ద్వీపమందురనియు నింకేమేమియో సంగతులనుడివెననియు చెప్పిరి. కాని యెన్నిసారులు ప్రయత్నించినను ఆవచ్చిన పురుషుని పేరుకాని,

అతడున్న జాడకాని చెప్పలేదు. ఏలనో అసంగతముగను మాత్రము అతి గూఢముగ నుంచెను. అయినను ఆతడు చెప్పినకథ నాయుక్తాయుక్తము నకు సరిపోయినది. కొన్నిమాసముల క్రిందట నొకఘాతక్షణము మా కందరకు విందు నిచ్చుచుండగా నచట సీ గ్రాంటును నేనును గలసి కొంటిమి. అప్పటి సంభాషణ సందర్భములో నతడు పెన్సిల్వేనియను గుఱించి కొంత సమాచారము చెప్పుకొనుచుండెను. ఆగ్రామమునుండి స్వయముగ తయారు చేసిన బంగారుకడ్డీను నాకు జూపించెను. అది యెచటనుండి వచ్చెనో ఎట్లు వచ్చెనో నాగ్రీనము చెప్పలేదు మీనా న్నగారట్టి కథనే చెప్పుటవలంచి యారెంటనే ఆప్రాంతములలో దిరుగు చుండిన మనయోడల యందొక దానికి వాయువార్త నంపి దాని నచట లంగరు వేయగోరితిని. ఆయోడ కెప్టెన్ యొకనాడు గ్రాంటు గారిని కలసికొని ఆదీవియందెట్టులైన వర్తకము జేసికొనుట కధికారము నీయగోరెను. కానికార్యము లేకపోయెను. ఆతరువాత మేమెన్ని ప్రయ త్నములు చేసినను ఫలితము లేకపోయెను. అందువలన నింతే అట్టిహా సమునేసి యింతడబ్బు ఖర్చుపెట్టి యీనాటకము నాడవలసి వచ్చినది. అది కథయంతయును."

"అట్లయిన వెట్టికాకట్ట నుసిగొల్పినట్లు లారెన్సును కీతలతికట్ట గలి గించినది నాన్నగారేనా ?"

"ఇంక ప్రస్తుతాంశము చెప్పెదను వినుము. దీనిలో నాకెట్టియుద్దే శమును లేదు. న్యాయమైన వ్యాపారముతప్ప నుకను వేరొకట్టియు నవసరము లేదు. అట్టియధికార మిప్పుడు లభింపక పోవునెడల నేను పూర్తిగ పాడయిపోవుట కెట్టి సందేహమును లేదు."

లారెన్సు చెప్పిన దంతయు నిజమై యతడును నాన్నగారును పాడ గుటయె నిజమగు నెడల దానికంతటికిని లారెన్సు కారకుడు. మరి యెవ్వరి కెట్టి దోషమును లేదు.

లారెన్సునకిపుడు బుద్ధిస్థిమితముగ లేదని నాకపుడు సంశయము కలిగెను. గత రెండుమూడు మాసములయందప్పుడప్పుడతని చర్య వింతగ దోచుచుండుటను బట్టి యితడు నిషావస్తువుల నుపయోగించుచున్నాడేమో యనుకొంటిని. సాధారణజీవిత రంగముననె నాటకప్రదర్శనము గావించి యొరులకన్నుగప్పి లాభమొందవలయుననుబుద్ధి సామాన్య పరిస్థితులందుండువారి కెవరికిని గలుగదు. ధనార్జన మొకయుద్దేశముకాదని తరచుగ నాతోచెప్పుచుండుట యెగాక బంగరుసవరనులను చిల్లపెంకులకన్న తక్కువగ నతడు వెచ్చించుటను కన్నులార గాంచుచుంటిని. ఈ తెలివితక్కువ వ్యాపారమునందతడెన్నియో వేల సవరనుల వెచ్చించుటగాక యింకెన్ని వేల సవరనులో బాకీలను చెల్లింపవలసియున్నది. ఆపిచ్చినాటకములో నేనుగూడ ననాలోచితముగ చిక్కుకొంటిని. ఎట్లయినను లారెన్సు నాకు కానిసమయమున మహోపకారమొనరించి నామానప్రతిష్ఠల గాపాడెను. ఆఋణము నెట్లయిన నే దీర్చవలసి యున్నది. గౌరవలోపము గలుగకుండ నేనెట్లా ఋణముతీర్చుకొనగలుగుదునో నాకు తెలియకుండెను.

శ్మశానవాటికయందేమి జరిగినదో తెలిసికొనవలయునను ఆతురతతో నెడ్డు నాకొఱకు వేచియుండునను సంగతి నాకెప్పటికప్పుడు జ్ఞాపకము వచ్చుచునేయున్నది. కాని లారెన్సును తప్పించుకొనుట మాత్రము కష్టముగ నుండెను. నేనప్పటికెంతయో యలసిపోయి యుంటిని. లారెన్సుచెప్పిన నూతనాంశములను విననప్పటినుండియు నాకు చాల భయము గలుగుచుండెను. ఇంతవరకతడెన్నియో యుపకారము లొనరించుచుండ వాటినన్నిటిని గ్రహించుచు చివరసమయమున నతని కెదురుతిరుగుట నాకే చాల అన్యాయముగ తోచెను.

“లోర్నా! లోర్నా!! నామాట వినవా? నన్ను పెండ్లియాడవా?” ప్రాణము విడచుట సులభముకాని నిన్ను మాత్రము విడువ

జాలను. పెండ్లి చేసుకొనునెడల నీవలన గలిగిన నీయపకారసష్ట మంతటిని సంతోషపూర్వకముగ భరించెదను. నీవు నాకెట్టి ప్రత్యుపకారమును జేయ నవసరము లేదు. ఈడబ్బు కాదుగద దీనికి పదిరెట్లెక్కువ డబ్బు నింకొక విధముగ సంపాదింపగలను. ఈప్రపంచమందేమి చేయుమనను చేయగలనుగాని నాహృదయము నాక్రమించుకొనిన [illegible] మాత్రము విడచిపెట్టజాలను."

వివాహ విషయమున నేనతని కెప్పుడు నెట్టియాశయు గల్పింపలేదనియు, ఇప్పుడు గూడ గల్పింపజాలననియు నతనిమనము నొప్పింపకుండ మంచిమాటలతో తెలియబరచితి. నేను నాటకపు మేడ కరుగుచుంటనుగాంచి యతడు వెంటనంటియె వచ్చుచుండెను. ఇల్లుచేరిన పిమ్మట నేను మిగుల అలసిపోయి ఆయాస మొందుచున్నాననియు, వెంటనే నిదురింపవలయుననియు, జెప్పగా నతడప్పుడు నన్ను విడచి యావలి కరిగెను.

నేను మేడమీద కరుగునప్పటికి పనిమనిషి వచ్చి, నెడ్డు నాకొఱకు రెండుమారులు ఫోనులో పిలిచెననియు, రెండుమారులు గూడ కలసికొనలేకపోయినందున వచ్చిన వెంటనే స్ప్రింగ్డెల్ హాలు టెలుఫోను చేయవలసినదని చెప్పెననియు, మర్చిసను రెండుగంటలనుండియు చావడిలో కాచుకొని యున్నదనియు జెప్పెను.

మర్చిసనుకన్య నిప్పుడు గలసికొనుట కష్టతరముగ నుండెనని మొదట తలచితినిగాని రెండుగంటలనేపటినుండియు వేచియుండు నెడల వచ్చిన పని చాలముఖ్యమైనదిగ నుండునుగావున తప్పకుండ జూడవలయునని మరల ననుకొంటిని. ఆమెపేరు తలంచినంతమాత్రమున నా కపారమగు యసూయయు, భయమును గలుగుచుండును. 'యద్భావం తద్భవతి' యనునట్లు మెకుగూడ నాయందట్లుండునని యెరుంగుదును. కా నాటక పాత్రధారులందరిలో నీయొక్కరైకుమాత్రము నా సంగతిసం

ర్యములు నాటకమునకు కావలయునంత కంటె యెక్కువగ దెలియును. అందువలన నామెంతో మెలకువగలిగి ప్రవర్తింపవలయును.

రెండునిముషములలో వచ్చెద నుండుమని యామెకు వర్తమాన మంపి బస్తులను మార్చుకొనుటకు నేను లోనికరిగితిని. భోజనము చేయువేళ దాటిపోవుటవలన నేనెచటనో భోజనము చేసియుందునని యెంచి పనివాళ్లు వంటకముల నుంచలేదు. నాకు ఆకలిగూడ లేకుండెను. టేబిలుయొద్ద కరిగినను ఒకముక్కయైన నోటవేసికొనకనె వచ్చియుందును.

౧౭

నా రాకను నుర్చినను కనిపెట్టెను నేను చావడిలోని కరుగునప్పటి కామె యెంతయో యాతురతతో నాకొఱ కెదురుచూచుచున్నట్లు కన్పించెను

"మా రూపు జూచిన భయము కలిగించుచున్న దేమి? జరిగిన దేమిటి?" అని యామె నన్ను పలుకరించెను

"అంత భయముకలిగించుచున్న దేమి? ఆశ్చర్యమేమి? ఈదినము నిజముగ నాకు యమదినముగ నుండెను. నీవు చాలకాలమునుండి నాకొఱకు వేచియున్నట్లు వింటిని. అందువలన నీవు వచ్చిన కార్యము చాల ముఖ్యమైనదిగ నుండవచ్చునని దలంచివచ్చితిని. లేకున్న వెంటనే పంపుకొనియుందును."

"ముఖ్యమగునో కాదో మీరే నిర్ణయించవలసి యుండును. నేను ముఖ్యమనియె యనుకొనుచున్నాను. మీరుగూడ నాతో నేకీభవింపవచ్చును. గ్రాంటుగారిని గూర్చి నేనుకొన్ని వివరములను తెలసికొంటిని. వాటిని మ్యాకుగారితో చెప్పుటకు ముందు మీతో మాట్లాడనెంచి వచ్చితిని."

నాగుండెలు జారిపోయినవి. ఎవరికిని భయపడని నన్నుగూడ నీమె భయపెట్టుచున్నది.

"నీవేమి తెలసికొంటివి?"

"ఏమి తెలసికొంటినా? మంచిది- మీకది ఋంతగా రుచింప దేమో!"

నేనొక కుర్చీలో కూలబడి యామెవైపు నిదానించి చూచుచు "లేనిపోని గొడవలన్నియు, తెచ్చిపెట్టి నీవునన్ను భ్రమింపజేయకుము. నాతో నేమైన చెప్పనుద్దేశించి వచ్చినెడల ఆసంగతిని స్పష్టముగ జెప్పుము. నాకిప్పుడు చాల ఆయాసముగనున్నది. నీతో సరసము లాడుటకు నాకిప్పుడు ఓపికలేదు. ఆ సరసములన్నియు పురుషస్నేహి తుల కొఱకు దాచియుంచుము" అని పలికితిని.

ఆమాటల కామె కోపగించుకొని "అటులనే కానిమ్ము! ఈనాటక మంతయు నెవరినో మోసముచేయుటకు జరుగుచున్నది. ఆసంగతి స్పష్టముగ గన్పించుచునేయున్నది. గ్రాంటుగారి నిజమైన పేరు ఫేజు. పెక్కుసారు లతనికొఱకు పోలీసువారు వెదకిరి. సర్ మార్టిన్‌డ్యూక్ గారి యింటిలో బలవంతముగ ప్రవేశించి అతని తుపాకితో కాల్చినందుల కతని బట్టుకొనుటకు పోలీసువారింకను వెదకుచున్నారు." అని యామె పలికెను.

ఆమాటలకు నేనెట్టి యాశ్చర్యమును దెలుపక నింపాదిగ "నాభర్త నుద్దేశించి నీవు మాట్లాడుచున్నట్లున్నది. ఎవరినోచూచి మరణించిన నాభర్తనుగ భ్రమించి నీవు పొరబడుచున్నావు." అని యామెను వంచింపనెంచి బలికితిని.

"పొరపాటేమియును లేదు. బరో హోటేలులో మీయుభయు లను నేను పెక్కుసారులు చూచియుంటిని. ఆసంగతిని నిన్నరాత్రియె నీతో చెప్పియుంటిని. నేను మరికొంత విచారణచేసితిని. నీవును, నీ

భర్తయు డ్యూకుగారిని మోసపుచ్చుట కేదియో నాటకమాడుచున్న ట్లున్నది. ఈనాటకయుకంతమంతయు నాకు తెలసిపోయినది.”

“ఆలాగునా! అట్లయిన నీవతనితో నీసంగతి నేల చెప్పరాదు?”

ఇంతవరకామె నాకెట్టి యాశ్చర్యమును గలిగింపలేకపోయెను.

“అట్లయిన మీభర్త మరణింపలేదని యంగీకరించెదరా?”

“నిన్నటివరకు మరణింపలేదని యొప్పుకొనియెదను. కాని యీ యధిక ప్రసంగమంతయు నీకేల?”

“నిన్నటివరకునా? అనగా మీమాట కర్థమేమి? గ్రాంటుగారి దినము మరణించిరనియా?”

“నాకు తెలియునంతవరకు గ్రాంటుగారు సజీవులుగనె యున్నారు. కాని నాభర్త మాత్రము చనిపోయెనని పోలీసువారు చెప్పిరి. నేనిప్పుడే శ్మశానవాటికనుండి వచ్చుచున్నాను. నీకీసంశయములన్నియు నేల కలుగుచున్నవి? నేనీవిషయముల నీకొరకు చెప్పవలయునా? వాటిని తెలుసుకొనవలయునని నీకేల యీ యాతురత?”

“ఈ మాటలలో నొక యక్షరముగూడ నేను నమ్మను. నాకు తెలసిన వివరములన్నిటిని వెంటనే డ్యూకుగారికి చెప్పుట నా విధాయకము. మీరుగాని——”

“దయచేసి వెంటనే చెప్పుము నీకు నేనెట్టి యభ్యంతరమును గలిగింపను. పోటీలుచెప్పువారికిగాని, లేనిపోని మాటలతో బెదరించు వారికిగాని లంచమిచ్చుటకు నాయొద్ద డబ్బేమియు మూలుగుచు పండలేదు. డబ్బున్నను కూడ నిట్టి కుచ్ఛితమతులకు నేనుపదానము చేయజాలను. కాని నీవికముందు నాదగ్గఱ కెప్పుడును రాకుము. ఈ యధిక ప్రసంగములను గూర్చి నేనుగూడ మాయన్నగారితో మాట్లాడెదను. ఇక దయచేయుము.”

అంతటితో నామె తొందరగ నావలకరిగెను. కాని నాకుమాత్రము

మనస్సు మరింత క్షోభింపసాగెను. నేను చెప్పిన మాటలు రామె నమ్మ లేదను సంగతి స్పష్టముగ తెలియుచున్నది. స్పెషల్ పోలీసు వారిని టెలిఫోనులో పిలచితిని. కాని నెడ్డు బయట కలిగియుండెను. అర్ధరాత్రమువరకు నేనతనికొఱకు వేచియుంటిని అయిన నతడు రాలేదు. ఎట్టికబురును గూడ లేదు. ... ధ్యానమును పట్టలేక నేను శయనింప నరిగితిని.

ఈ కథ యంతటికి పర్యవసానమెట్లుండునాయని నాకు దీర్ఘచింత జనించెను. రాన్నగారొక్కరు నుండగ నతనితో కొంతసేపు మాట్లాడి ఆరాత్రి జరిగిన సంగతిసందర్భములన్నిటిని పూర్తిగ తెలిసికొనవలయునని నాకు బుద్ధిపుట్టెను. నెడ్డు నాకేసంగతి చెప్పలేదు అతడు చెప్ప నిశ్చయించుకొనలేదుగనుక తప్పకుండ తెలిసికొనవలయునను కోరిక నాకు ప్రబలమగుచుండెను. సరియెదారికేమి? శ్మశానమువాటికయందు గన్పించిన ఆశరీరమెవరది? నేనుగూడ భ్రమించునంత విశేషముగ నతడు నెడ్డును సరిపోలియుండుట కేమికారణము?

ఆరాత్రి నాకు బాగుగ నిద్రపట్టలేదని చెప్పిన నెవరికి నాశ్చర్యముండదు. తెల్లవారిలేచునప్పటికి చెప్పశక్యముగాని తలనొప్పితో బాధ పడుచుంటిని. ఈబాధతో నింకేమి బాధలు పడవలసి వచ్చునోయని వెఱచి మంచముమీదనుండి లేవకుంటిని.

నన్నెవ్వరును పిలువవద్దని పనిమనుష్యులకు త్తరువులిచ్చి పండుకొంటిని. నిద్రమాత్రము పట్టకుండెను. నన్నెవ్వరును లేపలేదుగాని మనుష్యులుమాత్రము విశేషముగ వచ్చుచుబోవుచు నుండినట్లు చప్పుడగుచుండెను. వీధితలుపున కతికియున్న గంటయు, టెలిఫోనును, తరచుగ చప్పుడగుచుండెను. ఆ చప్పుడువలన తలమరింత దిమ్ముకెట్టుచుండెను. అట్టిస్థితిలో నాకెట్లు నిద్రపట్టగలదు?

చివరకా గడబిడకోర్వలేక పనివారిని పిలుచుటకా ప్రక్కబల్ల

మీఁద నమర్చియుంచిన నీలపు గ్రామాయించితిని. దానినచ్చి "డ్యూకు" అనుపేరుగల పందుపలి నాకొఱకు చాలసేపటినుండి కాచుకొని యుండె ననియు, శరీరమస్వస్థతగా నున్నందున నేను పడుకొనినటులు లామె చెప్పగా లేచువరకుగూడ వేచియుండుననని యప్పటినుండియు నటులనే కూర్చుండెననియు చెప్పెను.

తలకొప్పి నంతటినిమరచి యొక్కగంతున మంచముపైనుండి యావలి కరిగితిని.

నాకోరిక ఫలించినది. నాన్నగారు సమముగ నేను కోరుకొనినట్లె వచ్చినారు. ఆయన యేపనిమీఁద వచ్చినను, ఆయనను నాయందభి మాన మంకురించినమాట వాస్తవము. లేకున్న నింతదూరము రారు. అభిమానము నురల వచ్చినను రాకున్నను తిరిగి నాకు తమ దర్శన భాగ్యము నిచ్చినారు. అదియె పదివేలు. తొందరగ బట్టలను గట్టుకొనుచు నొక్కరె నచ్చిరా? లేక నెంటనెవరైన నున్నారాయని యడిగితిని. ఆయన యొంటరిగ వచ్చినారని విని యపరిమితానందభరిత నైతిని.

లారెన్సుదయముననె వచ్చి పోయెనట! నేడు రెండుమారులు ఫోనులో పిలిచెనట! పాపమతడెంత సంశయాకులచిత్తుడయి బాధపడు చున్నాడో! యని మనస్సు చాల సంకటపడెను. కాని ప్రస్తుత పరిస్థితు లలో నేనేమి చేయగలను?

దుస్తులను వేసికొనుట కెక్కువకాలము పట్టలేదని వేరుగ చెప్పనవ సరములేదు. వెంటనే నాన్నగారు వేచియున్న కచేరీగదిలోని కరిగితిని. నాన్నగారచట నమర్చియున్న మహైశ్వర్య సూచకములగు వస్తువు లనన్నిటిని పరిశీలించి చూచుచుండిరి. అతని కవి విస్మయము గలిగించుటయెగాక యసూయనుగూడ గలిగించెను. నేనరుగునప్పటి కతనికా యసూయ హెచ్చుపెరిగియుండెను. అందువలన నన్ను గాంచిన తక్షణమె

యతడు క్రోధారుణితలోచనుడై "ఇదిగో దీనికంతటికి సమాధాన మేమిటి ? ఈయట్టహాసమంతయు నేమిటో నాకిపుడే చెప్పవలయు" నని గద్దించి యడుగుచు నపటికి మమ్మాశ్చర్యపరచుచు నంతటిని నొక్కసారి వ్రేలుత్రిప్పి చూపించెను. "ఆబందిపోటుదొంగను వరించు టలో తప్ప తక్కిన విషయములన్నిటిలో మెలకువతో గౌరవముగ జీవించుచున్నావని నేననుకొంటిని. లారెన్సు నీకు తండ్రి కుమారుడని నేనెరుగుదును. నాకు తెలియని చుట్టరికముకాదది. కాని అంతమాత్రమున నీయాడంబర మంతటిని నేల తెచ్చిపెట్టుకొనుచున్నావో నాకు బోధపడకున్నది. లారెన్సు తెలివితేటలను నేనెరుగుదును. లోపల నేదియో విశేషార్థ మొకటి యున్ననేగాని యతడింత డబ్బు వెచ్చింపడు."

ఆమాటలను వినినపిమ్మట నాముఖము రక్తహీనమై యుండ వచ్చునని నేననుకొంటిని. గద్గదికస్వరముతో "ఇందునుగూర్చి మీకు లారెన్సును సమాధానము చెప్పుగవలసియున్నది. ఆయన యేదియో పెద్ద యెత్తుగడపై నీయట్టహాసమంతయు చేయుచున్నట్లున్నది. తనకు కొంత సహాయము చేయవలసినదని నన్నుకోరెను. కాని అంతకుమించి నాకేమియు చెప్పలేదు. కాని యిప్పుడా ప్రయత్నము లన్నియు నిష్ఫలము లయినట్లున్నవి. ఇంక నేనతనికిట్టి దుష్కార్యములందెట్టి సహాయము చేయజాలనని చెప్ప నుద్దేశించుచున్నాను."

"నా కథ యీసంగతి చెప్పెను. ఇట్టి మహాసౌఖ్యము లన్నిటినొన గూర్చిన నీవతని పెండ్లియాడెదవేమో యని యెంచెను."

"అందులకు కాంపతడింత విశ్వప్రయత్నము చేసినది!" అని మరి యేమి మాట్లాడుటకును వీలులేక యూరకుంటిని. ఒకవంక లారెన్సు నకుగాని, ఇంకొకవంక నెడ్డునకుగాని యెట్టిప్రమాదము గలుగకుండ మాట్లాడవలయును. ఏమాత్రము నోరుజారినను వారియువురకుగాని, లేకున్న నొకరికిగాని యపచారము గలుగవచ్చును.

"నా కడుపున పుట్టిన బిడ్డ యిట్టి యసంగత కార్యమున కియ్యకొనుట నాకు తలతీసి వేసినట్లున్నది. అనాథ బాలిక కేదియో జీవనోపాధికి తగిన సహాయమొనరించిన దానికెవరు నెట్టి యాటంకమును చెప్పరు. ఏదియో తగుమాత్రము గౌరవభృతి నిచ్చిన బాగుండును. నీకిచ్చెద నని చెప్పి మీయమ్మ నగలన్నియు తీసికొనివచ్చెను. వాటి—"

"ఆనగ లమ్మవేనా?" అని యెటులనో ధైర్యము తెచ్చుకొని యడిగితిని.

అతడు కొంచెము సేపూరకుండెను. నాన్నగారు కోపముతో శరీరము కంపించుచుండ తాను కూర్చుండిన కుర్చీలోనుండి లేచి యింకొక కుర్చీలో కూర్చుండిరి. ఇప్పుడైన నతడించుక ప్రసన్నబుద్ధి వహింపరాదా! కోపమొక్కించుక తగ్గించిన నెంతయో బాగుండెడిది. అతడెంతయో చిక్కిపోయినట్లుండెను. అంతియెగాక నిప్పుడేలనో అలసియున్నట్లు గూడ తోచెను. అతని ముఖమును బట్టి చూడగా నేదియో మార్పు వచ్చినట్లుండెను.

"నే నిప్పుడిక్కడకు వచ్చినదేల ననగా ఆతుచ్ఛుని యంత్యసంస్కారములను గూర్చి నీవేమి చేయ నెంచితివో తెలిసికొనవలయునని. ఆవిషయములో ప్రస్తుతపతి యిష్టానుసారముగనే యు జరిగించుటకు నీనంగీకరించితివని యామె చెప్పుచున్నది."

"నాకేమి చెప్పుటకును తోచకున్నది." అని ప్రత్యుత్తరమిచ్చితిని. నిజముగ నాకప్పుడేమియును తోచలేదు. సత్యమును బలికి ఋజువర్తినై మెలగవలయునను యుద్దేశము నాకపుడమితముగ నుండెను. "మీతో చెప్పుటకేమి? నామంచిచెడ్డ లింకొకరి కెవరికి కావలెను? నేనాశవాగారమున జూచిన యతడు నాభర్తకాడు" అని మెల్లగ బలికితిని.

అతడాశ్చర్యముతో నావంక జూచెను. "అది యసందర్భము. నీవబద్ధమాడిన వ్రేలిముద్ర లబద్ధమాడునా? నాయింటిలో జొరబడి నన్ను

తుపాకితో కాల్చిచంప బ్రయత్నించినవాడితడే యాశరీరమని పోలీసువారందరును కంఠోక్తిగ జెప్పుచున్నారు. అదియొక్కటియేగాక యానీచుడు మరి యనేకనేరములనుగూడ చేసెనని వారుచెప్పుచున్నారు.”

“అట్లయిన నాశరీరము ఆనేరములు చేసినవానిదై యుండవచ్చును గాని నెడ్డుదిమాత్రము కాదు.”

“తెలివితక్కువ ప్రలాపములిట్టివియె! నిన్నరాత్రి యీసంగతి నేల చెప్పకుంటివి? వాడు నీభర్తయే యని పోలీసువారివద్ద నొప్పుకొంటివట?”

“నేనంగీకరింపలేను. ఇదమిద్ధమని నేనేమియురూఢిగ చెప్పలేదని ప్రాస్టుసతి యెరుగును.”

“ఆమె నాకాసంగతిని చెప్పలేదు. నీవంత విస్పష్టముగ రూఢిపరచుకొనవలయునంత యవసరముగూడ లేదని నా యుద్దేశ్యము.”

“నాభర్తయగునది కానిది నేను నిశ్చయించుకొన నవసరములేదంటిరి. సరియె దానికేమి. కాని ఆవాడు నెడ్డు మీవద్దకువచ్చి మిమ్ములను తుపాకితో గాల్చినట్లు చెప్పిననాటిరాత్రి యేమిజరిగినదో కొంచెము చెప్పెదరా? ఆ ప్రమాదము జరిగినది ఉదయము నాలుగుగంటలకనియు, నెడ్డు మీతో మాట్లాడినది పదునొకండు గంటలకనియు, మీరే యతనిలోనికి రానిచ్చినారనియు నాకు తెలిసినది.”

“నీకా సంగతి నెవరు చెప్పిరి;”

“అతడే చెప్పెను.”

“నన్ను జంపనెంచిన పిమ్మట నీవాదుర్మార్గుని చూచితివా?”

“అది జరిగి చాలకాలము గడచినపిమ్మట జూచితిని. ముందుగా మీయనుమతి బొందియె, మీయంతట మీరు తలుపుతీసిన పిమ్మటనే—”

“సరియె నాయంతట నేనే వానిని బొట్టుకాటుకలు పెట్టి పిలచితి

ననుకొనుచున్నను. తరువాత ?”

“ఆ తరువాత తలవని తలంపుగ నేదియో ప్రమాదము జరిగినది. అది యెట్లు జరిగినదో యతడు వివరించి చెప్పలేకపోయెను.”

నేనా మాటలను వినినంతనే యతని ముఖమున కొక వింత నవ్వుద యించి, తనవిజయమును ప్రకటింప నుత్సహించినవానివలెనె నతడిట్లు పలికెను. “అటులైన జరిగినదంతయు వినుము. మహాపవిత్రవంతుడైన నీ భర్తగారు నన్ను జూడగోరుచు వర్తమాన మంపిరి. ఎందుకో యని నే నంగీకరించితిని. చివరకు డబ్బుయాచించుటకని తేలిపోయినది.”

అని నే నేమియో ప్రశ్నించవలెనను యుద్దేశముతో నతడూరకుండెను.

“అప్పుడు మీ రతని నసరాని మాటలనాడి మనస్సు నొప్పించితిరి కాబోలును ?”

“ఆఁ! ఆసుకుమారహృదయుని మనసునొప్పించితిని. అంతియె కాదు. నిన్నింతకాలమునుండి నావలెకంప్పు నప్పుడు నీతో చెప్పనిమాట జ్ఞాపకమున్నదనుకొనియెదను. నా జీవితము నిష్ఫలముగ పాడుచేసిన యూతులువ నాకెప్పుడెరుక పడినను, వాని తుంట పనికి తగినట్లు, గుణ్ణపు కమ్మీలతో, వీపు అదయముగు మేర నుబ్బునట్లుతికి యావలి కంపెదనని. అటులనే ఏ నడిసముద్రము లోనో పనికిమాలిన యొకానొక ద్వీపమున బంగారుగనులను త్రవ్వుటకై రెండువందల నవరసులు కావలయుననెడి వాడి మహాకార్యము నంతటిని సాంతముగ వినిన పిమ్మట వాడికి నే నీయనెంచిన కట్నమును పూర్తిగ నిచ్చితిని. నేనా రోజులలో చాల బలము గలిగియుంటిని. ఆపని వాడికి తలవని తలంపుకాక తలచిన తలంపె ట్లగును ? వాడు దెబ్బలుతిని పోవుచుండగా కోటును బలవంతముగా తీసికొంటిని. ఆపిరికిపంద నన్నెదిరింపజాలక నా చేతులలో నుండి యెటులనో తప్పించుకొని నేనా కోటును లోపల నుంచబోవుచుం

డగా నాపేపుమీద తుపాకి ప్రేల్చెను. అంతట ప్రాస్టుసతి [illegible] చూడగానే సచట స్మృతి దప్పి నేలపడియుంటెను. ఆ[illegible] నన్ను కొట్టించుచోటునను నాసితుపాకి పడియుండెను. నా[illegible] జేబులలో ఆదొంగతనపు వస్తువులుండెను. వాటెను నీవే [illegible] ఇక వాడి యుద్దేశ్యమును గురించి యేల సంశయించవలయును? ప్రాస్టుసతి వెంటనే నాకు పలయుపచారము చేసి పోలీసువారి కసమాచారము తెలియపరచెను.''

"మీరంత క్రూరముగ నతని పరాభవించుటకు మిమ్మేమైన బాధ పెట్టెనా?''

"లేదు. తసదారిని తాను పోవుచుండగా నాపేపుమీద తుపాకి కాల్చుమని వానికి మూపిచ్చితిని.''

"మిమ్మతడేల నిష్కారణముగ జంపనెంచెను?''

"అది యేమో! వాడియుద్దేశము నా కెట్లు తెలియును? నన్ను [illegible]రించుటకై తానింత శ్రమపడుచున్నట్లు జెప్పి నన్ను నమ్మించి నాయొద్ద డబ్బుతీసుకొనిపోనెంచిన తులువ యేమిచేసిన చేయకుండునా? వాని మాటలన్నిటిని నమ్మెదననియె తలంచెను కాబోలు!''

"మీ రేల నమ్మకూడదు? ఫెర్నుద్వీపమనునది యొకటి యుండుటయు, దానిలో బంగారు గనులుండుటయు, యిదంతయు నిజమే. మీకనుమాన మున్నయెడల లారెన్సు నడుగవచ్చును.''

"లారెన్సున కా ద్వీపముసంగతి యేల?''

"నిజముగ నతని కా ద్వీపముతో నెట్టి సంబంధమును లేదు. అయిన నతడు దానిసంగతి సందర్భములన్నిటిని తెలిసికొని దానితో నేదియో సంబంధము గల్పించుకొనుచున్నాడు. మీరు[illegible] సన్యాయముగ నెదిరించినపుడు మిమ్మతడెదిరించి కొట్టలేదని మీకు నాభర్తను పిరికిపందనుగ భావించి దూషించుచున్నారు. దానికి మొదటి కారణము

మీవంటి పెద్దమనుష్యు లకారణముగ నట్టి నీచకార్యముల కేల బూని రో తెలియకుండుట. రెండవది మీరు నాకుతండ్రియగుటవలన మన్నన పురుషులగుట. మూడవది తన యీడు జోడు కాని ముసలివారగుట. ఈమూడు కారణముల నాలోచించి సత్పురుషుడు గనుక తగిన ప్రతి క్రియ చేయు నెంచక యూరకుండెను."

"అవును. ఒడలంతయు నరయుమగుమేర వాచునట్లు కమ్చీతో కొట్టగలగిన ముదుసలిని చూచి యతడు కనికరించి యూరకుండెను."

"ముందుగా నతనికేమియు తెలుపక నిట్టి క్రూర కార్య మొన రించునపు డతనికి తుపాకిచప్పుడు వినిపించియుండును. ఇంతలు చేసిన మీరెంతకైన సాహసింతురని యతడు భావించి యుండవచ్చును."

"ఏమంటివి ? తుపాకిచప్పుడు విన్నాడా ? తాను కాల్చినాడా ?"

"ఆయన తుపాకి నెంతమాత్రము కాల్చలేదు. వ్రేలిముద్రలను బట్టి యాచోకీ గ్రహింపగల పండితుల యభిప్రాయము ప్రకారము తుపాకి ఆ శవాగారములో పడియున్నవానిది గాని నెడ్డుది కాదు. ఆశవాగార మునందున్నవాడు నాభర్త యెంతమాత్రము కాడు."

నామాటలు నాన్నగారి కాశ్చర్యము గలిగించినవి. కోపముకూడ గలిగించినవి. "నీభర్త మరణింపలేదని యంతదృఢముగ నమ్ముచున్న దానవు. ఈగ్రాంటుగాడి నెట్లు పెండ్లియాడ నెంచుచున్నావు ?"

"మరల నేనతనిజూచిన పిమ్మట మీకా సంగతిసందర్భములను వివ రముగ తెలుపగలను."

మొత్తముపై నీసంభాషణము గూడ తృప్తికరముగ ముగియలేదు. చివర జరిగిన సంభాషణవాక్యములుగూడ నాకు బాగుగ జ్ఞాపకము లేవు.

నాన్నగారు వెడలినవెంటనే టెలిఫోనుదగ్గర కరిగి స్పెన్సరు శ్రీ వారిని పిలచితిని. యీమారు నాప్రయత్నము ఫలించెను. వెంటనె

నెడ్డును నేను మా చిన్నగృహమున కలిసికొనిలు కర్వాలు గాపించు కొంటిమి.

మా పూర్వగృహమున కొచ్చునప్పటికి నాముఖము బాగుగలేకుం డెను. అచట సుమారొక గంటకాలము వేచియున్నను నాస్థితి సుముఖము కాలేదు.

చివరకు నెడ్డు వచ్చెను. ఆయన మనస్సుగూడ బాగుగలేకుండెను. ఎందుకింత యాలస్యమైనదో తెలియగోరగా నతడేదియో యొకటిచెప్పి సరియైన సమాధానము నీయక తప్పించుకొనెను.

"లోర్నా ఏమిజరిగినదో చెప్పుము. తొందరగ చెప్పవలయును. దానిపై నెంతయో యాధారపడియున్నది. ఆ మరణించినది నేనే యని యొప్పుకొంటి వనుకొనియెదను?"

"నేనందుల కియ్యకొనజాలకుంటిని."

"అదేమి! నేను చెప్పినట్లు చేయలేదా? నన్ను పాడుచేయ నెంచితివా?"

"ఆ మరణించినది నీవేయని నేను చెప్పజాలకపోతిని. మరణించిన మనిషినిగురించి యబద్ధమాడుట నాకు సాధ్యము కాలేదు. అందులో శవము నెదుటనుంచుకొని శరీర విస్తరమను సంగతి కండ్లారగాంచుచు నెటు లబద్ధమాడు మనియెదరు? కాని పోలీసువారు మాత్రము సంతృప్తినొందిరి. మీ రుభయు లొకవిధముగ నున్నారని నాచేత నొప్పించిరి. అదియె అత్యంతాద్భుతావహముగనున్నది ఆమరణించిన యతడన్నివిధముల మీయచ్చే యని చెప్పవచ్చును."

"అట్టి దెచ్చటనైన పొసగునా?"

"పొసగ కేమి! మీ రతని నెఱుగుదురా?"

"వాని నే నింతవరకు చూడలేదు కాని దీనివలన కొంత సంగతి మాత్రము బోధపడుచున్నది. ఆరాత్రి మీనాన్నగారింటియం దతశేల

నుండెనో నా కిప్పుడూహింప శక్యమగుచున్నది. ఆరాత్రి నా కాగితములు కొన్ని పోయినవి. అవి చాల అమూల్యమైనవి. వాటిలోనున్న సంగతులు తెలియనివారికి వాటివలన నేమియు ప్రయోజనములేదు. అన్నివిధముల నన్ను నలిపోలు యువరాజుకొరకు దున్నట్లు నేనువింటిని. కొన్ని సంవత్సరములనుండియు నతడు నాకపరిమితమగు బాధను గలిగించుచున్నాడు. నాపేరునకె వ్యవహరించుచు పెక్కు విషయములలో నన్ను మోసగింప ప్రయత్నించెను."

"అవియన్నియు యూహాప్రపంచములోని మాటలు. చూచిచెప్పిన సంగతులు కావు. గనుక నివెటులైన మరికొంతకాలమువరకు నాయందు విశ్వాసముంచవలయును. నేనిప్పటిస్థితిలో నింతకంటెమరేమియు చెప్పజాలను. నీవు వింతతువుగనే కొన్ని దినములు నటింపవలయును. మరల నీయింటికివచ్చి యిచ్చటనే నివసింపుము. ఏది?—నాయందు ప్రేమయున్న నేనుమీా! ఇప్పుడు నీకు కొంతడబ్బు నిచ్చెదను. కొంతకాలమువరకు మనము మరల నొకరినొకర చూడబాసి యుండవలయును. ఇంతటితో నెడ్డుభేజు మరణించెనని జ్ఞాపకముంచుకొనుము. అనతికాలములో నెడ్డు గ్రాంటు నిన్ను వెదకికొనుచు రాగలడు."

"నీవు మరల నాద్వీపాంతరమునకే బోయెదవా?"

"అవును—తప్పకుండ వెళ్లవలసియున్నది."

"అట్లయిన నన్నుగూడ తీసికొనిపొమ్ము. లేకున్న నీవువెళ్లిన పిమ్మటనైన నన్ను రానిమ్ము."

"లోర్నా! నన్ను మన్నింపవలయును. ప్రస్తుతము నేనట్లు చేయజాలను. దానికి చాలకారణము లున్నవి. వాటి నన్నిటిని నీకిపుడు చెప్పరాదు. నీవెటులైన నాయందు పరిపూర్ణవిశ్వాసముంచి కొన్నిదినములోర్మి పట్టవలయును."

ఆయన చెప్పుచున్నది సహేతుకముగలేదని నాకుతోచెను. నేను

కోరినకోరిక గూడ సందర్భానుసారముగ చేయనే తనుయున్నాను. నిన్ను
కట్టులనో యొండొరులపై కోపతాపములనో సుఖయుల నిలిచి చేతిమి.
కాని జరుగబోవు సంగతులందొకటియైన ఏమాత్రముయైన తెలిసి
యుండినయెడల నేనపుడతని సంతసవిచారము ... యుండను

౧౮

మాయుభయుల జీవితరంగమునకు మధ్యనెయున్న తెర యింతవేగ పడునని నేనప్పుడూహించుకొనలేదు. లారెన్సునకు గూడ నట్టియాలోచన లేకుండెను. ఒకరిపైనొకరికి లేనిపోని కొండెములు చెప్పి యుంతకలహములను నామె పెంచునేమోయని మాత్రమె నేననుమానించితిని. నాకలహస్యములు క్రమక్రమముగ నెల్లడియగుటకు పూర్వము చాలకాలము క్రిందటనె యామె తెలిసికొనుచుండె నను సంగతి నాకు తెలియకుండెను. మనసున కిష్టపడియు నిష్టపడకుండ రీతిగ నేను నెట్టులయు త్తరువు ప్రకారము నడచుకొన ప్రయత్నించితిని. లారెన్సు తన ప్రయత్నములన్నియు విఫలమయినందులకు బెంగపెట్టుకొని మంచము పట్టెను. సు గ్రాంటుగారు మరల నచటనో యదృశ్యులైరి. నాగుంపతనిని కలిసికొననటించిన యపరిమితానురాగ మెచటికో పారిపోయెను. గ్రాంటుగారు కనిపించకుండిరి. అతనిమోహపాశములంతరించెను. లారెన్సుకోరిన వరములను బడయ ప్రయత్నించుచున్నను వరదాత లేదెవరి నడుగను?

లారెన్సు పట్టజాలని కోపముతో నామీదయుంచిన వస్తువులన్నిటి నప్పులవారికొప్పగించెను. నాటకమును నాటకరంగమును నారీతి నంతరించిపోయినవి. నటకులకు బాకీ జీతములు ముట్టినవెనుక వారివారి దారిని వారేగిరి. నాకొక్క మార్ష్లి యాఫిన్లేతో మాత్రము స్నేహము మిగిలెను. తక్కినవారెక్కడికిపోయిరో తెలియదు. మార్ష్లి యాఫిన్లే పేరు వేరుగ నున్నను నేనుమాత్రమామె నెల్లప్పుడా పేరునను పిలుచుచుంటిని. ఆమె

పెక్కుసారులు మాచిన్నయింటికి వచ్చి నాతో మాట్లాడుచుండెనేడి. నేనచట నాకెంతయిష్టములేకున్నను భర్తయాజ్ఞయగుటవలన నూతన వితంతువునాటకమును కొనసాగించుచుంటిని.

పూర్వపు విద్యుచ్ఛక్తిదీపములును ఆయాట్టహాసములును గతించెను. నెడ్డు తనవాగ్దానముప్రకారము నాకు కావలసినంతకంటె నెక్కుడధన మును నాపేరున బ్యాంకులో జమకట్టెను. ఎడ్వర్డుగారు చెక్కురూప ముగ నాడబ్బు నాఖాతాలో జమకట్టించిరని బ్యాంకుద్యోగస్థులు చెప్పిరి. డబ్బుండుటను ధైర్యముగ జూచుకొని నేనొకపనిమనిషిని పెట్టు కొంటిని. ఆమెపడక కాంబింటిలో చోటు లేనందున పగలుమాత్రము పనికివచ్చుచుండును.

చిన్నతనమున తల్లిలేదనుగారణమున మానాన్నగారు నన్ను కొంత చెరచిరి. నెడ్డు నన్ను చేబట్టి నాజీవితమును మరింత చెఱచెను. లారెన్సు వారుభయులంత చక్కగ నిర్వర్తించుకొనుచు వచ్చినపనిని పూర్తిచేసెను. ఇంక నన్ను చెఱచువారు మరియెవ్వరునులేరు. వీరందరును నాకెంతయో యపకారమొనరించిరని వారిపై కోపమగ్గలముగనుండెను.

మార్గిమాఫిన్లేతోగలసి యొకనాటి సాయంకాలము పార్కున కరిగితిని. పైనివివరించిన రీతి యాలోచనలతో మనసు చలించుచుం డగా నింటికి మరలితిని.

దారిలో గ్రీనుపార్కున కావలకొంతదూరమున నిద్దఱుస్త్రీలు విశేష కాలమునుండి యొకరితో నొకరతి యాప్యాయముగ మాట్లాడుచుం డుటను గాంచితిని. కొంచెము సమీపించునప్పటికి వారుభయులును పూర్వపరిచితులని తెలిసికొంటిని. వారిలో నొకరినిమాత్రము స్ఫుట ముగ గుర్తించితిని. వారిలో చిన్నది నాకు ప్రబలవిరోధిగ పరిణమిం చుచున్న ప్లారెన్సుమర్చిసను. ఆయిరువురి రూపురేఖలు కొంచెము సరిసమానముగనుండెను. ఆ రెండవయామె ఫ్రాన్సుసతి. వారుభయులు

మాతానుతలు కావచ్చునని నాకప్పుడు తోచెను.

ఆతలంపెట్లు కలిగెనో కారణము తెలియదు గాని ఆనముయుమందాక స్మికముగ నట్లుతోచెను. ఆయూహ కలిగినప్పటినుండియు నదివరకు నామెదటినంతటి నాక్రమించుకొనిన విచారపుటాలోచనలు క్రమ క్రమముగ నదృశ్యమగుచువచ్చెను. నిజముగా వారిద్దఱ కేదియో దగ్గిఱ సంబంధముండవల యును. అందువలననే వారేదియో రహస్యమునంత నేపాలోచించుచున్నారు. లాలెన్నుడ కీసమాచారము తెలియునా? తెలిసియుండినయెడల ఫ్రాస్టుసతి సంతగా నూపించునత డామెబంధువు రాలి నానాటకములోనికి రానిచ్చునా? అని నేననేకవిధముల నాలోచింపసాగితిని.

దూరమునందుండుటవలన ఏమి మాట్లాడుకొనుచుండిరో నాకు తెలియకుండెను. వినవలెనని నేను ప్రయత్నింపనులేదు. వారుభయు లెంతయో గోప్యముగ నతిశ్రద్ధతో మాట్లాడుచుండిరి. ఫ్రాస్టుసతి చేతులను త్రిప్పుకొనుచు నతిచమత్కారముగ మాట్లాడుచుండెను. ఆమాటలను విని మర్చిసను తలనూపుచుండెను. ఒకమారుమాత్రమామె బిగ్గరగ నవ్వెను. అది చూచి ఫ్రాస్టుసతిగూడ నామెతో నేకీభవించి నవ్వసాగెను.

చివరకు ఫ్రాస్టుసతి తనచేతిసంచిలోనుండి పెద్దకవరు నొకదానిని తీసి మర్చిసనుచేతి కిచ్చెను. మర్చిసను దానినందుకొని తొందరగ తనసంచిలో నుంచుకొనియెను. అది చూచినప్పటినుండియు ఆకవరునందేమి యున్నదో, వారేమి మాట్లాడుకొనిరో తెలిసికొనవలయునని నా కాతురత గలిగెను. దానిపై నెట్టివి లక్కసీళ్ళుండుటను గాంచి లోపలనేవియో విలువైన కాగితము లుండవలయు ననుకొంటిని.

వారిద్దరట్లు మాట్లాడుకొనుచుండగా నేను చూచినట్లు వారికి తెలియకుండ చేయవలయునని నాకొక యూహకలిగెను. ఏలకలిగెనో తెలి

యుదు గాని వెంటనే యాప్రకారము చేయనెంచి వెనుకకు మరలితిని. ఆచెంతనేయున్న లారెన్సు శరీరస్థితి యెట్లున్నదో యొకసారి చూచి పోవలయునని బుద్ధిపుట్టగా కాలుసాగించితిని. నాకు తెలిసిన యీనూతనాంశముల నతనికి చెప్పునెడల నతడందుల కేమి సమాధానమిచ్చునో చూతమని యనుకొంటిని.

ఆదగ్గిరనున్న పూలయంగడిలో నతనికొఱకు కొన్ని పూవులను గొని వకాంటువీధి కరిగితిని.

నేనాతని యింటికరుగుసరికి మర్చిసను గుమ్మములో నిలచుండెను. నాకెంతయో విస్మయము గలిగెను. వారుగూడ నేనువెనుకకు మరలిన వెంటనే తిరుగుపయనమై యుండవలయును.

ఒక్క పావుగంటక్రిందట నామె ఫ్రాస్టుసతితో మాట్లాడుటయు, యీమెకు ఆమె యీపెద్దకవరు నిచ్చుటయు జూడకుండునెడల నాకెట్టి యాశ్చర్యమును కలుగకుండును. మా నాటకపు రిహార్సులలో మర్చిసను లారెన్సునందెక్కువ ప్రేమగనబరచుచుండెడిది. ఆనాటకము బూటకముగ మారునని నేననుమానించుచుంటిని.

ఆనాటిరాత్రి మర్చిసను నన్ను భయపెట్ట ప్రయత్నించినవెంటనే నేనా సంగతి లారెన్సునకుచెప్పి యతని మందలించితిని. అటుపై నామెతో నెట్టి జోక్యమును గలిగించుకొనననని యతడు నాతో బలికెను.

తాను గుమ్మములో నిలచియుండగా నేనుగూడ గుమ్మమెక్కుట ఆమె కంత సంతోషకరముగ కన్పించలేదు. నా నల్లదుస్తులను జూచి యాశ్చర్యమును నటించుచు మేమనుకొనిన క్రోధవాక్యములు నన్నిటిని మరచినట్లు ఆమె యిట్లు పలికెను.

“ఓహో భేజుసతిగారా? కులాసాగానున్నారా? మనమిద్దఱ మొక పనిమీదనే వచ్చినట్లున్నది!”

నేను ప్రత్యుత్తరమిచ్చులోపల లారెన్సుభటుడు తలుపు తీసెను.

వాడు బక్కపలచగను. పొడవుగనుయుండి చూచువారి కేహ్యాభావ ముప్పతిలునట్లు పిల్లివలె పెదవులను సవరించుకొనుచుండెను. వానిని జూడగనే నాకు రోత పుట్టినది. లారెన్సుమర్సినను లోపలికి వచ్చునని వాడు తలుపు తీసెను. నేనుకూడ వచ్చితినను సంగతి నెఱుగడు. నన్ను జూచి యేమిచేయుటకు తోచక తెలియక వాడాలోచించుచుండెను.

చిరపరిచితవలె నామె వానితో "ఫ్రెడిలు! మ్యాకుగారికెట్లున్నది?" యని ప్రశ్నించెను.

"కొంత నయముగ నున్నది."

మమ్ముభయులను లోపల ప్రవేశపెట్టుటకు సందేహించుచు తలుపు నోరువాకలిగ తెఱచి దానిలో నడ్డముగ నిలచి మర్సినను కనుసంజ్ఞల కొఱకు వాడెదురు చూచుచుండెను.

"అట్లయిన మేమతని జూచుట కెట్టియభ్యంతరము నుండదనుకొనియెదను" అని ధైర్యముగ పలికితిని.

దానికెట్టియాటంకమును చెప్పజాలక వాడు "ఓ! నిరభ్యంతరముగ రావచ్చును. దయచేయుడని" తొందరగ జమలు చెప్పెను.

నాచేతిలోని పువ్వులను వానికిచ్చితిని. రబ్బరు రక్షలుగల జోళ్లతో చప్పుడేమియు గాకుండ వాడు లోనికరిగెను తనమేడపై నెవరు తిరిగినను చప్పుడేమియు నుండగూడదని లారెన్సు కట్టుదిట్టములు చేసినట్లుండెను. మేము వచ్చినసంగతిని లారెన్సుకు చెప్పి వాడు మమ్ముభయులను లోపల ప్రవేశపెట్టెను. మేమచట గూర్చుండియుండగా మర్సినను యెంతయో యభిమానము గలదానివలె "ఎట్లున్నదో పాపము! అతడు వెయ్యేళ్ళకు బ్రతికి బాగుండవలెనని దైవము నెంతయో ప్రార్థించుచున్నాను." అని పలికెను.

ఆ గదియందు తేనీరు త్రాగుట కొకమేజా నమర్చిరి. మేజామీద నెన్నియో పూవులలంకరింపబడియుండెను. నేను తెచ్చినపూవు లనవసర

మనిపించుచున్న పూవులదివరకే యుండెను. లారెన్సున కెదురుగ నొకరి యొక కుర్చీ యమర్చియుండెను. వచ్చెడివారెదురుగ నున్న కుర్చీలో గూర్చుండి యతనికి తేనీరుబోయుచు నన్యోన్యముగ సంభాషించుకొను ట కేర్పాటులు జరిగినట్లు నేనూహించుకొంటిని.

లారెన్సు పథ్యము మీఁదిగ నుండెను. సిగరెట్టులను, చుట్టలను కాల్చు టకెట్టి యాటంకమును లేదు. అతడు ధరించినదుస్తులు చాలపలుచగ నుండెను.

“ఫేజునతియు నేనును మీగుమ్మములో నాకస్మికముగ గలసికొం టిమి. మీశరీర మిప్పుడు నయముగ నున్నందులకు చాలసంతోషము.” అని పిమ్మట నింకొకరికి తెలియకుండునట్లు మెల్లగ “అంతయు సాంత ముగ నెరవేరినది. దానిని భద్రముగ నుంచితి” ననుచు నామెచేతి సం చిని తట్టెను. “ఇందులో” ననుమాటకు బదులుగ నామె యాసంచిని జూపినట్లుండెను.

ప్రాస్టునతి యిచ్చిన “సీలుకవరు” జాను భద్రముగ నచటికి తెచ్చిన యుదంతము నామె లారెన్సునకు రహస్యముగ నివేదించుచున్నదని నేను వేరుగ వ్రాయనవసరములేదు.

ఒకటి రెండునిముషముల వరకు నేను చారిత్రమును గ్రహింప లేకుంటిని. ఆకవరు కంపెనీ సంబంధమైనదన్నియు, ప్రాస్టునతిద్వారా నాన్నగారు దానిని లారెన్సున కంపిరనియు తలంచితిని. ప్రాస్టునతియె యాకవరును తెచ్చి లారెన్సున కిచ్చియుండునెడల నాకీరహస్యమేమియు తెలియకుండెడిది.

నాన్నగారు పంపినయెడల మర్చినను దానిని తీసికొనివచ్చుట కెట్టి యవసరమును లేదని నేను గుర్తించితిని. ఆమె ప్రవేశము గల్పించు కొనుట కేదియో దురుద్దేశము కవరునందున్న కాగితములను జూచిన గాని తెలియజాలదు. అందువలన నాకవరునందేమి యున్నదో తెలసి

కొనవలయునను కాంక్ష నాకు ప్రబలము కాజొచ్చెను.

సంబంధముండినవియు, లేనివియునగు అంశములు పెక్కింటిని గూర్చి మే మప్పు డేమేమియో మాట్లాడనాడితిమి. నేను తెచ్చిన పుష్పములను ఫ్రెండీలు లారెన్సు మేజాబల్లపైని చక్కగ నలంకరించెను. లారెన్సు ఆసంగతి తెలుసుకొని నాకు కృతజ్ఞతావందనము లర్పించెను. అదిమొదలు తానుగూడ నట్లుచేయుటకు పూలకు నన్నను విచారించెను.

ఫ్రెండీలు మరియొకకప్పును సాసరును దెచ్చి బల్లపై నుంచెను. లారెన్సు తనకప్పులో తేనీరు పోయవలసినదని నన్ను కోరెను. నేనట్లు చేయుచుండుటను గాంచి మర్చిసను ఈర్ష్యతో నావైపు నిదానించి చూచుచుండెను. ఆకన్నులకును, ఫ్రాన్సు పతికన్నులకు నెట్టిసాదృశ్య మున్నదో గ్రహింపవలయునని నేనప్పుడు ప్రయత్నించితిని. వారుభయు లంత రహస్యముగ మాట్లాడుకొనుటవలనను వారియుభయుల కన్నులొకరి కొకరు దగ్గరబంధువులను సంగతి నిరూపించుచుండుటచేతను వారికేదియో దగ్గరసంబంధమున్న దని నేను నిశ్చయపరచుకొంటిని.

లారెన్సు నన్ను గూడ తేనీరు పుచ్చుకొన నిర్బంధించెను.

లారెన్సన కప్పుడే నిషాచేయుట యలవడినదని నేను గ్రహించితిని. ఇదివర కనుమానముగ నుండెనుగాని నేటితో నాకది రూఢియయ్యెను. ఆయన కాల్చెడిసిగరెట్టులం దేదియో నిషావస్తువు చేరియున్నట్లు నా కనుమానము కలిగెను. తరువాత జరిగినచర్యలను బట్టి మేమువచ్చుటకు ముందుగా నప్పుడే యతడు నిషాచేసియున్నట్లును, ఆమైకము వలన శరీరముపై స్పృహ తప్పుచున్నట్లును గ్రహించుటకు నాకవకాశము చిక్కెను.

మాట్లాడుట కొన్నిక్షణములతోడ నటించుటయు నిజముగనెంచి మర్చిసను వంచితురాలయ్యెను. అతడు నటించుకొనుచుండెనని యతనికి నిజముగ విసు వెత్తించవలయునని నేను మరింతవిశేషముగ లోకాభిరామాయణ

మును చెప్పుచుంటిని. మేగుడిదరకెన్నియో యేడ్లక్రిందట జదివిన కథలను గూర్చియు ఇదివర కెట్టివియో కనిగని యెరుగని ఆస్ట్రేలియా దీవులను గూర్చియు మాట్లాడుచుంటిమి. సందర్భవశమున ఫిన్లెసతి పిల్లలను గూర్చియు, ఫెంటను క్రేగుప్రస్తుతస్థితిని గూర్చియు కావలయు నదియు, నక్కరలేదనియు ననక నేనేమియో మాట్లాడి చివరకతనికి నిజముగ విసువుపుట్టించితిని.

నాయిష్టము వచ్చినంతవరకు మాట్లాడి యూరకుండువరకును పాప మా మర్చిసను అటులనే వేచియుండెను. నేనచటినుండి లేచి యావలి కరుగువరకు నటులనే వేచియుండవలయునని యామె యుద్దేశ్యమై యుండును. కాని నేను నాగ్ధోరణి నాపుపనికి లారెన్సునకు పూర్తిగ విసువెత్తి యిద్దరిని గూడ నావలకంప నుద్దేశించెను.

నా యనవసరప్రసంగమున కిష్టువచ్చి లారెన్సు మర్చిసను నుద్దేశించి, "అయ్యో ఏదినమున కాదినమె మరచిపోవుచుంటిని. నీకంట్రాక్టు దస్తావేజును తీసుకొని వచ్చితివా? నా కాగితములు నింకను యిచ్చి వేయలేదు. జ్ఞాపకమున్నదా?" అని యడిగెను.

నాకు తెలియకుండ మర్చిసను తెచ్చినకాగితముల నందుకొనుట కతడీ పన్నాగము పన్నెను. లారెన్సు బుద్ధికుశలత మిక్కిలస్తుతి పాత్ర మనుటకు సందేహములేదు. ఆతనినాటకమున ప్రవేశించునపుడు మే మిద్దఱము తల యొకయొడంబడిక పత్రమును వ్రాసియిచ్చితిమి. అతడు గూడ మాకటులనే వ్రాసియిచ్చెను. ఆకాగితములను మరల నతడిచ్చి వేయ గోరుటలో నెవరెట్టి శంకనొందుటకు నవకాశములేదు.

మర్చిసనున కీ మాటల గూఢార్థము బోధపడక రిచ్చవడి "ఏమండీ! నేనానాడే మీ కిచ్చివేయ—" అని చెప్పనారంభించెను. లారెన్సు తంత్రము నామె సులభముగ గ్రహింపలేకపోయెను. అంతటితో లారెన్సు ఆమె మందబుద్ధిని గ్రహించి కన్నుసన్నలతో నిట్లనెను.

"ఏకాగితమని నీయుద్దేశము? నాటకములో నీ వేషమునుగురించి వ్రాసియిచ్చిన కాగితము."

లారెన్సు ముఖమును ఆమాటలకోరకని జూచి వానియర్థమును గ్రహించి యామె తనలో నవ్వుకొని "అదియా! నేనింకేకాగితమో అనుకొంటిని. ఆ కాగితమిక్కడనే యున్నది. నిజముగ నే నిపుడిక్కడికి వచ్చినది ఆ కాగితమును మీకిచ్చుటకే. దానిని తపాలాద్వారా పంపించుట కిష్టములేక స్వయముగా తీసుకొనివచ్చితిని." అని పలికెను.

నేను కేవలము శుంఠనని వారిద్దఱు తలంచిరి కాబోలును!

"అట్లయిన దాని నిటు తెమ్ము." అని యతడు చేయిచాచెను. కాగితము నందుకొనులోపల నతని చేయి యేలనో విపరీతముగ వణకెను.

మర్చిసను నాటకవేషమే ప్రధానవృత్తిగ నవలంబించినయ్యా తన యాందోళనము పైకి కనబడకుండ గప్పిపుచ్చుకొన జాలకపోయెను. తన చేతిసంచివిప్పి దానిలో నుంచిన లక్కకీలుల కవరుతీసి లారెన్సున కిచ్చెను. లారెన్సు వెంటనే దాని నందుకొని తన సొరుగులపెట్టెయందుంచి తన మొలనున్న తాళము చెవులగుత్తిలోనొకదానితో తాళము వేసి భద్రపరచెను. ఆపనిపూర్తియైన పిదప తనకుర్చీవద్దకు వచ్చునరికతడు పూర్తిగా నలసిపోయెను.

"లోర్నా! ఫ్రెండిలు నొక్కసారి పిలిచెదనా? మీరుభయులు గూడ నన్ను కొంచెము మన్నించి—"

మర్చిసను కన్య యెంతయో యభిమానముగల దానివలె నతని కేవేవియో యుపచారముల చేయనారంభించెను. ఇంతలో ఫ్రెండిలు వచ్చెను. మే ముభయుల మపుడు తొందరగా నావలకరిగితిమి.

ఆ సందడిలో నేను నా చేతిసంచి నాగదిలో విడవివచ్చితిని. కాని పొరపాటున విడచివచ్చితినని చెప్పజాలను.

ఫ్లోరెన్సు చర్చిసనును నేనును పికాడెల్లీ వరకును మాట్లాడుకొనుచు పోతిమి. లారెన్సు జబ్బునుగురించి యామె యేకధాటిగ మాట్లాడ సాగెను. నేనా మాటలనువినుచు నూరకుంటిని.

చివరకు మే మొకరి నొకరము పీడ్కొని చెరియొకదిశ కు గుమో టారుబస్సుల నెక్కితిమి. కాని యింటికదలకమునుపే నాచేతి సంచీసం గతి జ్ఞాపకమువచ్చి నేనుమరల క్రిందికి దిగితిని. ఫ్లోరెన్సు నిగలేదు. ఆమె యెట్టుప్రక్కకో పోవుచుండుటను జూచి నేను మరల హాంటు గోర్టు ప్రక్కకు మరలి లారెన్సు ఇంటికు పయనమైతిని.

ఫ్రెండిలు అప్పుడే బయటికి వచ్చుచుండెను. లారెన్సున కేవియో మందులను కొనుటకు వాడు బజారునకు పోవుచుండెను. లేకున్న నాతో మరల మేడమీదికి వచ్చియుండును. అది యదను చూచికొని నాచేతి సంచిని లారెన్సుగదిలో మరచిపోయిన సంగతినిచెప్పి నేనే దానిని తెచ్చుకొనుట కొప్పుకొనునట్లు వాని సనుమతింపజేసితిని నిజముగ నేను వచ్చువేళకే వాడట్లు పోవలసివచ్చుట గొప్పఅదృష్టము సంతసించి తిని.

"ఇట్టి యసందర్భస్థితిలో డ్యూకుగారి నొంటరిగా విడచిపెట్టకూ డదు. నీకిష్టమగునెడల నీవుతిరిగి వచ్చువరకు నే నిచటనే యుందును" అని పలికితిని.

వాడందులకు సంతోషముతో నంగీకరించుచు కృతజ్ఞతావందనము లర్పించి బయటికరిగెను. లారెన్సు అన్నము తిని బ్రతుకుచున్నందున వానికతనిపై వెర్రియభిమానము గలదు. అరగంటలో తిరిగివచ్చెదనని చెప్పి వాడావలి కరిగెను.

దొంగతనము చేసియైన నాకవరును సంపాదింపవలయునని నాకాతు

రక్షగనుండెను. ఒకవేళ ఆకవరునందున్న కాగితములు నాకే విధముగ
నైన సంబంధించిన సంగతులేమో? సంబంధించక పోవునెడల వాటిని
తిరిగి లారెన్సున కందునట్లు జేయునుపాయమును తరువాత నాలోచింప
వచ్చును. ముందుగ వాటినెట్లైన సంపాదింపవలెనని మనస్సు సంక
ల్పించుకొంటిని.

తొందరగ మేడమీదకరిగి మేమదివరకు కూర్చుండిన గదిలో ప్రవే
శించి మీటనొక్కి విద్యుద్దీపమును వెలిగించితిని. తేనీరు త్రాగుటకై
తెచ్చిన వస్తువులెచ్చటివి వచ్చటపడియుండెను. దానిని బట్టిచూడ
ఫ్రెండీగు చాల తొందరపనిమీద నావలి కరిగియుండవలయు నను
కొంటిని. నాచేతి సంచి నే నుంచిన తావున నట్లే యుండెను. నా జేబు
లోని తాళము చెవులగుత్తినిదీసి లారెన్సు సొరుగులపెట్టెని తెరువ
ప్రయత్నించితిని. ఏ చెవి నుపయోగించినను ఆ కవరుదాచిన సొరుగు
రాకుండెను.

ఒక నిముషమువరకేమియు తోచక నాగది నలుదెసల పరికించి
చూడ నారంభించితిని. ఆ ప్రక్కగదిలో నుండి లారెన్సు పండుకొని
యున్న గదిలోనికి దారియున్న సంగతిని గ్రహించితిని. ఆ పడకగది
యొద్దకు మెల్లగాబోయి చప్పుడు చేయకుండ నాతలుపు కొంచెము
త్రోసి తొంగిచూచితిని.

కునుకు దీపమొకటి లోపల వెలుగుచుండెను. లారెన్సు మంచముపై
పండుకొనుటయెగాక గట్టిగ గుఱ్ఱుపెట్టుచుండెను. దానినిబట్టి లారెన్సు
గాఢ నిద్రయందున్నాడని గ్రహించితిని.

దుర్మార్గుల కన్యాయకర్మలం దప్పుడప్పుడు దైవము తోడ్పడుచుండు
నని యెక్కడనో చదివియుంటిని. ఆ మాటనిజము కాదని ఇంతవరకు
భావించుచుంటిని. కాని యిప్పుడా యభిప్రాయమును మార్చుకొనవల
యునని యనుకొంటిని. నా కప్పుడు దైవము చాలవరకు తోడ్పడెను.

లేకున్న నా మనోభీష్టము బడయలేకుందును. నేను దుర్మార్గురాలనని నే నెట్లు చెప్పగలను? లారెన్సు నుంచము ప్రక్కనున్న మేజా బల్లపై విలువైన వస్తువు లనేకములు వెదజల్లినట్లు పడియుండెను. ఒక చోటకొన్ని చిల్లరడబ్బులు పడియుండెను. మరియొకచోట సిగరెట్టుపెట్టె పడియుండెను. ఇంకొక చోట నగ్గిపెట్టెయు వేరొకతావున చేతిగడియారమును, దానిప్రక్కనె తాళముచెవుల గుత్తియు పడియుండెను. ఇంకేమేమియో పడియుండెనుగాని తాళముచెవుల గుత్తిని జూచిన పిమ్మట ఇంకేమున్నవియు జూచుట కోపిక లేకపోయెను.

మెలమెల్లన నాబల్లయొద్ద కరిగి చప్పుడుచేయకుండ తాళముచెవుల గుత్తిని పట్టుకొని పిమ్మట నొకనిముషమటులనే నిలచి లారెన్సువైపు చూచితిని. అతడు కదలలేదు.

అంతట నతిశీఘ్రముగ తేనీరు త్రాగినగదిలోని కరిగితిని. రెండు మూడు బీగములుపెట్టి చూచినపిమ్మట నాల్గవబీగముతో తాళము వీడి సొరుగు బయటికి వచ్చెను. వెంటనే సొరుగులోని కవరు నాజేబులోని కరిగెను. తక్షణమే ఆ సొరుగును మరల లోనికిత్రోసి తాళము వేయుచుండగా నొక యాలోచనతట్టెను.

జేబులో కవరును బయటికి తీసి దానిమీదనున్న లక్కముద్రలను పరిశీలించి చూచితిని. తిరిగి యట్టిముద్రలను వేయుట అంతకష్టమైన పనిగ కాన్పించలేదు. కవరు మా కంపెనీదే యగుటవలన నట్టి వచట నుండకపోవని దలచితిని. దానిపై నేమియు వ్రాసియుండలేదు. లక్కముద్రలపై వేసిన సీలులవంటి దొకటి లారెన్సు మేజామీద చూచినట్లు జ్ఞాపకము వచ్చెను. కంపెనీ కవరులను, కాగితములను, పనివడు నప్పుడుపయోగించుటకు నాన్నగారు కొన్నిటి నింటిలో నుంచుచుండిరి. లారెన్సు మాత్ర ముంచకుండునా యని యా సొరుగులనన్నిటిని శోధించి చూచితిని.

చివర కడుగుసొరుగులో నట్టికవరుల నేకము పడియుండెను. వాటిలో నొకటితీసి దానిలో కంపెనీకాగితములనే కొన్నిటిని పెట్టి నే నపహరించిన కవరువలె కన్పించునట్లు లక్కముద్రలను వేసితిని. ఆపువాని చేతి సంచిలో నంత పెద్దకవరునిమిడ్చి పెట్టుటకెన్ని మడతల నెట్లు పెట్టవచ్చునో యదేవిధముగ దానిని మడచి లక్కముద్రలను స్లైనువేసి నేను తీసిన కవరుండే సొరుగులో నటులనే యుంచి తాళము వేసితిని. ఇంతపని నంతత్వరితముగ చేయగలిగినందులకు నా మట్టునకు నాకే యాశ్చర్యము గలిగెను.

తాళము వేసినపిమ్మట నా తాళముల గుత్తిని యథాస్థానమునం దుంచ నరిగితిని. మరల శీఘ్రముగా దాని నచట నుంచవలయునను తొందరలో లారెన్సు గదితలుపులను గట్టిగ త్రోసితిని. అది చప్పుడయ్యెను. లోపల నడుగిడుసరికి లారెన్సు లేచి మంచముమీద కూర్చుండెను. నిలచినపాటున నా మీది ప్రాణములు మీదికెగిరిపోయినటులయ్యెను. లారెన్సు ముఖవైఖరి బాగులేకుండెను. కాని పూర్తిగ తెలివివచ్చి యుండెను.

"హాలో! ఏమిటిది యంతయును? ఫ్రెండిలు ఏడీ?" అని యతడరచెను.

నా పెదవులు ఎగ్గరగ కఱచుకొని పోయెను. తగినప్రత్యుత్తరమిచ్చుటకు నోట మాటరాకుండెను. నా యెడమచేతిలో నతని తాళముచెవులగుత్తియుండెను. లారెన్సు వాటిని కనుజూడకుండెనా ?

"ఔషధము తెచ్చుటకు వాడు మందులంగడి కరిగెను. వచ్చువరకిచ్చటనే యుందునని చెప్పితిని. నాచేతిసంచి నిచట మరచి యింటికరగితిని. అందువలన తిరిగి రావలసివచ్చినది."

"సరిమె మంచిపనిచేసితివిగాని నాకెంతసేపు నిద్రపట్టినది. సుమారొక పావుగంటసేపు పట్టియుండు ననుకొనియెదను. శరీరమంతయు

పూర్తిగ చెడిపోయినట్లున్నది.”

“బాధ తగ్గించుటకు నేనేమైన చేయగలిగినయెడల చేసెద” నని యుత్సాహము గలుగునట్లు పలికితిని.

లారెన్సు మంచముమీాదినుండి లేచుటకు ప్రయత్నించెనుగాని మరల వెనుకకు పడిపోయెను.

“శ్రమయని యెంచక నీవు చిన్న పనినొకటి చేసిపెట్టివలయునమ్మ లోర్నా!” అని యతడాయాసముతో బలికెను.

“తప్పకుండ సంతోషముతో జేసెద”నని నే నంటిని

“మరియేమియు లేదు. మనమిందాక కూర్చుండిన గదిలోని సొరుగులపెట్టెలో నొక కవరున్నది. పెద్దది. లక్కముద్రలు వేసి యుండును. దాని నచ్చటికి తీసికొని రావలసియున్నది.” అని కష్టముపై మాట్లాడుచు చెప్పెను. “ఒకగడియ యాగుము. నీకు తాళములు కావలయును గాబోలు! ఇచ్చటనే ఎక్కడనో పడవేసితిని.” అని నాచేతియందున్న తాళములగుత్తికొరకు వెదకుచుండెను.

*   *   *   *   *   *

“అబ్బ! వీడేమిచేస్తినాడో?”

“ఏమికావలెను? తాళముచెవుల గుత్తియేనా? అయ్యో! మంచము క్రింద పడిపోయినవి. తీసియిచ్చెదనుండుము.” అని పలుకుచు మంచము క్రిందకి వంగి చేతిలోనున్న తాళముల నాడించుచు పైకెత్తి “ఇవిగో! యివేనా?” అని ఆయనకు జూపించితిని.

తాళముగుత్తిని వెదకియిచ్చినందులకు కృతజ్ఞతను తెలుపుచు తనకు కావలయు చెవిని అనగా నిముషముక్రిందట నేనుపయోగించిన చెవిని దీసి నాకందిచ్చుచు ఆకవరు తెచ్చి తన కిమ్మని నియోగించెను.

నాకపుడు జిత్తు లెక్కువయగుచు వచ్చెను. ఆ లక్కసీళ్ళకవరే సొరుగువందున్నదో రెండుమూడు సారు లతనిచేత చెప్పించుకొని

నియమితకార్యాచరణ కరిగితిని.

నేనటు లరుగుచుండగా ఫ్రెండీలువచ్చెను. లారెన్సు లేచినాడనియు, శరీరమున కొంచెము నెమ్మదిగా యున్నదనియు చెప్పి లారెన్సు నన్ను చేయనియమించిన పనిని వివరించి నేను శీఘ్రముగ నింటికరుగవలసి యున్నది గావున తన చేతికా కవరునిచ్చి యరిగెదనని చెప్పి సొరుగుల పెట్టె దగ్గర కరిగితిని.

ఇప్పటికి లారెన్సు సంగతి పూర్తిగ తెలసినది. రోజులు పూవ పడుకొలది నతడు నీతి దూరుడగుచున్నాడు. నేనుమాత్ర మేమి చేయుచున్నాను ? ఆ కవరులోని కాగితము లతని కమూల్యములైనవి. నా యొద్ద నున్నట్లు సంశయించెనా నన్ను చంపివైన వాటిని తీసికొనును. అందువలన నేనచట మసలుట క్షేమముకాదని వెంటనే వానిని ఫ్రెండీ కిచ్చి యావలి కరిగితిని.

ఇంటికతిత్వరితముగ బోవలయునని యున్నను బస్సుగాని, బండిగాని పనికిరాదని యెంచి పార్కుదాటి శీఘ్రగతి నింటికరిగితిని

* * * * *

నే నెంత త్వరితముగ నడచుచుండినను సంతృప్తిలేకుండెను. మనస్సు మరింత తొందరపెట్టుచుండెను. అతివేగ మింటికి కరిగి యెంతవేగము కవరువిప్పి ఏమున్నాయని నే నువ్విళ్ళూరుచుంటిని.

కవరులో నేమున్నది ?

విక్టోరియావీధికి వచ్చుసరికి నాకాళ్ళు పీకెత్తినవి. ఒడలంతయు చెమట పట్టెను. బండి యెక్కకూడదను సంకల్పము నప్పుడు మార్చుకొని మోటారుబస్సు నొకదాని నెక్కి ఇల్లు చేరుకొంటిని.

మా చిన్నయింటిలో నడుగిడునప్పుడెల్ల నొంటరిగ నేను దానిలో కాలక్షేపము చేయవలసివచ్చినందుల కపరిమితమగు దుఃఖము వచ్చుచుండెను. పూర్వమువలె నది సంతోషప్రదము కాకుండెను. గతమంతో

షములపై గట్టిన గోరీవలె నగుపించుచుండెను. బ్రదికియున్న మనుష్యులు గూడ దయ్యములగుటకు వీలుండునెడల నెడ్డదయ్యము నాగదియంతట నిండియున్నదని చెప్పియుందును. ఆ దయ్యమాయింటియంతట సంచరించుచున్నట్లును, ఆగోడ లతని మాటలనే ప్రతిధ్వనించుచున్నట్లును, ఆ యింటియందలి గాలియంతయు నతని చుట్టపొగతో నిండియున్నట్లును, కుర్చీలు, మంచములు మొదలుగాగల వస్తువులన్నియు నతని స్పర్శనాదుల నభిలషించుచుండినట్లును నాకు తోచెను.

నెడ్డొకవేళ మరణించియుండునేమో, అతని దయ్యము నిజముగ నీ యింటిని కనిపెట్టుకొని యున్నదేమో యను ననుమానము నాకు మరింత భయమును గలిగించుచుండెను. ఒకప్పుడు కాలు సేతులు విపరీతముగ వడకి యేడువవలయునను బుద్ధి పుట్టుచుండెను. ఇదివరకిట్టి యాలోచనలు కొలదిగ కలుగుచుండినను నన్నంతగా బాధింపలేదు. కాని నేటిరాత్రిమాత్ర మవి ప్రబలముగ నుద్రేకించి నన్ను విశేషముగ బాధించుచుండెను. నెడ్డువచ్చి యీయింటియందెచ్చటనో దాగియుండవలయునను పిచ్చినమ్మకము నాకు ప్రబలమగుచుండెను. ఈ సంశయము నివృత్తిచేసికొననిది యేపని చేయుటకును నాకూరట గలుగకుండెను. చివర కిల్లంతయు వెదుకనారంభించితిని. బీరువాలచాటునను వంటయింటియందును, పరుపుక్రిందనుగూడ చూచితిని. ఎంత వెదకిననేమి ప్రయోజనము? నిజముగ నతడచట నుండినగదా కనిపించుట? వంటయింటిలో నొకగిన్నెలో నొకచిట్టెలుక మాత్రమేదియో కొఱుకుచుండెను. అంతకు తప్ప మరియెట్టి సంచలనము గన్పించలేదు.

* * * * *

అయినను ఇంటియందెవరో తిరుగుచున్నట్లు మాత్రముండెను. అందువలన నేను అడుగులనతిమెల్లగ వేయుచుతిరుగుచుంటిని. లారెన్సును హానవచ్చి తెచ్చిన కవరులోని కాగితములను పరీక్షించుటకు ముందు

పడకగది తలుపునకు గట్టిగ గడియవేసి మరియు గూర్చుంటిని.

కవరుమీదనున్న నా ముద్రలు పగులగొట్టబడినప్పుడు నా స్వాంత వస్తువును నేను పరిశోధించునప్పుడెట్లుండునో అట్లనే యుండెను గాని యెట్టిశంకయు గలుగలేదు. ఆకవరులో రెండు కాగితములుండెను. ఒకటి చాలపెద్దది. అది పలకముగ నుండుటయే గాక సిరాలో తడిపి అచ్చువేసినట్లుండెను. కవరునందిముడియుండుట చేత ముడతలుగ ముడిచియుండెను. విప్పిచూడగా నది యొక ద్వీపకల్పపు పటము చిత్రించబడెను. చేతితో నెవరో చాల నేర్పుగ దానిని వ్రాసియుండిరి. నదులు, పర్వతములు ప్రదేశములు, కొండలు, కొండగుహలు, మొదలగునవన్నియు దానిలో స్పష్టముగ గన్పించుచుండెను. అన్నిటికిని వేరువేరుగ అంకెలు వేసియుండెను. ద్వీపములోని భూభాగమునందు సహితము అచ్చటచ్చట అంకెలు వేసియుండెను. వివిధసంఖ్యలయొద్ద చిత్రవిచిత్రములగు గుర్తులు పెట్టబడియుండెను. రంగులు వేయబడకపోయినను అతిజాగ్రత్తగ, మంచి నేర్పుతో వేసినట్లుండెను. సమానమగు స్థలములందు సన్నని రంగులు వేసియుండెను. ఒకచోట యింటిపటముండెను దానిముందు రెండు చెట్లు గలిసియుండెను. ఒకచోట పెద్దబాకా పడియుండెను. ఇంకొకచోట నొక శంఖము పడియుండెను వేరొకచోట నొక మేకయు, మరియొకచోట నొక కుందేలు నుండెను. స్థలాంతరమందొక అడవిమనిషి శూలము త్రిప్పుచున్నట్లుండెను. పటమునందచ్చటచ్చట ముత్యములపై పదమూడు పారలు పడియుండెను. ఈ రకమైనటువంటి కంకెలగుర్తుండెగాని పటమునందెచ్చట నేమియు వ్రాసియుండలేదు.

ద్వీప మెచ్చటిది? దీనికీ పేరెట్లు కలిగెను; అని నేనపుడాలోచింప సాగితిని. ద్వీపాగ్రము సన్నముగను క్రిందికి రాను రాను లావుగను మరల నావలిచివర కొంత సన్నముగను బహు శృంగారముగ చిత్రించిన దాని యాకారము మధ్యమధ్యను సముద్రము భూమిని చీల్చుకొని లోపలికి

బోవుచుండుట వలన నేర్పడిన జలప్రదేశములును, ఆవంపులును, ద్వీప మధ్యమందలి కొండవరుసయు, ప్రక్కలనుండెడి పల్లపు ప్రదేశములును చూచుటకు, "ఫెర్ను" అను అడవి వృక్షములవలె గన్పించుచుండెను అందువలననే దానికి ఫెర్నుద్వీపమని పేరువచ్చెనని యనుకొంటిని.

* * * *

నెడ్డు తండ్రి యీ ద్వీపమునకు ఫెర్ను ద్వీపమని పేరు పెట్టుటలో వింత లేదు. నాచేతులందున్నది ఫెర్నుద్వీప పటమే యని నిశ్చయించుటకు నాకెట్టి సందేహమును గలుగలేదు. ఆనాటి రాత్రి నాన్నగారతి క్రూరముగ నా భర్తను హింసించినపు డతడు గోల్పోయిన కాగితము లందిది యొకటిగ నుండునని నేనప్పుడు గ్రహించితిని.

ఇంక రెండవదో? మొదటిదానియందున్న గుంటలన్నియు దానిలో వరుసగ నేసియుండెను. వాటి ప్రక్క నొక్కొక్కటి రెండేసి మాటలతో నేమియో సాంకేతిక భాషలో వ్రాసియుండెను. ఆసాంకేతిక పదముల కర్థమూహింపవలసినదే గాని యిదమిద్ధమని నిర్ణయించి చెప్పుట కెట్టి యాధారమును గన్పించలేదు. కొంచెము దూరమాలోచించినయెడల నేమైన నూహించుటకు వీలుండునేమోయని ప్రయత్నించి చూచితిని. పారలకు 'సేవకుల స్వాతంత్ర్యమనియు' బాకాకు 'తెల్లజెండా' యనియు శంఖమున్నచోట 'గట్టిగ త్రవ్వుమనియు' నీరీతిగ నేమేమియో వ్రాసియుండెను. ఇదివరకన్నివిధముల తెలిసిన సమాచారమునుబట్టి "సేవకుల స్వాతంత్ర్య" మని వ్రాసిన స్థలములందు బంగారు గనులుండు నేమోయని నే నూహించితిని.

దీర్ఘకాల మీరీతి నానిశీథసమయమునం దాపటము నర్థము చేసికొనుటకై గడపి మరల దానిని కవరులో పెట్టుచుండగా వెనుకప్రక్క నల్లపెన్సిలుతో నేమియో గిలికినట్లుండెను. అక్షరము మొదట చిన్న దగుటయేగాక పటము వివిధహస్తములలో బడినలుగుటవలన నవి

కూరసగాఢముగ గన్పించెను. కాని కొంతసేపు నిదానించిచూచిన పిమ్మట నవి కొంచెము కొంచెముగ నర్థమగుచుండెను. చివరకటులనో వాటిని గ్రహించితిని. లండను నగరమం దొక పెద్దమనుష్యుని విలాసము దానిపై వ్రాసినట్లుండెను.

ఆవిలాస మెవరిది?

ఆపేరు విలాసమెవరిదని ప్రయత్నించి ప్రయత్నించిచూడగా నా పేరే యచట వ్రాసియుండెను. విలాసము మాత్రము నాదికాదు.

“ఎడ్వర్డుభేజునతి, 16 బెల్గ్రామువీథి గ్రీనిచ్”

“తక్షణమే యీకాగితముల నామెకిచ్చి ఆమెభర్త యింటియొద్ద నున్నదియు లేనిదియు తెలిసికొనుము. ఆతడింటియొద్ద లేనియెడల నీకాగితములను “స్లోర్” తీసికొని నీకు తాళముచెవి నీయగలదు.”

అని యాపెన్సులుగీతలతో వ్రాసియుండెను.

ఈమాటలను చదివినపిమ్మట నయిదునిముషములవరకు నాగుండె లాగిపోయినవి. ముక్కునశ్వాస మాగిపోయెను. రాత్రిగుమాస్తాగా స్ప్రింగ్రైశ్ హాలేలున కేగుచుంటినని నాతోచెప్పి నెడ్డు రాత్రులుద్యోగముచేయుచున్న ప్రదేశమిదియా! కడపటిసారి నేనును నెడ్డునుగలసి సంభాషించునపుడతడు గ్రీనిచ్ యందొక గృహములో తనకొక రసాయనపరిశోధనాలయముండెననియు, అచట బంగారుగనులనుగూర్చి తామేమియో చేయుచుండిరనియు, స్ప్రింగ్రైశ్ హాలేలులో పనిచేయుట కల్పితమనియు నాతోచెప్పిన మాటలప్పుడు జ్ఞాపకమువచ్చినవి.

ఓహో! అటులన గ్రీనిచ్‌లో నింకొక నెడ్డుభేజున్న మాట వాస్తవమేనా?

౨౦

ఆరాత్రి నొక్క కునుకైనను పట్టలేదు. నాకిటు లనాలోచితముగ సంభవించుచున్న యీచిక్కుల నన్నిటి నాభగవంతు డేయుద్దేశ్యమున

గలుగజేయుచున్నాడో ఆసంగతి నూహించుట కితరులకు సులభముగ
నుండిన నుండవచ్చునేమో కాని నాకువమాత్రము మిక్కిలి కష్టముగ
నుండెను.

ఒక యాలోచన సరికాదని మరియొక దానిని అది సరిపడలేదని
మరొకదానిని యీరీతిగ నేనెన్నియో ఆలోచనలు చేసితిని. ఆలోచించు
కొలదిని మరింత భయంకరపు టాలోచనలు గలుగుటయేకాని మన
స్సున కెట్టి యూరడియు గలుగకుండెను. రాత్రి పండ్రెండు గంటలు
దాటినవి. కళ్లు పొడుచుకొనినను నిద్ర రాకుండెను. చివర కేమియు దోచక
గాలిలో నానాదిశల కెగురు దూది పింజవలె నెగయుచున్న నాయా
లోచనల నన్నిటి నొకచో ప్రోదిచేసికొనినపిమ్మట సరియైన యాలో
చనచేయుట కనువగునని నిశ్చయించుకొంటిని. ఆప్రకార మొక కాగి
తముపై వాటినన్నిటిని వ్రాసికొనుట మంచిదనియెంచి మంచముపై
నుండి లేచి నగము విడిపోవుచుండిన బట్ట యటులనే నేల జీరాడుచుండ
కాగితమును, కలమును పుచ్చుకొని మేజాబల్లయొద్ద గూర్చుంటిని.
ఆసంచిలో పటమును కాగితమును గూర్చి తరచి యాలోచింపగా
తేలిన సారాంశము నీక్రిందివిధమున నొక కాగితముపై వ్రాసికొంటిని.

* * * * * *

లోర్నా ఫేజను పేరుగల నేను, స్థిరబుద్ధితో నాలోచించుచున్నా
నను నమ్మకముతో నీక్రిందివిషయములను తెలసికొనగోరుచున్నాను:-
లారెన్సుయొద్దనుండి నేను దొంగిలించి తెచ్చిన పటమును, సాంకే
తికపదముల పట్టికయును నాన్నగారితో తాను మాట్లాడిన నాటి
రాత్రి తాను గోల్పోయినట్లు నెడ్డు నాతోచెప్పిన కాగితములలోని
వగునా? కావా? వాటిలోనివే యగునెడల తననుబోలిన పురుషు
డింకొకడున్నాడను సంగతియు, ఆతడు మరణించెనను సంగతియు
తెలిసికొనువరకు కతడా కాగితములను సంపాదించుకొనుట కే

ప్రయత్నింపనేమి?

2. నెడ్డు నా చెన్నగారి యింటి యందు విడిపెట్టి, కోటులోని కాగితములను దొంగిలించుటెవరు? ఈ యింటిలోని పురుషుడేనా? మరి యొకడా?
3. ప్రాస్టుసతి వాటి నెక్కడను చేతనైన దొంగిలించి యుండెనా?
4. ఆమె దొంగిలించె ననుకొనినను, ఆమె కా కాగితముల వలన నేమి లాభము?
5. వింకోపురుషునియం దామెకుండు సంగతి తెలియుగన స్త్రీ కేంతయో ఆవేదనము, అంతరంగనయు గలుగవలయును?
6. రెండవసారి మేము భయులము గలసి సంభాషించుకొనిన పిమ్మట నెడ్డు యెచ్చటికి బోయెను? అక్కడనుండి యతడొక యుత్తరమైనను వ్రాయకుండుటకు కారణమేమి?
7. గ్రీనిచ్ యందలి బెల్మ్యాను వీధిలో 16 వ నెంబరు గృహమందు నివసించుచున్న ఎడ్వర్డుభేజుసతి యెవరు?

* * * * * *

నాకు మనశ్శాంతి కుదిరి, నేను పట్టుకు ముందుప్రశ్నలన్నిటికిని సరియైన సమాధానము కుదురవలయును. లేకున్న నిద్రపట్టదను మాట యటుండ మనసునందలి యలజడి కూడ నేమియు తగ్గదనుమాట వాస్తవము.

ప్రాస్టుసతికిని, నెడ్డునకును ఏదియో దగ్గరసంబంధ ముండితీరుననుసంగతి స్పష్టమగుచునే యున్నది. ఈకాగితములు ప్రాస్టుసతినుండి లారెన్సుతీసికొనుట కేదియో తంత్రము జరుగుచున్నట్లున్నది. ఇంతడబ్బును వెచ్చించిన పిమ్మట నేనుగూడ తనకోరికను నెరవేర్పజాలకుండుటకు లారెన్సు దుఃఖించి ఎన్ని విషయముల తనకు తగిన సహాయము చేయగలిగినను కావలయునంత డబ్బు నిచ్చుటకు

సిద్ధముగనున్న వాడను సంగతిని ఫ్లోరెన్సు గ్రహించి, ఆ కాగితము
లను సంపాదించుపనికి పూనుకొని యుండును.

ఈ కాగితము లెచ్చటినుండి తనకడకు వచ్చుచున్నవో ఆసంగతి
నతడూహింపగలడా? తప్పక నూహించియుండవలయును. వ్యాకరు
అందు వ్యాకుకంపెనీవారి, యాకవరును లక్కసీళ్లును ఆకాగితములును
నాన్నగారి యింటినుండి వచ్చినవని యెవరికైన చెప్పగలవు. ఆ
నెంతయో ప్రయాసముపై సంపాదించిన యాకవరును పటములు సహి
తముగ నేనపహరించితినని లారెన్సునకు తెలియునెడల నతడేమి చేయు
నాయని నాకాశ్చర్యము గలిగెను. కాని నేను వానినపహరించిన ట్లత
డెట్లూహింపగలడు? అట్లూహించుట కెట్టియవకాశమును లేదు.
ముప్పాతిక ముప్వీస మతని సంశయమంతయు ఫ్లోరెన్సుమీదనే
యుండును గాని నామీద నుండదు.

కాని నేనెటులనో యా కాగితముల నపహరించితినని ఫ్లోరెన్సు
సంశయింపవచ్చును.

ఈ రెండవభేజునతినిగూర్చి తలచునపుడెల్ల నాకపరిమితమగు అను
మానము గలుగుచుండెను. అనుమానము కలుగుటయెగాక హృదయ
మసూయా యీర్ష్యాభావముల దందహ్యమాన మగుచుండెను. ఆమె
గురించి యేమి యాలోచించుటకుగాని ఏమి వ్రాయుటకుగాని నాకు
ధైర్యము లేకుండెను. నా సాహసమంతయు నచట సముద్రమునకు చెలి
యలికట్టవలె నాగిపోవుచుండెను.

ఎట్లయిన నేదియో యొక సమాధానము కుదురవలయునుగదా!
లేకున్న మది కూరటగల్గుటెట్లు?

అవును మనము శాంతింపవలెనన్న నాప్రశ్నకుగూడ నేదియో
సమాధానము కుదురవలయును. నేనిపుడుచేయవలయుపను లన్నిటియం
[illegible] ముఖ్యమైనది.

ఇటీవల కొన్ని మాసములనుండియు నాకనేకవిధముల విషాదాశ్చర్య ముల నొసఁగూర్చుచున్న యీనెక్లసు నన్ను పెండ్లియాడుటకు ముందు వేరొకతెను చేపట్టియుండెనాయని నాకు విపరీతమైన యనుమానము కలిగెను. ఆవిధముగ పెండ్లియాడినట్లిపుడు స్పష్టముగ గన్పించుచునే యున్నది. అయిన నాయంశము పూర్తిగ ఋజువగువరకు విడువరాదు. అదియె నా ప్రధమకర్తవ్యము.

తక్కిన రెండుకాగితములతో సీప్రశ్నలకాగితమునుగూడ జేర్చి కవరు నంటించి దాని నెచటదాచిన భద్రముగనుండునోయని తగినతావునకై వెదకుచుంటిని. అప్పటికి రాత్రి రెండుగంటలైనది. ఆకట్టను దాచుటకై నేనిల్లంతయు దిరుగుచుండగా కవరు విప్పుటకు పూర్వ మింటియంతట సంచరించుచున్నట్లు తోచిన దయ్యపువ్యక్తి మరల నన్ను వెంబడించుచు న్నట్లు నాకు తోచెను. అనుకూలస్థలమనితలచి నేనాకాగితములకట్ట నెచట దాచ ప్రయత్నించినను ఆదయ్యపువ్యక్తి నాప్రక్కనె నిలచి యది భద్రమగు తావుకాదని చెప్పుచున్నట్లు నాకుతోచుచుండెను.

ఎన్నెన్ని రహస్యస్థలములనో శోధించి విసిగి చివరకు స్నానముల గది కిటికీమీదనున్న లావుపాటిక్రపలకకొక మేకుకొట్టి ఆపలకకును, ఆవలిగోడకును మధ్యనున్న ఖాళీస్థలములో నొకపాలచట్టిని వ్రేలాడ గట్టి దానియందీకవరును భద్రముగ దాచితిని. పాలచట్టి నాయిరుకు సందులోనిముడ్చుట చాలకష్టమయ్యెను. అయిన నాపనినెటులనో నిర్వ ర్తించితిని.

అప్పటికి మనసులో కొంతశాంతికుదిరి మంచముపై పండుకొంటిని. తక్కినమూడుగంటలుకూడ భయంకరమగు కలలతో గడచిపోయెను. పెక్కుసారులు నిద్రనుండి త్రుళ్లిపడి లేచుచుంటిని.

ఉదయము పనిమనిషివచ్చి గుమ్మములోనెవరో ఫ్రెండిలు అను వతడు చాలసేపటినుండియు వేచియుండెనని చెప్పెను. ఆతనిదా

తొందరపనిమీఁద నాపెదతండ్రికిఁ నాహ్వానము లారెన్సు యొద్దనుండి వచ్చెనట !

ఇక నేమున్నది! ఆమాట. వినినంతనే నరములు పటుత్వము తప్పి పోయెను. రాత్రియంతయు నిద్రలేకపోవుచుండ నిన్నరాత్రి యతని యింట చౌర్యమొనరించి నేను తెల్లవారకుండగనె మరల నతని నెట్లు చూడగలను? ఎంతసాహసబుద్ధినైనను నాకింతత్వరలో లారెన్సును జూచుట కేమియు ధైర్యము లేకుండెను. లారెన్సు నన్ను సమాధాన మడుగదలఁచియె ఫ్రెండిని పంపియుండును. లేకున్న నింత వేగమేల పంప వలయును? అట్లయిన నన్ను నేను అనుమానింపడని నేనంత ధైర్యముగ నూహించుకొనినదంతయు భ్రాంతియేనా? గుమ్మములోనున్న ఫ్రెండిని జూడ నరుగునపుడు పెద్దనేర మొనరించిన దుండగీడు న్యాయాధికారి సమక్షమున కరుగునపుడు కలుగు యమయాతనవలె నాయంతరంగము పలువిధముల పశ్చాత్తాప మొందుచుండెను. వానిని జూచునంతనె నాకుపద్రవమైన భయసంభ్రమములు గలిగినవి విచారమంతయు మూర్తివంతమయి యతని ముఖమునం దావేశించెనో యనునట్లున్న వాని భయంకర నిటలతటముగాంచి లారెన్సు మరణించెనేమోయని నేను కలవరమొందితిని. ముఖమంతయు నల్లబడి పిచ్చియెత్తినవానివలె వాడు టోపీ త్రిప్పుకొనుచు పెదవులను కఱచుకొనుచుండెను. నేను వానితో మాట్లాడుటకై కచేరిగదిలోనికి వచ్చునరికి గడియారమొని మిదిగంటలు కొట్టెను.

వానిని జూడగనే, "ఓరీ యముడా? ఏమిజరిగిపోయినది?" అనీ పెద్ద కేక వేసితిని.

నిజముగ లారెన్సు మరణించి యుండు నెడల నేనే చేజేతుల జంపిన దాననగుదునని విసుగుకొనుచుంటిని.

"సాధ్యమైనంత త్వరలో మిమ్ము తోడ్కొనిరమ్మని దయ్యాకుగా

[illegible] ఫిస్టులో [illegible] వేచియున్నది. బయట [illegible] ?"

"డ్యాకుగారికి మరల నేమైన ప్రమాదము సంభవించినదా యేమి?

"లేదు. [illegible] మునుపటికంటె నయముగనున్నది."

"అట్లయిన సంతోష[illegible]! నేనింక కాఫీయైన పుచ్చుకొనలేదు నాశరీరము [illegible]."

"డ్యాకుగారు [illegible] వేచియున్నారు మీరచటికి వచ్చిన వెంటనే కాఫీపుచ్చుకొనవచ్చును. నేనందులకు తగి యేర్పాటులను చేసెను. ఆలస్యముచేయక వెంటనే దయచేయుడు.

"[illegible] చేయవలెకాక, ఎందులకింత తొందరయని నాకనుమ నము. నీకాసాంత్రము తెలియకపోదు. డ్యాకుగారు మునుపటికంటె నయముగనున్నారని చెప్పుచున్నావు. అట్టి స్థితిలో కాఫీచుక్కనైన పుచ్చుకొనకుండ పరుగెత్తుకొని రావలసినంత యవసరమేమి వచ్చినది?

నిజముగ నాకచటికి వెళ్లవలెనను లేదు. ఎట్టులైన అడ్డంకులు చూపి తప్పించుకొనవలయునని యుద్దేశించుచుంటిని. లాచెన్సునకు తప్పకుం నామీద ననుమానము కలిగియుండును. నేనాపనిచేయలేదని గట్టి చెప్పుటకు కొంచెమైనన్వ్యవధి యుండవలయును. ఊహాపోహాలన్నియు కుదిరి ఆందోళనయంతయు సంతరించి మనసు కుదుటబడినగాని నేరస్థు నిర్దోషులవలె నటింపజాలరు. మనసు కుదుటబడుటకు నాకు మ కొంచెము వ్యవధి కావలసియుండెను.

ఫ్రెండీలు ప్రవర్తనము మరింతనిగూఢముగనుండెను. వాడు గూ విపరీతభయాక్రాంతుడుగ గన్పించుచుండెను. పురుషముఖమం ద వింతభావసమ్మేళనము నేనిదివరకెన్నడు గాంచలేదు.

"మీరు రావలసినపని చాలముఖ్యమైనది. లేకున్న నేనిపుడి టికి వచ్చియుండను. దాని వివరములను మీకేమియు చెప్పవల

త్యాకుగా రాజ్ఞాపించిరి. అయిననొక్కమాటమాత్రము చెప్పెదను. మీరుగాని, మంచి తెలివి తేటలుగల మరి యేస్త్రీగాని వెంటనే యచటికి రావలసిన యవసరము వచ్చినది. తమబాగోగుల గోసమారుగా వృత్యాకుగారు మీరేరావలయునని కోరిరి.”

ఫ్రెండీలు నెంత బలవంతము చేసినను మరి కార్యము లేకపోయెను. ఈకడపటివాక్యము నాకు మరింత భ్రమకలిగించినది. నేను “మంచి తెలివి తేటలుగల స్త్రీలలో” గణింపదగినదాననేనాయని యనుకొంటిని, గాని యేస్త్రీయైన చాలుననుటలో కాగితముల దొంగతనమునకును ప్రస్తుతకార్యమునకు నెట్టిసంబంధము లేదని నిశ్చయించుకొంటిని. అందువలన ధైర్యము తెచ్చుకొని వెంటనే బట్టలను మార్చుకొని ఫ్రెండీలుతో బండినెక్కి వరాంటురోడ్డునకరిగితిని.

ఫ్రెండీలు యేలనో చాలభయపడుచుండెనని యిదివరకు చెప్పియుంటిని. మేము లారెన్సు మేడసమీపమునకు వచ్చుకొలది నతడూపిరి బిగియబట్టి మేడగదులదెస నిదానించిచూడ నారంభించెను. నేనుగూడ నటులనే చూడ నారంభించితిని. మేడపై కిటికీ తెరలచాటున లారెన్సు నారాకకెదురుచూచుచు నిలుచుండెను.

నేనతివేగముగ మీదికి పరుగెత్తితిని. లారెన్సు మధ్యసావిడిలోనికేతెంచి నన్ను కలిసికొనియెను. నేనచటి కరిగినయంతనే యతడు రెండుచేతులు నాభుజములమీదపడవైచి మెలుగురాసినకుత్తుకతో నిట్టువలికెను.

“లోర్నా! నీవువచ్చితివి. నేనింక బ్రతికితిని. దైవమా నీకు వేనవేలు నమస్కారములు.”

అచటివస్తువులన్నియు తారుమారుగ పడియుండెను. లారెన్సు వెర్రివానివలె వ్యవహరించుచుండెను. తలయంతయు జింపిరిజింపిరిగా నుండె నాచోట కసవ్యాయముగా నుండెను. సుగంధద్రవ్యములు శిర

జిమ్మినట్లు గదియంతట వాసన గొట్టుచుండెను.

"ఏమి జరిగినది?" అని యడిగితిని. లారెన్సు నాకేమియు ప్రత్యుత్తరమీయక యొక కుర్చీలో కూలబడి చేతులు రెండింటితో ముఖము కప్పుకొనియెను.

"నేను దారుణహంతకుడను. నరహత్యగావించినట్లున్నది. ఇప్పుడే అందఱువచ్చి నన్ను కొరత వేయుదురు. రాత్రియంతయు నీవిచటనే యుంటివనియు ఆమె కాలుజారి పడిపోయినదనియు, పడిపోవుచుండగా నీవు చూచితివనియు నేనామెను ముట్టనైన ముట్టలేదనియు నీవు ఋజువు పలుకవలయును."

అనుచు నతడు తెఱచుగ మంచమునకడ్డముగ కట్టియున్న తెరవైపు చూచుచుండెను. సిమ్మలు మూర్ఛవచ్చినట్లైపోయి తక్షణము తెలివి తప్పిపోయెను. మంచముపైపు చూడగ నచట చలనములేక రక్తవిహీనములయి పాలిపోయిన పాదములు రెండు నాకగపడెను.

మరల స్మృతివచ్చిన పిమ్మట "ఎవరది లారెన్సూ?" అని యడిగితిని.

"ఫ్లోరెన్సు"

"మరణించినదా?"

"ఆఁ! మరణించినదనియే నాయూహ"

"డాక్టరునకు వర్తమానముచేసితివా?"

"లేదు."

"ఎందుకట్లు చేయలేదు?"

"ఏమిజరుగునో యను భయమువలన"

"అనగా నీవామెను చంపితివా యేమి?"

నా కనుమానము, భయోద్రేకము, విపరీతముగా నున్నను, లారెన్సు అంతటి ఘోరకార్య మొనరించునని యనుకొనలేదు. అయినను చలన విహీనముగ పడియున్న పాదములను తప్ప ఆమీదికి మరిచూడ,

సాహసించలేకుంటిని.

చప్పుడేమియు గాకుండ గ్రంథాలయములోనికి వచ్చెను. సంగతి సంద ర్భము లెట్లున్నవో తెలిసికొనుటకు నాకు నేమియు తోచకుండెను. లేపైన యుండిన రక్షించుటకో తెలియకుండెను. నా నుండి పొన్నని మేమెవరము చూచితిమి.

మతిభ్రమణమువలన లారెన్సుకు మూర్ఛవచ్చుచున్నట్లుండెను అది చూచి నేనాతని చేయిపట్టి, కదిపి తెలివి తెప్పించి "ఏమి జరిగినదో వెంటనే చెప్పుము. త్వరగా వెంటనే డాక్టరుకడ కేగవలయును" అని పలికితిని.

"వలదు. నాయనా! ఒక్క క్షణము మాత్రము... అంతయు వివరముగ జెప్పప్రయత్నించెదను. నిన్నరాత్రి నేనామెతో తగవుపడగా మూర్ఛాపస్మారము వచ్చినయుండి తెలివిచ్చితిని. నన్ను ఆమె మోసగించినదని నా సత్యముల నామెకడనుండి తెలిసికొనవలయునని యెంచి తెలివి వచ్చినతరువాత ఎంత ప్రశ్నించినను ఆమె మోసము చేయుట లేదని ప్రమాణము చేసెను. ప్రబలనిదర్శనములను జూపి ఋజువు చేసినను కూడ నామె చేసిన కల్ల లాడుచుండెను."

ఆ వ్యవహారమంతయు దేనినిగూర్చి జరిగెనో నాకు పూర్తిగ తెలి యును. మర్చినమకన్య నిజముగ మరణించినమొదలు లారెన్సు చేసిన దారుణపాతకములో సగము మాత్రము నాగియొయుసి యూహించుకొంటిని.

"తరువాత?"

"తరువాత నేమున్నది! నేను ఋజువు చూపినను కూడ నేరమొప్పు కొనదాయెనని నాకు పట్టరాని కోపము వచ్చెను. ఇద్దరము తీవ్రముగ వాదింప నారంభించితిమి. చివరకు నాకు కోపోద్రేకమున నోడలిపై [illegible] తప్పిపోయెను. నాచేతికందిన దేదియో దాని నందుకొని [illegible] దెబ్బ కొట్టితిని. దురదృష్టవశమున నది యినుపపట

కారుగ పరిణమించెను.”

లారెన్సు వెర్రి చూపులతో నీమాటలను చెప్పినప్పటికి నాకు పట్టలేనంత భయము కలిగి, శరీరమంతయు గడగడ వణకసాగెను. లారెన్సు మూర్ఛయో లేక మూర్ఛనొందుచుండెను. అంతట ఫ్రెండిలు దెస తిరిగి “ఆమె నిజముగ చనిపోయినదా?” యని యడిగితిని.

“ఏమో తెలియదు. చనిపోయినదనియె యనుమానము. నేను మీయొద్దకు పరుగెత్తుకొని వచ్చునప్పటికి జీవముండెను. పిమ్మట నాకస్మికముగ నేలకూలెను. అందుచేత పూర్తిగ మరణించెనో లేదో చెప్పజాలను. డాక్టరు గారు మాత్రము మరణించినదనిరి.”

“మీరు వెంటనే డాక్టరుదగ్గరకేల పోలేదు?”

“డాక్టరుగారు నన్ను పోనీయలేదు.”

“నీవిప్పుడు వెంటనే డాక్టరు దగ్గరకు పోవలయును లేకున్న టెలిఫోను ద్వారా చేసియైనను డాక్టరును పిలువవలయును. క్షణమైన నాలస్యము చేయుటకు వీలులేదు.”

ఫ్రెండిలు నా మాటలను విని యేమనునోయని యతనివైపు చూచెను. ఆయన కేమి చెప్పుటకు శక్తిలేకుండుటను గాంచి మరల నా దెస తిరిగెను.

“డాక్టరున కేమని చెప్పవలయును?”

“గొప్పప్రమాదము జరిగినది. ఆకస్మికముగ నొకయువతి యిసుకకుంపటి పైబడినదని చెప్పుము. ఎటువంటి రోగము కుదర్చవలసి యున్నదో ఆసంగతి యతనికి సూచించిన జాలును.”

“ఫ్రెండిలు వెంటనే యాఫీసులకు పోయెను. నేనెప్పుడును నా జన్మ మధ్యమున జేయనొల్లని పని నారోజున జేయుటకు ఉపక్రమించితిని. మెల్లగ లేచి మంచమునకు అడ్డముగ గట్టిన తెర నావలకుదీసి సనసన్నగ మంచము

దరి కరిగితిని."

నిజముగ నామె మరణించినదని నాకు కూడ తోచెను. తలమీద కొప్పంతయు రక్తముతో తడిసి గట్టిగ పిడచకట్టుకొనిపోయెను. తలచుట్టు నొక తడితువాలు గట్టియుండెను. బహుశ ఫ్రెండిలు ఆకట్టునట్లు కట్టి యుండవలయును. శరీరమంతయు పాలరాతిబొమ్మవలె తెల్లబారి యుండెను.

ఆమె కన్నులు సగము తెరచియుండెను. పెదవులు కొంచెమెడబడి యుండెను. ఆమెవైపు జూడగ జీవించులక్షణ మొకటిగూడ నాకు గనుపించలేదు. ఆమంచముసమీపముననే నేలమీద లావుపాటి యిత్తడి పటకారు పడియుండెను. ఈయుల్లరియుంకటి కదియె కారణమైయుండునని యూహించి యెదుట మండుచున్న కుంపటిలో దానిని పడవైచితిని.

లారెన్సు నప్పటిలో కాపాడదలచితినో లేదో దైవమున కెరుక. కాని నాకతనిపై మాత్రి మమితమగు నసూయ జనించెను. పాపిష్టి డబ్బుపై నపరిమితమగు పేరాస గలిగియుండుటవలన నతడెంతటి సాహసకృత్యములనైన చేయుచున్నాడు. కొలతదీయదగిన మహాపాతకిని జేసి యతని నీయవస్థకు తెచ్చిన దాబంగారుగనుల కాంక్షయె గాని వేరుగాదు. పాపమాచిన్నది ఆతనికీపాడుపనులన్నిట దోడ్పడుచున్నది. అటువంటి యామె నీదుర్మార్గుడు స్వహస్తమున నింతటిదెబ్బ కొట్టెను. ఇంక యేమి చేయుడు ?

ఈపాపిష్టి వ్యవహారమున నాపాలుగూడ లేకపోలేదు. లారెన్సున కప్పటి పరిస్థితులలో నిజముచెప్పి యతనిధనకాంక్ష యెట్టికార్యముల నొనరించుచున్నదో నిరూపింపవలయునని బుద్ధిపుట్టి సాహసించి యిట్లు పలికితిని.

"నిన్నా మోసగించిన దనుకొని యామెను చావగొట్టితివి. [illegible] నిన్ను మోసగించినది నేనుగాని యామె కాదు. పాపము

నిష్కారణముగ నిరపరాధిని నట్లు బాధించితివి. ఆమె నిన్నేమియు మోసగించలేదు. నీవు నిద్రపోవుచుండగా నీ తాళపుచెవుల నపహరించినది నేను. క్రొత్తకాగితములను మార్చి నీచేతికిచ్చిన కాపీను తయారు చేసినది నేను. ఆకాగితములను నీచేతికిచ్చిన సంచికవరు నపహరించి దాని స్థానమున దొంగకవరు నీకిచ్చినది నేను. ఫిన్నుప్స్పలమును భద్రపరచి గాపాడుకొన్నది నేను. ఇప్పుడవి నా స్వాధీనమందున్నది."

అని ధైర్యముగ చేజేసిన తప్పిదము నొప్పుకొంటిని. ఆసమయమున నతనికి భయపడవలసిన యవసరము నాకేమియు గన్పించలేదు. అందువలన నతని కిప్పటికైన కొంత బుద్ధివచ్చి మంచిదారిలో పడు నేమోయని నిజము వచించితిని. మంచముమీద నొడలు తెలియక పడి యున్న యీ నిర్భాగ్యురాలికి కొంతన్యాయము నొనగూర్చితినని సంతస మైన బొందవలయునను నాయూహ.

లారెన్సు కోపము పట్టజాలక అంతకంటె నప్పటిలో జేయునది యింకొ కటి తోచక నావైపు నిదానించి చూచుచు నిలుచుండెను. దుర్బలత్వము వలన నిలువలేక మరల సోఫామీద కొంగిపోయెను. ఇంతలో తలుపు తెరచుకొని ఫ్రెంషీలు లోపల ప్రవేశించి డాక్టరు వచ్చెనని చెప్పెను.

౨౧

డాక్టరు మాకు క్రొత్తవాడు. దగ్గరగానున్నవారి నెవరినో ఫ్రెంషీలు ఫోనులో పిలిచెను. అతడా ప్రక్కసందులో నివసించుచుండుట వలన వెంటనే రాగలిగెను.

ఇప్పటికిని నాకాడాక్టరు రూపము కళ్లకు పటముకట్టినట్లున్నది. అతడు చాల మంచివాడనియు, మనసు మిగుల నిర్మలమైనదనియు, గొప్ప యనుభవమును, బహు నెమ్మదియు, సామర్థ్యముగలవా డనియు అతనిని జూచినతోడనే నాకు స్ఫురించెను. అత డెంతేనియు

స్నేహపాత్రుడను అంతటికిని. ఇప్పుడు మా [illegible] హస్తములో [illegible] చెప్పు [illegible] డను యెవరికైన వచ్చును.

చిరునగవు [illegible] అతడు నాపై [illegible] దేసితిని, ఆతడే [illegible] "మీకే దియో ప్రమాదము జరిగినదను కుంటాను." అని పలికెను.

ఫ్రెండిలు ద్వారమధ్యమున నిలచుండెను. భయముచే వాని దౌడలు పచ్చబారిపోయెను. దంతములు కొట్టుకొనిపోవుచుండెను.

ఇంతలో డాక్టరు చెనంజ్ఞచే మంచముదరికి కొనిపోయి యెటులనో "ఈమె నా స్నేహితురాలు. అకస్మాత్తుగా [illegible] మూర్ఛ పడిపోయినది. తలపై పెద్దగాయము పడినది." అని చెప్పి వేయి గలిగితిని.

"అటులయేనా? సరియు." అని [illegible] లోపల్లు నాసూన్యముగ పలికి యూరకుండెను. [illegible] గలిగించెను.

చలనమేమియు లేక శవమువలె భయోత్పాదకముగ పడియున్న యామనిషిని ముట్టుకొని ముఖమువంక నొకగడియసేపు సిద్ధాంతించి చూచి తరువాత ఫ్రెండిలువైపు తిరిగి "పెద్దగిన్నెలో" గిన్నెడు వేడి నీళ్ళను నాలుగైదు తువాళ్లను తీసుకొనిరమ్మని నియమించెను. ఫ్రెండిలు పనిమీద సరిగినపిమ్మట నతడామె కుడిచేతిని పట్టుకొని తనచేతిగడియారమువైపు చూచుచుండగనే కనులు చీకటులు గ్రమ్మినట్లయి అంతయు గాఢాంధకారముగ పరిణమించెను. తరువాత నేమి జరిగెనో నాకు తెలియలేదు. తెలివివచ్చి చూచుసరికి నేనొక సోఫామీద పండుకొని యుంటిని. కుర్చీలో కూర్చున్నదానను సోఫాపై నెట్లు పండుకొని [illegible] యాలోచించుకొనుచు డాక్టరువైపు చూచితిని. చేతిగడి

యారము నను జూచుచు ప్లోరెన్సు చేయి నటులనే పట్టుకొని నిలిచి యుండెను. ఆతని ప్రక్కనె లారెన్సు నగము చచ్చినవానివలె నిలబడియుండెను.

"ఆమె మరణించలేదుకదా ?" అని యతడడిగెను.

"లేదు లేదు. రక్తము మాత్రము చాల విశేషముగ పోయినది. దెబ్బ సాధారణమైనదె. కాని కట్టు మాత్రము బాగా లేదు. అంగాంగముల యొక్క నరక్తము స్రవించినది. నాకు రెండు తెల్లని గుడ్డల నీయగలరా? ఆమెను కొంచెము మెత్తగ లేపుచున్నది. మీరామెయొద్ద బ్రాందీ సీసాయున్న యెడల కొంచెము తెప్పించుము. కాని క్రిందపడి పోయినదానికి మీరు నొకదుప్పటిగాని, కంబళిగాని కప్పునెడల ఆమెకు కొంత యుపశాంతి కలుగగలదు." అని యాతడెంతయో నెమ్మదిగ జెప్పెను.

పిమ్మట నతడు ఆ గుడ్డను కావలెనని కోరెను. ఆ కట్టులో సరి లేనందున నప్పటికప్పుడు తానే యొక కట్టును తయారుచేసి పచ్చని కాగితముల కట్టి దెబ్బతగిలిన స్థలమును సూచెను. డాక్టరుల లోనంత సిగ్గు పడువారిని నేనెచ్చటను జూడలేదు

అతడు ఫోర్టు పాటునకై యెంత శ్రమ నొందుచున్నాడో యని నేను తలచుచుంటిని. ఇంగ్లాండునే తన పాటు తెప్పకొని మాగాణము గూర్చి యపోస్టు వ్రాయుట కేవేవో ప్రశ్నల నారంభించునని యనుకొంటిని. కాని క్రిందికి మాత్ర మెచ్చట లేని ధైర్యము వచ్చెను. డాక్టరు చెప్పుటవలన తడవుగ నతడన్నిపనులను తృప్తికరముగ నిర్వహించుచుండెను.

పిమ్మట నతడు పూర్వపు కట్టును తొలగించి గాయమును మెల్లగ కడుగ నారంభించెను. అంతట రోగి మెల్లగ కదలి యొకసారి మూలిగెను.

"ఆఁ అవును. నేనెఱుగుదును. కొంచెము నొప్పిగానుండును.— [illegible]యుటలోనే నొప్పి పోయి నీవంతట పిమ్మట బాగుగ నుండగలవు.

అదిగో చూడు చూచితివా? ఆఁ అదిగో!”

ఆయన కంఠస్వరమునించుకంతయైన రూపించవలయునని నాకెంతయో కుతూహలముగనున్నది. కాని కంఠస్వరనిరూపణము వ్రాతలో నెట్లు సాధింపవచ్చును? మిక్కిలి మెల్లగ, సరిశాంతముగ నామె కోదార్చుచు పలికిన సుస్వరారోహణావరోహణవ్యాసములె యెట్టి రోగికైన తగిన యుపశమనము గలిగింపగలవు.

లారెన్సు ఆతని శ్రమనుజూచి కండ్లవెంబడి నీళ్ళు కార్చుచుండెను. ఫ్రెండిలాతని చికిత్సవిషయము గ్రహించి వెంటనే మరియొక గదిలోనికి తీసికొనిపోయెను.

ఇంతలో మర్సినసునకు తెలివివచ్చెను. ప్రాణము మెల్లమెల్లన ప్రాకుచువచ్చి యామెలో ప్రవేశించుచుండినట్లు నాకు తోచెను. ఆకన్నులిదివరకువలె కళావిహీనములుగాక తేజోవంతము లగుచుండెను. ఆమె శరీరచ్ఛాయగూడ మారుచుండెను. పెదవులెఱ్ఱపడనారంభించెను. నాకు గూడ పట్టలేనంత దుఃఖము వచ్చినది.

“అదిగో! నేను చెప్పలేదా? ఇప్పుడు కొంత నయముగనున్నది. కాదమ్మా? నకుతగిలిన దెబ్బ ఛండాలపుదెబ్బ! ఎట్లుతగిలినదమ్మా అది!”

మర్సినసు బ్రతికినను గూడ ప్రశ్నలబాధావిడి మాత్రము తప్పలేదు. ఆమె యేమిప్రత్యుత్తరము లిచ్చునోయని, యాత్రముతో చూచుచుంటిని. మేమందరము చెప్పునది సత్యమనియు, లారెన్సు తన్ను చంపప్రయత్నించెననియు, చెప్పుట కామె కెట్టి యభ్యంతరమును లేదు. అయిన నామె యేలనో నిజము చెప్పలేదు.

“ఏమి జరిగినదో నాకు జ్ఞాపకము లేదు.” అని హీనస్వరమున బదులు [illegible]

[illegible]?”

[illegible] తూలి పడిపోయినట్లు జ్ఞాపకము” అంత డాక్టరు

నావైపు తిరిగెను.

"దెబ్బ తగిలినప్పుడు మీరెచట నుండిరి?"

"లేదు. మాయమ్మ నేటియుదయమె నాకు కబురంపెను."

"ఆలాగునా! అట్లయిన దెబ్బ నిన్నరాత్రి తగిలినది కాబోలును!"

నే నతని ముఖముచూడలేక ప్రక్కకు త్రిప్పుకొంటిని. ఆయన మనసునందప్పుడేమి యాలోచించుచుండెనో నేను గ్రహించితిని.

"అవును. నిన్నరాత్రియె తగిలినది. మొదట నది యంత పెద్ద దెబ్బగ తోచలేదు. అందువలన తామె కట్టు కట్టవచ్చునని తలంచిరి గాని సమముగ కట్టలేకపోయిరి." అని మరియేమియు చెప్పజాలక నూరకుంటిని. లారెన్సు నేను చెప్పినదానికంతటికి కంగీకరించి యూరకుండునో లేక ప్రతికూలముగ నేమైన చెప్పునోయని జంకి యూరకుంటిని. లారెన్సుజేసిన దుర్మార్గమును కప్పిపుచ్చుచు నిట్లు చెప్పుట ఫ్లోరెన్సునకు రుచింపదని నాయుద్దేశము. కాని యామెకూడ యదార్థమును గప్పిపుచ్చక వీలులేదు. అవివాహితయగుకన్య అర్ధరాత్రి సమయమున నవివాహితునిమేడపై నుండుట యెవరికైన సంశయాస్పదముగ నుండునని యామెకు తోచకపోదు.

"అవు"నని డాక్టరు తలనూపి యూరకుండెను. ఆమెను వెంటనే "నర్సింగుహోము"నకు తీసికొనిపోవుట మంచిదనియు, ఆవెంటనే తానొక నర్సునచటికి పంపనెంచెననియు, గాయమునుకుట్ట వలసి యున్న దనియు, రోగి కొన్నిదినములు విశ్రాంతితీసుకొనవలె ననియు చెప్పి యతడింటికరిగెను.

ఫ్లోరెన్సు నడుగగా నామె యందుల కంగీకరించెను. పిమ్మట నొక యరగంటలో నామె నాదగ్గరనున్న ఆసుపత్రిలో చేర్చితిని.

పాపము లారెన్సువిషయము నందామె [illegible] చేయలేదు.

ఆమెనాసుపత్రికి పంపినపిమ్మట నాయుడావిడి యంతయు తగ్గి నానం గతినిగూర్చి తలపోయసాగితిని. ఈవిచిత్రనాటకములో నేను చేసిన చౌర్యమును లారెన్సునకు చెప్పినసంగతి జ్ఞాపకము వచ్చెను.

ప్రొద్దున భోజనము లేనందున బ్రాందీలు సోడా లేనీరు తెప్పించి త్రాగుచుండగా లారెన్సచటకు వచ్చెను. ఉద్దేశపూర్వకముగ నత డచటికిపోయి ఫ్లోరెన్సు నాగల కరిగినపిమ్మట బ్రతుకు జీవుడా యను కొని ఈవలకు వచ్చినట్లుండెను. ఇప్పుడాతని ముఖము కొంత వికసించి నది. భయము చాలవరకు తొలగించినది. మొదట నేను వచ్చినపుడు చూచిన ముఖవైఖరికి యిప్పటి వైఖరికి చాల భేదము గన్పించు చుండెను.

ఆతని జూడగనే యాతని దూడగముసంగతి నాకు జ్ఞాపకము వచ్చెను. నేను చేసిన తప్పున కతడింకొకని చంప బ్రయత్నించిన సంగతియు, నేనాయంశము నతనితో బ్రసంగించిన సంగతియు జ్ఞాప కము వచ్చెను. కాని ఇప్పుడే జరిగినగొడవ నంతటిని జూచుచు నన్ని పుడు హింసించుట కతడేమియు బ్రయత్నింపడని యెరుగుదును.

నేనిటు లాలోచించుచుండగా నతడు నాయొద్దకు వచ్చెను. ఆతని కన్నులయం దేదియో చెప్పలేని భాష వ్యక్తమగుచుండెను.

"అట్లయిన నీవా యీపనిచేసినది దొంగా ? నీ చేసినపనికి వారి పుడు నన్నురితీసి యుందురేమో"

నతడిట్లు పలికెను.

"ఆ పదునాలుగేండ్ల [illegible] తెలిసెను?" "మెల్లగ పెద్దమనిషివలె నాయింటిలో ప్రవేశించి ఇట్టి దొంగపని చేయ వచ్చునా?"

"సీయాస్త్రీని నే [illegible] చదివెదే." "అది మరియొకరి యాస్తియని నీయూహ?"

తన వాక్కుగ భావించి [illegible] సమూహంకారపు పరుష వాక్యములు నాకు [illegible]. "నా కర్తన" అని వెంటనే చెప్పవలయునని నాకు తోచినది. కాని అట్లు చేయుట తెలివితక్కువగ పరిణమించునని యెంచి "అది ఎక్కడ [illegible]" అని చెప్పితిని.

"అలాగునా! మంచి తెలివిగలదానవె! నీ తెలివికి చాల సంతోషించితిని కాని వానిని మాత్రము వెంటనే తెచ్చి మరల నాకిచ్చివేయుము. లేకున్న—"

"లేకున్న ఇప్పుడిట్టి [illegible] పటుకారును నామీద గూడ ప్రయోగించెదవా? [illegible] నీకు [illegible] ఇంకను బుద్ధిరాలేదు. ఇప్పుడె మరి యొక [illegible] నీవేమిచేసినను [illegible] నీకీయ నుద్దేశింపలేదు. నీవెంత ప్రయత్నించినను నేను దానిని దాచియుంచిన తావు నెఱుగజాలవు. అట్టిప్రయత్నమువలన వృథాప్రయాసము గలుగునేగాని లాభముండదు."

అనుచునేను చేతులకు తొడగికొనిన "గ్లోవు"లను సవరించుకొనుచు ఇంటికరుగుటకు బయలుదేరితిని. రెండడుగులు వేయునప్పటి కతడు హఠాత్తుగ నామీదకువచ్చి నాచేయిపట్టుకొనియెను.

"లోర్నా! దైవసుఖమును చూచియైన నాకట్టి మోహ[illegible] మాననవా? మన కంపెనీవ్యవహారములను గూర్చియు, నా[illegible]

దుస్థితిని గూర్చియు నీకిదివరకె వివరముగ దెలిపియుంటిని. నాకిప్పు డాశాభంగము గలిగించు నెడల నేను పూర్తిగ చెడిపోవుట యటుండ మీనాన్న గారు కూడ చెడెదరు."

"ఎవరినో! ఏటియావలి రావణాధాయను" నమ్మి నీ బంధువులకే నీ వపకారము చేసెదవా? బుద్ధి మంతురాలివిగప ఆలోచించి చూడుము. ఇంతియెగాక నిను చూచిననాడే పలచిలినని చెప్పినయాపు రుషుడు నామరూపము లెక్కడను గనబడకుండ పరారియయ్యెను. ఇంకనీకు కనిపించిన నామీదనొట్టు. నీవంటి పిచ్చిమోహ మిదివరకెవ రికిని చూపేశించలేదు. కొలతలను సరిచూచు కొనుటకు నాకా పటము కావలసియున్నది. ఆదీవిలో బంగారు గనులుండు నెడల మంచిదె, కాని యున్నట్లుచటను గోచరించదు."

"అట్లయిన నీ కెందుకింత శ్రమ?"

"అదినాపని. దానినిగూర్చి నీకెందుకీ ప్రశ్న?

మర్చినమకన్య కాపట మెట్లువచ్చెనో లారెన్సునడిగి తెలిసికొన వలయునను కుతూహలము పెచ్చు పెరుగుచుండెను. సంగతి సందర్భ ములనుబట్టి యూహింపగా నాభర్తకును, మరణించిన పురుషునకును ఏదియో దగ్గరసంబంధ ముండవలయునని తోచుచున్నది. నేడు యీ సంగతి నీ సరికి గ్రహింపకుండునా?

అట్లాలోచింపగ కొంతసేపటికి నాకొక క్రొత్తయూహ పొడమి నది. మాతండ్రిగారిని వంచించుచున్నదని లారెన్సు నాయెదుట నంత విశేషముగ దూషించుచున్న ఫ్రాస్టు సతిగూడ మావంటి నాటక పాత్రధారిణియో యేమో? అనగా నాకును మర్చిసను మొదలుగాగల వారికిని దబ్బిచ్చి లారెన్సు మాచేత నెట్లు నాటకమాడించెనో యటు [illegible] మాచేతగూడ నాటకమాడించుచున్నాడని నాకు పూర్తిగ [illegible]మంతలిగెను. ఫ్రాస్టుసతి కాపటమెవరిదో తెలియునా? తన

కా పటము నపహరించిన [illegible] పేరు వివాహసమయమున [illegible]గారు లారె
న్సునకు చెప్పలేదు. [illegible] యదార్థముగ [illegible] ఋజువు [illegible]
[illegible] యానాటి
[illegible] తనపటము ప్రాస్టునకు
[illegible] చెప్పుట [illegible]? ఎన్ని కారణము
[illegible] నేల
[illegible] చెప్పలేదు? [illegible] చెప్పనందున నే
[illegible] యూహించుటకు
వీలు కలుగుచున్నది.

లారెన్సు కన్నా పటము నెప్పుడు యెన్నిసంధర్భముల బ్రతిమాలినను నాకు జూపికలుగలేదు. పిమ్మట సదరు [illegible] కనిపించిన. కాని లారెన్సే స్మృతి పైన [illegible] చూపవలసివచ్చినను గూడ జనక నా పటము నపహరింపబడెనని నాకు తెలిపెను. స్వయంకృతాపరాధమువలన విశేష నష్టమొందుటయే గాక, ఆ యాశాభంగమువలన దురాశ మరింత పెచ్చుపెరిగి తదుపలబ్ధికై నరహత్యగావించుటకుగూడ సిద్ధపడి కారాగృహము నందుంచబడిన కార్యాకార్య వివేక విహీనుడగు నిషాపరునితో నా కిప్పుడు విరోధము సంభవించినది. కనుక నా ప్రాణములకిక నే నిమిషమందైన నీళ్లు విడవ వలసిన దేయని యనుకొంటిని.

౨౨

ఈపటము నపహరించుట కెన్నియో తంత్రములును, విశ్వప్రయత్నములును జరుగుచున్నవనియు, వాటిలో నేనెటులనో యిరికికొంటి ననియు, యిరితటితో ముగియక నీ తంత్రమంతయు మిన్ను విరచుకొని మీద పడినట్లు నా మీదపడి నన్నెంతేనియు బాధించునని [illegible]ంచితిమిములు నేను భయపడుచుంటిని. అయిన నంతకంటె [illegible]

మాగ ననునిమేషమును నన్ను వేధించుచుండిన యనుమానమింకొకటి యున్నదను సంగతి చదువరులకు జ్ఞాపకముండ వచ్చును.

గ్రీన్విచ్చియందలి 1[illegible] వ నెంబరు గృహమున నున్నట్లు పెన్సిలుతో నా ఫెర్నుద్వీప పటముపై వ్రాసియున్న "నెడ్డు భేజసతి" యెవరు?

ఈ రహస్యమును తెలుసుకొను నంతవరకు కంటికి కూరుకురాదు సరికదా డెందముకూడ నూరట నొందదు.

ఆ పేరిదివరకే నా హృదయ కుహరమును భేధించుకొని లోపల ప్రవేశించి దాని సంతతిని దందహ్యమానము గావించుచున్నది. అనుక్షణ మగ్నిజ్వాలలతో వ్రాసినట్టుల నాకంటి యెదుట నా పెన్సిలు గీతలు తాండవమాడుచున్నవి. అట్టి స్థితిలో నావిలాసము నింకొకసారి చూడవలయుననెడి యవసరమేమియులేకుండెను. నాదృష్టి యంతయు గ్రీన్విచ్చి వైపు తిరిగెను. నేనిదివర కెప్పుడును గ్రీన్విచ్చి వెళ్లలేదు. మరి తెలియకున్న నేమి? పరిచారకభటునైన నడిగి తెలసికొనవచ్చునని యూహించి వెంటనే యా సమీపమునందున్న పోలీసుస్టేషనుకరిగి గ్రీన్విచ్చి విశేషములను తెలసికొంటిని. గ్రీన్విచ్చి కరుగుట కనేకదారు లున్నవట. రిక్షాబండిలో పోవుట కనువైనదారియై యుత్తమముగ నుండునని నేనూహించితిని. కాని దానివలన చాల సొమ్ము ఖర్చగును. ఇప్పటి పరిస్థితులలో వ్యయము నెంతేని తగ్గించుకొనవలయునను యుద్దేశమున తక్కువఖర్చులో నచటికి చేరుకొను యుపాయము నాలోచించితిని.

ఆ రోజులలో థేమ్సునదిపై పడవనెక్కి గ్రీన్విచ్చి కరుగుట కవకాశముండెను.

అందువలన నాకదియే చౌకగను, అనుకూలముగను తోచెను. [illegible] క్రమముగ తోయుచున్నపుడు ఎవరికైన కొంత విశ్రాంతి యుండ [illegible] నా [illegible] విశ్రాంతి చాల అవసరమయ్యెను. కాని [illegible] కేవల

మాలోచనకై యేపనియు జేయుటకుండ కూర్చుండుటకు నా మన
ము గీకరింపకుండెను. అందువలన ఓడప్రయాణము చేయువారల రెండును
కలసి వచ్చునుగదా యని యెంచి పడవనెక్కి గ్రీన్విచ్చి కరుగుటకు
నిశ్చయించితిని.

థేమ్సునదీ జలముల దివ్యసౌందర్యములును ప్రాతఃకాల పవనమూరిల
వీచికలును సుఖసంకర్ష నాసంబి దారుణకరములగు బాలభానుని కిరణ
జాలములును, ఆయోడలోనే వనభోజనకై ఉపాధ్యాయులతో బోవు
చుండిన బడిపిల్లల కేళీవినోదములును నాశోకభారమును చాలవరకు
తగ్గించి మనస్సునకు కొంత యూరట నొసగెను. నీటబడి మరణింతు
మేమోయను భయమూవంతయులేక నాబాలకు లతినిర్లక్ష్యముగ
నాడుకొనుచుండిరి. వారిలో కొందరు తుంటరి పిల్లకాయలు ఓడ
కొయ్యలను త్రాళ్ళను పట్టుకొని నీటిలోనికి వ్రేలాడుచుండిరి. ఆ
ప్రక్కనే కూరుచుండిన వారి యుపాధ్యాయురాలు వారి నెన్నివిధముల
మందలించినను వారు వినకుండిరి.

నేను వారితో నాడుకొనునంతటి చిన్నదానను కాకున్నను లేబ్రా
యము పూర్తిగ గడచినదానను కానందున వారియాటల జూచుచు
నానందించుచుంటిని.

పొగయోడ త్వరితముగ బోవుచున్నను దారిలో నచ్చటచట
రేవులలో నాగవలసియుండెను. ఛేరింగుక్రాసువద్దను, బ్లాకుఫ్రయర్సు
వద్దను కొంతమంది ప్రయాణికులు పడవ నెక్కిరి. రెండవదానియొద్ద
గుంపు విశేషముగనుండెను. ఆ గుంపులో ఫ్రాస్టుసతిగూడ నున్నట్లు
కన్పించెను. నిదానించి చూడగ నామెయేయని స్పష్టమయ్యెను.

ఫ్రాస్టుసతి నన్ను చూచులోపల నేనామెను చూడగలిగితినిగదా
యనియుందు జాగ్రత్తపడవచ్చునని సంతోషము గలిగెను. లేకున్న
[illegible]లకు గూడ మానస్సు భాంద్రోళన మొందియుండును [illegible]

నన్ను చూడలేకుండుటకై నేను [illegible] స్థలమున కరిగి [illegible]చట
జనసమూహముమధ్య నిలిచి కూర్చుంటిని. ఆ యుపాధ్యాయురాలితో
మెల్లగ స్నేహముచేసి పిల్లల [illegible] [illegible]ంచితిని. అంతలనా కృత
జ్ఞతను తెలుపుచు నామె నాయందు దయగలిగి స్నేహభావమున
మాట్లాడ నారంభించెను. ఆ పిల్లల నామె తోటవిహారమునకై పెద్దపార్కు-
నకు తీసికొని పోవుచుండెను. తోటవిహారమైన పిమ్మట పదకొం[illegible] దూర
మావలికరిగి యచ్చటి ప్రదేశముల చూడదగిన సుందరప్రదేశములను
వారికి చూపింపవలయునని యామె యుద్దేశము. నన్నుగూడ తనతో
రావలసినదని కోరెను. వచ్చెదననిగాని, రానని గాని, ప్రత్యుత్తర
మీయకుండ నేను తప్పించుకొనుచుంటిని. ఈ ప్రాస్టునతి యెక్కడి
కరుగుచున్నదో? ఆమె యుద్దేశమేమియో తెలిసికొనువరకు నేనే
మియు నిశ్చయించుకొనజాలకుంటిని.

ఇంతలో నాపడవ 'లైముహౌసు' రేవు చేరినది. ఆతరువాత
వచ్చు రేవే గ్రీన్విచ్చి. లైముహౌసు రేవులో దిగినప్రయాణికులం దామె
గూడ నుండునేమోయని పరిశీలించితిని. కాని ఆమె యచట దిగలేదు.
అది గ్రహించినపిమ్మట నాకొక క్రొంతియాలోచనతోచెను. ఆమెగూడ
బెల్మోరు వీధియందలి 16 వ నెంబరు గృహమునకే యరుగుచున్న
దేమో! తానంత జాగరూకతతో నంపిన పటము లారెన్సు హస్త
ములు దాటిపోయినందనియు, మర్చిసను కాప్యవహారములో దెబ్బలు
తగిలినవనియు నామెకు తెలియునా?

గ్రీన్విచ్చి రేవు సమీపించినంతనె పద్దులపుస్తకమును, కలమును,
చేతిసంచిలోపడవేసి యామె తొందరతొందరగ పడవ దిగెను. బడిపిల్లల
[illegible]ంపుటలో యుపాధ్యాయురాలికి సహాయముచేయుటవలన నాకు
[illegible]లభ్యమైనది. ఈలోపల నామెచాల దూర మరిగెను. వలను
[illegible]సారి కలసికొనియెదనని యుపాధ్యాయునితో [illegible]

బెల్మూరువీధి వ్యాపారమువిడచిపెట్టి ఫ్రాస్టుసతి వెంట నరుగ నారంభించితిని. ఆమెకంట బడకుండమాత్రము జాగ్రత్తపడుచుంటిని. కొంత దూరమరిగి యదృశ్యయయ్యెను. నేనుగూడ మలుపుదగ్గరకువచ్చి చూచుసరి కామె యెచ్చటను గన్పించకుండెను. మలుపుతిరుగుచోట నొక కొట్టైలదుకాణముండెను. అచట ఫలహారములు దొరకునని బల్ల కట్టియుండెను ఆఇంటిగోడమీద పురపాలకసంఘమువారు వీధి పేరువ్రాసి యొకబల్ల నతికియుండిరి. దీర్ఘకాలమునుండి యది ధూళి ధూసరితమై యుండుటవలన దానిమీద యక్షరములు స్ఫుటముగ గన్పించకుండెను. కొంతసేపు నిదానించిచూడగ నదియె బెల్మూరువీధి యని తెలసినది.

నేనూహించిన దిప్పటికి మూడువంతులు నిజమైనది. కనుక నిక ఫ్రాస్టుసతి 16 వ నెంబరు గృహమున కరిగియుండుననుటలో సందేహము లేదు.

ఎంతసేపైననుగూడ నామె మరల బైటకువచ్చువరకచ్చటనే యుండి యామెమ్మట సంగతి సందర్భములను విచారింపవలయునని నాకుతోచెను. కాని పనిపాటులులేనిదానివలె నచట దిరుగులాడుచుండిన బాగుగ నుండదనియెంచి కాఫీహోటేలులోని కరిగితిని.

కాఫీదుకాణమునకు వెనుకప్రక్క మేజాబల్ల లుండెను. వాటి కెదురుగ మరియొకవీధి యుండెను. అదిపెద్దది. దాని ప్రక్కనే బెల్మూరువీధియుండెను. నేను లోనికరుగునరికింకెవరును లేనందున నాయిష్టమువచ్చినచోట గూర్చుండుట కనువుగనుండెను.

బెల్మూరు వీధిలోనికి వచ్చుచు బోవుచునుండు వారందరును బాగుగ గన్పించు తావునెంచుకొని యచట గూర్చుంటిని.

నేనెంతయో కాలము నిరీక్షించి చూచితిని. కాని ఫ్రాస్టుసతి పున రాగమనచిహ్నమేమియు గానరాకుండెను. ఎప్పటికైనను మరల

నా మార్గముననే రావలయునుగదా యను నమ్మకమున నచట నటులనే కూర్చుంటిని.

నాభోజనము ముగియునప్పటికి ఫ్రాస్టు మరల ప్రత్యక్షమయ్యెను. నావలకి చూచుచుండిన కిటికీ ప్రక్కనుండియె యామె త్వరితగతి బోవు చుండెను. ఆమె బట్టలనీడ నాబల్లమీద పడుటనుగాంచి నేనటు చూచితిని. ఇంతలో దుకాణము మీది గంట మ్రోగెను.

ఆగంట మ్రోగించినది ఫ్రాస్టుసతియేనా ? ఏలకాకూడదు ? ఫలహారముచేయుటకు లోపలికి వచ్చునేమో! తప్పక రాక మానదు. ఇంక నేనెట్లు తప్పించుకొనవచ్చును ? ఆ యింటికొక్క ప్రక్క నొకే తలుపుండెను. నేనా ద్వారములో నుండి తప్పించుకొన ప్రయత్నించిన మొదట తప్పకుండ నామెకంట బడియుందును.

నాకదివరకు రొట్టెలనిచ్చిన యామెయె తొందరగ కలము తీసికొని యావలికరిగి "ఏమికావలె"నని ఫ్రాస్టునడిగెను.

ఆ బదులుపలికినది ఫ్రాస్టుకంఠమెయని నేను గ్రహించితిని.

"16 వ నెంబరు గృహమునందున్న భేజుసతికిచట ఖాతా యున్న ట్లున్నది. ఆ పద్దు చెల్లుకట్టుట కిచ్చటికి వచ్చితిని."

"మంచిది. ఎన్నియో వందనములు. పాపము పిల్లదాని కెట్లున్న దమ్మా ?

"చాలనయమైనది. నిమ్మళించినదనియె చెప్పవచ్చును. కొంచెము నీరసముగ మాత్రమున్నది. ఆమె బాకీయున్నది పదునూరు పిల్లింగులు నాలుగు పెన్నీలని వింటిని. నిజమేనా ?"

"ఇప్పుడే చూచి చెప్పెదను ...."

"అవును [illegible] యీయవలసిన దంతియె."

[illegible] లోపలి [illegible] తీసినట్లును చిల్లర లెక్కపెట్టి [illegible]

"పాప మామె సంగతి తలచుకొనిన గుండెలు విడిపోవుచున్నవి. చిన్ననాడే భర్తయు ఆ మరుచటి దినముననే పసికూనయు గతించిరి. పాపమెంతయో కష్టము కలిగినది. పై పెచ్చు ఆమెకుగూడ జబ్బు! మీరామెకేమైన బంధువులా అమ్మా?"

"లేదు. నేను స్నేహితురాలను. ఇద్దరము నొకటి రెండు దినములలో నట్లు మరణించుట విచారకరమైన సంగతికాదని యెవరనగలరు? ఆమెకు కొంత యుపశాంతి కలుగుటకై మరియొక చోటికి తీసికొని పోవలయునని యుద్దేశించుచున్నాను."

"మీ దయవలన ఆమెయైన బ్రదుకుట కాధారము కలుగును. తప్పకుండ నట్లుచేయుడు. ఇదిగో మీరసీదు. చాల వందనములు."

గుండె రాయిచేసుకొని వారి సంభాషణయంతయు నేమరక వినుచుంటిని.

"ఎందుకమ్మా! రెండు నిముషములైన పట్టదు. కావలసినంత వేళయున్నది."

"ఇక్కడ నుండుటకు నాకేమి అభ్యంతరము లేదు గాని రెండు గంటల స్టీమరు నందుకొనవలయును. మరి వేళలేదు. అరడజను ఒన్ బిస్కత్తులను మాత్రమిమ్ము. అవి బాగుగ నున్నట్లున్నవి."

బన్ను లారింటిని లెక్కపెట్టుకొని యామె సంచీలో వేసికొనెను. పిమ్మట సొమ్ముచెల్లించి యావలికరిగెను. బ్రదుకు జీవుడాయని నేను తలయెత్తుకొని గుమ్మమువైపు చూచితిని. ఇంటియజమాని తలుపు వేసికొని లోపలి కరిగెను. ప్రాస్తునకు వేళలేకపోవుట నా యదృష్టమేయని సంతసించితిని.

నా మనస్సులోని భారము లితరులకు తెలియకుండుటకో యనునట్లు చేతులు రెండింటిని బిగియపట్టుకొని యేమేమియో ఆలోచించుకొనుచు కూర్చుంటిని. నన్ను వివాహమాడువరకే నెడ్డుభేజాన క్రిందొక [illegible]

యుండుటయేగాక పిల్లగూడ నుండెనట. ఆమాట తలచుకొనునప్పటికి నాహృదయమం దేదియో సునిశితశస్త్రమున పొడిచినట్లు చెప్పరాని వేదన కలిగెను.

అయిన నేనీ విషయము నింకను శ్రద్ధతో విచారింపవలయును. ఇంతవరకు నాకు తెలిసిన సమాచార మితరుల మాటలపై నాధారపడి యున్నది. ఈ రెండవభేజుసతియెవరో చూచి యామెనడిగి వివరముల నన్నిటిని పూర్తిగ తెలిసికొనవలయునను పిచ్చి నాకు అనుక్షణము పెరుగుచుండెను. భేజు సతులెందఱు డజనులో ఉండవచ్చును. వారి యందరితో నా కెట్టి సంబంధమునులేదు. కాని యీ భేజుసతికిని నాకును భర్త యొక్కడే యైనట్లున్నది. ఆసంగతి నిజమగుట కెన్నియో నిదర్శనములున్నవి.

నేనింక నేమి ఫలహారము చేయుగోరదనో తెలసికొనుటకు కాబో లును కొంతసేపటికి యిమ్స్మిట్ట దుకాణపుయజమానురాలు తీరుబడిగ నాదగ్గరకు వచ్చెను. ఆమెను జూచినంతనె నాకలయంతయు సంతరించి యామెకీయవలయు డబ్బునిచ్చి బయటకు వచ్చితిని.

అప్పుడు నాకు జ్ఞాపకశక్తి కొంచెము తగ్గియుండెను. అందువలన ఆవీధివివరములంతగా జ్ఞాపకము లేకున్నవి. చూచుటకందమైన మేడలు గానరాకున్నను ఇండ్లుమాత్రము పొడవుగను శుభ్రముగను నుండెను. వీధివైపుననున్న కిటికీలన్నిటి ముంగిటను చూరుచాపలు వ్రేలాడి యుండెను. వీధిద్వారములకుగూడ నటులనే కట్టియుండెను. కాని తలుపులు తీసియుండుటవలన నట్టిళ్ళలో సొగసుగ నలంకరించిన మేజా బల్లలును వాటిపై మెరయుచుండిన వివిధాకారముల గిన్నెలును, వాటిలో పచ్చని లతలును చూపరుల కానందము గలిగించుచుండెను. 15 వ నెంబరు గృహము పైకి చిన్నగుడిసెవలె కన్పించెను. దాని [illegible] చిన్నతోట యొకటి యుండెను. తోటలోని వివిధములగు

తరులతాదులు వివిధవర్ణముల నలరారుచున్నవి. గవాక్షమునకు క్రొత్తగ రంగువేసినట్లుండెను. దానిమీద "గదులు బాడుగ కిత్తురు" అని యొకబల్ల కట్టియుండెను. అది చూచి లోపలికి పోవుటకు కారణ మొకటి కల్పించినదని సంతసించుచు లోని కరిగితిని.

గంట మ్రోయించునంతలో నింటియజమానురాలు బయటికి వచ్చెను. ఆమె శుభ్రముగను లావుగను నుండెనుగాని ఏమాత్రము వయసు గతించినదానివలె తోచుచుండెను. ఆముఖము స్నేహాస్పదముగ నుండి సద్భావములు గలిగించుచుండెను. ఆమె ధరించిన వస్త్రములనుబట్టియు, వస్తువులను బట్టియు ఆమె వితంతువని స్పష్టమగుచుండెను.

నా వితంతువేషమును జూచి యామె కనికరముతో బలుకరించి నా బోయిన పనిని తెలిసికొనగోరెను.

"అద్దెకిచ్చుట కిక్కడ నేవియో గదులున్నట్లున్నదే?" అని కొంచ మసందర్భముగ నేను ప్రత్యుత్తర మిచ్చితిని.

"అవునమ్మా! ఉన్నవి కాని మీ కెప్పుడు కావలయును? ఇంకొక వారము రోజులవరకవి ఖాళీకావు."

"నాకు కొంచెము తొందరగ కావలసియున్నను వేచియుండెదను లెండు. ఇప్పుడెవరైన వాటిలో నున్నారా యేమి?"

"వారము రోజులనగా నెంత గిర్రున నిట్టె తిరిగిపోవును. మీకు కావలయు నెడల వాని నిప్పుడె చూచుకొనవచ్చును. పాపమాచిన్న దిటువంటివాటి కభ్యంతరము చెప్పదు. నేనీబల్ల నిప్పుడే కట్టితిని. సాధారణముగా నాగదులు ఖాళీకావు. ఒకరు వెళ్లునరి కింకొకరు సిద్ధముగ నుందురు. కాని యీచిన్నది చాలరోజులనుండియు నిచటనేయున్నది. ఇటీవలనె పాపమామె కావదపై నాపదలు వచ్చినవి. అందువలన కొంతకాలము స్థలము మార్పుజేయవలెనని యపేక్షించుచున్నది. కాని వెళ్ళుట కెంతమాత్రము నిష్టపడకున్నది. ఆమెను విడచిపెట్టుటకు

నాకుగూడ యిష్టములేదు. అయినను నునమేమి చేయుగలము? భగ వంతుడు దయతలచి యొక మంచి యువతిస్థానమును నింకొకతె నంపి నాడు. పాపము నీకుగూడ నిటీవలనే గొప్పయాపద సంభవి చినట్లు న్నది?" అనుచు నా వేషమును జూచి విచారమును సూచించుచుండెను.

"అవును! ఆలాగుననే యిటీవలనే యతడు పరమపదించినాడు." అని మెల్లగ స్వాభావికముగనె కన్పించినట్లు పలికితిని.

"అయ్యో! నేననుమానించినంతయు నయినదా? ఇంత చిన్నదాని కింత విపరీతము తగదు. నాభర్తగూడ కాలముచేసి పదునైదు వత్స రములైనది. అయినేమి దాసిదారివేరు కొన్ని సంవత్సరములపాటు సంసారము చేసినపిమ్మట నతడు మరణించెను. అదియుగాక నీతడు నావికుడు. ఎక్కడలేని సముద్రములందును దిమ్మరుచుండెడివాడు. అట్టివారికి మరణము శీఘ్రకాలములో సంభవించుచుండును. ఎంతవల దని చెప్పినను నతడు వినెడివాడుకాడు. మా వయసేమిటి? మీకీగ్రహ చారమేమిటి? పాపము నిండాయిరువది యేండ్లయిన దాటినవో లేదో! మీ యీడువారిలో సెక్కుమంది కీనరికి పెండ్లియే యైయుండదు. సరియె ఏదయో గతించినదేదో గతించినది. మీరిప్పుడే గదులను చూచెదరనుకొనెదను. కాని భేజానతిగారితో కొంచెము మాట్లాడి వచ్చువరకాగెదరా? ఆమె మీకనుకూలముగనె యుండును. సందేహ ములేదుకాని అయిన—"

"అయ్యో అది యెంతమాట? తప్పకుండ నామెను ముందుగా చూడవలసినదే." అని నేనంటిని.

పిమ్మట నామె లోపలి కరిగెను. చెప్పరాని బాధతో నాతని గుండెలు కొట్టుకొనుచుండెను. తలయంతయు విచారపుటూహలతో [illegible]

[illegible] గొప్పపాటుండవలెయునని మత్తుల సందేహము

కలుగుచుండెను. ఆశ్చర్యకరమును, బహు క్రూరమునగు తప్పిద మేదియో జరిగియుండవలయును ఆరెండవ కళత్రపత్రమును చూడగనే నా చిక్కు విడిపోవచ్చును. నిజముగా నాకామె నెన్నడు యిష్టపడి పెండ్లి యాడియుండదు. తాను ప్రేమించిన పురుషుడితరస్త్రీ నెన్నడు ప్రేమించునో యెవ్వరైన నూహింపగలరా? అట్టి ప్రయత్నము మనసునందెట్టి హాలాహలశిఖల ప్రజ్వరిల్లజేయునో అనుభవించిన భార్యల హృదయములకు తెలియవలయును. ఈమెనుగూడ వలదియె పెండ్లియాడియుండు నెడల నన్నుగూడ ప్రేమించుచున్నట్లు నాటకమూడి యుండవలయును.

అట్టి విపరీత మెక్కడ జరిగిపోయెనోయను యనుమానము పెను భూతమై నన్ను వేధింపనాగెను. ఈ మహాజ్వాలలయెదుట తక్కిన యనుమాన లేశకణములు నా మనసున కేమి యలజడి చేయగలవు? సరియె. ఏది యెట్లున్నను ఆ నిజా నిజములను తెలిసికొనుటకెగాక నే నిచటికి వచ్చితిని.

తాను చెప్పినటులనె యింటి యజమానురాలతిశీఘ్రముగ మరల నాకడకు వచ్చెను.

"అంతయు ననుకూలముగనే యుండగలదు. మీ కేవరతి కావలయు ననిన్నాప్రకారము చేయుటకు పాపమా ,భేజా సతి యంగీకరించినది. మీకొక గది కావలయునా? రెండు కావలయునా?"

"రెండింటి కెంత బాడుగ?"

"పెద్దదానికి వారమునకు పంద్రెండు షిల్లింగులు. రెండవదానికి ఆరుషిల్లింగులు అ గా పనిమనిషి జీతము వగయిరాలన్నిటితో గలపి మీకొకటి కావలెనా, రెండు కావలెనా?"

ఇంతవరకు గ్రీన్విచ్చి చూచిపోవలయునను యుద్దేశముతప్ప వేరొక యాలోచన యేమియు లేకుండెను. కాని యామాటలు పలికిన పిమ్మట నాకస్మికముగ మరియొక యాలోచన తోచెను. నన్నెరిగిన వారికెవరికి

అందు లారెన్సునకు ముఖ్యముగ కనబడకుండ కొన్నిదినములు నివ
సించుట మంచిదని యూహించితిని. ఇట్టి బసనేర్పాటు చేసికొనునెడల
వారికెవరికిని తెలియకుండును. నా రెవరు నిటు వచ్చెదరనుమాట కల
లోనివార్త. ఇంటియజమానురాలిని మంచిచేసుకొనునెడల యిప్పు
డిచటనున్న ఈ భేజునతి సంగతిని ఆమె భర్తసంగతిని వివరముగ తెలుప
గలము. అంతియగాక యీ రెండవభేజునతి యుదంతమంతయు నామె
నడిగి తెలిసికొనుటయె యుక్తమని నాకు స్ఫురించెను. ఈ సంగతులన్ని
టిని తలపోసికొని "సరియె. నాకు రెండుగదులుగూడ కావలయు"నంటిని.

నెస్టు పంపిన డబ్బు నాకెంతకాలమువరకు సరిపోవునో, అటుపై
డబ్బున కేమిచేయవలయునో, ఆచింత నాకప్పుడేమియు లేకపోయెను.
ఆ యజమానురాలితో గలిసి గదులను జూచుట యను మిషపై ఆ
రెండవభేజునతిని జూచుట కరుగునపుడు నాకు కలిగిన భావ పరంపరల
నక్షరములలో వివరించుటకు నాకుకాదుగదా మరియేరికినిగూడ
సాధ్యముకాదు. తక్కిన గదులవలె దీనికిని చూళుచాపలు, మధ్యను
మేజా, దానిమీద గాజుగిన్నెలు వాటిలో లతలు అన్నియు చిత్రముగ
నలంకరింపబడినవి. అచటి మంచములును కుర్చీలును గుత్తపుజాలుతో
మనోహరముగ గన్పించుచుండెను. అంటిపై నెవరో పువ్వులు లతి
సౌందర్యముగ రచించిరి. గదిలో నమర్చిన పటములు కొలదిగనున్నను
చూచుట కానందముగ నుండెను. గోడ నొకచోట గడియార
ముండెను. చీనాగిన్నెలు రెండింటితో దాని కిరుపంకల నమర్చిన పువ్వు
జొంపములు దాని కంద మొసగూర్చుచుండెను. ఆ చీనా గిన్నెల
సమీపమున నె చెఱియొక ఛాయాపటము నుండెను.

ఆ ఛాయాపటము లందొకదాని నేను రెండవసారిచూడ నవసరము
[illegible]. అది నెస్టు దేయని చూచిన వెంటనే గుర్తించితిని. దాని
[illegible] మా యింటనున్నది. రెండవ దెవరిదో చంటిపిల్లది.

పగిలిపోవునేమో యను నంతటి మహావేగమున నాగుండెలు కొట్టుకొనసాగెను. నేను ఛాయాపటముకంటె పిల్లవాని ఛాయాపటము నాకెక్కువబాధ గలిగింపసాగెను.

ఎంతక్రూరము! ఎంతక్రూరము!!

నేనింత గాఢముగ ప్రేమించి పెండ్లియాడిన నానాథుడు నన్నింత మోసగింపదగునా? నన్నే గాక యీ రెండవ భేజుసతినిగూడ మోస గించెను. నిశ్చయముగ నామె కీసంగతియె తెలియదు. తెలిసియె యుండిన నామెయిట్టి యక్రమకార్యమున కంగీకరింపదు. నాతండ్రి ధన వంతుడుగదాయని యెంచి ఆతనియొద్దనుండి యెటులైన ధనముగ్రహింప నెంచి నెన్ను యీయసందర్భపు తంత్రము పన్నియుండవచ్చును. అయిన నతని ప్రేమలో మాత్ర మెట్టి సంశయమును గన్పించకుండెను. ఎంత స్వాభావికముగ నటించినాడు! ఔరా! పురుషులను నమ్మరాదని యిందువలననే చెప్పిరి.

ఆగది యలంకరణవిషయమున నాసంతోషమును ప్రకటింప వలయునని యామెయు యేవేవియో ప్రశ్నలనడుగుచు, కావల యునవియు, అక్కరలేనివియునగు వివరముల నేమేమియో చెప్పు చుండెను. అచటి కుర్చీలు, పరుపులు మొదలగువాటికి వేసియున్న గలీబులన్నియు భేజుసతి స్వయముగ తయారుచేసినవియనియు, నాకిష్టమువచ్చినయెడల చౌకధరకు వాటినన్నిటిని కొనుక్కొనవచ్చు ననియు, ఇష్టములేకున్న నాస్వంతవస్తువులను దెచ్చుకొని గది నలంక రించుకొనవచ్చుననియు నామె తెలియబరచెను.

పిమ్మట నామె చిన్నగదితలుపు త్రోసెను. అంత లోపలినుండి యొక బాలిక నీవలి పెద్దగదిలోనికి వచ్చెను. ఆమెకన్నులు కోలవై రక్తజీరలుగలిగి అందముగనున్నను, అశ్రుపూరితములుగను [illegible]

బంగారు ఛాయను మెరయుచుండెను. ముఖమునందు స్ఫోటకపుమచ్చలు
గాబోలు నంతగనుండకుండిన నందమైనదని చెప్పియుందును. అట్లని
అందవికారముగ నున్నదనుకొనుటకు వీలులేదు. నామనసునందెంత
యాశ్చర్యమున్నను, ఆమెనుజూడగనే నాకెంతయో జాలికలిగెను.
పాపమామె చాలచిన్నది. ఈడునకు మించినదుఃఖముల పాలయినట్లు
ఫాలరేఖలు చెప్పకనే చెప్పుచుండెను.

ఇంటియామె యాచిన్నదానితో "ఈమెయె ఈగదులను చూడ
గోరినది" యనెను.

"మీరుచాల దయగలవారుగనుక నాకట్టిసదుపాయము నొసఁ
గూర్చిరి." అని నేనంటిని.

ఆపిల్ల చిరునగవుచే ప్రత్యుత్తరమీయ ప్రయత్నించెను. కాని
దుఃఖసాగరమున దేలుచుమునుగుచున్న నామెకు నవ్వువచ్చినదికాదు.
అదిచూచి నాహృదయమెంతయో క్షోభనొందెను.

"మీకివి యనుకూలముగ నుండవచ్చును. నేనిచట చాలకాలము
సుఖముగ కాలక్షేపము చేసితిని. ఇచటినుండి మరియొకచోటికి కరుగుట
యనిన నాకు విచారముకలుగుచున్నది. ఈలవుజాయిగారికి నాయం
దమితమగు ప్రేమ. నిజముగ నిచటికి వచ్చినసమయము నుండియు నామె
మాతల్లిని మరపించినది. మీకుగూడ నటులనె తల్లికంటె నెక్కువై
మీయవసరముల నరసి తగినయుపచారముల జేయగలదు."

ఈమె పేరు లవుజాయా? మంచిపేరే! ఆమె ప్రవర్తన కెంతయు
తగియున్నది.

[illegible]దుస్తులను జూచి చిన్నది తనదుస్తుల నొకసారి చూచుకొ
[illegible] వేషముకొరకై ధరింపబడినవి. గావున వాటివలన నా
[illegible] లేదు. పాపమామె ధరించినవో! మాభర్తనిజ

ముగ మరణించినాడని నమ్మకొనుచు యూసాను యూవస్త్రీయంగాద్చి దుఃఖించుచున్నది. ఆసమయమున యథార్థము వంచించినయెడలనాకు సుఖమును చాలవరకు తప్పించి వాసనగునుకు. గాని నాయిబ్బందు లును కష్టములును మరింత హెచ్చుగ నేసియు జెప్పక యూరకుం టిని. ఇంతకును నెవ్వనుజూచి చాలదీనముఖైనది. ఇష్టునకెతడు జీవ ముతో నున్నాడని నే నెట్లు స్పష్టముగ చెప్పగలను? ఏమో యూనె కిటికీల మరియేమైన యెక్కువ పనులు తెలిసిన వేమో యెవరు చెప్పగలరు?

“ఈ రెండుగదులును చాలును నాకు చాల అనుకూలముగ నుండ గలవు. గదులను అమ్మివేయునెడల వాటికి వలయు రొక్కము నిచ్చి తీసికొనెదను.” అని నేనంటిని.

* * * * *

గదులఖరీదు తీర్మానముపైన పిమ్మట రొక్కమిచ్చి వేసి నాపేరును ఎమ్మిమేరని చెప్పి వారమురోజుల కద్దె అడ్వాన్సుగానిచ్చి తిరుగుపయన మున కాయత్తమగుచుంటిని. అవసరమువచ్చునెడల సంగతిసందర్భ ములను చెప్పుటకుగాని, అడుగుటకు గాని నా బంధువులలో పెద్దవారి పేరొకదానిని చెప్పవలసినదని యింటి యజమానురాలడిగెను. కాని యేదియో మాటలసందడిని పెట్టి అందులకు తగిన సమాధానము నీయకుండగనే తప్పించుకొంటిని. నా కప్పటిలో నలజడి యెక్కువగ నుండుటవలన నేమిచెప్పవచ్చునో ఏమి చెప్పగూడదో నిశ్చయించికొను టకు కొంతవిశ్రాంతి కావలసియుండెను.

నే నిపుడు మాచిన్నగృహమునకు మరల బోవచ్చునా? కూడదా?

ఈ దుర్భరసమాచారము తెలిసికొనుట, కిప్పటికి రెండు[illegible] వచ్చుమయినది. అందువలన నీ ప్రవర్తనంతటితో విడచిపెట్టుట [illegible]

దనుపించెను. నాకు బాధించునదిగాని లాభించునదిగాని నేను తెలుసు కొనవలసిన విశేషమింకే మున్నది ?

విశేషమున్నను లేకున్నను మనస్సులో మాత్ర ముాటకలుగలేదు, నేనేదియో తంత్రములో జిక్కుకొనినట్లు హృదయము సంకోచించు చుండెను. దాని నెవరెవరు పన్నుచున్నారో, ఎందుకుపన్నుచున్నారో, దానిలో నా ప్రమేయ మెంతవరకున్నదో నాకేమియు బోధపడకుం డెను. ఇతరు లేతంత్రమునం దెట్టి లాభాలాభములున్నవో నాకు తెలి యనే తెలియదు. నాకెంతవరకీ పన్నాగములు బాధించునో దాని నైనను పూర్తిగ తెలిసికొంటినా ? అమాత్రమునైన తెలిసికొనకపో యిన నింకెట్లు ? ప్రొఫెసరు మర్చిసను, లారెన్సుల యంత్రములకును, నా జీవితమునకును, నేదియో సంబంధమున్నట్లు, అడుగడుగునకును స్పష్ట మగుచున్నది. వారిని గురించియిప్పుడు, నాకేమి తెలసినను, అది తెలియనిదానిలోనే లెక్కింపవలయును. వారు నాపియుమై యేమేమి పన్నుగడల పన్నుచున్నారో, నేనువాటినెట్లు తప్పించుకొనవలయునో తెలసి కొనజాలనప్పుడు వారిస్వభావము లిట్టివని తెలసిన మాత్రమున లాభమేమి ?

కాని ఏవిషయమునైన పూర్తిగ తెలసికొనుట కింకొకరి సలహా యుండనిది కార్యములేదు. ఈ లవ్జాయికి నాపై నెట్టిక్రోధమును లేదు. ఏండ్లు గడపిన దేగాక మంచిలోకానుభవమున్న మనిషి. ఈమెతో స్నేహము చేయునెడల నాకీమె పెక్కుసంగతుల దెలుపగలదని నెప్పుడు తలంచితిని.

* * * * * *

[illegible] మా [illegible] ప్రయాణము చేరుకొంటిని. నివాసమెచ్చటనేర్పా [illegible] విషయములో యుద్దమని నిశ్చయింప

నేను కొన్ని దినములు నేను కొంత యావే[illegible] . ప్రస్తుత
కార్యక్రమములు చేయుచుండుట కొకవారము రోజుల్లో నవకాశ
ము దొరకలేదనుచు, అంతవరకీ యింటనే యుండి, ఆ పిమ్మట గ్రీన్విచ్
కరిగి అచట ఎల్సిమూరునామకుడు యూవనవితంతువుగ కొన్ని దినములు
గడుపవలయుననియు ప్రస్తుత ఏర్పాటు చేసికొంటిని. వారవారము మురళి
లవుజాయుకి ఎల్సిమూరునై [illegible] పాక్షికముగా[illegible] వేసి
చెడగొట్టరాదని నిశ్చయించుకొంటిని.

ఇట్లెంత కాలము ఆలోచించుటయె జరిగెను గాని నేను నాలుగురోజు
లలోపలనే గ్రీన్విచ్చికి ప్రయాణము కావలసవచ్చెను. తానొకటి తల
చిన దైవమింకొకటి తలచునుగదా !

* * * * * *

మర్చిసనునకు దెబ్బతగిలిన నాటినుండియు నేను మరల లారెన్సును
జూడలేదు. కాని లారెన్సు నా సేవకురాలి నెట్లనో వశ్యము చేసికొని
నట్లుండెను. నేనింటిలో లేని సమయము కనిపెట్టి యొకనాడామె దేనికో
మాగదియందేదియో వెదకుచుండెను. నేనపుడేదియో పనిమీద
లోనికరిగితిని. నన్నుజూచి యామె సంభ్రమమొంది వడివడిగ నీవ
లకు వచ్చుచుండెను. గదియంతయు నేల పల్లకల్లోలము చేయుచున్నా
వని గద్దరించి యడుగగా లాంతరు తుడుచు బ్రష్షు యెచటనో యుండి
పోయినదనియు, దానికై వెదకుచున్నాననియు నాకు సమాధానము
చెప్పెను. కాని పొరపాటుననైనను నట్టివస్తువు నుంచని తావులనుగూడ
ఆమె యీ నెపమున కెలికియుండెను. అనుమానము గలిగిన మరుక్షణ
మునందె నామెను పనిలో నుండి తొలగించితిని. కాని లారెన్సు ప్రయ
త్నము లంతటితో ముగియలేదు. నే నొకనాడు ఫిన్లేతో గలసి సినిమా
ప్రదర్శనమున కరిగి యుంటిని. తిరిగి గృహమున కొచ్చునప్పటికి [illegible]

వస్తువులన్నియు నెవరో కెలికినట్లు అటునిటు చెదరి పడియుండెను. సొరుగులలో నుండవలసిన పుస్తకములు మంచముపై పడియుండెను. మడతలుపెట్టి మంచముమీఁద నుంచిన వస్త్రములు, దుప్పట్లు మొదలగునవి చిందరవందరగ నేలమీఁద పడియుండెను. గోడ్ల పటములపై నున్న ఫ్రేములు పడగొట్టబడియుండెను.

నేను లేనిసమయమున నాయింటిని దోచుకొనుట కెవరో ప్రయత్నించిరని పోలీసువారికి రిపోర్టు నీయవలయునని యెంచితిని గాని పోలీసువారితో నెట్టిసంబంధమును పెట్టుకొనగూడదని మరల తలచితిని. వారితో నిదివరకు జరిగిన ప్రసక్తియె చాలు నింక నెట్టితిప్పలును పడజాలననుకొని యూరకుంటిని. అంతియగాక యీదొంగతనమునకు మూలకారణము నా దొంగతనమె కావున తీగెలాగిన డొంకయంతయు కదలునట్లు మరింతయల్లరి పడుటయె గాని ప్రయోజనమేమియు నుండదని యూహించితిని. మరునాడు నేనీవస్తువు లన్నిటిని సదురుకొనుచుండ నెవడో ధూర్తుడు పెరటిదారి నాకస్మికముగ లోపల ప్రవేశించి పూలవర్తకుని యంగడికి నిప్పంటుకొనియెననియు, నావస్తువు లన్నిటిని వెంటనే బయట పెట్టుకొనినగాని లేకున్న చెడిపోవుననియు నలజడితో చెప్పెను.

ఆతంత్రమును మొదట నేను గ్రహింపలేకపోతిని. ఎలారెన్సు పన్నగడ చాల వరకు సఫలమయ్యెను. అలజడితో చెప్పుచున్న వానిమాటలు నిజమనుకొని నేను వంటయింటిలోనికి పరుగెత్తితిని. ఆగదిలోనే కిటికీమీఁద తాడుకట్టి పాలచట్టిలో ఫెర్నుద్వీపపటమునుంచిన సంగతి చదువరులకు జ్ఞాపక ముండవచ్చును.

మొదటిభాగము సంపూర్ణము.

స్త్రీ సాహసము రెండవభాగము

వెల రు 1—8—0

ఆ యడావిడిలో నేనెచటికి మొట్టమొదట పోవుదునో యని యా దుర్మార్గుడు జాగ్రత్తగా గనిపెట్టుచు డెను. నేను వాని నేమి నో తిరిగి ప్రశ్నించునరికి వాడు పారిపోయెను.

పూలయు. గడికి నిజముగ నిప్పంటుకొనలేదు. కాని కవను దాచిన స్థానము నెఱుంగుటకు లారెన్సు మనిషికి కావలయునంత యవకాశ మిచ్చితిని.

మరల వెనుకకు వచ్చి తలుపులన్నిటిని గట్టిగ గడియలు వేసుకొని, శరీరాంగము లన్నియు వడకిపోవుచుండగ వాటిని కుదుట బరచుకొన బ్రయత్నించుచు నిట్లు విచారింపసాగితిని. తన ప్రయత్నములు తెలిసి నేనిట్లు భద్రపరచుదునని లారెన్సు గ్రహించును. మరింత భయపెట్టవల యునని యతడెన్ని పన్నాగములైన పన్నకమానడు. కనుక నేనా యనకు తెలియకుండ కొంతసామాను పట్టుకొని గ్రీన్విచ్చి కరుగుట మంచిదేమో యని యూహించితిని. లారెన్సు భయము దీరుటకు నేను చాలకాల మితర ప్రదేశములందు కాలక్షేపము చేయవలసి యుండును. చేతిపెట్టెతో పట్టుసామగ్రితో నెక్కువ కాలము గడపుట [illegible]సవ్యాకరముగ దోచెను. పెట్టెలను బట్టుకొనిపోవునెడల [illegible] [illegible]. అందువలన నా ప్రయాణ [illegible] తెలియకుండ [illegible] నేరిని [illegible]

త్తిగ జూడవలసినదని యిగాగు పొరుగు వారలతో జెప్పుట యావశ్యక
మని తోచినది. పూర్ణసంగడివారికి కొప్పరింతేమా యనుకొంటిని.
కాని యతని భార్యకు లేసిపోని వ్యవహారము లన్నియును కావలయును
ఆమె తప్పకుండ నాగుట్టు మట్టుల నరయనెత్నింపక మానదు. ఫిన్నే
కొంచెగింతమునన మామెగూడ లారెన్సువలన లాభము నొంది
యుండెను. గనుక నాతనునట్లు మొగమోటము విడిచి ప్రవర్తింపజాలదు.
ఇంక నాన్నగారి విషయము తలపెట్టుటకే వీలులేదుగదా! ఇంక చుట్టు
ప్రక్కల వారి నెవరినైన నమ్మవచ్చునో నమ్మగూడదో తెలియదు.
లారెన్సువారి కేమైన నాశలు పెట్టి నారహస్యములను కనుగొనుటకు
ప్రయత్నింపక మానరు.

సరియె. ఏది యెట్లున్నను నేనుచోటు విడచి మరియొక చోటికి
కరుగక తప్పదు. అట్లు పోవునపుడు అవసరమని తోచిన వస్తువులన్ని
తీసికొని వెళ్ళకతప్పదు. ఇంక నేల నదనపరముగ కాలహరణ మొన
రించుట ?

సరిగా నొక క్షణమైన నుండుటకు నామనసు సంగీకరింపకున్నది
లారెన్సు ముందేమియోచించునో కుట్రను పన్నునో పోలీసు వారిస్థలము బో
బయుట పడవలయును. మరల నేమి కుట్రలుచేయునో తెలియదు. అందువలన,
నా విషయము భాగమునుండి తప్పించుకొనవలయునని యిప్పుడే, యీ క్షణముననే
తప్పించుకొనుట క్షేమకరము.

*　　*　　*　　*　　*　　*

ముఖ్యమైనవి బట్టలను, మరికొన్ని వస్తువులను, కొంచెము ద్రవ్యము పెట్టె
లలో